


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక





ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:82:- గురువారం 6 నవంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు26- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


# అమెరికాలో ఘోర విమాన ప్రమాదం

## ఏడుగురు మృతి

వాషింగ్టన్, నవంబర్ 3 (మనసులో మాట) : అమెరికాలోని కెంటకీలోయుపిఎస్ కార్గో విమానం కూలింది. ఈ ప్రమాదంలో ఏడు గురు మరణించగా, 11 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. లూయిస్‌విల్లే ముహమ్మద్ అలీ అంతర్జాతీయ విమానాశ్రయంలోని యుపిఎస్ వరల్డ్‌పోర్ట్ నుండి హోనోలులుకు బయలుదే రుతుండగా సాయంత్రం 5:15 గంటల ప్రాంతంలో విమానం కూలిపోయింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో విమానం ఎడమ రెక్కపై మంటలు, పొగలు కమ్ముకోవడం

మిగతా 2





## ఏపీలో
# ఏసీబీ ఎటాక్

- రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో ఏసీబీ తనిఖీలు
- 120 చోట్ల ఏకకాలంలో దాడులు
- భోగాపురం, జగదాంబ సెంటర్, ఇబ్రహీంపట్నంలో ఒంగోలు, నరసరావుపేటలో లెక్కచూపని నగదు గుర్తింపు
- రిజిస్ట్రేషన్ వివరాలు, స్టాంపు పేపర్ల విక్రయాలు పరిశీలించిన అధికారులు
- ఆరోపణలు, ఫిర్యాదుల ఆధారంగా తనిఖీలు చేపట్టిన ఏసీబీ అధికారులు
- ఒకేసారి అన్ని ఆఫీసుల్లో ఏసీబీ సోదాలు

అమరావతి నవంబర్ 3 (మనసులో మాట) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పలు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో బుధవారం ఏసీబీ ఎటాక్ చేసింది. మొత్తం 120 చోట్ల ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లా, కోనసీమ, ఏలూరు, ప్రకాశం, విశాఖ, నెల్లూరు, శ్రీసత్యసాయి జిల్లా, అన్నమయ్య జిల్లాల్లో ఏకకాలంలో రైడ్స్ నిర్వహించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఈ మేరకు సోదాలు చేపట్టారు. రిజిస్ట్రేషన్ పత్రా లు, రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు.. అనుమానాస్పదంగా ఉన్న ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. కార్యాలయం తలుపులు మూసివేసి మరీ విచారణ చేశారు. విశాఖలోని జగదాంబ, పెదగంట్యాడ, మధురవాడ, విజయనగరంలోని భోగా పురం, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం, పల్నాడు జిల్లా నరసరావుపేట, ఒంగోలు, రేణిగుంట, రాజంపేట, చిలమత్తూరు, ఆళ్లగడ్డ

మిగతా 2

## ప్రధాని మోదీని కలిసిన టీమ్ఇండియా
# మహిళా ఛాంపియన్లు



2 లో

## ఏటిమొగ - ఎదురు
# మొండి హైలెవల్



## బ్రిడ్జి నిర్మాణం
# పూర్తి చేస్తాం

- కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో
- దీవుల్లోని గ్రామాలు అనుసంధానం
- మొంథా తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంత గ్రామాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది
- కౌలు రైతులకు నష్టం జరగకూడదు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

2లో



## హర్యానాలో 25లక్షల
# ఓట్లు చోరీ అయ్యాయి

ఓటు చోరీ జరిగిందంటూ వీడియోలో ఒక మహిళను ఉదహరించిన రాహుల్ గాంధీ

ఓటు చోరీ జరిగిందని తాను భావించడం లేదని చెప్పిన హర్యానా మహిళ

రాహుల్ గాంధీ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని బీజేపీ ఆగ్రహం



2 లో

## వర్జీనియా లెఫ్ట్?నెంట్ గవర్నర్‌గా
# హైదరాబాదీ మహిళ



2 లో

# గిరిపై కొత్త వెలుగు

-గిరిజన 'గూడెం'లో తొలిసారి విద్యుత్తు కాంతులు

కేంద్ర ప్రభుత్వ నిధులు, రాష్ట్ర విద్యుత్తు శాఖ సంయుక్త సాయంతో పనులు

17 కుటుంబాలున్న గిరి శిఖర గ్రామానికి సుమారు

9.6 కిలో మీటర్ల మేర 217 విద్యుత్తు స్తంభాలు

ప్రతీ ఇంటికీ 5 బల్బులు, ఒక ఫ్యాన్ ఏర్పాటు

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి పాలాభిషేకం చేసిన గిరి పుత్రులు

2 లో





## ఉన్నత విద్యలో పార్శ్వప్రణాళిక
# ప్రక్షాళనకు చర్యలు

యూనివర్సిటీలకు సంబంధించి యూనిఫైడ్ యాక్ట్ ను రూపొందించండి

ఐటిఐలు, యూనివర్సిటీలను నవంబర్ లోగా పరిశ్రమలతో అనుసంధానించండి

కేజీ నుంచి పీజీ వరకు స్టూడెంట్ ట్రాకింగ్ వ్యవస్థను సమర్థంగా రూపొందించాలి

యూనివర్సిటీలు, ట్రిపుల్ ఐటీల్లో వందశాతం ప్రాంగణ నియామకాలకు చర్యలు చేపట్టండి

ఉన్నత విద్యపై సమీక్షలో అధికారులకు మంత్రి నారా లోకేష్ ఆదేశం

2లో



## బీహార్‌లో నేడు
# మొదటి దశ ఎన్నికలు




పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల కీలకమైన మొదటి దశ గురువారం జరగనుంది. నేడు మొదటి దశలో 1,314 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, వారి భవిష్యత్తును 3.75 కోట్ల మంది ఓటర్లు నిర్ణయించనున్నారు. మొత్తం 243 సీట్లు ఉన్నా బీహార్ అసెంబ్లీలో 121 స్థానాల్లో మొదటి దశ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో 4.58 లక్షల మంది ఓటర్లతో అత్యధిక సంఖ్యలో ఓటర్లున్న నియోజకవర్గంగా దిఘా నిలవగా, అత్యల్పంగా(2.32 లక్షల మంది ఓటర్లు) షేక్‌పురా జిల్లాలోని బార్బిఘా నిలిచింది. 45,341 పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్ జరుగుతోంది. వీటిలో ఎక్కువ భాగం

మిగతా 2

## బీసీలకు ఆదరణ 3.0 ద్వారా
# ఆధునిక పరికరాలు

- చైర్మన్లు, డైరెక్టర్ల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుంటాం
- ప్రభుత్వ పథకాలను చైర్మన్లు, డైరెక్టర్లు ప్రజలకు చేరువ చేయాలి
- మూడో రోజు వివిధ కార్పొరేషన్స్ పాలక మండళ్లతో మంత్రి భేటీ
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ల మంత్రి ఎస్.సవిత

2 లో








# ప్రతి శుక్రవారం ప్రతినియోజకవర్గంలో గ్రీవెన్స్



2 లో

పార్టీ నాయకులతో టీడీపీ చీఫ్ పల్లా

పార్టీ లైన్ దాటిన వారిపై చర్యలు

కూటమి నేతలందరూ క్రమశిక్షణతో పని చేయాలి

15వ తేది లోపు గ్రామ, మండల నియోజకవర్గ కమిటీల నియామకాలు పూర్తి కావాలి

# ఫిలిప్పీన్స్‌లో కల్మేగి బీభత్సం

-తుఫాన్‌కు 100 మందికి పైగా మృతి

-ఊర్లు విధ్వంసం.. వరదలకు కొట్టుకుపోయిన కార్లు

-సహాయక చర్యల్లో కుప్పకూలిన హెలీకాప్టర్



మనీలా, నవంబర్5: ఫిలిప్పీన్స్‌లో కల్మేగి తుఫాన్ బీభత్సం సృష్టించింది.

మిగతా 2

## రాష్ట్ర భవిష్యత్తుకు
# తలమానికంగా భాగస్వామ్య సదస్సు



2 లో

# హర్యానాలో 25లక్షల ఓట్లు చోరీ అయ్యాయి : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: హర్యానాలో 25 లక్షల ఓట్ల చోరీ జరిగిందని ఓట్ చోరీపై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బుధవారం నాడు మీడియా సమావేశంలోఆరోపించారు. బీజేపీ నేతలు అనేక వ్యవస్థలను వినియోగించారని సంచలన ఆరోపణలు చేశారు. ఒక యువతి పేరుతో హర్యానాలో 22 ఓట్లు ఉన్నాయని వివరించారు. వివిధ పేర్లతో ఆ యువతికి ఓట్లు ఉన్నాయన్నారు. ఆ యువతికి పది వేర్వేరు బూత్ లలో 22 ఓట్లు ఉన్నాయని తెలిపారు. కొందరు వ్యక్తుల ఓట్లను కావాలనే జోడిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మహిళ ఫొటో ఒకటే.. పేర్లు వేరు.. వయసులు వేరు.. జెండర్ వేరు అన్నారు. సీమా, స్వీటీ, సరస్వతి, ఇలా వివిధ పేర్లతో ఒకే యువతికి ఓట్లు ఉన్నాయని చెప్పారు. హర్యానాలో కాంగ్రెస్ గెలుస్తోందని అన్ని ఎగ్జిట్ పోల్స్ చెప్పాయి.. కాని ఓడిపోయిందని చెప్పారు. హర్యానాలో 12.5 శాతం ఓట్లు నకిలీ అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు8 సీట్లలో కేవలం 22 వేల ఓట్ల తేడాతోనే హర్యానాలో కాంగ్రెస్ ఓడిపోయిందన్నారు. హర్యానాలో బీజేపీకి 48 సీట్లు, కాంగ్రెస్ కు 37 సీట్లు వచ్చాయని పేర్కొన్నారు. తప్పుడు చిరునామాలతో 93 వేలకు పైగా ఓట్లు ఉన్నాయన్నారు. నకిలీ ఫొటోలతో అనేక మంది ఓటర్లను జాబితాలో చేర్చారు. ఒకే ఫొటోతో రెండు బూత్ లలో 223 ఓట్లు ఉన్నాయని రాహుల్ గాంధీ తెలిపారు. ఎన్నికల జాబితాలో కొన్ని చోట్ల బ్లర్ ఫొటోలు కూడా ఉన్నాయని చెప్పారు. ఫేక్ ఫొటోలతో 1,24,177 ఓట్లు ఉన్నాయని వివరించారు. ఒకే పేరు, ఫొటోతో అనేక ఓట్లు ఉంటే ఎన్నికల సంఘం ఏం చేస్తోంది? అని ప్రశ్నించారు. డూప్లికేట్ ఓటర్లను గుర్తించేందుకు ఈసీ వద్ద సాఫ్ట్ వేర్ ఉంది. సాఫ్ట్ వేర్ ఉన్నా 5 లక్షలకు పైగా డూప్లికేట్ ఓటర్లు ఎలా వచ్చారన్నారు. హర్యానాలో 1.18 లక్షల ఓట్ల తేడాతో కాంగ్రెస్ ఓడిపోయిందని వెల్లడించారు. ఇన్ని అక్రమాలు జరుగుతుంటే ఎన్నికల సంఘం ఏం చేస్తోం ది? అని రాహుల్ గాంధీ ప్రశ్నించారుబీజేపీకి లబ్ధి కలిగిం చేందుకు ఎన్నికల సంఘం ఇలా వ్యవహరిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. హర్యానాలో ప్రతి 8 ఓట్లలో ఒకటి నకిలీ ఓటు ఉందన్నారు. ఈసీ తలచుకంటే డూప్లికేట్ ఓట్లను సెకన్ లోనే తీసేది.. ఈసీ బీజేపీకి సహాయం చేస్తోందని ఆరోపించారు. యూపీలో ఓటు వేసిన వారు వేల సంఖ్యలో హర్యానాలోనూ ఓటు వేశారని సూచించారు. బీజేపీ వాళ్లు అయినంతమాత్రాన దేశంలో ఎక్కడైనా ఓటు వేస్తారా? అని ప్రశ్నించారు. వేలమందికి ఉత్తర్ ప్రదేశ్, హర్యానాలో ఓట్లు ఉన్నాయన్నారు. ఇళ్లు లేని ఓటర్లకు ఇంటి నంబర్ –0 ఇచ్చామని ఈసీ చెప్పిందిఇంటి నంబర్ –0 ఉన్న ఓటర్లను తాము తనిఖీ చేశామని రాహుల్ స్పష్టం చేశారు. ఓటర్లకు ఇళ్లు ఉన్నట్లు తమ తనిఖీల్లో తేలిందని వివరించారు. అనేకమంది చిరునామాలు తనిఖీ చేయకుండానే ఓట్లు ఇచ్చారని మండిపడ్డారు. సీఈఓ జ్ఞానేశ్ కుమార్ పచ్చి అబద్ధాలు చెప్తున్నారని రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి చెందిన ఒక నేత ఇంట్లో 66 ఓట్లు ఉన్నాయన్న రాహుల్ గాంధీ మరో ఇంట్లో ఏకంగా 501 ఓట్లున్నాయని పేర్కొన్నారు. తాము తనిఖీలు చేస్తే ఆ ఇంట్లో అంతమది లేరన్నారు. ఇక ఇంట్లో 10కి మించి ఓట్లు ఉంటే తనిఖీ చేయాలని నిబంధన ఉందని గుర్తుచేశారు. ఈ విషయంలో ఈసీ కనీసం తనిఖీలు చేయలేదని అర్థమవుతోందన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల ముందు 3.50 లక్షల ఓట్లు లొలగించారని పేర్కొన్నారు. ఈసీని అడ్డం పెట్టుకుని బీజేపీ హర్యానాలో సర్కార్ చోరీ చేసిందని వెల్లడించారు. బీజేపీతో సీఈసీ చేతులు కలిపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. మా ప్రతి ఆరోపణకు ఆధారాలున్నాయని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

# ఏటిమొగ - ఎదురుమొండి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తాం

మంగళగిరి (మనసులో మాట) : ఎదురుమొండి దీవుల్లో నివాసం ఉంటున్న 20 వేల మంది ప్రజల చిరకాల వాంఛ ఏటిమొగ – ఎదురుమొండి బ్రిడ్జి నిర్మాణం నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. బుధవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో కృష్ణా జిల్లా, అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టం అంచనాలు, నియోజకవర్గ అభివృద్ధి తదితర అంశాలపై మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, ఇంజినీరింగ్ అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ “మొంథా తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంత గ్రామాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత వారం అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన సమయంలో నష్టపోయిన వారిలో కౌలు రైతులు కూడా ఉన్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టం అంచనాలు త్వరితగతిన పూర్తి చేయడంతోపాటు కౌలు రైతులకు కూడా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఒక్క కృష్ణా జిల్లాలోనే 60 వేల మందికి పైగా సీసీఆర్సీ కార్డులు కలిగిన కౌలు రైతులు ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. నమోదు చేసుకోని కౌలు రైతుల సంఖ్య కూడా ఉంటుంది. నష్టపోయిన ప్రతి కౌలు రైతుని గుర్తించి వారికి ఇబ్బందులు కలగకుండా యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు.

**గత ప్రభుత్వం నిర్లక్ష్యం ఖరీదు రూ.50 కోట్లు**

అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంతంలో కాలువలను సముద్రానికి అనుసంధానిస్తూ నిర్మించిన అవుట్ ఫాల్ స్లూయిజ్ లు పని చేయకపోవడం కారణంగా నాగాయలంక, కోడూరు మండలాల పరిధిలో సుమారు 5 వేల ఎకరాలు ముంపుకు గురవుతున్న విషయం మా దృష్టికి వచ్చింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇవి పూర్తిగా పని చేయకుండాపోయాయి. గ్రీజ్ పెట్టడం వంటి కనీస నిర్వహణ పనులకు కూడా నోచుకోలేదు. ఫలితంగా అవుట్ ఫాల్ స్లూయిజ్ లు మొరాయించడం వల్ల సముద్రం పోటెత్తిన ప్రతిసారి ఉప్పు నీరు తమ పొలాలను ముంచెత్తుతుందని తమ సమస్యకు పరిష్కారం చూపమని దివిసీమ రైతులు కోరుతున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నేడు అవుట్ ఫాల్ స్లూయిజ్ లను పునరుద్ధరించేందుకు రూ.50 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోంది. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో మొత్తం ఏడు అవుట్ ఫాల్ స్లూయిజ్ లు పునర్నిర్మాణం చేపట్టాల్సి ఉంది. జాతీయ విపత్తుల నిర్వహణ నిధుల నుంచి వీటికి కేటాయింపులు చేసి నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. అవుట్ ఫాల్ స్లూయిజ్ ల సమస్య పరిష్కారానికి అవసరం అయితే ఢిల్లీ వెళ్లి కేంద్ర పెద్దలతో మాట్లాడుతా. నూతనంగా నిర్మించబోయే అవుట్ ఫాల్ స్లూయిజ్ లు దీర్ఘకాలం రైతులకు ఉపయోగపడే విధంగా డిజైన్లు పక్కాగా రూపొందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

ఎదురుమొండి దీవుల వాసుల కల నెరవేరుస్తాం

ఎదురుమొండి దీవుల్లో నివాసం ఉంటున్న 20 వేల మంది ప్రజల చిరకాల వాంఛ ఏటిమొగ – ఎదురుమొండి బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తాం. కృష్ణా నదిపై నిర్మించతలపెట్టిన ఈ హైలెవల్ బ్రిడ్జ్ కోసం ఇప్పటికే రూ.109 కోట్ల నాబార్డు నిధులు మంజూరయ్యాయి. అలైన్మెంట్ లో మార్పుల కారణంగా నిర్మాణ వ్యయం పెరిగిన విషయాన్ని స్థానిక శాసన సభ్యులు తెలియచేశారు. రూ.60 కోట్లు వరకూ నిర్మాణ వ్యయం పెరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటు సాస్కి పథకంతో నుంచీ తగిన నిధులు సమకూరుస్తాము. నిర్ణీత కాల వ్యవధిలో ఏటిమొగ %–% ఎదురుమొండి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తాం అన్నారు పవన్ కళ్యాణ్.

**అటవీ అనుమతుల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి**

ఎదురుమొండి దీవుల పరిధిలో ఎదురుమొండి – గొల్లమంద మధ్య రహదారి నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.13.88 కోట్లు కేటాయించాము. ఈ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయ్యింది. అయితే ఈ రోడ్డులో కొంత భాగం అటవీ శాఖకు చెందిన భూభాగం ఉంది. నాచుగుంటకు వెళ్లే రహదారి నిర్మాణం కూడా కొంత భాగం అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిపోయింది. అటవీ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో పరిస్థితులను పరిశీలించి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలి. కృష్ణా నది సముద్రంలో కలిసే హంసలదీవి పవిత్రాగర సంగమ ప్రాంతానికి ప్రజలు వెళ్లేందుకు అటవీ శాఖ కొంత రుసుము వసూలు చేస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. హిందువులంతా ఈ ప్రాంతాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. వసూలు చేస్తున్న రుసుము తక్కువే అయినప్పటికీ భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం కాబట్టి అటవీశాఖ అధికారులు ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలి” అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్, జిల్లా అటవీశాఖ అధికారులు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# ఉన్నత విద్యలో పాఠ్యప్రణాళికప్రక్షాళనకు చర్యలు

ఉండవల్లి (మనసులో మాట) : ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పరిపాలనకు సంబంధించి యూనిఫైడ్ యాక్ట్ రూపొందించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉన్నత విద్య, ఇంటర్మీడియట్ విద్యపై అధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కళాశాలల్లో నాలుగేళ్ల పాటు ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగాలు లభించడం లేదు. అమీర్ పేటలో నాలుగు నెలల కోచింగ్ తో విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నత విద్య పాఠ్యప్రణాళికను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. ఐటిఐలు, యూనివర్సిటీలను నవంబర్ లోగా పరిశ్రమలతో అనుసంధానానికి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి అధికారును ఆదేశించారు. ప్రైవేటు కాలేజీలను కూడా నైపుణ్యం పోర్టల్ తో అనుసంధానం చేసి ప్రాంగణ నియామకాలకు గ్యారంటీ ఇవ్వాలని, కళాశాలల్లో తప్పనిసరిగా ముఖ ఆధారిత హాజరుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కేజీ నుంచి పీజీ వరకు స్టూడెంట్ ట్రాకింగ్ వ్యవస్థను సమర్థంగా రూపొందించాలని, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీపైనా సమావేశంలో చర్చించారు. సమర్ధ్, ఈ –గవర్నెన్స్ పైనా సమావేశంలో చర్చించారు. యూనివర్సిటీలు, ఐటిఐ, ట్రిపుల్ ఐటీల్లో ప్రాంగణ నియామకాలపై ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. విద్యార్థుల వందశాతం ప్రాంగణ నియామకాలకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అన్ని యూనివర్సిటీల్లో స్టూటెండ్ ఫీడ్ బ్యాక్ మెకానిజం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణతా శాతం పెంపునకు చర్యలు చేపట్టండి**

ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణతా శాతం పెంపునకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఇంటర్ విద్యపై ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇంటర్ లో చేపట్టిన సంస్కరణలను ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. ఇకపై అన్ని గ్రూపులకు వారాంతపు పరీక్షలు నిర్వహించడంతో పాటు ట్రాకింగ్ వ్యవస్థను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వృత్తి విద్య కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులను ట్రాకింగ్ చేయాలి. ప్రైవేటు కాలేజీలకు అనుమతులపై కాలపరిమితి ఉండాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంపైనా మంత్రి సమీక్షించారు. ఈ ఏడాది 25 లక్షల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఈ దిశగా చర్యలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. ప్రైవేటు యూనివర్సిటీలపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.మధుమూర్తి, కళాశాల విద్యాశాఖ డైరక్టర్ నారాయణ భరత్ గుప్త తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు ఆదరణ 3.0 ద్వారా ఆధునిక పరికరాలు

అమరావతి (మనసులో మాట):బీసీలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆదరణ 3.0 ద్వారా ఆధునిక పనిముట్లు అందిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్ లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుధవారం బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, కుల సంఘాలు, డైరెక్టర్లతో ఆదరణ 3.0 పథకం అమలుపై మూడు రోజుల వర్క్ షాప్ ముగింపు కార్యక్రమానికి మంత్రి ఎస్. సవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, కుల సంఘాలు, డైరెక్టర్లు అందించిన సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని ఆదరణ 3.0 పథకాన్ని అమలు చేసేలా కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు పాలనలో పెద్ద పీట వేస్తుందని అందుకే వారికి అనేక కార్పొరేషన్స్ పదవులను అందివ్వడం జరిగిందన్నారు. కుల, చేతివృత్తులు వారికి ఆధునిక పరికరాలతో శాశ్వత ఉపాధి కల్పన కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గత రెండు రోజులుగా ఈ వర్క్ షాపులో 17 మంది చైర్మన్లు, డైరెక్టర్లతో సమావేశం కావడం జరిగిందని, వారి నుంచి అనేక విషయాలు తెలుసుకున్నామన్నారు. కార్పొరేషన్ చైర్మన్ల గౌరవానికి భంగం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు లభించేలా ప్రాధాన్యతనిచ్చారన్నారు. నాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్.టీ.రామారావు, నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో బీసీ కులాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. బీసీ బిడ్డలకు ఆరోగ్య భద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్న విషయాన్ని మరచిపోకూడదన్నారు. నిరుద్యోగ యువతకు వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి ఉచితంగా కోచింగ్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. క్షేత్రస్థాయి నుంచి యూనిట్ల ఏర్పాటుల్లో ఆధునిక పరికరాల అందజేసే అం శంపై వివరాలు సేకరించటం జరిగిందన్నారు. ఏ వృత్తిదా రుడు ఎటువంటి పరికరాలు ఆశిస్తున్నారనే విషయమై సర్వే రూపంలో ఒక నివేదిక రూపొందించటం జరిగిందని దానిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు అందిస్తామన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

అంతకుముందు 17 బీసీ కార్పొరేషన్ల చైర్మన్లతో మంత్రి సవిత సమావేశమయ్యారు. ఆదరణ 3.0 అమలుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంతో పాటు చైర్మన్లు, డైరెక్టర్లకు వారి గౌరవాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కార్పొరేషన్ల పాలక మండళ్లను ఉత్సవ విగ్రహాల మాదిరిగా కాకుండా వారికి బాధ్యతలు కూడా అప్పజెబుతామన్నారు. 16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత చైర్మన్లపైనా, డైరెక్టర్లపైనా ఉందన్నారు. అనంతరం ఆయా కార్పొరేషన్ల వారీగా మంత్రి ముఖాముఖి సమావేశం నిర్వహించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ, ఆయా బీసీ కులాల కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, బీసీ సంక్షేమ శాఖాధికారులు, తదితరలు పాల్గొన్నారు.

ఇవే సమస్యలు...

–ప్రజా రాజధాని అమరావతిలో 10ఎకరాల స్థలం కేటాయించాలి

–100 అడుగుల విశ్వకర్మ ప్రతిమ, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయాలి

–దేవదాయ శాఖ పరిధిలోని పాలక మండలిలో కమిటీ సభ్యులుగా విశ్వబ్రాహ్మణులకు అవకాశం కల్పించాలి

–ప్రతీ నియోజకవర్గంలో బీసీ భవన్ లు నిర్మించాలి

–50ఏళ్లు నిండిన చేతి వృత్తుల వారికి పెంక్షన్ ఇవ్వాలి

–కార్పెంటర్ లకు ఫారెస్ట్ అధికారుల, బంగారం పని చేసేవారికి పోలీసుల వేధింపులు ఆపాలి

–శిల్పులకు జీఎస్టీ నుండి మినహాయింపు ఇవ్వాలి

–శిల్పశాలల నిర్మాణం కొరకు 0.50 సెంట్లు స్థలం కేటాయించాలి

# విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించండి

**కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ వినతి**



రాష్ట్రంలో ఉన్న సుమారు 25 లక్షల మంది విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. మంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పార్వతమ్మ తెలిపారు. అదేవిధంగా కార్పెంటర్ లు ఫారెస్ట్ అధికారుల వేధింపులు, స్వర్ణకారులు ఎదుర్కొంటున్న పోలీస్ కేసుల నుండి విముక్తి కల్పించాలని హోంమంత్రి అనిత ను కోరుతూ పార్వతమ్మ వినతిపత్రం సమర్పించారు.

# ఏసీబీ ఎటాక్

మొదటి పేజీ తరువాయి

కార్యాలయాల్లో ఏకకాలంలో తనిఖీలు నిర్వ హించడం ఆయా శాఖల అధికారుల్లో కలకలం రేగింది. నేడు కూడా పలుచోట్ల తనిఖీలు కొనసా గనున్నట్లు తెలుస్తుంది. రిజిస్ట్రార్ల అవినీతి వల్లే పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని.. భూముల వివాదాలు పెరిగిపోతున్నాయన్న ఫిర్యా దులు ఎక్కువగా వస్తున్నాయి. చాలా చోట్ల వ్యవ హారాలను మొత్తం ప్రైవేటు వ్యక్తులే చక్క బెడుతున్నారు. ఇలాంటి వ్యవహారాలన్నింటికీ చెక్ పెట్టడానికి ప్రభుత్వం సంస్కరణలు తీసుకువచ్చే అవకాశాలు ఉన్నాయి.

## అమెరికాలో ఘోర విమాన ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

కనిపించింది. ఆ తర్వాత విమానం నేల నుండి కొద్దిగా పైకి లేచి, భారీ అగ్నిగోళంగా కూలిపోయి పేలిపోయింది.రన్వే చివర పక్కన ఉన్న భవనం తుడిచిపెట్టిన పైకప్పు భాగాలను కూడా వీడియో వెల్లడించింది. మంగళవారం రాత్రి మృతుల సంఖ్య కనీసం ఏడుకు పెరిగిందని, మరణించిన వారిలో నలుగురు విమానంలో లేరని అధికారులు తెలిపారు. గాయపడిన 11 మందిలో కొందరికి ముఖ్యమైన గాయాలు అయ్యాయని కెంటుకీ గవర్నర్ ఆండీ బెషీర్తెలిపారు. ప్రమాద చిత్రాలు, వీడియో చూసిన ఎవరికైనా ఈ ప్రమాదం ఎంత హింసాత్మకమో తెలుస్తుందని కెంటుకీ గవర్నర్(పేర్కొన్నారు. 1991లో తయారు చేయబడిన మెక్డొనెల్ డగ్లస్ 11విమానంలో ఉన్న ముగ్గురు సిబ్బంది స్థితి తనకు తెలియదని బెషీర్ చెప్పారు. యుపీఎస్ అతిపెద్ద ప్యాకేజీ నిర్వహణ సౌకర్యం లూయిస్విల్లేలో ఉంది. కంపెనీ మంగళవారం రాత్రి కేంద్రంలో ప్యాకేజీ క్రమబద్ధీకరణను నిలిపివేసినట్లు ప్రకటించింది. అది ఎప్పుడు తిరిగి ప్రారంభమవుతుందో చెప్పలేదు. ఈ హబ్ వేలాది మంది కార్మికులను నియమించింది. 300 రోజువారీ విమానాలను కలిగి ఉంది. గంటకు 400,000 కంటే ఎక్కువ ప్యాకేజీలను క్రమబద్ధీకరిస్తోందని అధికారులు పేర్కొన్నారు.

## బీహార్‌లో నేడు మొదటి దశ ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని 36,733 బూత్‌లలో మొదటి దశ ఓటింగ్ జరుగుతుంది. ఎన్నికల కమిషన్ ప్రకారం, మొదటి దశలో 121 నియోజకవర్గాల్లోని 3.75 కోట్ల మంది ఓటర్లలో 10.72 లక్షలు కొత్త ఓటర్లు ఉన్నారు. 18–19 సంవత్సరాల మధ్య వయస్సు గల జనరల్ సి ఓటర్ల సంఖ్య 7.38 లక్షలుస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (%ా×=%) తర్వాత అసెంబ్లీ ఎన్నికలు కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. బిజెపి, ఆర్.జే.డిల పాలనలో బీహార్ కు జరిగినది ఏమీ లేదు. డబుల్ ఇంజన్ అని ప్రచారం చేస్తూ విద్య, ఆరోగ్యం, ఉపాధి కల్పన వంటి అంశాలలో పూర్తిగా విఫలమయ్యాయిగత బీహార్ ఎన్నికలలో ఆర్.జె.డి అత్యధికంగా 23.11 శాతం ఓట్లు పొందగా, బిజెపి 19.46 శాతం, జెడియు 15.39 శాతం, కాంగ్రెస్ 9.48 శాతం, వామపక్షాలు 4.64 శాతంఓట్లు పొందాయి. ఫ్రంట్‌ల మధ్య 12,000 ఓట్ల తేడా ఉంది.

## ప్రధాని మోదీని కలిసిన టీమ్ఇండియా మహిళా ఛాంపియన్లు

దిల్లీ: వన్డే ప్రపంచకప్ గెలిచిన టీమ్ఇండియా మహిళా జట్టు సభ్యులకు ప్రధాని నరేంద్ర మోదీ తన నివాసంలో ఆతిథ్యం ఇచ్చారు. జట్టు సభ్యులను అభినందించారు. వరుసగా మూడు ఓటముల తర్వాత టీమ్ఇండియా అద్భుతమైన పునరాగమనం చేసిందని ఈ సందర్భంగా ప్రధాని కొనియాడారు.

# ఫిలిప్పీన్స్‌లో కల్మేగి బీభత్సం

మొదటి పేజీ తరువాయి

తుఫాన్ ప్ర భావంతో భారీ జన, ఆస్తి నష్టం సంభవించింది. ఈ తుఫాన్ విధ్వంసం అంచనాలకు అందని విధంగా ఉందని అక్కడి అధికారు లు పేర్కొంటున్నారు. అధికారకంగానే 66 మంది ప్రజలు మరణించారు. గుయిమారస్ ప్రావిన్స్‌లోని జోర్డాన్ పట్టణంలో 160 కిలోమీటర్ల వేగంతో భీకర గాలులు వీయడంతో నగరంలోని వందల సంఖ్యలో ఇళ్లు నేలమట్టమయ్యాయి.ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. భారీ గాలులతో పాటు కుంటు పోత వర్షంతో నగరం జలమయమైంది. పెద్ద ఎత్తున వరదలు రావడంతో 100 మం ది వరకు చనిపోయారు. చాలామంది వరదలకు కొట్టుకుపోయారు. జోర్డాన్ సిటీ, అగు సాన్ డెల్ సుర్ ప్రావిన్స్‌లో పడిన వర్షానికి వేలాది కార్లు కొట్టుకుపోయాయి. ఇళ్ల పైకప్పులు ఎగిరిపోవటం.. ఇళ్లు కూలిపోవడం తో జనం రోడ్డు పాలయ్యారు.వారి బాధ వర్ణనాతీతం. వర్షం, గాలుల నుంచి తలదాచుకునేందుకు అవకాశం లేకుండా పోయింది.కాగా తుఫాన్‌కు 66 మంది మృతి చెందినట్లు, మరో 30 మంది ఆచూకీ లేదని,వారి కోసం గాలిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. సహాయ చర్యల్లో భాగంగా ఐదుగురు సిబ్బందితో వచ్చిన ఆర్మీ హెలికాప్టర్ లోరె టో పట్టణం సమీపంలో కూలిపోయింది. వాతావరణం అనుకూలించకపోవడంతోనే ఇలా జరిగిందని ఆర్మీ ప్రకటించింది. దీంతో సహాయ చర్యలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. ఫిలిప్పీన్స్ దేశంలో ఈ ఏడాదిలోనే ఇప్పటి వరకు 20 తుఫాన్లు చుట్టుముట్టాయి.

# గిరిపై కొత్త వెలుగు

అమరావతి (మనసులో మాట):ప్రపంచానికి దూరంగా విసిరేసినట్టు అడవిలో ఉండే ‘గూడెం’ అనే గ్రామం అది. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం రొంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉంది. గూడెం గ్రామ ప్రజల ఇళ్ళలో నేటి వరకూ విద్యుత్తు వెలుగులు లేవు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలైనా వారు పడుతున్న వెతలు బాహ్య ప్రపంచానికి తెలియవు. అలాంటి గిరిపుత్రుల సమస్యను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మనసుతో అర్థం చేసుకున్నారు. ఐదు నెలల్లోనే ఆ గిరిజన గ్రామంలో వెలుగులు నింపారు. గిరిపుత్రుల ముఖాల్లో ఆనంద కాంతులు వెల్లివిరిసేలా చేశారు. బుధవారం ఆ గ్రామంలో ఉన్న 17 ఇళ్ళకీ విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చారు. కార్తీక పౌర్ణమి రోజున బయట వెన్నెల కాంతులు... గూడెం ప్రజల ఇళ్ళలో విద్యుత్తు కాంతులు ప్రసరించాయి.

ఉప ముఖ్యమంత్రికి వినతులు..

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం రొంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గూడెం గ్రామం ఉంది. మండల కేంద్రానికి 50 కిలోమీటర్ల దూరంలో 17 ఆవాసాలతో ఉంది ఆ గ్రామం. గూడెంలో నివసించే గిరిపుత్రులకు రహదారులు, రక్షిత తాగునీరు, విద్యుత్తు వంటి కనీస మౌలిక వసతులు అందటం లేదు. బాహ్య ప్రపంచంతో వీరి సంబంధాలు అంతంత మాత్రమే. పగటి వేళల్లో ఉపాధి కోసం బయటకు వచ్చే గూడెం గ్రామస్తులు, రాత్రిళ్లు బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీసేవారు. అడవి జంతువులు వచ్చి తమ ఊరి మీద పడతాయేమోనని భయంతో బిక్కుబిక్కుమంటూ బతికేవారు. గతంలో ఎన్నోమార్లు అధికారులకు తమ సమస్యను చెప్పుకున్నా పరిష్కారం లభించలేదు. అయిదు నెలల కిందట రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తమ సమస్యను తీసుకువచ్చారు. అడవి తల్లి బాటతో గిరి పుత్రుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న మీరు మా గ్రామంలో విద్యుత్తు కాంతులు నింపమంటూ కోరారు. తన ముందుకు వచ్చిన సమస్యను పరిష్కరించి విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వాలని అల్లూరి జిల్లా కలెక్టర్ కి స్పష్టం చేశారు. 17 ఆవాసాల కోసం 9.6 కిలోమీటర్ల పొడవునా అడవులు, కొండల్లో విద్యుత్తు లైన్లు వేయాలి. సుమారు రూ. 80 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారు. దీంతో వారికో దారి చూపేందుకు ముందున్న దారులను పవన్ కళ్యాణ్ వెతికారు. ఈ సమస్యను రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కి, ఏపీ జెన్కో సీఎండీలకు తెలియజేశారు. అవసరం అయితే కేంద్ర ప్రభుత్వ సాయం తీసుకుని తక్షణం సమస్య పరిష్కరించాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి సూచనతో భారత ఇంధన మంత్రిత్వ శాఖ పరిధిలోని నాన్ పీవీజీటీ పథకం ద్వారా ఆ గిరిజన గ్రామంలో విద్యుత్తు శాఖ వెలుగులు నింపింది.

9.6 కి.మీ... 217 స్తంభాలు..

రూ. 80 లక్షలకు పైగా అంచనా వ్యయంతో సుమారు 9.6 కిలోమీటర్ల మేర, 217 విద్యుత్తు స్తంభాలు వేసుకుంటూ వెళ్లి 17 ఆవాసాలకు విద్యుత్తు సరఫరా ఇచ్చారు. ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా సోలార్ ప్యానళ్లు కూడా ఏర్పాటు చేసి ప్రత్యేక ట్రాన్స్ ఫార్మర్ కి అనుసంధానించారు.

గూడెం గ్రామానికి విద్యుత్తు లైను వేసేందుకు విద్యుత్తు శాఖ ఒక యజ్ఞమే చేసింది. విద్యుత్తు స్తంభాల రవాణా, పాతడం వంటి పనులు అత్యంత క్లిష్ట పరిస్థితుల మధ్య పూర్తి చేశారు. మానవ వనరులను ఉపయోగించి స్తంభాలు రవాణా చేయడం, రాతి కొండలను తవ్వేందుకు ప్రత్యేక బృందాలను రోజుల్లోనే పనులు విజయవంతంగా పూర్తి చేశారు. పీఎం జన్మన్ పథకం కింద రూ.10.22 లక్షలతో సోలార్, పవన విద్యుత్తుతో కూడిన హైబ్రిడ్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గిరిజన గ్రామాల్లో మొట్ట మొదటిసారి ఈ తరహా గ్రిడ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఒక్కో ఇంటికీ ఐదు బల్బులు, ఒక ఫ్యాన్ కూడా అందించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రజలు నివసించే శిఖర ప్రాంతంలో విద్యుత్తు వెలుగులను నింపేలా నిధులు కేటాయించిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తుందని చెప్పడానికి గూడెం గ్రామంలోని ఇళ్లకు విద్యుత్తు సరఫరా చేయడమే నిదర్శనం అన్నారు.

# ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్

మంగళగిరి(మనసులోమాట )నవంబర్ 5: ఇకపై ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్ నిర్వహించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేసారు. నియోజకవర్గాల్లో సరిగ్గా గ్రీవెన్స్ నిర్వహించకపోవడం, ప్రజల సమస్యలు సరైన రీతిలో పరిష్కరించక పోవడం వల్లే లోకేష్ నిర్వహించే ప్రజాదర్బార్ కు 4 వేలు వినతులు వచ్చి నాయకులతో బుధవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన పార్టీ ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలతో ఆయన మాట్లాడుతూ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఇకపై ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్ నిర్వహించాలన్నారు. అదే రోజు స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈనెల 15వ తేది లోపు గ్రామస్థాయి కమిటీల నుంచి నియోజకవర్గ కమిటీలవరకు పార్టీ నియామకాలు పూర్తి చేయాలని ఆదేశించారు. 15వ తేది లోపు పూర్తి చేయలేకపోతే జాతీయ అధ్యక్షులు సీఎం చంద్రబాబు ఎదుట హాజరుకావాల్సి ఉంటుందని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అంటే ఒక సంస్కృతి. క్రమశిక్షణకు మారు పేరన్నారు. అలాంటి పార్టీకి కొందరి నాయకుల వలన చెడ్డపేరు వస్తుందని, పార్టీ ఆదేశాలును దిక్కరించి లైన్ దాటి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారు ప్రవర్తన మార్చుకోవాలని, మరలా పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో పార్టీ నాయకులు సఫలం కావాలి, దానికి తగ్గట్టు నియోజకవర్గాల్లో కార్యక్రమాల్లో నిర్వహించాలన్నారు. క్యాడర్ ను కలుపుకుంటూ క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలని సూచించారు. కూటమి నేతల మధ్య విభేదాలు సృష్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తుందని దానిని దృష్టిలో పెట్టుకొని అందరూ సఖ్యతతో పనిచేయాలన్నారు.

# గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్‌కు 'వరల్డ్ లీడర్ ఫర్ పీస్ అండ్ సెక్యూరిటీ' అవార్డు

**బోస్టన్,నవంబర్ 5 (మనసులో మాట)** ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ '2025 వరల్డ్ లీడర్ ఫర్ పీస్ అండ్ సెక్యూరిటీ' అవార్డును అందుకున్నారు. బోస్టన్ గ్లోబల్ ఫోరం వరల్డ్ సొసైటీ ఆధ్వర్యంలో అమెరికాలోని బోస్టన్‌లో ఆయన్ను ఘనంగా సన్మానించారు. భారత్‌తో పాటు ప్రపంచంలో శాంతి, పరిరక్షణ, నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో ఆయన చేసిన కృషికి గాను ఈ పురస్కారంతో గౌరవించారు. వరల్డ్ లీడర్ ఫర్ పీస్ అండ్ సెక్యూరిటీ అవార్డు పదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 2025 సంవత్సరానికి గాను గురుదేవ్‌ను ఎంపిక చేశారు. ఈ అవార్డును ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచ శాంతికి సంబంధించి నైతిక, వ్యూహాత్మక మూలాలను బలోపేతం చేసిన అసాధారణ వ్యక్తులను సన్మానిస్తున్నారు. గతంలో ఈ పురస్కారం అందుకున్న ప్రముఖుల జాబితాలో జపాన్ మాజీ ప్రధాని షింజో అబే, జర్మనీ అప్పటి ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్ (2015), ఐరాస



మాజీ సెక్రటరీ జనరల్ బాన్‌కీ మూన్ (2016), ఫిన్‌లాండ్ మాజీ అధ్యక్షుడు సౌలి నీనిస్టో (2018), ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ (2022), ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ (2024) ఉన్నారు. ఈ అవార్డు ఏర్పాటై పదేళ్లు అయిన సందర్భంగా గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్‌ను సత్కరించిన బోస్టన్ గ్లోబల్ ఫోరం .. 21వ శతాబ్దం శాంతి, అంతర్గత సామరస్యం, మతాంతర చర్చలు, ఎథికల్ టెక్నాలజీపై నిర్మితం కావాలని పునరుద్ఘాటించింది. శాంతి, సమన్వయం, ప్రపంచ నాయకత్వాన్ని ముందుకు తీసుకెళ్లడం ద్వారా 180 దేశాల్లో మానవతా ప్రభావం, ఏఐ, డిజిటల్ యుగంలో నైతిక మార్గదర్శనం చేసినందుకు గాను ఈ గుర్తింపు పొందినట్లు పేర్కొంది. వ్యక్తిగతంగా ఆయన అనేక ఘర్షణ ప్రభావిత ప్రాంతాల్లో మధ్యవర్తిత్వం వహించారని తెలిపింది. కొలంబియాలో గురుదేవ్ ప్రమేయంతో ఎఫ్ఏఆర్‌సీ, ప్రభుత్వం మధ్య 52 ఏళ్ల సాయుధ సంఘర్షణకు ముగింపు పలికిందన్నారు. ఇరాక్, శ్రీలంక, మయన్మార్, వెనిజులాల్లోనూ ఆయన మానవత్వంతో విభిన్న వర్గాల్లో విశ్వాసం పెంపొందించి ఏకతాటిపైకి తీసుకురావడంలో కృషిచేశారు. కశ్మీర్‌లో అనేకమందిని హింసను త్యజించి సమాజంలో తిరిగి కలిసిపోయేలా కృషి చేశారని బోస్టన్ గ్లోబల్ ఫోరం సహ వ్యవస్థాపకుడు, సీఈవో అన్స్ తువాన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# సామూహిక వీసాల రద్దు'.. అధికారాల కోసం కెనడా ప్రయత్నాలు




కెనడా వీసా మోసాలను అరికట్టేందుకు కెనడా (మరిన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా భారత్, బంగ్లాదేశ్ నుంచి వీసా మోసాలు పెరుగుతున్నాయన్న అనుమానాల నేపథ్యంలో సామూహికంగా వీసాలను రద్దు చేసే అధికారాల కోసం కెనడా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి అమెరికా సంస్థలతో కలిసి ఇమిగ్రేషన్, రెఫ్యూజీ, సిటిజన్‌షిప్ కెనడా (ఐఆర్‌సీసీ), కెనడా బోర్డర్ సర్వీసెస్ ఏజెన్సీ (సీబీఎస్ఏ)లు ఇమిగ్రేషన్ మంత్రిత్వశాఖకు ఇప్పటికే ఓ ప్రజెంటేషన్ ఇచ్చినట్లు సీబీసీ వార్తా కథనం వెల్లడించింది. మోసపూరిత విజిటర్ వీసా దరఖాస్తులను గుర్తించి రద్దు చేయడమే దీని ఉద్దేశంగా పేర్కొందిమోసపూరిత విజిటింగ్ వీసా దరఖాస్తులను తిరస్కరించడం, రద్దు చేయడం కోసం కెనడా సంస్థలు-అమెరికా భాగస్వామ్యపక్షాలు ఓ వర్కింగ్ గ్రూపుగా ఏర్పడినట్లు ఆ ప్రజెంటేషన్ ద్వారా తెలిసినట్లు తాజా నివేదిక వెల్లడించింది. భారత్, బంగ్లాదేశ్ నుంచి వచ్చే వీసా దరఖాస్తులను అందులో ప్రముఖంగా ప్రస్తావించినట్లు తెలిపింది. ఎటువంటి సందర్భాల్లో సామూహిక వీసా రద్దు అధికారాలు ఉపయోగించాలనే అంశాలను వివరించినట్లు సమాచారం. మహమ్మారి, యుద్ధం తదితర అంశాలను ఉదాహరణగా పేర్కొన్నట్లు తెలిసింది. అంతేకాదు.. దీనికి సంబంధించిన ప్రతిపాదిత బిల్లు పార్లమెంటులోనూ ప్రవేశపెట్టినట్లు తెలుస్తోందివర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా.. ఈ బిల్లుపై దాదాపు 300 స్వచ్ఛంద సంస్థలు ఆందోళనలు వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ తరహాలో వీసాలను రద్దు చేయడమనేది 'సామూహిక బహిష్కరణ కార్యక్రమాన్ని' చేపట్టేందుకు ప్రభుత్వానికి వీలు కల్పిస్తుందని మైగ్రెంట్ రైట్స్ నెట్‌వర్క్ పేర్కొంది. పెరుగుతున్న పెండింగ్ వీసా దరఖాస్తులను తగ్గించేందుకు ప్రభుత్వం ఈ ప్రయత్నాలు చేస్తున్నట్లే కనిపిస్తోందని ఇమిగ్రేషన్ న్యాయవాదులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు అంతర్జాతీయ విద్యార్థి వీసా కార్యక్రమాన్ని కఠినతరం చేస్తున్న కెనడా.. విదేశీ విద్యార్థుల వీసాలు భారీగా తిరస్కరిస్తున్నట్లు వెల్లడవుతోంది. అధికారిక లెక్కల ప్రకారం.. ఇటీవల భారతీయ విద్యార్థులు చేసుకున్న దరఖాస్తుల్లో 74శాతం తిరస్కరణకు గురయ్యాయి. అంతకుముందు ఇది 32శాతంగా ఉంది. ఇదే సమయంలో చైనా విద్యార్థి వీసాల తిరస్కరణ రేటు 24 శాతంగా ఉండగా.. మిగతా దేశాలవి 40 శాతం మాత్రమే ఉండటం గమనార్హం.

## హాస్టల్ టాయిలెట్‌లో స్పై కెమెరాలు ..
# ఆందోళనకు దిగిన రెండువేల మంది మహిళలు



**బెంగళూరు,నవంబర్ 5 (మనసులో మాట):** మహిళల వసతి గృహం టాయిలెట్‌లో స్పై కెమెరాలు అమర్చిన ఘటన కలకలం సృష్టిస్తోంది. మంగళ వారం రాత్రి ఒక టాయిలెట్‌లో వాటిని గుర్తించిన మహిళలు ఆందోళనకు దిగారు. తమిళనాడులోని క్రిష్ణగిరి జిల్లాలో ఈ ఘటన వెలుగుచూసింది. ఈ ప్రాంతం కర్ణాటకకు సమీపంలో ఉంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం..ఒక ప్రముఖ సంస్థ తమ ఉద్యోగుల కోసం వసతి గృహాన్ని నిర్వహిస్తోంది. అక్కడే ఉంటున్న ఒడిశాకు చెందిన ఒక మహిళాఉద్యోగి ఈ కెమెరాలను అమర్చింది. రహస్యంగా వీడియోలు చిత్రీకరిస్తోంది. ఆ హాస్టల్‌లోనే ఉంటున్న మరో మహిళకు ఆమె కదలికలపై అనుమానం వచ్చింది. తన అనుమానాన్ని నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లింది. వారు వెతకడంతో ఈ కెమెరాల గుట్టు బయటపడింది. ఈ విషయం బయటికి పొక్కడంతో తీవ్ర కలకలం రేగింది. అక్కడ వసతి పొందుతున్న సుమారు రెండువేల మంది మహిళలు ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు నిందితురాలిని అరెస్టు చేశారు. ఈ ఘటనపై సదరు ప్రైవేటు సంస్థ నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. నిందితురాలు ఇంకా ఏమైనా వీడియోలు రికార్డు చేసిందా..? ఇందులో ఇంకెవరి ప్రమేయం ఉందనే దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆ ఫుటేజీని ఆమె తన స్నేహితుడికి పంపాలని ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది.

# భూమిహార్..
# బీహార్‌లో పరస్పర వార్





**బిహార్,నవంబర్ 5 (మనసులో మాట)** బిహార్‌లో గతంతో పోలిస్తే కాస్త భిన్నమైన రాజకీయ వాతావరణం నెలకొన్నప్పటికీ.. కొన్ని ప్రాంతాల్లో మాత్రం అంగబలం, ఆధిపత్య పోరే స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా రాష్ట్రంలో కీలకంగా ఉన్న భూమిహార్ సామాజిక వర్గంలో ఈ పోరు ఆసక్తిగా మారింది. మొకామా వంటి ప్రాంతాల్లో రాజకీయ వైరం కొనసాగుతుండగా.. అనేక ప్రాంతాల్లో ఈ వర్గానికి చెందిన వారే ప్రత్యర్థులుగా ఉండటం ఆసక్తిగా మారింది.రాష్ట్రంలో భూమిహార్‌లు కేవలం 2.9శాతం ఉన్నప్పటికీ అన్ని పార్టీలూ ఈ సామాజిక వర్గానికి చేరువయ్యేందుకు ప్రయత్నిస్తుంటాయి. వారి చారిత్రక నేపథ్యమే అందుకు కారణం. వీరివి భూస్వామ్య కుటుంబాలు. జమీందార్లుగా కొనసాగిన వీరిని.. అగ్రవర్ణాలుగా పరిగణిస్తుంటారు. ఈ సామాజిక వర్గం నుంచి అనేక మంది విద్యావేత్తలు, మేధావులు, రాజకీయ నేతలు ఉన్నత స్థాయికి ఎదిగారు. బిహార్ తొలి ముఖ్యమంత్రి శ్రీ కృష్ణ సింహ కూడా ఇదే వర్గానికి చెందిన వారు. భూమిహార్‌లు సాధారణంగా భాజపాకు మద్దతుగా ఉంటారు.వీరే ప్రత్యర్థులు.ఈసారి ఎన్డీయే ఈ సామాజిక వర్గానికి చెందిన దాదాపు 32 మందికి టికెట్లు ఇచ్చినట్లు తెలుస్తోంది. అటు తాము ఓబీసీ పార్టీలుగా ప్రకటించుకునే కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాల సారథ్యంలోని 'మహాగఠ్‌బంధన్' 15 మందికి అవకాశం కల్పించింది. మొకామా, కెసువా, బార్బిఘా, బెగుసరాయ్, మటిహాని, బిక్రమ్, లఖిసరాయ్ సహా పలు నియోజకవర్గాల్లో ఈ వర్గం వారు ఒకరిపై ఒకరు తలపడుతున్నారు. బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ సిన్హాపై కాంగ్రెస్ అమరేష్ అనీష్‌ను బరిలో నిలిపింది. లఖిసరాయ్ నుంచి పోటీ చేస్తున్నారు. బిక్రమ్ స్థానం నుంచి భాజపా సిట్టింగ్ ఎమ్మెల్యే సిద్ధార్థ్ సౌరభ్ పోటీలో ఉండగా.. అనిల్ కుమార్‌ను కాంగ్రెస్ బరిలో దింపింది. సిద్ధార్థ్ సౌరభ్ గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా చేశారు.మొకామాలో వర్గపోరు..మొకామాకు చెందిన అనంత్ సింగ్, సురజ్‌భన్ సింగ్‌లకు దశాబ్దాల నేర చరిత్ర ఉంది. ఇద్దరూ భూమిహార్ వర్గానికి చెందినవారే. 1980 దశకంలో నేర సామ్రాజ్యంలో పాఠాలు నేర్చుకున్న ఇద్దరూ.. రాజకీయాల్లోకి ప్రవేశించి ఇక్కడా ప్రత్యర్థులుగా కొనసాగుతున్నారు.ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నవేళ.. జన్ సురాజ్ మద్దతుదారు (దులార్ చంద్) హత్యకు గురికావడం కలకలం రేపింది. ఈ కేసులో ప్రస్తుతం జేడీయూ అభ్యర్థిగా ఉన్న అనంత్ సింగ్ అరెస్టుతో వీరి మధ్య వర్గపోరు మరోసారి తేటతెల్లమైంది.

# పంజాబ్‌లో కబడ్డీ ప్లేయర్ కాల్చివేత: బిష్ణోయ్ గ్యాంగ్ ఘాతుకం

**పంజాబ్ నవంబర్ 5 (మనసులో మాట):**పంజాబ్‌లోని లుధియానాలో ఓ కబడ్డీ ప్లేయర్ దారుణ హత్యకు గురయ్యాడు. లుధియానా జిల్లాలోని సమ్రాలా బ్లాక్‌లో కబడ్డీ ఆటగాడు గుర్వీందర్ సింగ్‌ను దుండగులు కాల్చి చంపారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ( అన్మోల్ బిష్ణోయ్ పేరిట సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. గుర్వీందర్ సింగ్‌ను తమ గ్యాంగ్‌కు చెందిన కరణ్, తేజ్ చక్ అనే వ్యక్తులు హత్య చేసినట్లే అందులో పేర్కొంది. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపుచర్యలు చేపట్టారు.ఇదిలాఉండగా ఇటీవల కెనడా లో హత్యకు గురైన భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త దర్శన్‌సింగ్ సహాసిని తామే చంపినట్లు ఇటీవల బిష్ణోయ్ గ్యాంగ్ అంగీకరించింది. అతడు తమకు డబ్బులు ఇవ్వకపోవడంతో హత్య చేసినట్లు వెల్లడించింది. కెనడాలోని పంజాబీ గాయకుడు చాని నట్టన్ ఇంటి వెలుపల జరిగిన కాల్పులకు కూడా బాధ్యత వహించిందికాగా అక్టోబర్ 31న



లుధియానాకు చెందిన 26 ఏళ్ల కబడ్డీ ఆటగాడు తేజ్‌పాల్ సింగ్ హత్యకు గురయ్యాడు. స్నేహితులతో కలిసి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో వారితో గొడవ జరగడంతో తేజ్‌పాల్ స్నేహితులే అతడిని హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. పంజాబ్‌లో వరుసగా జరుగుతున్న హింసాత్మక ఘటనలపై అక్కడి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ట్రంప్-జిన్‌పింగ్ మీటింగ్ ఎఫెక్ట్: చైనా కీలక నిర్ణయం

**అమెరికా,నవంబర్ 5 (మనసులో మాట)** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్- చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల భేటీ తర్వాత రెండు దేశాల మధ్య ట్రేడ్‌వార్ కాస్త సద్దుమణిగింది. ఆ ఫలితంగా సుంకాల విషయంలో కీలక నిర్ణయాలు వెలువడుతున్నాయి. అమెరికా వస్తువులపై ఉన్న అదనపు 24 శాతం సుంకాల సస్పెన్షన్‌ను పొడిగిస్తున్నట్లు చైనా ప్రకటించింది. ఈ పొడిగింపు ఏడాది పాటు అమల్లో ఉండనుంది. పది శాతం టారిఫ్ మాత్రం కొనసాగనుంది. నవంబర్ 10 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుందిగత నెల చివర్లో డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్‌ల భేటీ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిన సంగతి తెలిసిందే. గతవారం దక్షిణ కొరియా వేదికగా వీరిద్దరూ సమావేశమయ్యారు. "జిన్‌పింగ్ తో భేటీ అద్భుతంగా జరిగింది. మా సమావేశంలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. ఫెంటనిల్ తయారీలో వాడే ముడి ఉత్పత్తుల రవాణాను కట్టడి చేసేందుకు జిన్‌పింగ్ తీవ్రంగా శ్రమిస్తారని నేను విశ్వసిస్తున్నా. అందుకే ఫెంటనిల్ పేరుతో చైనా పై విధించిన 20శాతం సుంకాలను 10శాతానికి తగ్గిస్తున్నాదీంతో బీజింగ్‌పై మొత్తం టారిఫ్‌లు 57శాతం నుంచి 47శాతానికి



దిగి రానున్నాయి. ఇక, అమెరికా సోయాబీన్ ఉత్పత్తుల కొనుగోళ్లను చైనా తక్షణమే పునరుద్ధరించేందుకు అంగీకారం కుదిరింది" అని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైందని అమెరికా అధ్యక్షుడు ఈ సందర్భంగా తెలిపారు. ఇకపై చైనా నుంచి అమెరికా కు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు. చైనాతో త్వరలోనే వాణిజ్య ఒప్పందం కూడా కుదరనున్నట్లు సంకేతాలిచ్చారు.

# మేమూ ఎంతో బాధపడ్డాం.. భారత్‌కు సహాయం చేస్తాం: ముందుకొచ్చిన చైనా





**దిల్లీ, నవంబర్ 5 (మనసులో మాట):** దేశ రాజధాని నగరం దిల్లీ, దాని పొరుగున ఉన్న ప్రాంతాలు కాలుష్య కోరల్లో చిక్కుకున్నాయి. గత రెండు వారాలుగా అక్కడ గాలి నాణ్యత బాగా క్షీణించింది అనేక ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 400 దాటిపోయిందని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సీపీసీబీ) గణాంకాలు వెల్లడించాయి. ఈ సమయంలో భారత్‌కు సాయం చేసేందుకు చైనా ముందుకువచ్చింది. ఈ మేరకు భారత్‌లోని చైనా ఎంబసీ అధికార ప్రతినిధి యూజింగ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు."చైనా ఒకప్పుడు తీవ్రమైన పొగమంచుతో ఇబ్బంది పడింది. అలాంటి సమస్యను ఎదుర్కొంటున్నవారితో మా ప్రయాణాన్ని పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. భారత్ త్వరలో ఆ పరిస్థితి నుంచి బయటపడుతుందని విశ్వసిస్తున్నాం" అని యూజింగ్ రాసుకొచ్చారు. పొగమంచుతో తీవ్రంగా ఇబ్బందిపడిన చైనా.. గాలి నాణ్యతను మెరుగుపర్చుకొనే క్రమంలో గణనీయమైన విజయాలు సాధించింది. గతంలో చైనాలో కూడా రాజధాని బీజింగ్‌తో పాటు పలు నగరాలు, పారిశ్రామిక కేంద్రాల్లో కాలుష్యం ప్రపంచ రికార్డులు సృష్టించింది. ప్రభుత్వం వెంటనే మేల్కొని గట్టి నియంత్రణ చర్యలు తీసుకోవడంతో చైనా మహానగరాల్లో కాలుష్య మేఘాలు చెదిరిపోయాయి. చైనా గాలి నాణ్యత ప్రమాణాలను (ఏక్యూఐ) నిర్దేశించి నిక్కచ్చిగా పాటించింది. వాటిని ఉల్లంఘిస్తే కఠినమైన జరిమానాలు, శిక్షలు విధించింది. దీనివల్ల నగరాల్లో శుభ్రమైన గాలి వీస్తోందిఇండియా కూడా వాయు కాలుష్య నియంత్రణకు ఇదేస్థాయిలో కఠిన చర్యలు తీసుకుంటే పరిస్థితి మారుతుందని నిపుణులు సూచిస్తున్నారు కర్బన ఉద్గారాలకు, కాలుష్యానికి ప్రధాన కారణాలు విద్యుదుత్పాదన, రవాణా రంగాలే. అందుకే వేగంగా పునరుత్పాదక ఇంధనాలకు మారుతోంది. విద్యుత్ వాహనాలు, పవన, సౌర విద్యుదుత్పత్తిపై భారీగా పెట్టుబడులు పెట్టింది. వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్నప్పుడు కాలుష్యకారక కర్మాగారాలను తాత్కాలికంగా మూసివేసింది. కొన్నింటిని పట్టణాలు, నగరాలకు దూరంగా తరలించిందిఈ చర్యల ద్వారా పట్టణ ప్రాంతాల్లో గాలి నాణ్యతను మెరుగుపరిచింది. వాయు, జల కాలుష్యం ప్రజారోగ్యానికి చేటు తెస్తాయి. దీన్ని అధిగమించడానికి చైనా తీసుకుంటున్న ప్రత్యేక చర్యలకు ప్రజల నుంచి మద్దతు లభిస్తోంది. చైనా విజయాన్ని పరిశీలించి భారతదేశ పరిస్థితులకు, సవాళ్లకు అనుగుణమైన విధానాన్ని రూపొందించి అమలుచేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ట్రంప్ సౌండ్ పెంచుకొని వినండి: నెహ్రూ మాటలు గుర్తుచేసిన మమ్‌దానీ

అమెరికా **నవంబర్ 5 (మనసులో మాట)**స్థానిక ఎన్నికల్లో న్యూయార్క్ మేయర్ పదవిని డెమొక్రటిక్ పార్టీకి చెందిన జొహ్రాన్ మమ్‌దానీ సొంతం చేసుకున్నారు. ఆ స్థానాన్ని దక్కించుకున్న తొలి ఇండియన్-అమెరికన్ ముస్లింగా చరిత్ర సృష్టించారు. విజయానంతరం ఆయన మాట్లాడుతూ.. భారత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రస్తావన తీసుకువచ్చారు. ఈ విజయాన్ని కట్టబెట్టిన తన మద్దతుదారులకు కృతజ్ఞతలు తెలియజేశారు న్యూయార్క్‌లోని కొత్తతరానికి థాంక్యూ. మేం మీకోసం పోరాడుతాం.. ఎందుకంటే మేం మీలాంటివాళ్లమే. మన చేతుల్లోనే భవిష్యత్ ఉంది. రాజవంశాన్ని కూల్చివేశాం. ట్రంప్.. ఇదంతా మీరు చూస్తున్నారని నాకు తెలుసు. మీకు చెప్పడానికి నా వద్ద నాలుగు మాటలు ఉన్నాయి. సౌండ్ పెంచండి. మీరు మాలో ఎవరినైనా చేరుకోవాలంటే మా అందరినీ దాటాలి" అని మమ్‌దానీ నేరుగా ట్రంప్‌ను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన అలా మాట్లాడుతుంటే.. "ఇది ప్రారంభమవుతుంది" అని ట్రూత్ సోషల్‌లో అధ్యక్షుడు రాసుకొచ్చారు"మార్పు కోసం, నవ శకం కోసం ఈ రాత్రి తీర్పు వెల్లడైంది. జనవరి ఒకటిన నేను మేయర్‌గా ప్రమాణస్వీకారం చేస్తాను" అని జొహ్రాన్ వెల్లడించారు. ఈ సందర్భంగా నెహ్రూ ప్రసంగం 'ట్రిస్ట్ విత్ డెస్టినీ'ని ప్రస్తావించారు. "నవశకం వైపు అడుగువేసినప్పుడు, ఒక శకం ముగిసినప్పుడు, సుదీర్ఘ అణచివేతకు గురైన జాతి నుంచి గళం వినిపించినప్పుడు.. చరిత్రలో ఇలాంటి క్షణాలు అరుదుగా వస్తాయి" అని తన విజయానికి ఆపాదించి మాట్లాడారు. అలాగే రిచర్డ్ అనే ట్యాక్సీ డ్రైవర్‌తో కలిసి సిటీ హాల్‌లో వెలుపల 15 రోజులు నిరాహార దీక్ష చేసిన స్టోరీని వెల్లడించారు. ఇది మీ నగరం, ప్రజాస్వామ్యం మీది.. అని వ్యాఖ్యానించారు. అలాగే తన తల్లిదండ్రులకు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గర్వంగా ఉంది" ఉన్న మమ్‌దానీ న్యూయార్క్ మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై విజయం సాధించడం విశేషం. ఉగాండా జాతీయుడైన మహమూద్ మమ్‌దానీ- భారతీయ సినీ డైరెక్టర్ మీరానాయర్‌కు జన్మించిన సంతానమే జొహ్రాన్. ఈ ఎన్నికను ట్రంప్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఆయనే స్వయంగా ప్రచారంలో పాల్గొన్నా కూడా ఫలితం లేకపోయింది. ఇక, అతిపిన్న వయస్సు (34 ఏళ్లు)లో న్యూయార్క్ మేయర్‌గా ఎన్నికైన వ్యక్తిగా మమ్‌దానీ రికార్డ్ సృష్టించారు.

## జమ్మూకశ్మీర్‌లో ఆపరేషన్ ఛత్రు..
# ఉగ్రవాదులను చుట్టుముట్టిన భద్రతా దళాలు



**జమ్మూకశ్మీర్ నవంబర్ 5 (మనసులో మాట)** జమ్మూకశ్మీర్‌లో భద్రతా బలగాలు బుధవారం ఆపరేషన్ ఛత్రు ను చేపట్టాయి. కిష్తివాడ్ జిల్లాలో ముగ్గురు ఉగ్రవాదులు దాక్కున్నట్లు సమాచారం అందుకున్న భద్రతా బలగాలు ఉగ్రవాదులను చుట్టుముట్టాయి. దీంతో సైనికులకు, ఉగ్రవాదులకు మధ్య భారీగా ఎదురుకాల్పులు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. కిష్తివాడ్‌లోని ఛత్రు ప్రాంతంలో ముగ్గురు ఉగ్రవాదులు కొన్ని నెలలుగా నక్కి ఉన్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఉగ్రవాదులు నక్కి ఉన్నారనే సమాచారం అందుకున్న వెంటనే భారత సైన్యంలోని వైట్ నైట్ కార్ప్స్, కశ్మీర్ పోలీసుల సంయుక్త బృందాలు తెల్లవారుజామున సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఉగ్రవాదులను గుర్తించిన భద్రతా దళాలు వారిని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# భాజపా, ఆర్జేడీ హోరాహోరీ



**బీహార్ నవంబర్ 5 (మనసులో మాట)** ఉత్తరాన, నేపాల్ సరిహద్దుల్లో ఉన్న తిర్హుత్ ప్రాంతంలోని చాలా నియోజకవర్గాల్లో భాజపా, ఆర్జేడీ మధ్యే హోరాహోరీ పోరు సాగుతోంది. ఎక్కువ సీట్లలో ఈ రెండు ప్రధాన పార్టీలే బరిలో నిలుస్తాయి. మిగిలిన పార్టీలు పెద్దగా పోటీలో ఉండవు. ఈ ప్రాంతంలోని 6 జిల్లాల్లో 49 నియోజకవర్గాలున్నాయి. ఇందులో ఈస్ట్ చంపారణ్‌లో అత్యధికంగా 12 ఉన్నాయి. ముజఫర్‌పుర్‌లో 11, వెస్ట్ చంపారణ్‌లో 9, వైశాలీ, సీతామఢీలలో 8 చొప్పున, శివ్‌హర్‌లో ఒక సీటున్నాయి.గత ఎన్నికల్లో2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ప్రాంతంలో 33 సీట్లను ఎన్డీయే కూటమి గెలుచుకుంది. అందులో 25 సీట్లు భాజపాకే దక్కాయి. మహాగఠ్‌బంధన్ 18 సీట్లలోనే విజయం సాధించింది. అందులో 13 ఆర్జేడీకే దక్కాయి. 2015లో ఆర్జేడీ, జేడీయూ, కాంగ్రెస్ కలిసి పోటీ చేయగా.. మహాగఠ్‌బంధన్ 26 చోట్ల గెలిచింది. ఎన్డీయే 20 చోట్ల నెగ్గింది. ఈసారీ భాజపా, ఆర్జేడీలే అధిక సీట్లలో ఇక్కడ తలపడుతున్నాయి.

కీలక నియోజకవర్గాలు..

తిర్హుత్ ప్రాంతంలో తేజస్వీ పోటీ చేసే రాఘోపుర్‌తోపాటు మహువా, నౌతన్, బేతియా, శివ్‌హర్ వంటి కీలక నియోజకవర్గాలున్నాయి. లాలూ ఇద్దరు కుమారులు తేజస్వీ, తేజ్ ప్రతాప్ ఈ ప్రాంతంలోనే పోటీలో ఉన్నారు. అయితే ఇద్దరూ వేర్వేరు పార్టీల నుంచి పోటీ చేస్తున్నారు. వివాదాస్పద నేత షాబుద్దీన్ కుమారుడు ఒసామా షాబుద్దీన్ కూడా ఇక్కడే బరిలో ఉన్నారు. భాజపా కీలక నేత సామ్రాట్ చౌధరీ ఇక్కడే పోటీ చేస్తున్నారు.ఈస్ట్, వెస్ట్ చంపారణ్ జిల్లాల్లో ఎన్డీయే బలంగా ఉంది. అందులోనూ భాజపాకు మద్దతు అధికంగా ఉంటుంది. ముజఫర్‌పుర్‌లో ఓబీసీ అనుబంధ పార్టీలు బలంగా ఉంటాయి. ఆర్జేడీకి మొగ్గ ఉంటుంది.యువతలో తీవ్ర అసంతృప్తినేపాల్ సరిహద్దుల్లో ఉన్న సీతామఢీ జిల్లాలోని యువతలో తీవ్ర అసంతృప్తి ఉంది. చాలా మంది అక్కడి నుంచి పొరుగునే ఉన్న నేపాల్ వెళ్లి చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్నారు. సీతామఢీలో ఎక్కువ మంది యువ ఓటర్లున్నారు. వారిలో ఎక్కువ మంది ప్రభుత్వం మారాలనే కోరుకుంటున్నారు. అయితే ఎన్నికల తర్వాత బిహార్‌లో పెద్దగా మార్పులు వస్తాయనే ఆశ వారిలో లేదు. వలసలే బిహార్‌కు అతి పెద్ద సమస్యని, దానిని అరికట్టడానికి అవకాశాలు తక్కువని ఈ ప్రాంత యువత అభిప్రాయపడుతున్నారు. మహిళల్లో మాత్రం ఎన్డీయే పట్ల ఆదరణ కనిపిస్తోంది. వారి ఖాతాల్లో నేరుగా నగదు బదిలీ చేయడం ప్రభావితం చూపుతుందని అంటున్నారు. వారిలో ఎక్కువ మంది నీతీశ్‌వైపే ఉన్నారని చెబుతున్నారు. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉన్నా ఈ ప్రాంతంలో కుల సమీకరణాలూ ప్రభావితం చేస్తుంటాయి. యువత కూడా మార్పు కోరుతున్నారుగానీ అది ఎంతవరకు ఫలితమిస్తుందో చూడాలి. నీతీశ్ వయసుపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆయన వైదొలగి యువకులకు అవకాశం ఇవ్వాలని కొంత మంది కోరుకుంటున్నారు. కుల సమీకరణాలవల్ల ఎన్నికల ఫలితాలు ప్రభావితం అవుతుండటంపట్ల యువత అసంతృప్తితో ఉన్నారు.అభ్యర్థులపై వ్యతిరేకతఈసారి రెండు కూటములు నిలిపిన అభ్యర్థులపై తిర్హుత్‌లో వ్యతిరేకత ఉంది. ముఖ్యంగా యువ ఓటర్లు అభ్యర్థులను అంగీకరించడం లేదు. కొంత మంది అభ్యర్థులు ఒక్కసారి కూడా తమ ప్రాంతాలకు రాలేదని పలువురు తెలిపారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## అవగాహన లోపంతో అనర్థాలు!

కొత్త రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వే లు, ఫ్లైఓవర్ల నిర్మాణాలతో మ న దేశం ప్రగతి పథంలో దూసుకుపోతుం ది. రోడ్లపై ప్రయాణించే వాహనాల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతున్నది. ఇవాళ వా హనాల వేగం ఆధునికతలో భాగమయిం ది. కానీ ఈ ప్రగతి వెనుక ఒక భయంకరమైన వాస్తవం దాగుంది. ప్రతీ ఉదయం పత్రికలు తెరిస్తే మన కళ్ళకు మొదట తగిలేది వార్త కాదు రోడ్డు ప్రమాదాల వేదన భరిత దృశ్యం.ప్రతి ప్రమాదం వెనుక చిద్రమవుతున్న ఓ కుటుంబం, మసకబారుతున్న ఓ భవిష్యత్తు. ప్రగతికి మార్గాలు కావాల్సిన హైవేలు ఇవాళ మృత్యు మా ర్గాలుగా ఎందుకు మారుతున్నాయి? రో డ్డు ప్రమాదం అనేది ఒక్క క్షణికావేశ సం ఘటన ఎంతమాత్రం కాదు, అది సమా జం మొత్తం కలిపి చేసిన నిర్లక్ష్య ప్రతిబిం బం లాంటిది. మన దేశంలో రహదారుల సంఖ్య పెరుగుతుండడం మెచ్చుకోవాల్సిన అంశమే అయినప్పటికీ వాటి నిర్మాణాల్లో నాణ్యత తగ్గుతుండడం ఆందోళన కలిగించే అంశం. బోర్డులు లేని మలుపులు, లైట్లు లేని వీధులు, గోతులతో నిండిన దా రులు.ఇవే మన జీవన మార్గాల రూపం. నేడు రహదారి నిర్మాణం పాలకుల ఆజ్ఞ లో కాంట్రాక్టర్లకు లాభాల వేదికగా మారిపోయింది. ప్రతి కిలోమీటర్ రోడ్డుకి ఖర్చ యిన కోట్ల రూపాయల్లో వెయ్యో వంతు కూడా భద్రత కోసం ఖర్చు చేయడం లే దు. ఇది ప్రభుత్వ వైఫల్యానికి ప్రతీక. గ మ్యం దగ్గర చేసే కొత్త హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలపై సమాజం వేగాన్ని అభివృద్ధిగా చూ స్తుంటే జీవితం దూరమవుతోంది.ఇది ప్ర భుత్వ బాధ్యతే కాదు ప్రజా నిర్లక్ష్యం కూడా. మనం వాహనం నడిపేటప్పుడు మన ప్రా ణం మాత్రమే కాదు, ఇతరుల ప్రాణాల పట్ల కూడా బాధ్యత వహించాలన్న కనీస ధర్మం పాటించాల్సిన అవసరముంది. కానీ ఏ ఒక్కరిలోనూ కనీస అవగాహన కనిపించడం లేదు.వేగం మనలో ఉన్న మానసిక వ్యాధి. రోడ్డు నిబంధనలను పాటించకుండా వాహనాలు ఇష్టారీతిన నడపడం, మద్యం తాగి డ్రైవింగ్ చేయడం, హెల్మెట్ లేకుండా బైక్‌లు నడపడం ఫ్యాషన్‌గా మారిపోయింది. ఇవన్నీ కలిసి ఇవాళ రహదారులను రక్తసిక్తంగా మార్చేస్తున్నా యి. చట్టం పట్ల భయం, గౌరవం, భాధ్యత అనేది ఏ కోశానా కనిపించడం లేదు. ఇది సమాజంలో చైతన్య లోపం, విలువలను హాస్యంగా పరిగణించడం కిందకే వస్తుంది. అన్నింటా నిర్లక్ష్యరంగారెడ్డి జిల్లా చేవేళ్ల మండలం మీర్జాగూడ వద్ద జాతీయ రహదారిపై సోమ వారం వేగంగా వచ్చిన టిప్పర్ ఆర్టీసీ బ స్సును ఢీకొట్టిన ఘటన ఈ కోవలోకే వ స్తుంది. ఇక్కడ టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం, ర హదారి సరిగా లేకపోవడం, జాతీయ రహదారి అయి ఉండి కూడా ఎక్కడపడితే అక్కడ గుంతలు ఏర్పడడం చూస్తే అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుం ది. 24 ఏళ్ల టిప్పర్ డ్రైవర్ ఆకాశ్ కాంబ్లే నిర్లక్ష్యపూరిత డ్రైవింగ్ తనతో పాటు 19 మందిని బలి తీసుకుందిఅతను మద్యం మత్తులో ఉన్నాడా లేదా అనేది తెలియా ల్సి ఉన్నప్పటికీ కంకరను ఓవర్ లోడ్‌తో తీసుకురావడమే గాక అధిక స్పీడ్‌తో వా హనం నడిపినట్లు బస్సును ఢీకొట్టిన విధానమే చూపిస్తుంది. గుంత ఉందన్న నెపం తో దాని నుంచి టిప్పర్‌ను తప్పించాలనే ఉద్దేశంతో కుడివైపుకు తిప్పాడు. అప్పటికే వేగంతో ఉన్న వాహనం కంట్రోల్ తప్పి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టిందిఅయితే ఇక్కడ డ్రైవర్ ఆకాశ్ కాంబ్లే టిప్పర్‌ను కుడివైపునకు కాకుండా ఎడమవైపునకు తిప్పి ఉంటే పరిస్థితి వేరుగా ఉం డేదేమో. పోలీసుల కొరతతో ట్రాఫిక్ ని యంత్రణ వ్యవస్థ కూడా క్రమంగా బలహీనమవుతూ వస్తుంది. పోలీసులు ఫైన్ల పేరు తో వసూళ్లకు పాల్పడుతుండడంతో అవినీతి పేరుకుపోయి ప్రజల్లో చట్టం పట్ల ఉ న్న గౌరవాన్ని తగ్గిస్తున్నాయి. డ్రైవింగ్ లైసె న్స్ పొందడం బాధ్యతగా కాక లంచాల బాటలో సులభ ప్రక్రియగా మారిపోయిందిఫిట్‌నెస్ లేని వాహనాలు రోడ్లపై పరుగులు తీస్తున్నాయి. చట్టం ఉన్నా అమలు కాకపోవడమనేది మన చట్టంలో ఉన్న అవగాహన రాహిత్యమని చెప్పొచ్చు. ఇవా ళ మనందరం వాహనాలను బాధ్యతతో కాకుండా వేగంగా, మూర్ఖంగా నడపడం నేర్చుకుంటున్నాం. ఇవే ఇవాళ రోడ్డు ప్ర మాదాలకు కారణమవుతున్నాయిగోల్డెన్ అవర్‌కు మచప్రభుత్వాలు స్మార్ట్ హైవేలు కడుతున్నప్పటికీ స్మార్ట్ డ్రైవింగ్ విషయంలో చైత న్యం కలిగించడంలో విఫలమవుతూనే ఉ న్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత తొలి పది నిమిషాలు గోల్డెన్ అవర్ అని వైద్యు లు చెప్పడం చూస్తుంటాం. కానీ మన దేశ హైవేల పక్కన అత్యవసర వైద్య కేంద్రాలు లేక ఆ పది నిమిషాలే ఇవాళ ప్రాణాలు తీస్తున్నాయి. అంబులెన్స్ సౌకర్యాలు ఉ న్నా నరకప్రాయమైన ట్రాఫిక్‌లో చిక్కుకొని సకాలంలో చేరుకోకపోవడంతో రో జుకు కొన్ని వందల మంది ప్రాణాలు గా ల్లో కలుస్తున్నాయి.ఆసుపత్రికి తీసుకెళ్లినా మొదట కేసు నమోదు, ఫీజు చెల్లింపు అనే విధానాలు ప్రాణానికి అడ్డుకట్ట వేస్తున్నా యి. ప్రాణం కన్నా ఫార్మాలిటీ ముఖ్యమా అనేది ఆలోచించాలి. మోటార్ చట్టం కఠినతరమై జరిమానాలు పెరిగినా అమలు మాత్రం బలహీనంగా ఉంది. ప్రభుత్వం చట్టాలను రూపొందించడం మాత్రమే కా దు, వాటిని పర్యవేక్షించాలి. ఈ వ్యవస్థ మారాలంటే, ప్రజల మనస్తత్వం మారా లి. మద్యం సేవించి వాహనం నడపడం కేవలం చట్టాన్ని ఉల్లంఘించడమే కాదు, హత్యాయత్నం చేయడం కిందకు వస్తుంది. మీడియా చైతన్యప్రజాస్వామ్యంలో మీడియానునాలు గో స్తంభంగా పేర్కొంటారు. అంతటి ప్రా ముఖ్యత కలిగిన మీడియా ఇవాళ రోడ్డు ప్రమాదాలు జరిగితే తమ టీఆర్పీని పెం చుకునేందుకు రోడ్డు ప్రమాద దృశ్యాలను ఏవితో రూపొందించడం, విలపించే కు టుంబాల వీడియోలను పదే పదే ప్రసారం చేస్తున్నాయి. అందునా సోషల్ మీడియా ప్రభావం పుణ్యానా మీడియాకు ఉన్న మంచి పేరు కూడా పోతుందనడంలో భద్రతా అంశంపై కనీసం మూడు నిమిషాలు కూ డా సమయం కేటాయించదు. నిర్మాణాల లోపాలను ప్రశ్నించేలా పనిచేయాల్సిన అవసరముం ది. ప్రజల కోసం ప్రభుత్వంతో కలిసి ప్రతి ఛానెల్, యూట్యూబ్, ఎఫ్‌ఎం రేడియో స్టేషన్‌లు.. రోజులో కనీసం ఐదు నిమిషాలు సురక్షిత డ్రైవింగ్, హెల్మెట్‌పై అవ గాహన, సీటు బెల్ట్ ప్రాముఖ్యత వంటి చిన్న చిన్న వీడియో, ఆడియో క్లిప్స్ ప్రసా రం చేయడం విధిగా చేయాలి.

డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక

# శివుడికి మూడో నేత్రం ఎలా వచ్చింది?



తక్కిన దేవతామూర్తుల నుంచి వేరుచేసి చూపేది పరమశివుడి మూడోకన్ను. అందుకే ముక్కంటి త్రినేత్రుడు ఫాలలోచనుడు అని పిలుచుకుంటాం. ఇంతకూ శివుడికి అసహజమైన ఆ మూడోకన్ను ఎందుకు? దాని వెనక దాగివున్న రహస్యం, ప్రత్యేకత ఏమిటి? మూడోకన్ను తెరిస్తే ఏమవుతుంది లాంటి సందేహాలు తలెత్తడం సహజం. మూడోనేత్రం అంటే ఏమిటో అర్థమైతే సందేహాలకు తావే ఉండదు. వీటన్నిటి కంటే ముందు అసలు పరమశివునికి ఆ మూడో నేత్రం ఎలా వచ్చిందో చూద్దాం!ఒకసారి పరమశివుడు తన సహజ ధ్యానముద్రలో ఉండగా.. అక్కడికి వచ్చిన పార్వతీదేవి సరదాగా వెనుక నుంచి ఆయన రెండు కళ్లు మూసింది. పరమేశ్వరుని నేత్రాలు సూర్యచంద్రులు. పార్వతి కనులు మూయడంతో లోకమంతటా చీకటి ఆవరించింది. అప్పుడు శివుడు తన శక్తుల్ని కేంద్రీకరించి మూడోనేత్రంగా తెరిచి లోకాన్ని వెలుగుతో నింపాడు. అయితే ఆ కంటి వేడికి పార్వతి చేతులకు పట్టిన స్వేదం నుంచి అంధకాసురుడు జన్మించాడు. అది వేరే కథఈశ్వరుడి త్రినేత్రానికి సంబంధించి మరో కథ ఉంది.. ఆదిపరాశక్తి తన సంకల్పంతో త్రిమూర్తుల్ని సృష్టించి, సృష్టి స్థితిలయలకు తోడ్పడమంది. అందుకు వారు నిరాకరించగా.. ఆగ్రహించి, తన మూడో నేత్రంతో భస్మం చేస్తానంది. అప్పుడు మహేశ్వరుడు ఆ మూడో కంటిని తనకు అనుగ్రహించమని ప్రార్థించి, పొందాడు. ఆ త్రినేత్రంతో పరాశక్తినే భస్మం చేశాడు. ఆ భస్మాన్ని మూడు భాగాలుగా విభజించి లక్ష్మీ సరస్వతి పార్వతులుగా సృష్టించాడుమూడో నేత్రం ప్రత్యేకత ఏంటి అంటే.. అది అగ్నినేత్రం లేదా జ్ఞాననేత్రం. ఇందుకు నిదర్శనం మన్మథుని కథ. దేవతల ప్రేరణ మేరకు లోకకల్యాణార్థం పూలబాణంతో శివుని మనసులో ప్రణయ భావాల్ని రేకెత్తించి ఎదురుగా ఉన్న పార్వతీదేవిపై ప్రసరించేలా చేశాడు మన్మథుడు. తన అంతరంగంలో అలజడికి కారణాన్ని అన్వేషిస్తున్న శివుడు ఎదురుగా కనిపించిన మన్మథుని అగ్నినేత్రంతో బూడిద చేశాడు. ఇక్కడ గమనించాల్సింది పరమశివుని మూడో కన్ను మన కళ్లలాంటిది కాదు. భౌతిక నేత్రం ప్రపంచాన్ని ఉన్నది ఉన్నట్టు కాక మనకు కావలసినట్టు చూపిస్తుంది. ఇది అర్థం కావాలంటే మన్మథుడు అంటే ఏమిటో తెలియాలి? మన్మథుడు అంటే వ్యక్తి కాదు. మనసును మథించే వాడు మన్మథుడని భావం. అంటే మనసులోని కోరికలన్న మాట. మనసును అస్థిరపరిచే ఉద్వేగాలను భస్మీపటలం చేసే అగ్ని రూపమే మూడో కన్నులోకంలో కనిపించే ప్రతి వస్తువు, రుచి, పరిమళం, స్పర్శ.. ఇలా ప్రతిదీ మనకు కావాలనే భావన మనసును మథించినప్పుడు అవి అవసరమా, అనవసరమా అనేది బుద్ధి, విచక్షణ ద్వారా భస్మం చేసే జ్ఞాననేత్రమే మూడోకన్ను. మన్మథుడు మనికావడం అంటే మనలోని కోరిక నశించడం. జ్ఞాననేత్రం తెరుచుకోవడం అంటే ఇంద్రియాల ద్వారా మనసులో అలజడి రేపిన కోరికలు అవసరమా, లేదో తెలుసుకున్నప్పుడు మనసును మథిస్తున్న మన్మథుని రూపం భస్మమైపోతుంది. అంటే తొలగిపోతుంది. పరమాత్మ స్వరూపమైన మనందరికీ ఆ జ్ఞాననేత్రం ఉంటుంది. కానీ దాన్ని తెరవగలిగే నేర్పు సాధించాలి. భౌతిక నేత్రాలకు ఉన్న పరిమితుల్ని దాటి చూడగలగాలి. మనుషులకే కాదు.. దేవతలకు కూడా కష్టతరమైన ఈ జ్ఞానదృష్టి పరమశివుడికి సామాన్యం, సహజం. తనలోని సర్వస్వాన్ని జ్ఞాననేత్రంతో దహించాడు శివుడు. తాను దహించినవన్నీ భస్మరూపంలో శరీరం నుంచి బయటకు వచ్చాయి. అందుకే భస్మం అంటే శరీరానికి బూడిద పూసుకోవడం కాదు.యోగపరంగా మన శరీరంలో 72 వేల నాడులు, 114 కూడళ్లుగా ఉంటాయి. అందులో ప్రధానమైన కూడళ్లు ఏడు. వాటినే చక్రాలు అంటారు. యోగసాధనతో ఆ శక్తుల్ని కూడదీసుకొని ఒక్కో చక్రాన్ని తాకినప్పుడు ఒక్కో రకంగా ఉత్తేజితమవుతుంది. ఆ శక్తి ఆజ్ఞాచక్రాన్ని తాకినప్పుడు.. జ్ఞానోదయాన్ని పొంది, దేన్నయినా ఉన్నది ఉన్నట్లుగా చూస్తారు. అలా చూడగలిగినప్పుడు ప్రశాంతత చేకూరుతుంది. నుదుటి మధ్యలో నిక్షిప్తమైన ఈ ఆజ్ఞా చక్రాన్నే మూడోకన్నుగా పిలుస్తారు. అలాంటి నిరంతర చైతన్యస్థితిని సహజస్థితిగా ఉంచగలిగిన ఆదియోగి పరమ శివుడు.

# పరీక్ష పత్రాలను దిద్దే 'ఏఐ'..



పాఠశాలల్లో విద్యార్థులు రాసే పరీక్ష పత్రాలను ఇక మీదట ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సహకారంతో దిద్దే సాఫ్ట్‌వేర్ ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చింది. ఆ సాఫ్ట్‌వేర్‌కు ఇండియన్ బిజినెస్ హెడ్‌గా రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లికి చెందిన ఎం.స్నేహిత్ కొనసాగుతున్నారు. పాఠశాలల్లో పరీక్ష పేపర్లు దిద్దాలంటే ఉపాధ్యాయులకు తలనొప్పిగా ఉండేది. ఎక్కువ సమయం పరీక్షా పేపర్లను దిద్దడానికే కేటాయించాల్సి వస్తుండేది.నెల పరీక్షలు మొదలుకొని క్వార్టర్లీ, హాఫ్ ఇయర్లీ, వార్షిక్లా పరీక్షలకు విద్యార్థులు రాసిన పేపర్లు దిద్దాలంటే ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం మార్కెట్‌లోకి అందుబాటులోకి వచ్చింది. దీని ద్వారా తరగతిలో ఉండే 50మంది విద్యార్థుల పరీక్ష పత్రాలను రెండు నుంచి ఐదు నిమిషాలలోపు దిద్ది మార్కులు ఇచ్చే విధంగా 'గ్రేడ్ మీ ఏఐ' సాఫ్ట్‌వేర్ పనిచేస్తుంది. పరీక్ష పత్రాలను దిద్ది మార్కులు వేయడమే కాకుండ, ఎక్కడ తప్పు జరిగింది. ఎలా సరిదిద్దుకోవాలో కూడా ఈ సాఫ్ట్‌వేర్ సూచిస్తుంది. దీని ద్వారా ఉపాధ్యాయులకు విద్యార్థుల పరీక్ష పత్రాలను దిద్దడానికి సులువైంశివరాంపల్లి శ్రీ గాయత్రి హైస్కూల్‌లో పైలట్ ప్రాజెక్టుగా అమలుశివరాంపల్లిలోని శ్రీగాయత్రి హైస్కూల్‌లో 'గ్రేడ్ మీ ఏఐ' ద్వారా పరీక్ష పత్రాలను దిద్దే కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఇండియా బిజినెస్ హెడ్‌గా ఉన్న ఎం.స్నేహిత్ ప్రారంభించారు. ఈ విధానంలో 'గ్రేడ్ మీ ఏఐ' సాఫ్ట్‌వేర్‌లో సభ్యత్వం తీసుకోవాల్సి ఉంటుం ది. తర్వాత విద్యార్థులకు ఇచ్చిన పరీక్ష పత్రాన్ని ఫొటో తీసి అప్‌లోడ్ చేయాలి. తర్వాత విద్యార్థులు రాసిన జవాబు పత్రాన్ని ఫొటో తీసి అప్‌లోడ్ చేస్తే ఒకటి నుంచి రెండు నిమిషాలలోపు జవాబు పత్రాన్ని కరెక్షన్ చేసి మార్కులు ఇస్తుంది. దాంతో పాటు ఎక్కడ పొరపాటు జరిగింది.. ఎలా సరిదిద్దుకోవాలో కూడా సూచిస్తుంది. ఈ విధానం చాలా బాగుందని శ్రీగాయత్రి హైస్కూల్ కరస్పాండెంట్ ఎం.ప్రభాకరచారి తెలిపారుతక్కువ ఖర్చుతో.. పరీక్ష పేపర్లను దిద్దవచ్చుఅమెరికాకు చెందిన ఉదయ్ మోహతా సారథ్యంలో అర్వాంచ్ అనే కంపెనీ పేరుతో 'గ్రేడ్ మీ ఏఐ' సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశారు. ఆ సాఫ్ట్‌వేర్ ద్వారా పరీక్ష పత్రాలను చాలా సులభంగా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో దిద్దవచ్చన్నారు. ప్రపంచ దేశాల్లో ఈ విధానం అందుబాటులో ఉంది. ఇండియాలో కూడా 'గ్రేడ్ మీ ఏఐ'ను విస్తరించడానికి కృషి జరుగుతోంది. వివరాలకు 9121415891ను సంప్రదించవచ్చు.

# 'బ్లడ్ మూన్' గురించి ప్రతి విద్యార్థి తప్పక తెలుసుకోవాల్సిన విషయాలు ఇవే!



ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు అరుదైన సంపూర్ణ చంద్రగ్రహణ అద్భుతాన్ని వీక్షించే క్షణం ఆసన్నమైంది. ఏకంగా 82 నిమిషాల పాటు ఆకాశంలో రక్తవర్ణంలో మెరిసిపోయే చంద్రుడి సోయగాలను కనువిందు చేయనున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తప్పక పరిశీలించాల్సిన విషయాలు ఇవే అంటున్నారు ఖగోళ శాస్త్రజ్ఞులు..'బ్లడ్ మూన్' గురించి ప్రతి విద్యార్థి తప్పక తెలుసుకోవాల్సిన విషయాలు ఇవే!ఈ రాత్రి ఆకాశంలో అద్భుతం జరగబోతోంది. తెల్లగా మెరిసిపోతూ చల్లని వెన్నెల కాంతులు పంచే చందమామ అరుణ వర్ణంలో గంటకు పైగా దర్శనమివ్వనున్నాడు. ఈ అరుదైన ఖగోళ ఘటననే 'బ్లడ్ మూన్' అని పిలుస్తారు సైంటిస్టులు. చంద్రుడు, సూర్యుడి మధ్యకు భూమి వచ్చినప్పుడు భూమి నీడ చంద్రునిపై పడి చంద్రగ్రహణం సంభవిస్తుంది. ఈ సమయంలో భూమి నీడ చంద్రుడిపై పడి ఎరుపు రంగులో కనిపిస్తుంది. ఇవాళ రానున్న చంద్రగ్రహణం అత్యంత అరుదైనది. ఈ చంద్రగ్రహణం ఇవాళ రాత్రి 8:58 గంటలకు ప్రారంభమై.. సెప్టెంబర్ 8న తెల్లవారుజామున 2:25 గంటల వరకు కొనసాగుతుంది. సుదీర్ఘంగా 82 నిమిషాల పాటు చంద్రగ్రహణం ఉండబోతోంది. రాత్రి 11:01 నుండి 12:23 గంటల మధ్య చంద్రుడు పూర్తిగా ఎర్రగా కనిపిస్తాడు. 2018 తర్వాత భారతదేశంలో అన్ని ప్రాంతాలలో కనిపించనున్న మొదటి 'బ్లడ్ మూన్' ఇదే కానుంది.చంద్రగ్రహణం సమయంలో చంద్రుడు ఎర్రగా ఎందుకు మారతాడు?భూమి సూర్యుడు, చంద్రుల మధ్యకు వచ్చినప్పుడు చంద్రగ్రహణం ఏర్పడుతుంది. అప్పుడు భూమి నీడ నేరుగా చంద్రునిపై పడి దానిని కప్పేస్తుంది. ఇక భూమి నీడ అంబ్రా, పెనుంబ్రా అనే రెండు భాగాలను కలిగి ఉంటుంది. అంబ్రా ప్రత్యక్ష సూర్యకాంతి పడని చీకటి, మధ్య భాగం. పెనుంబ్రా సూర్యరశ్మి పాక్షికంగా మాత్రమే నిరోధించబడిన తేలికైన, బాహ్య ప్రాంతం. సంపూర్ణ చంద్రగ్రహణం సమయంలో, చంద్రుడు పూర్తిగా ప్రత్యక్ష సూర్యకాంతి పడని చీకటి భాగం (అంబ్రా)లోకి ప్రవేశిస్తాడు. ఆ సమయంలో చందమామ నల్లగా అదృశ్యమయ్యే బదులు రాగి లేదా ఎరుపు రంగులో ప్రకాశిస్తుంది. దీనినే 'బ్లడ్ మూన్' అంటారు. ఈ ఎరుపు రంగుకు ప్రధాన కారణం 'రేలీ స్కాటరింగ్'. సూర్యాస్తమయాలు, సూర్యోదయాలు ఎరుపు రంగులో కనిపించేది ఇందువలేఉదాహరణకు సూర్యకాంతి భూమి దట్టమైన వాతావరణం గుండా వెళ్లినప్పుడు నీలం, ఆకుపచ్చ వంటి తక్కువ తరంగదైర్ఘ్యాలువెల్లచెదురుగా అయిపోతాయి. అందుకే ఆకాశం నీలం రంగులో కనిపిస్తుంది. కానీ, ఎక్కువ తరంగదైర్ఘ్యం కలిగిన కాంతి (ఎరుపు లేదా నారింజ రంగు) వాతావరణంలోకి వెల్లచెదురుగా వెళ్ళడానికి బదులుగా భూమి చుట్టూ వంగి చంద్రుడిని చేరుకుంటుంది. ఇది ఎరుపు లేదా రాగి రంగులో కనిపించేలా చేస్తుంది. ఇందువల్లే చంద్రుడు ఎరుపు రంగులో కనిపిస్తాడుఎవరు స్పష్టంగా చూడగలరుఈ రోజు వచ్చే చంద్రగ్రహణాన్ని భూమి జనాభాలో దాదాపు 87% మంది కొంత భాగాన్ని అయినా చూడగలుగుతారు. ఆసియా (భారతదేశం, చైనా, జపాన్, ఆగ్నేయాసియాతో సహా), ఆఫ్రికా, ఆస్ట్రేలియా, యూరప్‌లలోని ప్రజలు స్పష్టంగా వీక్షించగలుగుతారు. తూర్పు యూరప్, న్యూజిలాండ్, పశ్చిమ కెనడా, అలాస్కాలో పాక్షికంగా కనిపిస్తుంది. కానీ, ఉత్తర అమెరికా, తూర్పు దక్షిణ అమెరికాల్లో వాళ్ళు చూసేందుకు అవకాశం లేదు.భారతీయ శాస్త్రం ఏం చెప్పిందిభారతీయ గణిత శాస్త్రజ్ఞుడు, ఖగోళ శాస్త్రవేత్త ఆర్యభట్ట (476–550 చంద్రగ్రహణాన్ని నక్షత్రాలు, (గ్రహాలు, చంద్రులు, (గ్రహశకలాలు, తోకచుక్కలు, గెలాక్సీలు వంటి ఖగోళ వస్తువుల పరస్పర చర్య ద్వారా ఏర్పడిన సహజ ప్రక్రియగా అభివర్ణించాడు. ఈ విశ్వ సంఘటనలను అర్థం చేసుకోవడంలో సైన్స్ పాత్రను చూపిస్తూ చంద్రగ్రహణ సమయాలను ఖచ్చితంగా అంచనా వేశాడు. చంద్రగ్రహణం అనేది అరుదైన ఖగోళ సంఘటన (ప్రతి ఒకటి నుండి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది) మాత్రమే కాదు. విశ్వం రహస్యాలు, అందాలను గుర్తుచేస్తుంది.

# పవర్ గ్రిడ్‌లో జాబ్స్..నెలకు లక్షకుపైగా జీతం, అప్లై చేశారా



%మీరు ఇంజినీరింగ్ చదివి, మంచి గవర్నమెంట్ జాబ్ కోసం వెతుకుతున్నారా? అయితే మీకు గుడ్ న్యూస్. ఎందుకంటే పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ 2025లో మెగా రిక్రూట్‌మెంట్ ప్రకటించింది దేశవ్యాప్తంగా 1543 ఫీల్డ్ ఇంజినీర్, ఫీల్డ్ సూపర్‌వైజర్ పోస్టులు భర్తీ చేస్తున్నారు. ఈ పోస్టులకు నెలకు లక్షకు పైగా జీతం ఉంది. ఈ పోస్టులకు అప్లై చేయాలంటే ఎలాంటి అర్హతలు ఉండాలి, అప్లికేషన్ ప్రాసెస్, ఎంపిక విధానం ఏంటనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.భారతదేశంలో విద్యుత్ రంగం వేగంగా వృద్ధి చెందుతోంది. పవర్ గ్రిడ్ అనేది దేశంలోని అతిపెద్ద ట్రాన్స్‌మిషన్ కంపెనీ, ఇది మహా రత్న స్టేటస్ కలిగి ఉంది. ఇక్కడ జాబ్ చేస్తే, మీరు దేశ నిర్మాణంలో భాగమవుతారు. ఫీల్డ్ ఇంజినీర్‌కు సుమారు రూ.1,00,000 నుంచి రూ.1,20,000 వరకు, సూపర్‌వైజర్‌కు రూ.80,000 నుంచి రూ.1,00,000 వరకు (అలవెన్సెస్‌తో సహా) జీతం లభించనుంది. ఇది కాంట్రాక్ట్ బేస్ అయినా, పర్ఫార్మెన్స్ బట్టి పర్మనెంట్ అవకాశాలు ఉన్నాయి. మీరు ఎలక్ట్రికల్, సివిల్ లేదా ఎలక్ట్రానిక్స్ బ్యాక్‌గ్రౌండ్ కలిగి ఉంటే, ఇది మీకు మంచి ఛాన్స్ అని చెప్పవచ్చు మొత్తం 1543 పోస్టులు ఉన్నాయి. వీటిని వివిధ కేటగిరీలుగా విభజించారు ఫీల్డ్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్): 532 పోస్టు ఫీల్డ్ ఇంజినీర్ (సివిల్): 198 పోస్టులు ఫీల్డ్ సూపర్‌వైజర్ (ఎలక్ట్రికల్): 535 పోస్టులు ఫీల్డ్ సూపర్‌వైజర్ (సివిల్): 193 పోస్టులు ఫీల్డ్ సూపర్‌వైజర్ (ఎలక్ట్రానిక్స్ %c% కమ్యూనికేషన్): 85 పోస్టులు ఈ పోస్టులు దేశవ్యాప్తంగా ఉన్న పవర్ గ్రిడ్ ప్రాజెక్టులకు సంబంధించినవి. మీరు ఏ రాష్ట్రంలోనైనా పోస్టింగ్ పొందవచ్చు. కాబట్టి ట్రావెల్ చేయడానికి రెడీగా ఉండండిఅర్హతలువీటికి అప్లై చేయాలంటే, మీ వయస్సు సెప్టెంబర్ 17, 2025 నాటికి 29 సంవత్సరాలు మించకూడదు. కానీ, %ఆఐం%కు 5 సంవత్సరాలు, %ఆదీజ%కు 3 సంవత్సరాలు,కు 10 సంవత్సరాలు సడలింపు ఉంది.ఎడ్యుకేషన్ విషయానికొస్తేఫీల్డ్ ఇంజినీర్: సంబంధిత రంగంలో %ది.ఎఎచ్జ% లేదా %బీఈజ% (మినిమం 60% మార్కు)ఫీల్డ్ సూపర్‌వైజర్: సంబంధిత రంగంలో డిప్లొమా (మినిమం 60% మార్కులు)అదనంగా, మీరు ఇంగ్లీష్, హిందీలో కమ్యూనికేట్ చేయగలిగి ఉండాలి. ఎక్స్‌పీరియన్స్ లేకపోయినా పర్లేదు, ఫ్రెషర్స్ కూడా అప్లై చేసుకోవచ్చుఎంపిక ప్రక్రియ ఫీల్డ్ ఇంజినీర్: రాత పరీక్ష (75 మార్కులు) + ఇంటర్వ్యూ (25 మార్కులు) ఫీల్డ్ సూపర్‌వైజర్: రాత పరీక్ష మాత్రమేరాత పరీక్ష: 75 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు 50 టెక్నికల్ (మీ బ్రాంచ్ సబ్జెక్ట్స్), 25 ఆప్టిట్యూడ్ (మ్యాథ్స్, రీజనింగ్, ఇంగ్లీష్). సమయం 1 గంట, నెగటివ్ మార్కింగ్ లేదు. సిలబస్ అధికారిక నోటిఫికేషన్‌లో ఉంది, దాన్ని డౌన్‌లోడ్ చేసి ప్రిపేర్ అవ్వండి. ఇంటర్వ్యూలో టెక్నికల్ నాలెడ్జ్, పర్సనాలిటీని టెస్ట్ చేస్తారు. దరఖాస్తులు ఆగస్టు 27, 2025 నుంచి ఆన్‌లైన్ (%జాశీఎవరిశ్రీఇఅ.జఆ%) విధానంలో ప్రారంభమయ్యాయి. చివరి తేదీ సెప్టెంబర్ 17, 2025.

# గిరిజన రైతులకు శిక్షణ శిబిరం నిర్వహించిన డాక్టర్ కిషోర్



**పెదబయలు నవంబర్ 5 ( మనసులో మాట) :** అల్లూరు జిల్లా పెదబయలు మండలం అడుగులపుట్ లో ఈ శిబిరం నందు జిల్లా పశు వర్ధక శాఖ అధికారి డాక్టర్ వి.జయరాజు మాట్లాడుతూ రైతులకు క్రింద సూచనలు సలహాలు చేశారు రైతులు తమ పశువు సంపదను దశలవారీగా ఎకరజాతిగా మార్చిన గిరిజన రైతులకు హార్దిక లాభదాయకంగా ఉంటుందని వివరించారు దశలవారీగా సంకరణ ఉంటుందని వివరించారు ఒంగోలు రకం దేశవాళీ జాతుల మార్తరకం ఇంజక్షన్లు ఉపయోగ ఉంటుందని వివరించరు డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ పచ్చగడ్డి దగ్గర ఉపయోగపడే పశు వులను రైతులు ఉపయోగించుకోవాలనివివరించారు పశువులు ఇన్సూరెన్స్ తప్పనిసరి అని ఆయన వివరించారు ప్రభుత్వం సబ్సిడీకి ఉపయోగించే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమం నందు అడుగులు పుట్ రైతులు బస్సు సంవర్ధక శాఖ సిబ్బంది వరహాలక్ష్మి, ధర్మారావు, మాధవి, పరమేష్,గణేష్, సుబ్రహ్మణ్యం,కొండబాబు,శివాజీ, తదితరులు పాల్గొన్నారు

# కాఫీ కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి

**పెదబయలు నవంబర్ 5 ( మనసులో మాట)** :కాఫీ కార్మికుల సంగం సిఐటియు అధ్యక్షులు బోనంగి చిన్నాయా పాడల్, బోండా సన్నిబాబు, ఎల్. సుందర్ రావు, కిముడు. సిద్దేశ్వరరావు, కొర్ర. కొండబాబు, ఈ సమక్షం లో కాఫీ తోటలా సమస్యలు సమస్యల కోసం ఈ నెల 6 నుంచి సమ్మెకి తప్పదని ప్రభుత్వానికి అధికారులకు డిమాండ్ చేస్తున్నారు. కాఫీ పండ్లు 10 రూపాయలు పెంచాలి అలాగే కూలి రేట్లు 500 పెంచాలి... కార్మికులకు వర్షకాలం రైన్ కోట్స్, ఇవ్వాలి వర్క్ సమయం ఏదైనా ప్రమాదం జరిగిన చో యాజమాన్యం భరించాలి, మరియు నూతనంగా ప్లాంటేషన్ కండక్ట్ గా నియమించి కొత్తగా హెల్పర్స్ ని నియమించాలి లేని పక్షం లో సమ్మె కి సిద్ధం మరియు కాఫీ కార్మికులు కె.



నాగరాజు, కె. స్వామి, కె. కృష్ణ రావు,వి. సోనియా కె. మాధవరావు, కె. మల్లేష్, కె. ఈశ్వరరావులు పాల్గొన్నారు

# రాజీనామా చేసిన వైసీపీ నేతకు బుజ్జగింపులు



**కోటవురట్ల(మనసులో మాట) నవంబర్ 5**:కోటవురట్ల మండల వైసీపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన కిలాడ శ్రీనివాసరావును పలువురు నేతలు బుజ్జగిస్తున్నారు. పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు ఫోన్ చేసి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. తాను విశాఖ వస్తున్నానని అక్కడ అన్ని విషయాలు మాట్లాడదామని అన్నారు. జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలనే లక్ష్యంతో మనమంతా పనిచేయాలని అన్నారు. బుధవారం ఉదయం పాయకరావుపేట నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త కంబాల జోగులు పాములవాకలో శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి చర్చలు జరిపారు. అలాగే పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ తో ఫోన్లో మాట్లాడించారు. గ్రూప్ రాజకీయాలు కారణంగా తాను పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందని శ్రీనివాసరావు తెలిపారు. నిర్ణయాన్ని మార్చుకోవాలని జోగులు సూచించారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి దత్తుడు సీతబాబు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్లక్ష్యం తో మూతపడిన ప్రధమ సహకార చెక్కర ఫ్యాక్టరీ



**ఎస్. రాయవరం, నవంబర్ 5,(మనసులో మాట)**:భారతదేశం లోనే సహకార రంగంలో ప్రప్రధమంగా ఏర్పాటుఅయిన ఏటికొప్పాక సహకార చెక్కెర కార్మాగారం ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఏడుఏళ్ళుగా మూతపడింది. ఉమ్మడి మద్రాసురాష్ట్రం లో1932 సంవత్సరంలో కేవలం 20 మంది సంఘసభ్యులుతో ఏర్పాటైన ఈ ఫ్యాక్టరీ 2004 నాటికి 5,600 మంది సభ్యులుతో పూర్తిస్థాయి సామర్ధ్యంతో లాభాలబాటలో నడిచేది. తదనంతరం పాలకవర్గాలు, అధికారులు అవనీతి కారణంగా ఫ్యాక్టరీ అప్పులు తో నడవటంతో కేవలం ప్రభుత్వం సహకారంతో కొనసాగింది. ది ఏటికొప్పాక కో-అపరేటివ్ అగ్రికల్చర్ అండ్ ఇండస్ట్రీయల్ సోసైటీ లిమిటెడ్ పేరుతో ఏర్పాటైన ఈఫ్యాక్టరీలో ప్రజాప్రతినిధులు జోక్యం పెరగటతో చక్కెర ఫ్యాక్టరీ మనుగడ ప్రశ్నార్ధకంగా మారింది. దీనితో ప్రభుత్వం నిధులు ముజూరుకు అంగీకరించకపోవటంతో ఫ్యాక్టరీ 7ఏళ్ళు క్రిందట మూతబడింది. అప్పటికే ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులుకు చెరుకుధరతో పాటు కార్మికులుకు కోట్లలో బకాయి పడింది. స్థానిక నేతలు విజ్ఞప్తి మేరకు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులుకు చెల్లించవలిసిన బకాయిలును మాత్రమే చెల్లించారు.కార్మికులుకు జీతం బకాయిలు నేటికి చెల్లించలేదు. ఫ్యాక్టరీ పరిస్థితిపై గత ప్రభుత్వం మంత్రులు కమిటీ నియమించినప్పటి కీ కమిటీ ఫ్యాక్టరీనితెరిపించేందుకు వీలుగా తమసూచనలు లేకపోవటంతో ఫ్యాక్టరీ ని పునఃప్రారంభించటాన్ని ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టింది. ప్రతిపక్షంలో ఉండగా ప్రస్తుత మంత్రి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర లోభాగం తనను కలిసిన ఏటికొప్పాక కార్మికులుకు తాముఅధికారంలోకి వస్తే జీతం బకాయిలు చెల్లిస్తామంటూ హామి ఇచ్చారు. అంతేకాకుండా ప్రస్తుతం హెూంమంత్రిగా ఉన్న వంగలపూడిఅనిత కార్మికుల జీతాలుచెల్లించాలని, ఫ్యాక్టరీతెరిపించాలంటూ ప్రతిపక్షంలో ఉండగా ఫ్యాక్టరీ ఎదుట నిరసన దీక్షలు చేపట్టారు. కూటమీ ప్రభుత్వంఏర్పడిన తరువాత మొదటిసారిగా పోలవరం కాలువను పరిశీలించేందుకు ఫ్యాక్టరీ మీదుగా పయనించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను కలీసిన ఏటికొప్పాక కార్మికులు బకాయిలు చెల్లిస్తామని, ఫ్యాక్టరీ మనుగడకోసం కమిటీ వేస్తామని ప్రకటించారు. నేటికి పాలకులు ఇచ్చిన హామీలు నెరవేరకపోవటంతో ఫ్యాక్టరీ ని నమ్ముకున్న వేలాదిమందిరైతులు, వందలాదిమంది కార్మికులు ప్రభుత్వం నిర్ణయంకోసం ఎదురుచూస్తున్నారు.ఏటికొప్పాక చక్కెర ఫ్యాక్టరీ నితెరిపించేందుకు స్థాని కూటమినేతలు ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జి. గోవిందరావు విజ్ఞప్తి చేసారు



# రాష్ట్ర భవిష్యత్తుకు తలమానికంగా భాగస్వామ్య సదస్సు

**ఏయూలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి**

**9.8 లక్షల కోట్ల పెట్టుబడులు రాకతో పాటు, 2.7 లక్షల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరుగుతాయని వెల్లడి**



**విశాఖపట్టణం(మనసులోమాట )నవంబర్ 05:** ఈ నెల 14, 15వ తేదీల్లో విశాఖపట్టణం వేదికగా జరగనున్న ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సు రాష్ట్ర భవిష్యత్తుకు తలమానికం కానుందని, ఈ మహా కార్యాన్ని దిగ్విజయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవిరళ కృషి చేస్తోందని జిల్లా ఇన్ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీ శాఖ మంత్రి లోకేష్ ఇతర కేబినెట్ మంత్రులు పలు దేశాల్లో పర్యటించి పారిశ్రామిక వేత్తలను, పెట్టుబడిదారులను ఆహ్వానించారని గుర్తు చేశారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ క్రమంలో మీడియాతో పలు అంశాలపై మాట్లాడారు. ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సును దిగ్విజయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. సుమారు 40 పైచిలుకు దేశాల నుంచి వందల సంఖ్యలో అతిథులు, వివిద కంపెనీల ప్రతినిధులు విచ్చేస్తున్నారని తెలిపారు. సదస్సు నిర్వహించటం ద్వారా రాష్ట్రానికి రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని మంత్రి స్వామి పేర్కొన్నారు. తద్వారా 7.5 లక్షల మంది యువతకు ఉద్యోగావకాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా ఇప్పటికే 10 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రక్రియలను పూర్తి చేశామని చెప్పారు. దేశ, విదేశాల నుంచి వచ్చే పారిశ్రామిక వేత్తలు, రాజకీయ, అధికార ప్రముఖుల సమక్షంలో 410 ఒప్పందాలు జరుగుతాయని, 2.7 లక్షల కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టులు శంకుస్థాపనలు కూడా జరుగుతాయని మంత్రి వివరించారు. విశాఖపట్టణాన్ని పూర్తిస్థాయి ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి ఉద్ఘాటించారు. ఏయూలో జరుగుతున్న ఏర్పాట్లు, వేదికలు, ఇతర అంశాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంత్రికి, ఇతర ప్రజా ప్రతినిధులకు మ్యాప్ సహాయంతో వివరించారు. పర్యటనలో మంత్రితో పాటు ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, మేయర్ పీలా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జిల్లా కలెక్టర్, సీఐఐ ప్రతినిధి మౌళి, ఇతర అధికారులు ఉన్నారు



# మా గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించండి



**పెదబయలు నవంబర్ 5( మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం పోయిపల్లి పంచాయతీ హెడ్ క్వార్టర్ పోయిపల్లి గ్రామం నుంచి పంచాయతీ ఆఫిస్ మీదిగా పిల్లి పుట్టు గ్రామం వరకు బిటి రోడునిర్మిచాలని మరియు పిల్లిపుటు వయా సున్నం కల్లం మిల్లిమిచ్చికలా మామిడి నీలువరా మీదిగా కొరవంగి రూడకోట వెళ్ళుటకు కనజ్జీ బిటిరోడు నిర్మించాలని గతంలో జాయింట్ కలెక్టర్ నీ కోరిన టిఆర్ఎస్ చైర్మన్, ట్రైబల్ రైట్స్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు సతీష్కుమార్ పొయిభరెడ్డి చెప్పారు ఐతే. జాయింట్ కలెక్టర్ మరియు ఈ ఈ ఎగ్జికూటివ్ ఇంజినీర్ బొండపల్లి సచివాలయ సిబందికి మెజార్మెంట్స్ వేయ్యాలని ఆదేశాలు జరిచేసారు, ఇంజనీరింగ్ అసెస్టెంట్, మరియు టిఆర్ ఎఫ్ చైర్మన్ ట్రైబల్ రైట్స్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ పాయభరెడ్డి పోయిపల్లి పంచాయతీ సూపర్ సర్పంచ్ బొండ, భాస్కర్ రావు జనసేన నాయకులు బద్రి నాయక్ వీఆర్ఎ పొయభ, ప్రసాద్ రావు పొయిభ, శ్రీనివాస్, పోయిభ, రాంబాబు ఆధ్వర్యంలో మెజార్మెంట్స్ వేసి ప్రభుత్వం నికి మరియు పంచాయతీలు పోయిపల్లి, బొండపల్లి, అటువైపు కొరవంగి, కుమాడా, రూడకోట, పంచాయతీ ప్రజలకు మేలుజరుగుతుంది మరియు సంతాలు రూడకోట, బూసిపుటు బెజ్జింగి సంతాలు కలుస్తుంది సీలేరు సీతరు కొండా అటు ఒడిశా వెళు తెలియపరచటం జరిగింది మరియు ఈ కనాక్టివిటీ రూటు చెయ్యడం ద్వారా ఇటువైపు రెండు ఎటకు ప్రజలకు మేలు జరుగుతుంది అని చైర్మన్ ట్రైబల్ రైట్స్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు నతీష్ తదితరులు పాల్గొన్నారు

## పాతమల్లం పేట లో ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కార్యక్రమం



**గొలుగొండ, నవంబర్ 5(మనసులో మాట ):**మండలంలో పాతమలంపేట గ్రామంలో ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి లిసర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీడీఓ శ్రీనివాస్ పాల్గొని, ప్రభుత్వ పథకాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గెడ్డం ఆనంద్, నీలాపు చంద్రరావు సచివాలయం సిబ్బంది,వార్డ్ నెంబర్ లు అలాగే గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సర్పంచ్ ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి మంచి స్పందన చూపారు.

## సరిపల్లి శివాలయంలో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు



**పెందుర్తి (మనసులోమాట) నవంబరు 05:** కార్తీక పౌర్ణమి సందర్భంగా పెందుర్తి మండలం, సరిపల్లి గ్రామంలో స్వయంభువుగా వెలసిన పురాతన మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చి నేరుగా పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపించారు. తెల్లవారు జామునుండే వందలాది మంది భక్తులు ఆలయానికి చేరుకోవడంతో పరిసరాలు క్రిక్కిరిసి పోయాయి. ఆలయ ప్రధాన అర్చకులు కోనేటి నరసింగరావు, ఆలయ కమిటీ ప్రతినిధులు, జి ఆర్ కె జగన్నాథం, ఎంపిటిసి రమణ, గణపతి, ప్రసాదు,రామకృష్ణ,పరమేశ్వరరావు భక్తులకు ఏర్పాట్లు చేసారు.

## జూదం ఆడుతూ పట్టుబడిన 9మంది వ్యక్తులపై కేసు నమోదు



**కొయ్యూరు, నవంబర్ 5 (మనసులో మాట):** అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం లోని దొడ్డవరం గ్రామంలో మంగళవారం రాత్రి 9 మంది వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారని ఎస్ఐ కిషోర్ వర్మ తెలిపారు. వారి వద్ద నుండి రూ.11,300 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ చెప్పారు. వీరిపై కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఎవరైనా చట్టపరమైన కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# గిరి ప్రదర్శనకు వెళుతూ అదుపుతప్పి ఆటో బోల్తాపలువురికి గాయాలు

**నాతవరం నవంబర్5( మనసులో మాట ):**అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల పార్వతీపురం గ్రామం నుండి బుధవారం ఉదయంనే అన్నవరంలో జరుగు గిరి ప్రదర్శనకు పదిమంది ఆటోలో బయలుదేరి తేటగుంట సమీపంలో ఎదురుగా వస్తున్న కుక్కను ఆటో తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడడంతో ఆటోల గల ప్రయాణికులకు గాయాలు ఏర్పడడం వల్ల హైవేలో గల 108 వాహనంలో తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఈ విషయాన్ని తెలుసుకున్న నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ రాజానవీర సూర్యచంద్ర వెనివెంటనే నాతవరం జనసేన మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ ని తీసుకొని తుని ఏరియా ఆసుపత్రికి వెళ్లి గాయాలతో ఉన్న వారిని



పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని సూపర్డెంట్ మరియు వైద్యులను అడగగా వారు వైద్యం అందించి ప్రస్తుతము ప్రమాదకరంగా ఉన్న వ్యక్తులను కాకినాడ రిఫర్ చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ గవిరెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు

# గాదిగుమ్మి జలపాతం వద్ద ప్రమాద హెచ్చరిక ఫ్లెక్సీ



**కొయ్యూరు, నవంబర్ 5 (మనసులో మాట):** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం లోని గాదిగుమ్మి జలపాతం వద్దకు వెళ్ళే వారు జాగ్రత్తగా ఉండాలని కొయ్యూరు పోలీసులు హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. జలపాతం వద్దకు వెళ్లి అజాగ్రత్తగా ఉంటే ప్రాణాపాయం జరిగే ప్రమాదం ఉందని, జలపాతం సమీపం వద్దకు వెళ్తే అకస్మాత్తు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కనుక ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సిఐ శ్రీనివాసరావు తెలిపారు. జలపాతం వద్ద ప్రమాదకరమైన జల ప్రవాహాలు, తడిగా ఉన్న రాళ్ళు, లోతైన గుంటలు కలిగి ఉంటుంది, పర్యాటకులు దయచేసి జాగ్రత్తగా ఉండాలని, జలపాతంలో స్నానం చేయడం, రాళ్లపై ఎక్కడం, సెల్ఫీలు తీయడం, పిల్లలను ఒంటరిగా వదిలివేయడం వంటివి కఠినంగా నిషేధించడం జరిగిందని, వర్షాకాలంలో జల ప్రవాహాలు అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉంది కనుక మీ భద్రత మీ చేతుల్లోనే ఉంది దయచేసి పోలీసు వారి సూచనలు పాటించాలని, మీ భద్రతే మా బాధ్యత అని సిఐ శ్రీనివాసరావు, ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు. అనుకోని సంఘటన ఏదైనా జరిగినట్లయితే 9440904218,9440904241 నెంబర్లకు వెంటనే ఫోన్ చేయాలని సీఐ,ఎస్ఐ సూచించారు

# సాయి నిరంజన్ కాలనీ రహదారి ఆక్రమణలు

**పెందుర్తి (మనసులోమాట) నవంబరు 05** : ఇటీవల వరకు ఆక్రమణలపై కళ్ళుమూసుకున్న రెవెన్యూ, జీవిఎంసీ అధికారులు ఎట్టకేలకు కళ్లు తెరిచారు. నగరంలో నానాటికి పెరిగిపోతున్న అక్రమణలపై రెవెన్యూ, జీవీఎంసీ శాఖాదికారులు సంయుక్తంగా ఉక్కు పాదం మోపారు... వివరాల్లోకి వెళితే పెందుర్తి మండలం జీవీఎంసీ 96వ వార్డు సాయి నిరంజన్ కాలనీ రహదారి గత కొన్నాళ్లుగా ఆక్రమణలకు గురైంది. దీంతో ఇటీవల కోటిపల్లి పద్మ అనే మహిళ ఇక్కడి ఆక్రమణలపై అధికారులకు ఫిర్యాదు చేసారు. దీనిపై స్పందించిన రెవెన్యూ, జీవీఎంసీ వర్గాలు సంయుక్తంగా దాడులు నిర్వహించి యుద్ధ ప్రాతిపదికిన ఆక్రమణలు తొలగించారు. ఈ దిశలో ఆక్రమణదారుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైనప్పటికీ తహసిల్దార్ వెంకట అప్పారావు, జెడ్ సి శంకర్రావు ఏ మాత్రం వెనకాడకుండా ఆక్రమణలు తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అదికారులు మీడియాతో మాట్లాడుతూ , రహదారులు, ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలకు పాల్పడితే ఎంతటి



వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎటువంటి ఆక్రమణ జరిగినా ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, జీవీఎంసీ ఏసిపి రామలింగారెడ్డి, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, శ్రీహరి, పాత్రుడు, కిషోర్, ఆనంద్, వరలక్ష్మి, యమున, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ఆత్మనిర్బర్ భారత్ ప్రతిజ్ఞ



**పెందుర్తి (మనసులోమాట) నవంబరు 05:** జీవీఎంసీ 97వ వార్డు చినముషీడివాడలో అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ ఆదేశాల మేరకు ప్రతి ఇంటా స్వదేశి కార్యక్రమం పెందుర్తి బిజెపి నాయకులు,జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, 95,97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి జిల్లా సెక్రటరీ భానుమతి పాల్గొని, స్వదేశీ నినాదంతో ముందుకు సాగినట్లయితే మన దేశంలో కొత్త పరిశ్రమలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో యువతకు విస్తృతంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చు అని పేర్కొన్నారు. అందరూ కలిసి ఆత్మ నిర్భర్ భారత్ ప్రతిజ్ఞ చేసారు. అనంతరం ఇంటింటికి ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి స్వదేశి స్టిక్కర్ ను అంటించి ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులనే వాడాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా అయన అడుగుజాడలలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెందుర్తి బీజేవైఎం కన్వీనర్ ఏ. శ్రీకాంత్, బిజెపి 95, 97వ వార్డుల సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన వెంకట సంతోష్, బిజెపి ఉపాధ్యక్షులు పిడివి ప్రసాద్, సుంకరి విజయ శేఖర్, కెవిఆర్,వడ్డాది విద్యాసాగర్, కెవిఆర్ లక్ష్మి మాధవి,జనరల్ సెక్రటరీ రాపర్తి దుర్గాప్రసాద్,సెక్రటరీలు కొత్తపల్లి అప్పలరాజు,గౌరీ కుమారి,భవాని,తవిటి నాయుడు,మణి, కొప్పు గంగరాజు,ప్రభాకర్,గోవిందరావు,భారతి,దీపిక తదితరులు పాల్గొన్నారు

# పెదబయలు ఎత్తిల్ టిక్స్ రాష్ట్ర స్థాయిలో ఎంపికైన గురుకుల విద్యార్ధి పాతుని చంటి బాబు

పెదబయలు నవంబరు 05 (మనసులో మాట ): నవంబర్ 4 న విశాఖపట్నం కళాశాగిరిలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో వివిధ పాఠశాలల నుండి రాష్ట్ర స్థాయిలో ఎంపిక అయ్యారని గిరిజన గురుకుల పాఠశాలలో పదవతరగతి చదువుతున్న పాతూని చంటి బాబు 800 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయు స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొనడానికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డి ఎస్ శంకర్ రావు బుధవారం విలేఖరులకు తెలిపారు అదేవిదంగా సీకారి గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలనుండి అండర్ 19 విభాగంలో డిస్కస్త్రో,షాట్ పుట్ లో కిల్లో రాజు అండర్ 17 విభాగంలో జావీలింత్రో లో కిరసాని బాబూజీ లు శ్రీకాకుళం జిల్లా రాష్ట్ర స్థాయి లోఈనెల 8,9 తేదీలలో నిర్వహించే పోటీలలో పాల్గొను చున్నారని విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రానిస్తే ఉద్యోగం ఉపాధి అవకాశాలు మెండుగా



ఉంటాయన్నారు ఈకార్యక్రమంలో పి ఈ టి డి. రాంబాబు, పి డి. గిరివరప్రసాద్, డిప్యూటీ వార్డెన్ లకే.సింహాచలం లు పాల్గొని విద్యార్థులను అభినందించారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# నేరాలను నియంత్రించుటలో పాత నేరస్థులపై నిఘానే ప్రధానం




**విజయనగరం(మనసులోమాట)::నవంబర్ 5:**విజయనగరం జిల్లాలో వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ నిర్వహించి, దర్యాప్తులో ఉన్న ప్రోపర్టీ,గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎన్.డి.పి.ఎస్., పోక్సో, అట్రాసిటీ, మిస్సింగు, రోడ్డు ప్రమాద కేసులను, లాంగ్ పెండిరగు కేసులను సమీక్షించారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ నేరాలను నియంత్రించుటలో హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులు, పాత నేరస్థుల కదలికలపై పెట్టే నిఘానే ప్రధానమన్నారు. ఇందుకు అంకిత భావంతో పని చేసే క్రైం టీమ్స్ సబ్ డివిజను స్థాయిలో క్రియాశీలకంగా పని చేయాలన్నారు. దొంగతనం కేసు నమోద్కెన వెంటనే సంబంధిత పోలీసు అధికారులు సి.సి.ఎస్. పోలీసుల సమన్వయంతో పని చేసి, వాటిని చేధించేందుకు క ృషి చెయ్యాలన్నారు. రాత్రి సమయాల్లో గస్తీని ముమ్మరం చేయాలని, ఆర్టీసి కాంప్లెక్సులు, రైల్వే స్టేషన్లు, ముఖ్యమైన జంక్షన్లులో నిఘా పెట్టాలని, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వారి వేలిముద్రలను ఎం.ఎస్.సి.డి.లతో తనిఖీ చేయాలన్నారు. దొంగతనాలకు పాల్పడే వ్యక్తులకు అరెస్టు చేసే సమయంలో వారి కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా, ఫోటోలు, వేలి ముద్రలను, స్నేహితులవివరాలను సేకరించి, రికార్డుల్లో భద్రపర్చాలన్నారు. కోర్టు విచారణకు వచ్చే చోరీ కేసుల్లోని నిందితులపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలన్నారు. నేరాలను నియంత్రించేందుకు పోలీసు స్టేషను పరిధిలో మరిన్ని ఎక్కువ సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. వాణిజ్య సముదాయాల యజమానులు, అపార్టుమెంటు వాసులకు సిసికెమెరాల ప్రాధాన్యతను వివరించి, స్వఛ్ఛందంగా వారు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులు, పాత నేరస్థుల ప్రస్తుత జీవన విధానాన్ని గమనిస్తుండాలని, వారికి కౌన్సిలింగు నిర్వహించే సమయంలో వారి ప్రవర్తన తీరును గమనించాలన్నారు. వివిధ పోలీసు స్టేషనుల్లో నమోద్కె, దర్యాప్తులో ఉన్న చోరీ కేసులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా సమీక్షించి, ఆయా కేసుల్లో పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొన్నారు. మారుతున్న నేరాలకు అనుగుణంగా పోలీసులు తమ వ ృత్తి నైపుణ్యాలను పోలీసు అధికారులు, సిబ్బంది మెరుగుపర్చుకోవాలన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకొని, స్మార్ట్ పోలీసింగు చేయాలన్నారు. గ్రేవ్ కేసులను నిర్ధిష్ట సమయంలోగాదర్యాప్తు పూర్తి చేసి, నిందితులపై అభియోగ పత్రాలు దాఖలు చేయాలన్నారు. గ్రామ స్థాయిలో గంజాయి సేవించే వారిని గుర్తించి, వారికి గంజాయిని విక్రయించే వారి వివరాలు రాబట్టి, వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఆర్గన్కెజ్డ్జూదాలు, కోడి పందాలు, బెట్టింగులు నిర్వహించే వారిపై ఉక్కుపాదం మోపాలన్నారు. అనుమానస్పద వ్యక్తుల వేలిముద్రలను ఎప్పటికప్పుడు ఎం.ఎస్.సి.డి. పరికరాలతో తనిఖీ చేయాలన్నారు. సోషల్ మీడియాలో అవాస్తవాలనుప్రచారం చేసి, ప్రజలను భయబ్రాంతులకు గురి చేయాలనే దురుద్దేశ్యంతో పోస్టులు పెట్టే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను అడిగి తెలుసుకొని, చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణను నియంత్రించాలని,మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను ప్రజలకు వివరించేందుకు క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వివిధ పోలీసు స్టేషన్లులో నమోద్కె, దర్యాప్తులో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులు, ప్రాపర్టీ, పోక్సో కేసులు, ఎన్డీపిఎస్, మిస్సింగు, 194 బి.ఎన్.ఎస్. కేసులు, మహిళలపై జరుగుతున్న దాడుల కేసులను, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎన్ఫోర్స్మెంటుకేసులను జిల్లా ఎస్పీ సమీక్షించి, దర్యాప్తు పెండిరగులో ఉండుటకుగల కారణాలను సంబంధిత అధికారులను అడిగితెలుసుకొని, దర్యాప్తు పూర్తి చేయుటకు అధికారులకు జిల్లా ఎస్పీ దిశా నిర్ధేశం చేసారు. మిస్సింగు వ్యక్తులను ట్రేస్ చేయుటకు, నాన్ బెయిలబుల్ వారెంట్లను ఎగ్జిక్యూట్ చేసేందుకు ప్రత్యేక బ ృందాలను ఏర్పాటు చేయాలని అధికారులనుజిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ ఆదేశించారు.ఈ నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిఎస్పీలు ఆర్.గోవిందరావు, జి.భవ్య రెడ్డి,ఎన్.రాఘవులు, పలువురు సిఐలు, వివిధ పోలీసు స్టేషనుల్లో ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## డిప్యూటీ ఎంపిడిఓ పర్యవేక్షణలో పారిశుద్ధ్య పనులు

**ఎస్. రాయవరం, నవంబర్ 5,(మనసులో మాట):**ఎస్. రాయవరం మండలంలోని సైతారుపేట, వేమగిరి, సర్వసిద్ధి, జె. వి. పాలెం, పేట సూదీపురం గ్రామ పంచాయతీలలో జరుగుతున్న పారిశుధ్య పనులు ను డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ పరిశీలించారు. బుధవారం ఆయన ఆఅ గ్రామాల్ల జరుగుతున్నరక్షిత త్రాగునీటి సరఫరా పనులను పరిశీలించారు. సైతారు పేట గ్రామంలో స్వయంగా వాటర్ ట్యాంక్లో క్లోరినేషన్ పనులలో పాల్గొన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో ప్రతి పంచాయతీ కార్యదర్శి తప్పనిసరిగా ప్రతీ రోజూ క్లోరినేషన్ చేసిన తర్వాత మాత్రమే ప్రజలకు త్రాగు నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రతీ ఇంటి నుంచి పంచాయతీ క్లాప్ మిత్రులు తడి, పొడి చెత్తలను వేర్వేరు గా సేకరించి తడి చెత్తను సంపద తయారీ కేంద్రాలకు తరలించి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని



సూచించారు. పలు గ్రామాల్లో గల సంపద తయారీ కేంద్రాలను పరిశీలించి వాటిని మరింత మెరుగ్గా నిర్వహించాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శిలుకి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు వసంతకుమారి,కృష్ణ, జోషీ, గిరిబాబు,రామలక్ష్మి తోపాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## పోషకాహారాన్ని సకాలంలో అందించాలి

**ఏపీ ఆర్టీసీ పలు జిల్లాల చైర్మన్లతో విజయవాడ సమావేశం. సమావేశంలో మాట్లాడుతున్న విజయనగరం జోనల్ రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర.**



**హుకుంపేట నవంబర్5 (మనసులో మాట):**విజయనగరం రీజనల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర ఈ సమావేశంలో పాల్గొని, ఆర్టీసీ సంస్థలో ఉన్న సమస్యలు, ఉద్యోగ భద్రత, ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై చర్చించడం జరిగిందని మీడియాతో ఆయనమాట్లాడారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకల నారాయణ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ ఆర్టీసీ భవనంలో ఆర్టీసీ బోర్డు సమావేశంలో పలు జిల్లాల ఆర్టీసీ రీజనల్ చైర్మన్లు పాల్గొనడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బలోపేతానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించినట్లు ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ డిపోల రూపురేఖలు మార్చడం, కొత్త బస్సులు ప్రవేశపెట్టడం, సేవా ప్రమాణాలను మెరుగుపరచడం వంటి అంశాలపై కసరత్తులు చేస్తోందని చెప్పారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేటు బస్సుల కంటే ప్రభుత్వ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం మరింత సురక్షితమని, ఇటువంటి ప్రయాణాలు ప్రమాదాలను తగ్గిస్తాయని ఆయన పేర్కొన్నారు. డ్రైవర్లు బస్సులను అతివేగంగా నడపకుండా, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నడపాలని సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. బస్సుల సురక్షిత ప్రయాణం కోసం పలు మార్గదర్శకాలు అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, విజయవాడ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నెల్లూరు రీజనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, కడప రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మత్స్య లింగేశ్వరుణ్ణి దర్శించిన పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి



**హుకుంపేట నవంబర్ 5(మనసులో మాట):**మండలంలోని మఠం పంచాయతీ పరిధిలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మత్స్యగుండం శ్రీ శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం తెల్లవారుజామున భక్తుల రద్దీ నెలకొంది.ఈ సందర్భంగా పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.తదనంతరం మఠం సర్పంచ్ శాంత కుమారి, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రాజెక్ట్ అధికారిని శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి శ్రీ పూజ మాట్లాడుతూ, "మొదటిసారి స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఇక్కడి ప్రకృతి, వాతావరణం ఆధ్యాత్మికతను ప్రతిబింబిస్తూ మానసిక ప్రశాంతతను ప్రసాదిస్తోంద"ని పేర్కొన్నారు.
ఇదిలా ఉండగా, హుకుంపేట సీఐ సన్యాసి నాయుడు, ఎస్ఐ సూర్యనారాయణ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ప్రమాదకర ప్రాంతాలకు భక్తులు వెళ్లకుండా పోలీసు సిబ్బందికి ప్రత్యేక సూచనలు ఇచ్చారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేయగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాంగి మత్స్యకొండ బాబు, మఠం సింహచలం నాయుడు, మఠం రామ్ బాబు, అంగనైని ఆనంద్, అల్లంగి బాలయ్య, చెట్టి హరినాథ్, ఉల్లి వెంకట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణం నిర్వహణకు రీ-నోటిఫికేషన్

పాడేరు, నవంబర్ 05: ( మనసులో మాట ): రాష్ట్ర కమిషనర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, విజయవాడ వారి ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కీలక ప్రకటన వెలువడింది. జి. మాడుగుల మండలంలో మద్యం దుకాణం నిర్వహణకు గాను అధికారులు రీ-నోటిఫికేషన్ జారీ చేశారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ దుకాణం నిర్వహణ కోసం జరుగు ఆక్షన్లో (వేలం) పాల్గొనాలని కోరుతున్నారు. ఇందుకోసం, వేలంలో పాల్గొనేవారు తిరిగి చెల్లించబడని రూ.లు 2,00,000 (రెండు లక్షల రూపాయలు) చలానా రూపంలో ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. 10, 2025 సాయంత్రం 05:00 గంటల వరకు అని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆర్. గౌరీశ్వరరావు పేర్కొన్నారు.అభ్యర్థులు ఈ అవకాశం వినియోగించుకోవాలని, ఆక్షన్కు సంబంధించిన ఇతర పూర్తి వివరాల కోసం పాడేరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## పోషకాహారాన్ని సకాలంలో అందించాలి



**విజయనగరం:(మనసులో మాట):నవంబర్ 5:** గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారాన్నిసకాలంలో అందించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ ఆదేశించారు. జిల్లా స్థాయి ఎస్ఎన్పి (సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం) సమావేశం జెసి ఛాంబర్లో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్, కమిటీ చ్కెర్మన్ జెసి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలకు సక్రమంగా సరుకులను అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పౌర సరఫరాల సంస్థ ద్వారా అందిస్తున్న బియ్యం, పప్పు, నూనె సరఫరాలో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని, నాణ్యమైన సరుకులనే సరఫరా చేయాలని ఆదేశించారు. జిల్లాలో 2,499 అంగన్వాడీ కేంద్రాలలో బాల సంజీవని పథకం లబ్ధిదారులకు సకాలంలో సరుకులు అందేలా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డ్కెరెక్టర్ టి.విమల రాణి, సివిల్ సప్లయిస్ డిఎం బొడ్డేపల్లి .శాంతి, పిఓఎన్సిడి సుబ్రమణ్యం, సిడిపిఓలు, సరుకుల సరఫరాదారులు పాల్గొన్నారు.

## పైడితల్లిఅమ్మవారిఆలయంవద్ద అన్నదానం



**విజయనగరం(మనసులో మాట):నవంబర్ 5:** ఉత్తరాంధ్రప్రజల ఆరాధ్యద్కెవం శ్రీపైడితల్లిఅమ్మవారి జాతరమహోత్సవాలు విజయవంతంగా పరిసమాప్తిఅయిన విషయం అందరికి విదితమే.ఈఉత్సవాల అనంతరం చదురుగుడి వద్ద దేవస్థానం ఆధ్వర్యంలో వేలాదిమందికి అన్నదానం నిర్వహించారు.ఈకార్యక్రమాలకు విచ్చేసిన పూసపాటి వంశీయులు,ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం అన్నదానకార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వహస్తాలతో భోజనం తోపాటు అమ్మవారిప్రసాదంగా బూరెలు వడ్డించారు.దేవస్థానంఇఓ.కె.శిరీష తో పాటు ఎంఎల్ సి గాదెశ్రీనివాసులు నాయుడు ,ఆలయ పూజారి బంటుపల్లిఅ వెంకటరావు .డాక్టర్ .ఎం.వెంకటేశ్వరరావు, నగరప్రముఖులు,స్వఛ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

### ఆర్.వి.నగర్ శివాలయంలో వైభవంగా కార్తీక పౌర్ణమి



గూడెం/ సీలేరు నవంబర్ 05( మనసు లో మాట):ఆంధ్ర కాశీగా వెలుగొందుతున్న గూడెం కొత్తవీధి మండలం పరిధిలోని ఆర్.వి.నగర్ శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పవిత్రమైన కార్తీక పౌర్ణమి వేడుకలలో భాగంగా, ఆదివాసి అర్చక సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ కొర్ర బలరాం మరియు వారి శ్రీమతి కృష్ణకుమారి దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
ముఖ్యంగా, గిరిజన అర్చకుల సంఘం అధ్యక్షులు శ్రీ వద్రంగి సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో, మిగతా అర్చక స్వాములతో కలిసి 108 బిల్వదళాలతో ప్రత్యేక బిల్వార్చన మరియు కార్తీక పౌర్ణమి పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.

## డిప్యూటీ ఎంపిడిఓ పర్యవేక్షణలో పారిశుద్ధ్య పనులు



**ఎస్. రాయవరం, నవంబర్ 5,(మనసులో మాట):**ఎస్. రాయవరం మండలంలోని సైతారుపేట, వేమగిరి, సర్వసిద్ధి, జె. వి. పాలెం, పేట సూదీపురం గ్రామ పంచాయతీలలో జరుగుతున్న పారిశుధ్య పనులు ను డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ పరిశీలించారు. బుధవారం ఆయన ఆఅ గ్రామాల్ల జరుగుతున్నరక్షిత త్రాగునీటి సరఫరా పనులను పరిశీలించారు. సైతారు పేట గ్రామంలో స్వయంగా వాటర్ ట్యాంక్లో క్లోరినేషన్ పనులలో పాల్గొన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో ప్రతి పంచాయతీ కార్యదర్శి తప్పనిసరిగా ప్రతీ రోజూ క్లోరినేషన్ చేసిన తర్వాత మాత్రమే ప్రజలకు త్రాగు నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రతీ ఇంటి నుంచి పంచాయతీ క్లాప్ మిత్రులు తడి, పొడి చెత్తలను వేర్వేరు గా సేకరించి తడి చెత్తను సంపద తయారీ కేంద్రాలకు తరలించి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని సూచించారు. పలు గ్రామాల్లో గల సంపద తయారీ కేంద్రాలను పరిశీలించి వాటిని మరింత మెరుగ్గా నిర్వహించాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శిలుకి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు వసంతకుమారి,కృష్ణ, జోషీ, గిరిబాబు,రామలక్ష్మి తోపాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## దేశం గర్వించే స్థాయిలో భోగాపురం విమానాశ్రయం



**విజయనగరం:(మనసులో మాట):నవంబర్ 5:** ప్రపంచాన్ని గెలిచే శక్తి ఉత్తరాంధ్రకు ఉందని.. అందుకు వనరుగా భోగాపురం విమానాశ్రయం ఉపయోగపడాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం భోగాపురం విమానాశ్రయ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ స్థానిక ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే లోకం మాధవి, మార్క్ ఫెడ్ చ్కెర్మన్ కర్రోతు బంగార్రాజు, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిలతో కలసి పరిశీలించారు.ఈ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. రెండు నెలల క్రితం సెప్టెంబర్ 13న తాను పరిశీలనకు వచ్చేసరికి విమానాశ్రయ నిర్మాణ పనులు 86.61 శాతం పూర్తి అవ్వగా.. నేడు.. 91.70 శాతానికి చేరుకోవడం జరిగిందని తెలిపారు. కూటమి సర్కారు ఏర్పడిన తొలిరోజుల్లో.. తాను కేంద్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న సందరరేలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు.. ఒక ఛాలెంజ్ గా ప్రాజెక్ట్ తీసుకోమన్నారని.. దానికి ధీటుగానే ఆయన చెప్పిన డెడ్ ల్కెన్ డిసెంబర్ 2026 కన్నా ముందుగానే వచ్చే సంవత్సరం జూన్ నాటికి విమానాశ్రయాన్ని ప్రారంభిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఇంకా కేవలం 8.3 శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని.. ఈలోగా ఈ డిసెంబర్, జనవరి నాటికి వ్యాలీడేషన్ ఫ్లైట్ ను నడపనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఆహ్వానించనున్నట్టు తెలిపారు. భోగాపురం కు బీజం పడిన తొలి రోజుల్లో ఇక్కడ యువత ఆలోచనలో మార్పు వచ్చిందని.. రియల్ ఎస్టేట్, ఇతర రంగాలు కూడా వ ృద్ధి చెందాయని.. విమానాశ్రయం ప్రారంభం అయ్యాక మరింతగా ఆర్థిక అభివ ృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు.స్థానికంగా ఏవియేషన్ యూనివర్సిటీకి కూడా చంద్రబాబు నాయుడు ఆలోచనతో ముందుకు వెళ్తున్నట్టు స్పష్టం చేశారు. గడచిన పద్దెనిమిది నెలలలో ప్రధాని మోదీ మార్గదర్శనం లో దేశంలో అనేక చోట్ల విమానాశ్రయాలు నెలకొల్పామని.. అంతకు మించిన వ ృద్ధిని భోగాపురంలో చూస్తామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. భోగాపురం విమానాశ్రయం ఏర్పాటు అయితే ఆ అభివ ృద్ధి ప్రభావం విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలపై స్పష్టంగా ఉంటుందని తెలిపారు. విమానాశ్రయాల నిర్మాణం సమయంలో కూడా కేంద్ర పౌర విమానయాన శాఖ నిశితంగా పరిశీలన చేస్తుందని.. నావిగేషన్, ట్రాఫిక్ కంట్రోల్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ తదితర అంశాల్లో నాణ్యత, పరిధి అంశాలను తన శాఖ సిబ్బంది నిరంతరం సమీక్షిస్తూ ఉంటారని తెలిపారు. ఇప్పటికే పలు దఫాలుగా తన శాఖ తరపున సమీక్షలు జరుగగా.. తాను కూడా క్షేత్ర స్థాయిలో ఇప్పటికే అనేక సార్లు పర్యటనలు జరిపానని.. జరుగుతున్న పనుల తీరు పట్ల సంత ృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక ఎయిర్లైన్ సంస్థలతో కూడా మాట్లాడమని.. వైజాగ్ నుండి విమానాశ్రయం ఇక్కడకు మారిన తరువాత కనెక్టివిటీ తరిగిపోతుంది అన్న అనుమానం అవసరం లేదని స్పష్టం చేశారు. న్కెట్ పార్కింగ్, ఇతర వసతులను ఏర్పాటు చేసి.. ఇంతవరకు వైజాగ్ నుండి తన కార్యకలాపాలు ప్రారంభించని ఆకాసా, స్పైస్ జెట్, ట్రూ జెట్ సర్వీసులను కూడ అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నిస్తున్నామని.. స్పష్టం చేశారు. అనేక ప్రాంతాలకు కనెక్టివిటీ ఇక్కడి నుండి సాకారం చేస్తామని తెలిపారు. 15 బిలియన్ డాలర్ల వ్యయంతో ఏర్పాటు అవుతున్న గూగుల్ డేటా సెంటర్ ప్రారంభమయ్యాక.. దానికి సమానంగా ఇతర కనెక్టివిటీ, మౌలికవసతుల కల్పన స్థానికంగా అందుబాటులో ఉండాల్సిన అవసరం ఎంత్కెనా ఉందని.. భోగాపురం ఆ కళను సాకారం చేస్తుందని తెలిపారు.14,15 తేదీల్లో ఇన్వెస్టర్ సమ్మిట్ విశాఖలో జరగనుందని.. విమానయాన శాఖకు సంబంధించి కూడా స్థానికంగా అభివ ృద్ధికి 500 ఎకరాలు అందుబాటులో ఉంచిన నేపథ్యంలో.. అందుకోసం సమ్మిట్ లో ప్రెజెంటేషన్ కూడా సిద్ధం చేసినట్టు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.భోగాపురం, శ్రీకాకుళం లో ఏవియేషన్ రంగానికి సంబంధించి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు కూడా ఏర్పాటు చేస్తున్నామని.. తద్వారా భవిష్యత్ లో ఇక్కడ లభించే ఉపాధికి కూడా స్థానిక యువత సిద్ధంగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని.. అల్లూరు సీతారామరాజు పేరుతోనే విమానాశ్రయం ప్రారంభం అవుతుందని స్పష్టంచేశారు. ఉత్తరాంధ్ర సంస్క ృతి ప్రతిబింబించేలా .. ప్రపంచమే గర్వించేలా భోగాపురం విమానాశ్రయం నిర్మాణం అవుతోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ విమానాశ్రయ ఏర్పాటు ద్వారా ఉత్తరాంధ్ర అంటేనే గర్వం, గౌరవం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకప్పుడు విమానయాన శాఖ మంత్రిగా చేసిన అశోక్ గజపతిరాజు.. భోగాపురం కు బీజం వేసినట్టు గుర్తు చేశారు. స్థానిక గ్రామాలకు కూడా డ్కెనేజీ, కనెక్టివిటీ ఇబ్బందులు లేకుండా చేస్తామని, ఎవ్వరు ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ అధికారులు, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం తోనే మహిళా సంక్షేమం సాధ్యం



**అనకాపల్లి, నవంబర్ 5(మనసు లో మాట):**మహిళా సంక్షేమం కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని విశాఖపట్నం అర్బన్ టిడిపి ఉపాధ్యక్షులు బి.ఎస్.ఎం.కె జోగినాయుడు అన్నారు. స్థానికజీవీఎంసీ 80 వ వార్డు అంబేద్కర్ నగర్ లో బుధవారం డ్వాక్రా మహిళల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిధి విశాఖ అర్బన్ టిడిపి ఉపాధ్యక్షులు బి.యస్.ఎం.కె. జోగినాయుడు మాట్లాడుతూ దేశంలోనే మొట్ట మొదటిసారిగా మహిళల అభివృద్ధి, సంక్షేమం గురించి పాటుపడే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. అ విధంగానే డ్వాక్రా సంఘాలు ఏర్పాటు అయ్యాయన్నారు. గతంలో మహిళలను చిన్నచూపు చూసే స్థితి నుంచి ఇంటిని నడిపే పరిస్థితి కి చంద్రబాబు తీసుకువచ్చారన్నారు. మహిళల కోసం వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టి లక్షల మంది మహిళల జీవితాలు బాగుపడ్డాయంటే టీడీపీ చొరవేనని జోగినాయుడు చెప్పారు. కట్టెల పొయ్యి లతో ఇబ్బంది పడే పరిస్థితుల్లో మహిళ లకు దీపం పథకం ద్వారా వంటగ్యాస్ అందించిన ఘనత చంద్రబాబు దేనని, మహిళలు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతుంటే ఆత్మగౌరవం పేరిట ప్రతి ఇంటికి మరుగు దొడ్లు కట్టించారని, ఒంటరి మహిళలకు పెన్షన్ ప్రవేశపెట్టింది చంద్రబాబేనని గుర్తు చేశారు. అలాగే స్కూలు కు వెళ్లడానికి ఆడపిల్లలు ఇబ్బందులు పడుతుంటే ఆడ పిల్లలందరికీ సైకిళ్లు, ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు పసుపు కుంకుమ, అన్న అమృత హస్తం, తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్, బాలామృతం, పెళ్లికానుక,సామూహిక సీమంతాలు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన సృష్టికర్త చంద్రబాబు అని జోగినాయుడుఅన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే బాబుకి సూపర్ సిక్స్ లో భాగంగా మహాశక్తి పథకం కింద మహిళలకు పెళ్లికి వందనం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, రాష్ట్ర మంతట ఎక్కడికి వెళ్ళినా మహిళలకు ఉచిత బస్సు, ఇలా అనేక సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని జోగి నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో 80 వ వార్డు అధ్యక్షులు కర్రి మల్లేశ్వరరావు, శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డేడ మురళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవాడ రాజు, దూలం రాంప్రసాద్ ,మర్రా జోగారావు, బుద్ద మహాలక్ష్మి నాయుడు, ఆర్పీలు, అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## హుకుంపేట ఎంపీపీగా మళ్ళీ కొనసాగనున్న కూడ రాజు బాబు



**హుకుంపేట నవంబర్ 5 (మనసులో మాట):**హుకుంపేట మండల ఎంపీపీగా కూడ రాజు బాబు మళ్లీ పదవిలో కొనసాగనున్నారు. ఆయనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం విఫలమైంది.గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో సర్పంచ్‌గా, తరువాత ఎంపీటీసీగా గెలిచి ప్రజా సేవలో కొనసాగిన రాజు బాబు, అనంతరం మండల పరిషత్ అధ్యక్షుడిగా (ఎంపీపీ) బాధ్యతలు స్వీకరించారు.ఇటీవలి కాలంలో ఎంపీపీ కూడ రాజు బాబు పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సూకూరు ఎంపీటీసీ కిలగాడ సింహాచలం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. పార్టీ అంతర్గత విభేదాల కారణంగా ఈ వ్యవహారం నెలల తరబడి సాగింది.గత నెలలో ఎన్నికల అధికారిగా వ్యవహరించిన స్పెషల్ ఆఫీసర్ కేపీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవిశ్వాస సమావేశం రద్దయింది. తాజాగా బుధవారం, ఎన్నికల అధికారిగా ఆర్.ఓ., ఆర్.డీ.ఓ లోకేశ్వరరావు హుకుంపేట ఎంపీడీవో కార్యాలయంలో అవిశ్వాస ఎన్నికలు నిర్వహించగా, ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు సభ్యులకు అవకాశం ఇచ్చారు. అయితే నిర్ణీత సమయానికి ఒక్క ఎంపీటీసీ సభ్యుడు కూడా హాజరు కాకపోవడంతో, అవిశ్వాస తీర్మానం స్వయంగా రద్దయింది. ఖాళీ కుర్చీలు దర్శనం ఇవ్వడంతో ఎన్నికల అధికారి అసహనం వ్యక్తం చేశారు.దీంతో కూడ రాజు బాబు మళ్లీ హుకుంపేట మండల ఎంపీపీగా కొనసాగడానికి మార్గం సుగమమైంది.

## హోం టూరిజం విజయవంతం చేయాలి

**పాడేరు, నవంబర్ 05: ( మనసులో మాట ) :**జిల్లాలో హోం పర్యాటకాన్ని విజయవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఐటీడీఏ పాడేరు సమావేశ మందిరంలో హోం స్టే నిర్వాహకులతో జరిగిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ?మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ మరియు పీఎం జుగా పథకం కింద జిల్లాలో ఇప్పటికే 150 గృహాలకు హోం స్టే ఏర్పాటుకు అనుమతులు లభించాయని కలెక్టర్ తెలిపారు. ?నలభై లక్షల గడప ఉన్న జిల్లాలో 40 వేల హోం స్టేలు ఏర్పాటు చేసే విధంగా జిల్లా యంత్రాంగం ప్రణాళికలు రూపొందిస్తోందని వెల్లడించారు.అరకు రీజియన్‌లో పర్యాటకాన్ని ప్రోత్సహించి, ఈ ప్రాంత ప్రజలకు జీవనోపాధి కల్పించేందుకు ముఖ్యమంత్రి ఒక పాలసీ రూపంలో తీసుకురావడం గొప్ప విషయమని, ఈ అవకాశాన్ని పాడేరు ఐటీడీఏ పరిధిలోని 11 మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.?హోం స్టేల ఏర్పాటులో ఎదురయ్యే ఆర్థిక సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వం పలు రాయితీలు కల్పిస్తోందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రాయితీతో కూడిన రుణాలు ఇప్పించడం జరుగుతుంది.హోం స్టేను ఎంఎస్ఎంఈ పరిశ్రమగా పరిగణించి, ప్రధానమంత్రి ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ కింద పరిశ్రమల శాఖ ద్వారా 35 శాతం రాయితీ లభిస్తుంది. ప్రభుత్వ అనుమతి ఉన్న హోం స్టేలకు పెట్టుబడిలో 5 శాతం రాయితీ లభిస్తుందన్నారు. హోం స్టేలపై పెట్టిన పెట్టుబడి రెండు సీజన్లలోనే తిరిగి వస్తుందని, నిర్వాహకులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. నిర్వాహకులలో నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడానికి ఒక నైపుణ్యం గల బృందం ద్వారా శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామన్నారు. విదేశీ పర్యాటకులను



ఆకర్షించే విధంగా సౌకర్యాలను బట్టి హోం స్టేలను సిల్వర్ మరియు గోల్డ్ కేటగిరీలుగా విభజించారు. పర్యాటకుల భద్రత విషయంలో నిర్వాహకులు రాజీ పడాల్సిన అవసరం లేదని, ప్రతి గ్రామ, మండల, జిల్లా పరిధిలో భద్రతా కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పది, పదిహేను హోం స్టేలు ఒక దగ్గర ఉంటే డీఆర్‌డీఏల ద్వారా హోం స్టే సంఘాలను ఏర్పాటు చేసి బలోపేతం చేస్తామన్నారు.ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ, హోం స్టేల ద్వారా ఈ ప్రాంత గిరిజన ప్రజల ఆచార వ్యవహారాలు, జీవన విధానాలు, ఆహార పద్ధతులు పర్యాటకులకు తెలుస్తాయని, తద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన ఆర్థిక పరిస్థితులు లభిస్తాయని చెప్పారు. హోం స్టే స్టేట్ నోడల్ ఆఫీసర్ వై. ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ, హోం స్టే మంజూరు కొరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, సాంకేతిక సమస్యల పరిష్కారానికి పర్యాటక శాఖ ఆధ్వర్యంలో టెక్నికల్ టీమ్ పనిచేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి దాసు, డీఆర్‌డీఏ పీడీ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నోచుకోలేని పురాతన పుణ్యక్షేత్రం ఉమా ధర్మ లింగేశ్వర స్వామి దేవస్థానం



**అచ్చుతాపురం నవంబర్ ఐదు మనసులో మాట** :అనకాపల్లి జిల్లా రాంపల్లి మండలం పంచదారలో పురాతన పుణ్యక్షేత్రమైనటువంటి ఉమా ధర్మ లింగేశ్వర స్వామి దేవస్థానంలో గల ధ్వజ స్తంభాలు తుఫానుకు కారణంతో శిథిలమై పోయింది అప్పటినుండి ఇప్పటివరకు పాలకమండల మండలి గాని దేవస్థానం అధికారులు కానీ పట్టించకపోవడంతో పలువురు భక్తులు ఆవేదన చెందుతున్నారు అర్చకులు తూతూ మంత్రంగా పూజలు చేస్తున్నారు కానీ చైర్మన్ గారి దానిపై శ్రద్ధ చూపడం లేదు గత సంవత్సరం నుండి గిరిప్రదక్షిణకు సన్నాహులు చేస్తున్నారే తప్ప శిథిలమైపోయిన ఉన్నటువంటి ఈ ధ్వజ స్తంభాన్ని గురించి ఎవరు పట్టించుకోవడం లేదు. అలాగే ఫణిగిరి క్షేత్రమైన పంచదారల కొండకు పంచదారలు వస్తుంటాయి ఈ జిల్లా కాకుండా పక్క జిల్లాల నుండి అధిక భక్తులు వస్తూ ఉంటారు వచ్చిన భక్తులకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు ఈ కొండను కొందరు అక్రమాలు చేస్తున్నారు. సంబంధిత మైనింగ్ అధికారులు గానీ స్థానిక ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకోకపోవడంతో పలు అనుమానాలు వస్తున్నాయి.కార్తీక పౌర్ణమి నాడు గిరి ప్రదక్షిణ చేస్తున్న ప్రజలు ఆయా గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలందరూ పులిహోర మజ్జిగ పండ్లు బిస్కెట్లు మంచినీరు వంటివి భక్తులకు పంపిణీ చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు పాండవులో 13 అయినా ధర్మరాజు వనవాసం సమయం లో పంచదారులను సందర్శించి ఇక్కడ శివలింగం స్థాపించడానికి స్థల చెబు పురాణం చెబుతుంది. అందువలన ఈ క్షేత్రాన్ని ఉమా ధర్మ లింగేశ్వరుడైన వచ్చిందని పలువురు మేధావులు అంటున్నారు.



## వ్యవసాయ రంగానికి నిరాటంకంగా విద్యుత్ అందిస్తాం



**కె.కోటపాడు, నవంబర్ 5 ( మనసులో మాట) :** ఆంధ్ర రాష్ట్రంలో వ్యవసాయానికి పెద్దపీట వేస్తామని, నిరాటంకంగా విద్యుత్ అందిస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలం చౌడువాడ గ్రామంలో సర్పంచ్ దాడి ఎరుకునాయుడు ఆధ్వర్యంలో బుధవారం భారీ బహిరంగ సభ నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో రూ. 10 కోట్లలతో అభివృద్ధి పనులు చేయగలిగామని నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్ కు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా అతిరథమహారథలుకు ఘన స్వాగతం లభించింది. గ్రామ శివారు నుండి పలు సంస్కృతిక కార్యక్రమాలు (చిడతలు,తప్పెటగుళ్ళు, మహిళల కోలాటం, గిరిజన నృత్యాలు)తో స్వాగతం పలికారు. జట్కా బండి పై మంత్రి, ఎంపీ,ఎమ్మెల్యే లు ఊరేగింపు గా సభ వేదిక వద్దకు వచ్చారు. రూ. 3.65 కోట్లు తో నిర్మించిన 33/11 కెవి సబ్ స్టేషన్ ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు.రూ. 2.49 కోట్లుతో సీసీ రోడ్డు నిర్మాణ పనులుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలో బుధవారం రెండు సబ్ స్టేషన్ లు ప్రారంభించడం జరిగిందన్నారు.జిల్లాలో 10 సబ్ స్టేషన్ లకు గాను రూ. 40 కోట్లు మంజూరు చెయ్యడం జరిగిందన్నారు. జిల్లాలో వ్యవసాయ రైతులను దృష్టిలో పెట్టుకొని 6 వేల అగ్రికల్చర్ కలెక్షన్ లు ఇవ్వడం జరిగిందన్నారు.11 జిల్లాలో 69 సబ్ స్టేషన్ లకు గాను రూ. 259 కోట్లు ఖర్చు చెయ్యనున్నామ్మన్నారు. 6 వేల మంది ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై సోలార్ ఉచితం గా ఇవ్వడం జరిగిందన్నారు. మరింత మందికి ఉచిత సోలార్ ఇవ్వనున్నమ్మన్నారు. సోలార్ వినియోగం పై అవగహన పెంచుకుంటే విద్యుత్తు చార్జీలను తగ్గించుకోవచన్నారు. గత వైకాపా పాలనలో విద్యుత్ బిల్లులు అధికంగా వసూలు చేసి పేదల నడ్డి విడిచారన్నారు. నేడు ఆ భారాన్ని తగ్గించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు నవంబర్ నుండి విద్యుత్ చార్జీలు తగ్గించునున్నారని తెలిపారు.విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఇద్దరి కుటుంబ సభ్యులకు రూ. 5లక్షల చెక్కులు పంపిణీ చేశారు.ఆయన వెంట ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు,రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు,కొప్పల వెలమ

## మాతా శిశు మరణాలు తగ్గించాలి

**పాడేరు, నవంబర్ 05: ( మనసులో మాట ):**పాడేరు ఐటీడీఏ పరిధిలో మాతా, శిశు మరణాలు సంభవించకుండా జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ ఆదేశించారు. సికిల్సెలేమియా స్క్రీనింగ్ టెస్ట్‌ల సంఖ్యను పెంచి, వాటి ద్వారా సంభవించే మరణాలను తగ్గించడంపై దృష్టి సారించాలన్నారు.గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలని బుధవారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అన్నారు. పిహెచ్సి పోర్టల్ నందు గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి, ప్రభుత్వం కల్పించిన వైద్య సదుపాయాలు తప్పనిసరిగా అందించాలని, ?యాంటెనాటల్ కేర్ పరీక్షలను నిర్వహించి, అనారోగ్య సమస్యలను గర్భధారణ ప్రారంభంలోనే గుర్తించి చికిత్స అందించాలన్నారు. ?పిల్లలలో సంక్రమించే మీజిల్స్, గవదబిల్లలు మరియు రుబెల్లాను గుర్తించి, ఎమ్ఎమ్ఆర్ టీకా ఇప్పించి ప్రాణాపాయం నుంచి కాపాడాలని ఆదేశించారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. అంతేకాకుండా, ఐటీడీఏ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత, ఆశ్రమ పాఠశాలల్లోని కిశోర బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి ఆరోగ్య సమాచారాన్ని నమోదు చేయాలని ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. ?సీడీపీవోలందరూ క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి అంగన్‌వాడీలలో టీకాలు సక్రమంగా వేసే విధానం, సంపూర్ణ పోషణ మెనూ అమలు, స్టాక్, రికార్డులను పరిశీలించాలని ఆదేశించారు.అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో



ప్రజలను తరలించడానికి ఫీడర్, 108, 104 అంబులెన్స్‌లను 24 గంటలూ సిద్ధంగా ఉంచాలని, ఆరోగ్య కేంద్రాలలో అవసరమయ్యే మందులు, టెస్టింగ్ కిట్‌లను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ?జిల్లాను మలేరియా రహిత జిల్లాగా మార్చడానికి గ్రామాలలో పంచాయతీ సిబ్బందితో ఫాగింగ్, స్ప్రేయింగ్ నిరంతరం చేపట్టాలన్నారు. మురుగు కాలువలలో నీరు నిల్వలేకుండా చూసుకోవాలని, దోమ తెరలు వాడేలా ప్రజలను ప్రోత్సహించాలన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలకు ఆధార్ కార్డులు, జనన ధృవీకరణ పత్రాలు సకాలంలో మంజూరు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో వెంకటేశ్వర్లు, డీఎంహెచ్‌వో కృష్ణమూర్తి నాయక్, ఐసీడీఎస్ పీడీ ఝాన్సీ రామ్‌పడాల్, జిల్లా మలేరియా అధికారి ఎం.తులసి తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ మద్రాస్ నిర్వహించిన "స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్

**సబ్బవరం, నవంబర్ 5, (మనసులో మాట)** :సబ్బవరం మండలంలోని ప్రతిభ విద్యాలయం కు చెందిన ఎటిఎల్ విభాగం విద్యార్థులు తమ ప్రతిభను మరోసారి నిరూపించారనీ కరెస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు ఐఐటీ మద్రాస్ నిర్వహించిన "స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్" ద్వారా అందించిన ఆన్లైన్ కోర్సు లను విజయవంతంగా పూర్తిచేశారు.ఈ కార్యక్రమం విద్యార్థుల అభ్యాస అనుభవాన్ని మెరుగుపరచడం, శాస్త్రం సాంకేతిక రంగాల పై ఆసక్తిని పెంపొందించడం లక్ష్యంగా చేపట్టబడింది.

ఈ కోర్సు లను పూర్తిచేసిన విద్యార్థులు కావ్య సిద్ధిజా ఆం ది ఫండమెంటల్స్ ఆఫ్ ఏరోస్పేస్,నవ్య ఎస్ ఇంట్రడక్షన్ టు డేటా సైన్స్ అండ్ ఎఐ ,హర్షితా డి ఇంట్రడక్షన్ టు ఆర్కిటెక్చర్ అండ్ డిజైన్, కార్తిక్ డి ఇంట్రడక్షన్ టు డేటా సైన్స్ అండ్ ఎఐ ,శరణ్య జి ఇంట్రడక్షన్ టు ఇంజనీరింగ్



బయోలాజికల్ సైన్సెస్,చంద్రశేఖర్ హెచ్ ది ఫండమెంటల్స్ ఆఫ్ ఏరోస్పేస్ లు విజయం సాధించారు, అనంతరం కరెస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ,డైరెక్టర్ శరత్ తేజా సర్టిఫికెట్లు ఇచ్చి విద్యార్థుల కృషి, ఆసక్తి, సాంకేతిక పరిజ్ఞానం , నిబద్ధత ప్రశంసనీయమని అభినందించారు.

## యుటిఎఫ్ మునగపాక నూతన మండల శాఖ ఏర్పాటు



మునగపాక, నవంబర్ ఐదు, మనసులో మాట

యుటిఎఫ్ నూతన మండల శాఖ బుధవారంమునగపాక మండల కేంద్రంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మునగపాక ఆవరణలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన మండల శాఖ ఎన్నిక జరిగినది.

ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షురాలు వత్సవాయి శ్రీ లక్ష్మీ ఆధ్వర్యంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మునగపాక మండల శాఖ ఏర్పాటు చేయబడినది.ఈ సందర్భంగా హాజరైన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యులు మరియు ఉపాధ్యాయులు ను ఉద్దేశించి మాట్లాడుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్రంలోనూ, జిల్లాల్లోనూ మరియు మండలాల్లోనూ చురుకుగా ఉండి ఉపాధ్యాయుల సంక్షేమము మరియు సమస్యలపై రాజీలేని నిరంతర పోరాటం చేస్తున్నదని తెలిపారు. అలాగే ఉపాధ్యాయులపై బోధన కంటే బోధ నేతరపనుల భారం ఎక్కువగా ఉన్నదని బోధనకే సమయం కేటాయించాలని అందుకు బోధ నేతర పనులు బహిష్కరించాలని , పేద పిల్లలకు చదువు దూరం కాకుండా బోధ నేతర పనులు ను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. అలాగే 2010 కి ముందు ఉన్న ఇన్ సర్వీస్ టీచర్లను టెట్నుండి మినహాయించాలని అందుకు యుటిఎఫ్ రాష్ట్ర శాఖ జిల్లా శాఖలో నిరంతరము పోరాటం చేస్తున్నాయని అన్నారు. అదేవిధంగా ఆర్థిక బకాయిలు మరియు పిఆర్సి, ఐ.ర్, డి.ఏ, బకాయిలు వంటి అంశాల గురించి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు ఆర్థికపరంగా ఇబ్బందుల్లో ఉంటే అది బోధనపై ప్రభావం చూపుతోందని కాబట్టి ఉపాధ్యాయుల యొక్క ఆర్థిక ఇబ్బందులు తొలగేలా ప్రభుత్వాలు ఉపాధ్యాయుని సమున్నత స్థానంలో ఉంచాలని అన్నారు. తర్వాత ఎన్నికల అధికారిగా పాల్గొన్న శ్రీ లక్ష్మీ సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో గౌరవ అధ్యక్షులుగా టీ అలివేలు , అధ్యక్షులుగా రేబాక రవికుమార్ , ప్రధాన కార్యదర్శిగా బండారు శంకర్ , సహ అధ్యక్షులుగా పీల ఆశ, దాడి వెంకట రామప్పరావు , కోశాధికారిగా చింతాడ వెంకటరమణ , కార్యదర్శిగా అంబటి నూతన కుమార్, జిల్లా కౌన్సిల్లర్ గా జోగా రాజేష్ ఎన్నికయ్యారు. వీరిచే యుటిఎఫ్ ప్రతిజ్ఞ చేయించారు.

## మురుగునీటితో అల్లాడిపోతున్న ప్రజలు



**అచ్యుతాపురం నవంబర్ 5 మనసులో మాట.**:తుఫాను వచ్చి పోయిన వారం రోజులైనా మురుగునీటితో అల్లాడిపోతున్నారు. మండలంలోని మోసయ్యపేట పంచాయతీ పరిధిలో గల రామాయణం దగ్గర మురుగునీరు తాండవం చేస్తుంది. గ్రామంలో గల చెరువులు గెడ్డలు పోరంబోకు భూములలో గృహాలు కట్టించడంతో నీరు గ్రామంలోకి పొంగి నీరు వచ్చింది. దీంతో ప్రజలు వారం రోజులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా డ్రైనేజీ పనులు చేసి నీరు పోయే విధంగా చేయాలని బాధితులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి నీది పోయే మార్గం చేయాలని లేని పక్షంలో వివిధ రోగాలతో గురి అయ్యే ప్రమాదం ఉందని ప్రజలు కోరుతున్నారు.

### భూ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ వ్రతములు



గాజువాక (మనసులోమాట) నవంబర్ 5 గాజువాక 65 వార్డ్ బానోజీ తోట గరుడాద్రి కొండపై వెలసిన భూ సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు అత్యంత వైభవంగా ఆలయ ధర్మ కర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో నిర్వహించడం జరిగింది.ఆలయ ప్రధాన అర్చకులు అడపాల నరసింహాచార్యులు పర్యవేక్షణలో సత్యనారాయణ స్వామివారికి ప్రత్యేక అలంకరణ భక్తులచే స్వామివారికి వ్రతంలో పూజలు నిర్వహించారు. పౌర్ణమి రోజు సత్యనారాయణమూర్తి వ్రతములు చేయడం ఎంత శుభదాయకం సత్యనారాయణమూర్తి చేయడం వల్ల గృహప్రవేశంలు వివాహ ది శుభకార్యాలకు సత్యనారాయణ వ్రతం మొదటి పూజ ఈ పూజలో పాల్గొన్న భక్తుగా అందరూ సుఖ సంతోషాలతోఉంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసమని తెలియజేశారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం పౌర్ణమి రోజు సత్యనారాయణ వ్రతాలు చేయడం ఎంతో శుభదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు, ఆలయ విరాళాలు ఇచ్చిన దాతలు అందరూ పాల్గొన్నారు.

## 5.50 కోట్లతో నిర్మించనున్న ఎపిఈపిడిసిఎల్, అనకాపల్లి సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయ భవన సముదాయం



**అనకాపల్లి, నవంబర్ 5(మనసు లో మాట):**5.50 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఎపిఈపిడిసిఎల్ అనకాపల్లి సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయ భవన సముదాయానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శంఖుస్థాపన చేశారు. అనకాపల్లి పట్టణంలో బుధవారం ఎపిఈపిడిసి ఎల్, అనకాపల్లి సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయ భవన సముదాయానికి ఆయన శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎపీఈపిడిసి ఎల్ సిఎండి పృథ్వితేజ్, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ,మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి,ఎపియుఎఫ్ఐడిసి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్, అనకాపల్లి ఎస్ఈ ప్రసాద్, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. పదకొండు జిల్లా లకు విస్తరించిన ఎపీఈపిడిసిఎల్ కొత్త జిల్లాల ఏర్పాటుతో ఎపీఈపిడిసి ఎల్ అధికార పరిధి 11 జిల్లాలకు విస్తరించింది. దీంతో కార్యాచరణ మరియు పరిపాలనా అవసరాలను తీర్చడానికి, కొత్త జిల్లాకు సంబంధించిన ప్రభుత్వ విధానాలు, చొరవలు, కార్యక్రమాల అమలుకు, ఎపీఈపిడిసి ఎల్ అధికార పరిధిలో కొత్తగా ఏర్పడిన జిల్లాల కోసం కొత్త ఆపరేషన్ సర్కిల్‌ను సృష్టించడం అవసరమని భావించింది.ఆ విధంగా గత ఏడాది సెప్టెంబర్ లో ప్రభుత్వ ఆమోదంతో, అనకాపల్లి జిల్లా వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు అనకాపల్లి సర్కిల్ ఏర్పడింది. ఈ కొత్త సర్కిల్ 6.93 లక్షల ఎల్టీ వినియోగదారులకు, 621 మంది హెచ్టీ వినియోగదారులకు నెలకు 360 కోట్ల రూపాయల డిమాండ్‌తో సేవలు అందిస్తోంది. ప్రస్తుతం ఎపీఈపిడిసిఎల్ కార్యకలాపాలు నెలకు ఏబై వేల రూపాయలు అద్దె విలువ గల అద్దె వసతిలో నిర్వహించబడుతున్నాయి. ఈ అద్దె వసతి జిల్లా పరిపాలన (ఎస్ఈ కార్యాలయం)లో కొంత భాగాన్ని మాత్రమే అందిస్తుంది. మిగిలిన ( ఎంఆర్టీ, డిపిఈ, సివిల్, ఎపీటిఎస్ అండ్ కన్స్ట్రక్షన్స్) కార్యాలయాలు వేర్వేరు ప్రదేశాలలో ఉన్నాయి. ఈపిడిసిఎల్ లోని వివిధ కార్యాలయాల కోసం వివిధ ప్రదేశాలను సందర్శించడంలో ఉన్న అడ్డంకులను అధిగమించడానికి,అనకాపల్లి జిల్లా వినియోగదారులకు మెరుగైన మార్గంలో సేవలందించడానికి, మొత్తం జిల్లా పరిపాలనను ఒకే కేంద్రీకృత కార్యాలయంలో మరియు సమావేశ మందిరంలో పూర్తి స్థాయిలో ఉంచడానికి ఎపీఈపిడిసిఎల్.550 కోట్ల రూపాయలు బడ్జెట్ అంచనా విలువతో భవనాన్ని మంజూరు చేసింది. పైన పేర్కొన్న దానికి కొనసాగింపుగా, ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ ద్వారా పారదర్శక బిడ్డింగ్ నిర్మించతలపెట్టారు. ఈ భవన సముదాయానికే రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ భూమి పూజ నిర్వహించారు.



# ఏపీఈపీడీసీఎల్ పరిధిలో 69 సబ్ స్టేషన్లు నిర్మాణం

**జిల్లాలో 10 సబ్ స్టేషన్ నిర్మాణం**

**ప్రతి ఒక్కరూ పీఎం సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకోవాలి**

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



కె కోటపాడు(మనసులమాట) నవంబర్ 5: రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరు ప్రధాని సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గ పరిధి జిల్లా మాడుగుల నియోజకవర్గం కె. కోటపాడు మండలం చౌడువాడ, మాడుగుల మండలం కింతలి లో నిర్మించిన 33/11 కె వి విద్యుత్తు ఉప కేంద్రాలను, పలు అభివృద్ధి పథకాలను పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి లతో కలిసి ప్రారంభించారు. అనంతరం చౌడువాడ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ జిల్లాకు 10 సబ్ స్టేషన్లు మంజూరు చేయగా, అందులో రెండు సబ్ స్టేషన్లు మాడుగుల నియోజవర్గానికి కేటాయించడం జరిగిందన్నారు. స్థానిక శాసనసభ్యుల అభ్యర్థన మేరకు ఇక్కడి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మరొక సబ్ స్టేషన్ మంజూరు చేస్తామన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించుటకు ఏపీఈపీడీసీఎల్ పరిధిలో గల 11 జిల్లాలలో 250 కోట్ల రూపాయలతో 69 సబ్ స్టేషన్లు నిర్మించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 20వేల మంది ఎస్సీ ఎస్టీ వర్గానికి చెందిన ఇళ్లకు సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకుని ప్రయోజనం పొందాలని తెలిపారు. ఈ రోజు ప్రారంభించుకున్న 33/11 కె.వి చౌడువాడ విద్యుత్ ఉపకేంద్రం, 365 లక్షల రూపాయలతో నిర్మించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు కొత్త సబ్ స్టేషన్లు నిర్మాణం, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు, తక్కువ ధరకే నాణ్యమైన విద్యుత్ అందించుటకు విద్యుత్ శాఖ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కె.కోటపాడు విద్యుత్ ఉపకేంద్రం మరియు చోడవరం మండలంలో ఉన్న వెంకన్నపాలెం విద్యుత్ ఉపకేంద్రాలపై పెరుగుతున్న లోడును తగ్గించేందుకు, చౌడువాడ గ్రామంలో నూతనంగా నిర్మించబడిన 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రం ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించబోతోందని, ఈ ఉపకేంద్రం ప్రారంభంతో ఈ ప్రాంత ప్రజలు ఇంతకాలం ఎదుర్కొన్న తాత్కాలిక విద్యుత్ అంతరాయాలు, తక్కువ వోల్టేజ్ సమస్యలు గణనీయంగా తగ్గిపోతాయని దీని ద్వారా కె.కోటపాడు మండలంలోని 9 గ్రామాలు, అలాగే చోడవరం మండలంలోని కొన్ని ప్రాంతాలు లబ్ది పొందనున్నాయన్నారు. గత ప్రభుత్వం విధించిన ఎఫ్ పి పి పి చార్జీలు 40 పైసలలో నవంబర్ నెల నుండి 13 పైసలు తగ్గించడం జరిగిందని, తగ్గించిన ఆర్థిక ప్రయోజనాలను నేరుగా వినియోగదారులకి అందించడం జరుగుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని రాష్ట్రంలో 35 వేల కోట్ల రూపాయలతో 65 లక్షల మందికి పెన్షన్లు, పదివేల కోట్ల రూపాయలతో తల్లికి వందనం పథకాలు పథకాలు అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. ఎంపీ సీఎం రమేష్ జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేయుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మాడుగుల నియోజవర్గం విస్తృత పరిధి, వెనుకబడిన ప్రాంతం కారణంగా ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక దృష్టి కేటాయించినట్లు తెలిపారు. నర్సీపట్నం, మాడుగుల నియోజకవర్గాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఈ ప్రాంత యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. పది సంవత్సరాల స్థాపనకు మాడుగుల నియోజకవర్గంలో రెండు వేల ఎకరాలు గుర్తించడం జరిగిందన్నారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పన, విద్యుత్ సౌకర్యం కొరకు సబ్స్టేషన్ నిర్మాణం, జాతీయ రహదారులతో అనుసంధానత కొరకు రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. పరిశ్రమల స్థాపన ద్వారా సుమారు ఆరు వేల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయని, విద్యాభివృద్ధికి నియోజవర్గంలో యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.
ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన 10 విద్యుత్ విద్యుత్ సబ్స్టేషన్లలో ఐదు సబ్ స్టేషన్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లా పారిశ్రామిక, వ్యవసాయం, గిరిజన ప్రాంతాల కలయిక అని వెనుకబడిన ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన విద్యుత్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలకు కూడా అవసరమైన విద్యుత్తును నిరంతరం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడి ఉపకేంద్రం నిర్మాణం ద్వారా ఈ ప్రాంత వినియోగదారులకు లో వోల్టేజ్, విద్యుత్ అంతరాయం సమస్యలకు పరిష్కారం లభించింది అన్నారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఉత్తమ పంచాయతీ అవార్డు సాధించిన చౌడువాడ గ్రామంలో విద్యుత్ ఉపకేంద్రం నిర్మించడం చాలా సంతోషదాయకమన్నారు. విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజల విద్యుత్ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి సహకారాన్ని అందిస్తున్న విద్యుత్ శాఖ మంత్రికి, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో 2 విద్యుత్తు ఉపకేంద్రాలు నిర్మించడం జరిగిందని, దేవరాపల్లి ప్రాంత ప్రజలకు ఉపయోగపడేలా ఒక విద్యుత్ ఉపకేంద్రం మంజూరు చేయాలని మంత్రిని కోరారు. పారిశ్రామిక అవసరాలకు నియోజకవర్గంలో రెండు వేల ఎకరాలు భూమిని గుర్తించడం జరిగిందని, పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలని కోరారు. నియోజవర్గంలో పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ విద్యాసంస్థలు లేవని, వాటి స్థాపనకు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.



# ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలి

**కె.కోటపాడు,నవంబర్05, (మనసులోమాట ):**మానవాళికి మేలు చేస్తున్న పచ్చని చెట్ల పెంపకంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకొని సామాజిక బాధ్యతతో మొక్కలు నాటాలని మాజీ జిల్లా పర్యావరణ వాహిణి కమిటీ సభ్యుడు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కశిరెడ్డి అప్పలనాయుడు అన్నారు. అయ్యన్న జూనియర్, డిగ్రీ కాలేజీల ఎన్.ఎస్.ఎస్.ప్రత్యేక శిబిరం ఐదవ రోజయిన బుధవారం జాతీయ సేవా పథకం పీఓ గాడి అప్పారావు ఆధ్వర్యంలో జోగన్నపాలెం ఆంజనేయ స్వామి ఆలయం, అంగన్వాడీ కేంద్రం సమీపం తదితర ప్రాంతాలో మొక్కలు నాటే కార్యక్రమంను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయనతోపాటు వెటరన్ జర్నలిస్ట్ కుబిరెడ్డి రాధాకృష్ణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కశిరెడ్డి మాట్లాడుతూ ఐదు రోజులుగా కింతాడ, జోగన్నపాలెం గ్రామాల్లో శ్రమదానంతో స్వచ్ఛ భారత్, ఉచిత వైద్యశిబిరంలు తదితర సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తోన్న అయ్యన్న జూనియర్ డిగ్రీ కాలేజీల వాలంటీర్లను అభినందించారు.కింతాడ గ్రామంలో ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం




అధికారి సీముసురు రమణ ఆధ్వర్యంలో డిగ్రీ కాలేజీ వాలంటీర్లు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సంస్థల జిల్లా సహ సమన్వయ కర్త కన్నూరు అప్పలనాయుడు, బీపీఎం బండారు ఫణీంద్ర పాత్రుడు పాల్గొన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద మొక్కలు నాటారు.ఈ కార్యక్రమాల్లో కాలేజీల అధ్యాపకులు కళ్యాణి, సుశీల, దుర్గాదేవి, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

# సర్వే పనులు పరిశీలించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**పాయకరావుపేట నవంబర్ 5 మనసులో మాట:**పోలవరం కాలువ బ్లాస్టింగ్ వల్ల ఇళ్లకు జరిగిన నష్టంపై రెవెన్యూ అధికారులు చేస్తున్న సర్వేను తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు. పోలవరం కాలువ బ్లాస్టింగ్ వల్ల తమ ఇళ్లు దెబ్బతింటున్నాయని ఆ ప్రాంత వాసులు ఇటీవల హెూం మంత్రి వంగలపూడి అనిత నిర్వహించిన ప్రజా దర్బార్ లో ఫిర్యాదు చేశారు. హెూం మంత్రి ఆదేశాల మేరకు అధికారులు పోలవరం కాలువ తవ్వకాలు జరిగే సమీప ప్రాంత కాలనీలో రెవిన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చింతలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు, మండల ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్, పెదిరెడ్డి చిట్టిబాబు, పెదిరెడ్డి శ్రీను, గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, పల్లా విలియం కేరి, జూరెడ్డి ప్రసాద్, గొల్లపల్లి నాగు, రాజాన ఆది, వేములపూడి అప్పారావు,

# భద్రతా లోపాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

గాజువాక (మనసులోమాట) నవంబర్ 5 విశాఖ స్టీల్ ప్లాంట్ లో జరుగుతున్న భద్రతా లోపాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్టీల్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యు రామస్వామి, జె అయోధ్యరామ్ ఆంధ్ర రాష్ట్ర జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీ శివ శంకర్ రెడ్డి ని కోరారు. నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ప్లాంట్ భద్రత పై విచారణకు మరియు సందర్శన నిమిత్తం విచ్చేసిన శివ శంకర్ రెడ్డి ని స్టీల్ ప్లాంట్ భద్రతా విభాగం సమావేశ మందిరంలో కలసి స్టీల్ ప్లాంట్లో జరుగుతున్న భద్రతా లోపాలపై చర్చించి అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి జె అయోధ్యరామ్ మాట్లాడుతూ ఈ కాలంలో ప్లాంట్ లో ఎనిమిది ఫ్యాకల్ యాక్సిడెంట్లు జరిగాయని ఆయన అన్నారు. ప్రధానంగా ప్లాంట్ సముద్ర తీర ప్రాంతంలో ఉన్నందువల్ల అత్యంత వేగంగా తుప్పుపడతాయని దీని నివారణకు తుప్పు పట్టిన ప్రదేశాన్ని తొలగించి మరియు ఆ స్థానంలో కొత్త వాటిని అమర్చి వాటిపై పెయింటింగ్ చేయడం అత్యంత ప్రధానమని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కానీ నేడు స్టీల్ యాజమాన్యం పెయింటింగ్ చేయమని ఎన్నిసార్లు చెప్పినా కాంట్రాక్టర్ లేదని వాటిపై దృష్టి సారించకపోవడం అత్యంత దుర్మార్గమని ఆయన అన్నారు. సరియైన మెయింటెనెన్స్ లేకపోవడంతో ప్రమాదాలు జరగడం అత్యంత త్వరితగతిన జరుగుతుందని ఆయన వివరించారు. అందుకే కార్మికుల విలువైన ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని యాజమాన్యంతో చర్చించిన సమయంలో ప్లాంట్ లోని పరికరాలను మరియు కార్మికుల ప్రాణాలకు విలువ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. స్టీల్ సిఐటియు అధ్యక్షులు యు రామస్వామి మాట్లాడుతూ కార్మికుల సంఖ్యను తగ్గిస్తూ నేడు యాజమాన్యం తీసుకుంటున్న చర్యల వల్ల కార్మికుల సంఖ్య నానాటికి తగ్గుతోందని ఆయన వివరించారు. కార్మికులను ఒక విభాగం నుంచి వేరొక విభాగంలోనికి మార్చిన సందర్భంలో పని భద్రతపై తగిన అవగాహనను కలిగించవలసిన యాజమాన్యం దాన్ని విస్మరించి కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సంఖ్య తగ్గడం వల్ల ఎస్ఎంఎస్ లో కార్మికుల మృతికి కారణమని ఆయన వివరించారు. డిప్లయ్మెంట్ చేస్తున్న కార్మికులకు కనీస భద్రత కల్పించే విధంగా మా యాజమాన్యాన్ని మీరు ఆదేశించాలని ఆయన్ని కోరారు. దీనికి స్పందించిన శివ శంకర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఆయన అన్నారు. ఆ సమయంలో మీరు ఈ విషయాలను మా దృష్టికి తీసుకురావాలని వాటిని మా అధికారులు నోట్ చేసుకునే విధంగా మీరు వివరించండి అని ఆయన అన్నారు. సందర్శన సమయంలో మీరు చెప్పే భద్రతా లోపాలను మరియు మీరు మా దృష్టికి తీసుకువచ్చిన లోపాలను సమన్వయపరిచి మీ యాజమాన్యానికి తగిన సూచనలు అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు బి అప్పారావు, పుల్లారావు, టి వి కె రాజు, బి మహేష్, బి ఎన్ మధుసూదన్, డి ఎస్ వి ఎస్ శ్రీనివాస్, వి ప్రసాద్, ఎం.వి రమణ, వి డి వి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## సిఏలు సక్రమంగా పనిచేయాలి



**చీడికాడ, నవంబర్5, (మనసులో మాట):**వెలుగు సిఏ సక్రమంగా పని చేయాలని ఏపిఎం కనకమ్మ కోరారు మండల కేంద్రమైన చీడికాడ వెలుగు కార్యాలయంలో మన డబ్బులు- మన లెక్కలు కార్యక్రమం వెలుగు సిఏలుతో జరిగింది ఈ సందర్భంగా ఎపిఎం కనకమ్మ మాట్లాడుతూ మండలంలో 71 గ్రామ సంఘాలు ఉన్నాయన్నారు 10 గ్రూపులు చొప్పున గుర్తించి వారిని ఈ నారి గ్రూపులో సెల్ఫోన్లో డౌన్లోడ్ చేయాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఈసీలు సీఏలు పాల్గొన్నారు

## మూలపేట పంచాయతీ పరిశుభ్రంగా ఉండేందుకు ప్రజలు సహకరించాలి



**మునగపాక, నవంబర్ 5, మనసులో మాట:**మండలంలో గల మూలపేట గ్రామంలో పంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో కొన్ని ముఖ్యమైన ప్రదేశాల్లో రోడ్లపై చెత్త వేయకుండా చెత్తకుండీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇకపై ప్రతి ఒక్కరూ రోడ్ల పక్కన చెత్త వేయకుండా చెత్తకుండీలో మాత్రమే చెత్త వేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని పంచాయతీ పాలకవర్గం పేర్కొంది. మా పంచాయతీ పాలకవర్గం పారిశుధ్యంతోపాటు, త్రాగునీరు ,మరియు వీధి దీపాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి శెట్టి గంగ అప్పలనాయుడు తో పాటు పంచాయతీ సెక్రటరీ మొల్లేటి గంగాధర్, ఉపసర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర, వార్డు మెంబర్లు ఆడారి సత్యనారాయణ, ఆడారి అమ్మాజీ సన్యాసినాయుడు, మొల్లేటి గోవిందరావు, కాంద్రేగుల వరలక్ష్మి, శ్రీనివాసరావు, బీశెట్టి నారాయణమూర్తి, ఎల్లపు హైమావతి,వాకపల్లి నూకాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రెండు పురస్కార అవార్డులు
## తీసుకున్న నారా భువనేశ్వర్ కి అభినందనలు



**మునగపాక, నవంబర్ 5, మనసులో మాట:**లండన్ లో గోల్డెన్ పీకాక్ అవార్డును అందుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరికి అభినందనలు తెలియజేస్తున్నామని మునగపాక మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ ఆనంద వ్యక్తం చేశారు.అలాగే వ్యాపార రంగంలో రెండు పురస్కార అవార్డులు తీసుకున్న ఘనత భువనేశ్వరికి దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. మహిళలందరికీ రోల్డ్ మోడల్ గా నిలిచిన భువనేశ్వరి కి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నామని పెంటకోట స్వాతి తెలిపారు. ఈ సందర్భంగా పెంటకోట విజయ్ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా ఆ పన్నులకు విశేషమైన సేవలు అందిస్తున్నందుకు డిస్టిమ్ గ్రిస్ ఫెలోషిప్ అవార్డు, మరియు హెరిటేజ్ సంస్థను సమర్ధాంతంగా ముందుకు నడిపించడం గాను ఎక్సెన్సీ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డును అందుకున్న నారా భువనేశ్వర్ కి విజయ్ ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

# మునగపాక లో రబీ పొలం పిలుస్తుంది కార్యక్రమం

**మునగపాక నవంబర్ ఐదు, మనసులో మాట:**మండల కేంద్రం మునగపాక లోపొలం పిలుస్తోంది కార్యక్రమం కార్యక్రమంలో భాగంగా బుధవారంమునగపాక మండలంలో మునగపాక గ్రామలో ములబంద మూలలో రైతు సంఘం అధికారులు తో మరియు రైతులతో కలిసి జిల్లా వనరుల కేంద్రం నుండి వ్యవసాయ అధికారి విజేత , మండల వ్యవసాయ అధికారి జోష్ణ కుమారి , ఏఈఓ పద్మిని దేవి, వి ఏ ఏ లలిత కుమారి వెళ్ళి రైతులతో మాట్లాడటం జరిగింది. ముఖ్యంగ మంతతుఫాన్లో మునిగిన వరి వరి పొలాల్లో నీటిని వీలైనంతవరకు బయటకు తీసేయాలని, మరియు పిలక దశలో ముంపుకి గురైనట్లయితే పై పాటుగా ఎకరా వరీ పొలానికి 20 కేజీలు పొటాషి మరియు 20 కేజీలు యూరియాను బూస్టర్ డోస్ వేసుకోవాలని, ఈ విధంగా వేసుకోవడం వల్ల ముంపు ప్రభావం నుండి వరిపైరు కోలుకుంటుంది అని చెప్పడం జరిగింది. అదేవిధంగా మొక్క



కోల్కున్న తర్వాత కుళ్ళు తెగులు రాకుండా లీటర్ నేటికీ ఒక గ్రాము వాలిడా మై సీలింగ్ టు ఎమ్ ఎల్ లేదా ట్రిబ్యుకోనజోల్ టు ఎమ్ ఎల్లీటరు నేటికీ చొప్పున పిచికారి చేసుకోవాలని, అదేవిధంగా గింజ రంగు మారకుండా రెండు గ్రాముల కార్బన్డిజం ఫ్లస్ మాన్కోజబ్ లేదా 1 ఎం.ఎల్ ప్రొఫికోనజోల్ మందును పిచికారి చేసుకోవాలని రైతులకు చెప్పడం జరిగింది.

# ఎస్ఎఫ్ఐ మండల మహాసభ



**ముంచింగి పుట్టు నవంబర్ 5,( మనసులో మాట)** విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని, బుధవారం ఎస్ఎఫ్ఐ మండల మహాసభను ముంచింగి పుట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్తీక్ శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించి ఈ సభలో మాజీ ఎస్ఎఫ్ఐ అధ్యక్షు ఎం ఎం శ్రీను పాల్గొని ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలకు ఉద్యమం అనేది సుమారుగా 55 సంవత్సరాల నుంచి విద్యార్థిల హక్కుల చట్టాల రీత్యా పోరాడుతూ చదువుకై పోరాడు ఎదురయ్యే సమస్యల కోసం విద్యార్థిల ఫీజు రిమెంబర్స్ మెంట్ స్కాలర్షిప్ మౌలిక సదుపాయాల కోసం విద్యార్థులను ఉచిత చదువు అందాలని, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలలో నిరంతరం కృషి చేస్తూ సమస్యకై పోరాటం చేసామని నూతనంగా నియమితులైన అధ్యక్ష కార్యదర్శులు విద్యార్థిల సమస్యకై పోరాటం చేయాలని ఆయన అన్నారు.మండల మహాసభలో అధ్యక్ష కార్యదర్శులుగా పవన్ చంద్, భాస్కర్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు చరణ్, జాయింట్ సెక్రెటరీ సోమేశ్ ఎన్నికయ్యారు. మహిళా సంఘ అధ్యక్ష కార్యదర్శులు విజయ,ఈశ్వరిలు పాల్గొన్నారు.

# గంజాయి జోలికి పోవద్దు జైలు పాలు కావద్దు

**డుంబ్రిగుడ, సెప్టెంబర్ 5,(మనసులో మాట):**గంజాయి జోలికి పోవద్దు జైలు పాలు కావద్దు అని అరకు సీఐ హిమగిరి అన్నారు. మండలంలోని కంద్రుపంచాయితీ కేంద్రం ఎస్ ఐ పాపి నాయుడు ఆధ్వర్యంలో గంజాయి వల్ల కలిగే నష్టాలు, అనర్థాలపై గిరిజనులకు అవగాహన పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి పండించిన, రవణ చేసిన, సేవించిన చట్టరీత్యా నేరమని, అటువంటి పనులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలతో పాటు జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందన్నారు. ఇటువంటి చెడు పనులకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని చెప్పారు. గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు




సహకరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ హరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



**చీడికాడ, నవంబర్ 5, )(మనసులో మాట)** మండలంలో పలు శివాలయాలు కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో కటికటలాడాయి మండలంలో ఖండివరం ఎల్బీ పట్నం అప్పల రాజు పురం చీడికాడ తురువోలు గ్రామాల్లో ఉన్న శివాలయాలో తెల్లవారుజాము నుండే భక్తులు అభిషేకాలు నిర్వహించారు రాత్రికి ఖండి వారం శివాలయం వద్ద జ్వాలా తోరణం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## ఎన్నో సంవత్సరాల సమస్యల
# పరిష్కారానికి జనసేన పార్టీ శ్రీకారం



**మునగపాక, నవంబర్ ఐదు, మనసులో మాట** :మండలంలో మండలంలో బుధవారం గణపర్తి గ్రామంలో గల ఇంటింటా ప్రజాసమస్యలు తెలుసుకోవడానికి వెళ్ళినప్పుడు జనసేన మండల ప్రధాన కార్యదర్శికాళ్ళ చంద్రమోహన్ కు గ్రామస్తులు పాత గ్రంథాలయ వీధిలో గల గత పది సంవత్సరాలుగా ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నామని, విద్యుత్ స్తంభాన్ని మరియు తుప్పలతో నిండిన అధ్వానంగా ఉన్న ప్రదేశాన్ని మరియు డ్రైనేజీ పూడికను ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు మన జనసేన మండల ప్రధాన కార్యదర్శి శ్రీ కాళ్ళ చంద్రమోహన్ శ్రీకారం చుట్టారు. గత పది సంవత్సరాలుగా ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నటువంటి ఈ కార్యక్రమాన్ని తమ శ్రమదానంతో ఎన్నో కుటుంబాలకు విముక్తి కలిగించినారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మారిశెట్టి వెంకట రమణ, గ్రామ యువత కాంద్రేగుల వెంకటేష్ ,ఎల్లపు జగన్, చదరం లోవ ,చదరం గంగాధర్,చదరం వెంకటేష్ కాంద్రేగుల దిలీప్, పచ్చిగోళ్ళ రాంజీ, మారిశెట్టి దిలీప్ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొని జయప్రదం చేశారు.

## ఎంపీపీపై అవిశ్వాస తీర్మా సమావేశానికి హాజరు కాని ఎంపీటీసీలు

**హుకుంపేట నవంబర్ 5 (మనసులో మాట):**హుకుంపేట మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) పైన తొమ్మిది మంది ఎంపీటీసీలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం విఫలమైంది. అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి నవంబర్ 5న ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి కోరిన ఎంపీటీసీలు ఎవరూ హాజరుకాకపోవడంతో ఈ తీర్మానం రద్దయింది.అక్టోబర్ 10, 2025న తొమ్మిది మంది ఎంపీటీసీలు ఎంపీపీ పైన అవిశ్వాస తీర్మానం పెట్టడానికి సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్‌కు నోటీసు ఇచ్చారు. ఈ నోటీసు ఆధారంగా, సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ 2025న నవంబర్ 5న మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్టుగా ఎంపీటీసీలందరికీ నోటీసులు జారీ చేశారు. ?అయితే ఈరోజు జరిగిన ప్రత్యేక సమావేశానికి నోటీసులు అందుకున్న ఏ ఒక్క ఎంపీటీసీ కూడా హాజరు కాలేదు. దీని కారణంగా, అవిశ్వాస తీర్మానం మూవ్ చేయబడలేదు (ప్రవేశపెట్టబడలేదు) అని ఆర్డిఓ లోకేశ్వర రావు తెలిపారు.అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి కేటాయించిన ఒక గంట సమయం దాటినందున, సమావేశం రద్దయినట్టు ప్రకటించారు. నిబంధనల ప్రకారం, ఒక టర్మ్ పీరియడ్‌లో అవిశ్వాస తీర్మానాన్ని ఒక్కసారి మాత్రమే ప్రవేశపెట్టడానికి వీలవుతుందని ఆర్డిఓ స్పష్టం చేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు


# ఆ ఆడియోల వ్యవహారం తేల్చేద్దామా?

- బహిరంగ చర్చకు మజ్జి, కిలపర్తి సిద్ధమా..
- మీ వ్యవహారాల వల్ల టీడీపీ భ్రష్టుపడుతోంది..
- లిక్కర్ సిండికేట్ తో ఎలాంటి సంబంధాలు లేవని నిరూపించుకోవాల్సిన బాధ్యత మీదే
- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బర్ల బాబూరావు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 5:** ఆ ఆడియోలు ఫేక్..మాకేమీ సంబంధం లేదని తప్పించుకుందామంటే సరిపోదని, నిరూపించుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని టీడీపీ నేతలు మజ్జి రాంబాబు, కిలపర్తి శ్రీనివాస్ లను ఉద్దేశించి బీసీ సంక్షేమ సంఘం తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు, రాజానగరం నియోజకవర్గం టీడీపీ నేత బర్ల బాబూరావు అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. మా స్వరం కాదు..ఆ ఆడియో ఫేక్ అంటే సరిపోదన్నారు. ఈ సందర్భంగా మజ్జి రాంబాబు, కిలపర్తి శ్రీనివాస్ లపై బర్ల బాబూరావు పలు సంచలన ఆరోపణలు చేశారు. రాజమహేంద్రవరం సిటీ టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు నేషనల్ హైవే ని ఆనుకుని ఉన్న శ్రీనివాస వైన్స్, రాజమండ్రి స్టేడియం వెనుక అల్యూమినియం కమ్యూనిటీ హాలులో నిర్వహిస్తున్న రిలాక్స్ బార్ అండ్ రెస్టారెంట్ అధినేత అని, అలాగే పక్క రాష్ట్రాల నుండి ఉల్లిపాయల లోడు మాటున మద్యం తెచ్చి రాజమండ్రిలో విక్రయిస్తున్నారని ఆ ప్రకటనలో బర్ల ఆరోపించారు. అలాగే తెలుగుదేశం పార్టీ మాజీ కార్పొరేటర్ కిలపర్తి శ్రీనివాస్ ప్రస్తుత ఎమ్మెల్యే బంధువు అని, స్థానిక షెల్టన్ హోటల్ ఎదురుగా శ్రీ శ్రీనివాస వైన్స్ అధినేత అని బర్ల పేర్కొన్నారు. ఈయన గతంలో ఒక కేసులో జైలుకు వెళ్లి వచ్చారంటూ కిలపర్తి శ్రీనివాస్ పై బర్ల బాబూరావు నిందారోపణలు చేశారు. "త్వరలో నా ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన చర్చా వేదికకి మీ ఇద్దరూ వచ్చి మీ నిజాయితీని నిరూపించుకోవాలని, లిక్కర్ సిండికేట్ తో ఎలాంటి సంబంధాలు లేవని నిరూపించుకోవలసిన బాధ్యత మీపైనే ఉందన్నారు. మీ ఇరువురి వల్ల తెలుగుదేశం పార్టీ తలెత్తుకునే పరిస్థితి లేకుండా పోయిందని, కావున చర్చా వేదికకి మజ్జి, కిలపర్తి వచ్చి పాల్గొనాలని' బర్ల ఆ ప్రకటనలో ఆహ్వానించారు. మీ అభిప్రాయాన్ని పత్రికా ముఖంగా గాని, సోషల్ మీడియా ద్వారా గానీ తెలియజేయవచ్చు అన్నారు. మీ అభిప్రాయం తెలిపిన వెంటనే రాజమహేంద్రవరంలో నిర్వహించే చర్చా వేదిక తేదీని, సమయాన్ని ప్రకటిస్తామన్నారు. అప్పటి వరకు మజ్జి, కిలపర్తి సోషల్ మీడియాలో లీకైన ఆడియోలతో మాకు సంబంధం లేదని చెప్పడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని పత్రిక ముఖంగా బలహీన వర్గాల ప్రతినిధి బర్ల బాబురావు పేర్కొన్నారు.



## హోమియోపతి కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం

# రూ. 3 కోట్లు మంజూరు

### రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 5:** రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ డిపార్టుమెంట్ ద్వారా మరో రూ. 3 కోట్లు హోమియోపతి కాలేజీకి మంజూరు చేసిందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వెల్లడించారు. ప్రస్తుతం చేస్తున్న పనులకు అదనంగా మౌలిక వసతులు, ఇతరత్రా పనులకు సంబంధించి మూడు కోట్లు మంజూరు చేయడం అభినందనీయం అన్నారు. కార్తీక పౌర్ణమి పర్వదినాన ఒక దాని తర్వాత ఒక శుభవార్త వింటున్నామని ఆనందం వ్యక్తం చేశారు. బాధ్యతగా పనులు చేస్తూ, ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తున్నామని, గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సరిదిద్దుతున్నామని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేశారు.



'తూర్పు'లో పర్యాటకాభివృద్ధి కోసం

# ప్రతిపాదనలు ఆహ్వానిస్తోంది

**- జిల్లా పర్యాటక అధికారి వెంకటాచలం**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 5:** తూర్పు గోదావరి జిల్లాలో పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి జిల్లా పర్యాటక శాఖ ఆసక్తి ఉన్న వారి నుంచి ప్రతిపాదనలు ఆహ్వానిస్తోందని జిల్లా పర్యాటక అధికారి పీ వెంకటచలం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యాటక ప్రోత్సాహం కోసం జల క్రీడలు, సాహస క్రీడలు, లగ్జరీ హౌస్ బోట్లు, పార్టీ బోట్ల వంటి కార్యకలాపాలు నిర్వహించేందుకు ఆసక్తి ఉన్న సంస్థలు, వ్యక్తులు దరఖాస్తు చేసుకోవచ్చునని వెంకటాచలం తెలిపారు. ఈ కార్యకలాపాలు రాజమహేంద్రవరం గోదావరి పరిసర ప్రాంతాలు, కొవ్వూరు వైపు, ధవళేశ్వరం-వేమగిరి మార్గం, అలాగే నిడదవోలు కాలువ ప్రాంతంలో చేపట్టేందుకు ప్రతిపాదనలు స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్న వారు మరిన్ని వివరాలను www.tourism.ap.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చని, అలాగే 9505011951, 6309942025 నెంబర్లలో సంప్రదించవచ్చనని తెలిపారు.

## ఖైదీల సమస్యల పరిష్కారానికి అందుబాటులో

# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ

**- కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి**






**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 5:** రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం, ప్రత్యేక మహిళా కారాగారాలను తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్రీలక్ష్మి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఖైదీలకు అందిస్తున్న ఆహార ప్రమాణాలు, నివాస సదుపాయాలు, వైద్య సేవలను సమీక్షించారు. ఖైదీలతో మాట్లాడి వారి న్యాయ అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సహాయం కావాలనుకునే ఖైదీలు లేదా వారి కుటుంబ సభ్యులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని, బెయిల్ పిటిషన్లు, అప్పీలు లేదా ఇతర న్యాయ వ్యవహారాల్లో అవసరమైన సహాయం అందించడానికి సంస్థ సిద్ధంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు పారా లీగల్ వాలంటీర్ల ద్వారా అర్జీలు సమర్పించుకోవచ్చని, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సేవలను ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# మౌలిక సదుపాయాలకు పెద్దపీట

**- సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి శంకుస్థాపన**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 5:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని 20వ డివిజన్ గౌతమి వీధిలో రూ.9 లక్షల వ్యయంతో సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు బుధవారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాల అమలులో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. గౌతమి వీధి, భారతి వీధి, అన్నపూర్ణ వీధుల్లో సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేయడం జరిగినట్లు తెలిపారు. ప్రతి కాలనీలోనూ మురుగునీటి పారుదల వ్యవస్థ, సౌకర్యవంతమైన రహదారులు, పుష్కలమైన తాగునీరు, మెరుగైన విద్యుత్తు వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాలను కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల అవసరాల దృష్ట్యా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తోందని చెప్పారు. తరువాత కాలనీ వాసులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఈ సత్యనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## లావాదేవీలు జరగని బ్యాంక్ ఖాతాలోని సొమ్మును

# తిరిగి పొందండి

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 5:** "మీ డబ్బు - మీ హక్కు" నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు నెలల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమంపై రూపొందించిన గోడ పత్రికను బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, బ్యాంకు అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ 10 ఏళ్ళు అంతకు మించి లావాదేవీలు జరగని బ్యాంకు ఖాతాల్లో సొమ్మును బ్యాంకులు తిరిగి ఇచ్చేయడం జరుగుతుందన్నారు. "మీ డబ్బు - మీ హక్కు" నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేరు మీద ఉన్న క్లెయిమ్ చేయని లేదా మరిచిపోయిన ఆర్థిక ఆస్తులను తిరిగి పొందే అవకాశం కల్పించిందన్నారు. ప్రజలు బ్యాంకుల్లో డిపాజిట్లు చేయడం, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు, ఇతర ఆర్థిక సాధనాలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా తమ కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేసుకుంటున్నారని, కొన్ని సందర్భాల్లో ఈ ఆస్తులు లబ్ధిదారులకు చేరకపోవడానికి ఖాతాదారుల మరణం, చిరునామా మార్పు లేదా నామిని వివరాల లోపం వంటి కారణాలు ఉన్నాయన్నారు. "మీ డబ్బు - మీ హక్కు" ప్రచార కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేరు మీద ఉన్న క్లైమ్ చేయని నిధులను గుర్తించి సరైన పత్రాలు సమర్పించడం ద్వారా సులభంగా క్లైమ్ చేసుకోవడానికి ఆర్బీఐ అవకాశం కల్పిస్తోందని ఆయన తెలిపారు. ఆర్బీఐ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలన్నారు. ఈ విధంగా కాకినాడ జిల్లాలో 5,72,938 వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో రూ.83.36 కోట్లు, 10048 వివిధ సంస్థల బ్యాంకు ఖాతాల్లో రూ.12.60 కోట్లు, 5,535 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బ్యాంకు ఖాతాల్లో రూ.5.26 కోట్లు ఇలా మొత్తం 5,88,521 బ్యాంకు ఖాతాల్లో రూ.101.22 కోట్లు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వీటికి సంబంధించిన వ్యక్తులు, సంస్థల ప్రతినిధులు సరైన ధ్రువపత్రాలతో ఈకేవైసీ పూర్తి చేసి, తమ సొమ్మును తిరిగి పొందవచ్చని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు అధికారి సీహెచ్ఎస్వీ. ప్రసాద్ ఇతర బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రేపు రాజమహేంద్రవరం మోడల్ కెరీర్ సెంటర్లో

# జాబ్ మేళా

**- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు**
**- జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 5:** తూర్పు గోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో నవంబరు 7వ తేదీ (శుక్రవారం) ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కే హరీష్ చంద్ర ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆంధ్రా మీడియా, ఎస్బీఐ పేమెంట్స్, క్రెడిట్ కార్డ్స్, భరత్ పే సంస్థలలోని పలు ఖాళీలకు ఇంటర్వ్యూలు నిర్వహించబడనున్నాయని ఆయన తెలిపారు. 10వ తరగతి నుంచి డిగ్రీ పూర్తి చేసిన, అనుభవం ఉన్న లేదా ఆసక్తి గల 19 నుండి 30 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని వివరించారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా https://tinyurl.com/jf1may 25 లింక్ ద్వారా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయి, రెజ్యూమ్, ఆధార్, సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో సిద్ధంగా మేళాకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9533221189 నెంబర్‌ను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సానుకూల ఫలితాలు

- రైతుల చొరవపై కలెక్టర్ కీర్తి చేకూరి చర్చ
- ప్రకృతి వ్యవసాయమే భవిష్యత్తు
- రైతుల ఆవిష్కరణలకు కలెక్టర్ ప్రశంస






**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 5:** ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సానుకూల ఫలితాలను సాధించే దిశగా రైతులు చూపుతున్న చొరవను గుర్తిస్తూ, వారిని మరింత ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం స్థానిక ఇస్కాన్ గుడి సమీపంలోని ఒక ప్రైవేట్ సమావేశ మందిరంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసే రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటల దిగుబడి తగ్గకుండా, ప్రత్యామ్నాయ చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తున్న రైతుల అనుభవాలను కలెక్టర్ తెలుసుకున్నారు. నాణ్యమైన పంట ఉత్పత్తి కోసం రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులపై ఆధారపడకుండా ప్రకృతి పద్ధతులను అవలంబించడం అవసరమని సూచించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో ఉపయోగించే బీజామృతం, జీవామృతం, గనజీవామృతం, నీమాస్త్రం, అగ్నాస్త్రం, బ్రహ్మాస్త్రం, పంచగవ్యము, వేప-దత్తూర-పొంగమియా వంటి కషాయాలు వంటివి రైతులు ఎలా సేకరిస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. దేవరపల్లి మండలానికి చెందిన రైతు వెంకట రాజేష్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు ప్రారంభించిన తర్వాత పంట దిగుబడులు మాత్రమే కాకుండా ఉత్పత్తి వ్యయాలు కూడా తగ్గాయని తెలిపారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గడంతో భూసారం పెరిగి, పంటలు ప్రకృతి విపత్తులను తట్టుకునే సామర్థ్యం పెరిగిందని వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేయడం వలన భూమి దృఢత్వం పెరగడం, దుప్పు బలంగా ఉండటం వల్ల వరదలు, గాలివానలను తట్టుకునే శక్తి పెరుగుతోందని రైతులు వివరించారు. రబీ, ఖరీఫ్ సీజన్లలో పంటల దిగుబడులు స్థిరంగా ఉండటం రైతులకు ప్రోత్సాహం కలిగిస్తోందని తెలిపారు. రైతుల అనుభవాలను ప్రోత్సహిస్తూ, జిల్లా స్థాయిలో మరిన్ని శిక్షణా కార్యక్రమాలు, అనుభవ వినిమయ వేదికలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎన్ మల్లికార్జున రావు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు, అడిషనల్ డీపీఎం మహబూబ్ వలి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన డీవీఎంసీ మెంబర్ ఆశాజ్యోతి



**తణుకు (మనసులో మాట) నవంబర్ 5:** జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో ఎన్జీవో సభ్యురాలిగా నియమితులైన తణుకు పట్టణానికి చెందిన వి.ఆశాజ్యోతి బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా ఎస్సీ సంక్షేమ, ఉపాధి అధికారి ఎన్.వి.అరుణకుమారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతోపాటు మురికివాడల్లో నివాసం ఉంటూ చదువుకు దూరంగా ఉంటున్న బాలికలు, తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తుననట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి తనవంతు కృషి చేస్తానని ఆశాజ్యోతి వెల్లడించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ఆత్మ కమిటీ చైర్మన్ గా పైడిపాల

### రేపు జగ్గంపేట కాపు కల్యాణ మండపంలో ప్రమాణ స్వీకార మహోత్సవం

**జగ్గంపేట (మనసులో మాట), నవంబరు 5:** జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామానికి చెందిన క్లస్టర్ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పైడిపాల సూరిబాబును ఆత్మ కమిటీ చైర్మన్ గా ప్రభుత్వం నియమించింది. ఈ నెల 7న స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కల్యాణ మండపంలో ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం చైర్మన్ సూరిబాబు ఆహ్వాన కమిటీ సభ్యులతో కలిసి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి, ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పైడిపాల సూరిబాబు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాలకు సంబంధించి 'ఆత్మ కమిటీ' చైర్మన్ గా నియమించిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూకు, వరుపుల సత్య ప్రభకు ధన్యవాదాలు తెలిపారు. రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఆయన వెంట రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి సర్వసిద్ధి లక్ష్మణరావు, పల్లికొండ భద్రం, నియోజవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తణుకులో వీధి కుక్కల బెడద



**తణుకు (మనసులో మాట) నవంబర్ 5:** తణుకులో ఎస్ ఎఫ్ ఎస్ స్కూలు విద్యార్థులు వెళ్లే రోడ్డు వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. బుధవారం ఉదయం ఉండ్రాజవరం జంక్షన్ వద్ద అధిక సంఖ్యలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ స్వైరవిహారం చేశాయని వాపోయారు. వీటితో విద్యార్థులు, సాధారణ ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. అధికారులు ఈ సమస్యపై స్పందించి, వీధి కుక్కల బెడదను నివారించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## పంటపొలాలు మధ్య క్వారీలు ఆందోళనలో రైతులు



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 5 :** అవన్ని పచ్చని పంటపొలాలు,ఆ ప్రాంతంలో అనేక రకాల పంటలను పండించే వారు రైతులు.మంచి దిగుబడితో రైతులకు చక్కటి ఆదాయాన్ని ఇచ్చేటివి అ పొలాలు. ఇప్పుడు ఆ ప్రాంతంలో క్వారీలు వెలసి ఆ రైతులకు పంటలు సరిగా పండక తక్కువ దిగుబడి ఇవ్వడంతో రైతు రోదిస్తున్నాడు. వివరాల్లోకి వెళితే కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామ పరిధిలో మూడు క్వారీలు పంట పొలాల మధ్య వెలిసాయి.ఈ క్వారీల నుండి వచ్చే బూడిద ప్రక్కనున్న రైతుల పంట పొలాలలో విపరీతంగా పడటం వల్ల పంటలు సరిగా పండటం లేదు. భారీ వాహనాలు ఆ పొలాల మార్గాల ద్వారా నడవడం వలన ఆ మార్గాలన్ని గోతులమయం అయ్యాయి.బాధిత రైతులందరు ఆర్.పి.ఐ సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ పులి ప్రసాద్ దృష్టికి ఈ విషయం తీసుకురాగా అయన పి.జి.ఆర్.ఎస్ లో ఫిర్యాదు చేయగా మైనింగ్ అధికారులు ఎంక్వయిరీ నిమిత్తం ఆ పొలాలను సందర్శించడం జరిగింది. క్వారీల నుండి విపరీతమైన బూడిద బయటికి వచ్చి రైతులు ఏవిధంగా పంటలు నష్టపోతున్నారో స్వయంగా పర్యవేక్షించడం జరిగింది. ఈ విషయమై 15 రోజులలోగా నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటామని మైనింగ్ అధికారులు హామీ ఇవ్వడం జరిగింది.ఒకపక్క ప్రభుత్వాలు రైతే రాజు అంటున్న రైతు లేనిదే మనములేమని చెబుతున్న అదే రైతును బాధ పెడుతుంటే అధికారులు ఏ విధంగా చూస్తూ ఊరుకొంటున్నారని పులి ప్రసాద్ ప్రశ్నించారు.

# హోమియోపతి కాలేజీలో సీట్లు పునరుద్ధరణ

- విద్యార్థుల కళ్ళలో ఆనందం చూస్తున్నాం
- ఎంపీ పురందేశ్వరి కృషికి కృతజ్ఞతలు
- కూటమి ప్రభుత్వం వచ్చాక మౌలిక వసతులపై దృష్టి పెట్టాం
- గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని.. నిర్వాకాన్ని సరిదిద్దుతున్నాం
- వైసీపీ హయాంలో పెండింగ్ పెట్టిన బిల్లులు సైతం చెల్లిస్తున్నాం
- వాళ్ళు చేయలేదు సరికదా... మేము చేస్తుంటే ఏమి చేశారని ప్రశ్నిస్తున్నారు
- మేమేదో గొప్పగా చెప్పుకోవడం కాదు.. బాధ్యతతో చేస్తున్నాం
- ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తున్నాం
- డాక్టర్ అల్లు రామలింగయ్య కాలేజీ సందర్శనలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 5:** డాక్టర్ అల్లు రామలింగయ్య హోమియోపతి మెడికల్ కళాశాలలో 23 పీజీ సీట్లు పునరుద్ధరించడంతో పాటు 50కి తగ్గించేసిన బీహెచ్ఎంఎస్ సీట్లను 63కి పెంచారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. సీట్ల పునరుద్ధరణ కోసం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చేసిన కృషికి ధన్యవాదాలు తెలిపారు. బుధవారం ఉదయం హోమియోపతి కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే వాసు ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబుతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఆయుష్ డిపార్టుమెంట్ నిబంధనల ప్రకారం ఇక్కడ సౌకర్యాల కల్పనలో గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన 23 పీజీ సీట్లు ఆపేశారని, అలాగే 63 ఉండే బీహెచ్ఎంఎస్ సీట్లు 50కి కుదించేశారని విచారం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే దీనిపై దృష్టి సారించామన్నారు. ఆయుష్ డిపార్టుమెంట్ నిబంధనల ప్రకారం మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడం, సీట్ల పునరుద్ధరణకు ఎంపీ పురందేశ్వరి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లడం, అనుకున్న విధంగా ఇక్కడ మౌలిక వసతుల కల్పనలో కూటమి ప్రభుత్వం శ్రద్ధ వహించడం వలన హోమియోపతి కాలేజీ లో సీట్లను పునరుద్ధరించు కోగలిగామని ఎమ్మెల్యే వాసు వివరించారు. విద్యా సంవత్సరం నష్టపోతామని ఆందోళనలో ఉన్న విద్యార్థుల కళ్ళలో సీట్ల పునరుద్ధరణతో ఆనందం చూస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తదితరుల సహకారంతో కళాశాలలో మౌలిక వసతులు కల్పించుకోగలుగుతున్నాం అన్నారు. ఇందులో భాగంగా కూటమి అధికారంలోకి వచ్చాక రూ. 89 లక్షలతో ఐపీ, ఓపీ బ్లాక్ ని పునర్నిర్మాణం చేస్తున్నామని, అలాగే చిరంజీవి బ్లాక్ లో రూ.3.2 కోట్లతో క్లాస్ రూమ్స్, కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ వంటి సదుపాయాలు కల్పించడానికి నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే వాసు వివరించారు. వైసీపీ హయాంలో రూ. 8 కోట్లతో పనులు ప్రారంభించి మధ్యలో వదిలేశారని, అందులో కోటీ, 89లక్షల రూపాయలు బిల్స్ కూడా పెండింగ్‌లో పెట్టి ఇప్పుడు కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని అన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించడంతో పాటు నిర్లక్ష్యంగా వదిలేసిన పనులు కూడా చేయిస్తున్నామని ఎమ్మెల్యే వాసు తెలిపారు. ఇదంతా తెలిసి కూడా మళ్ళీ ఏమి చేశారని వైసీపీ వాళ్లు అడగడానికి నోరెలా వస్తోందో అని ప్రశ్నించారు. వారి నిర్లక్ష్యాలను సరిచేసుకుంటూ వస్తున్నామని అన్నారు. అలాగే తమ స్నేహితులను సంప్రదించి రూ. 12 లక్షల సీఎస్ఆర్ నిధులతో ఆర్వో ప్లాంట్ కూడా పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. అలాగే ల్కైబ్రరీ, సర్జరీ, అనాటమీ వంటివాటికి రూ. కోటీ 63 లక్షలు మంజూరు చేయాలని స్టేట్ ఆయుష్ కమిషనర్ ని కోరామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. గతంలో జరిగిన తప్పుల కారణంగానే ఇక్కడ విద్యార్థులు నష్టపోయారని, అందుకే వాటిని సరిదిద్దే ప్రయత్నం చేసి, హోమియోపతి కళాశాలకు సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే వాసు వివరించారు.

# పర్యాటక రంగానికి అనువైన ప్రాంతాలు పరిశీలన

### హోమ్ స్టే కొరకు సనాతన వసతులు కోసం పురాతన మండువాలోగిళ్ళు పరిశీలించిన కలెక్టర్





**అమలాపురం (మనసులో మాట) నవంబరు 5 :** హోమ్ స్టే విధానం పర్యా టక రంగంలో స్థానిక ప్రజల జీవన శైలిని, ఆచారాలను, సంప్రదాయాలను, వంటకాలను సాంస్కృ తిక వారసత్వాన్ని పర్యాటకులకు ప్రత్యక్షంగా అనుభ వించే అవకాశం కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గూడాల గ్రామంలో పొల్లేటి సాయి మండవ ఇల్లు, అయినవిల్లి మండలం ముక్తేశ్వరం నందు వి దొరబాబు కు చెందిన అయినవిల్లి కోనసీమ విల్లా రిసార్ట్స్ ,పురాతన మండువ లోగిళ్ళను బుదవారం కలెక్టర్ సందర్శించి హోమ్ స్టేట్ కొరకై అనువైన సనాతన వసతులు ఉన్నది లేనిది పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమ్ స్టే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆ దిశగా జిల్లాలో ఉన్న పురాతన సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే మండువా లోగి ళ్లను గుర్తించడం జరుగుతుంద న్నారు. పర్యాటకులకు పూర్వపు సాంస్కృతిక, సంప్రదాయ అనుభూతి అందించేందుకు హోమ్ స్టే లు ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు. హోమ్ స్టే ద్వారా స్థానిక ఆదాయ వృద్ధికి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. హోటళ్లకు ప్రత్యామ్నాయంగా హోమ్ స్టే లో తక్కువ ఖర్చుతో ఉంటూ ఆతిథ్యం హోమ్ స్టే బుకింగ్ కోసం ఆన్లైన్ ప్లాట్ ఫామ్‌లు, పర్యాటకులకు ప్రభుత్వం కల్పించనున్నద న్నారు.సాంస్కృతిక వారసత్వం పరిరక్షణలో హోమ్ స్టే విధానం ఉపకరిస్తుందన్నారు. వీటిలో పర్యాటకుల సంతృప్తి కోసం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్ర మాలు, వంటకాలు ఆచారాలు తెలియడంతో పాటుగా భవి ష్యత్తులో హోమ్ స్టే విస్తరణలో భాగంగా పర్యాటక రంగంలో పరిశ్రమ హోదా రానున్న దన్నారు. పర్యాటకులకు నేరుగా ఇంటి వాతావరణంలో సాంప్రదాయ అనుభవం,
హోమ్ స్టే సేవలతో పర్యాటకులు పూర్వపు వారసత్వ, సంస్కృతి, సాంప్రదాయ అనుభూతిని పొందవచ్చునన్నారు హోమ్ స్టే ల ద్వారా పరిమిత బడ్జెట్‌లో పర్యాటకులు స్థానిక కుటుంబ భావాన్ని అనుభూతి చెందగలరన్నారు ప్రాచీన సంప్రదాయాలు, ఆచారాలు, ఆహారాలు ఆస్వాదించవ చ్చునన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలకు పక్కన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న హోమ్ స్టేలను అభివృద్ధికి నాంది పలికింద న్నారు. ఈ విధానం పర్యాట కులకు వారి పర్యటనను మరింత సాంస్కృతికంగా, వ్యక్తిగత అనుభవంగా మార్చడానికి దోహదం చేస్తుందన్నారు హోమ్ స్టే అన్నది పర్యాటకులకు వారి సొంత ఇంటిలో వున్న అనుభూతి కలిగించే వసతి అన్నారు.దీని ద్వారా పర్యాటకులు పూర్వపు వాస్తవ వారసత్వం, స్థానిక సంస్కృతి, సంప్రదాయ ఆచారాలు, స్థానిక ఆహార అలవాట్లు అనుభవించగ లుగుతారన్నారు.ఈ విధానం స్థానిక గ్రామీణ ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి, పర్యాటక రంగం లోని స్థానికులలో ఉపాధి అవకా శాల పెంపుకు సహకరిస్తుందన్నా రు.పర్యాటకులకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, సాంస్కృతిక అనుభూతులను కలి గించేలా మౌలికసదుపాయాల ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. పర్యాటక రంగంలో స్థానిక ప్రజల జీవనశైలిని, ఆచారాలను, సంప్రదాయాలను, వంటకాలను సాంస్కృతిక వారసత్వాన్ని పర్యాటకులకు ప్రత్యక్షంగా అనుభవించే అవకాశం కల్పి స్తుందన్నారు. సాంస్కృతిక మార్పిడినీ, స్థానిక కళలు, సంగీతం, నృత్యం, పండుగలు భాషను దగ్గరగా తెలుసుకోవచ్చున న్నారు.స్థానిక ఆర్థిక అభివృద్ధికి హోమ్ స్టేలు గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాయన్నారు. సాంప్ర దాయాల పరిరక్షణ పర్యాటకుల ఆసక్తి వల్ల స్థానికులు తమ సంస్కృతిని కొనసాగించడానికి, పునరుద్ధ రించడానికి పర్యా టకులు ప్రోత్సాహితు లవుతారన్నారు.సాధారణ హోటల్ బసకు భిన్నంగా, హోమ్ స్టేలు నిజమైన స్థానిక అనుభూ తిని అంది స్తాయనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదన్నారు. సుస్థిర పర్యాటకం, ప్రకృతితో సఖ్యత కలిగిన, పర్యావరణానికి హాని లేని రీతిలో పర్యాటకులకు పూర్వపు సాంప్రదాయ సాంస్కృతిక వారసత్వపు అనుభూతిని అందించడంలో ఒక సమర్థ మైన సాధనమన్నారు పర్యాటకు లకూ, స్థానిక సమాజానికీ లాభదాయకమైన సుస్థిర పర్యాటక మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కే మాధవి, జిల్లా పర్యాటక అధికారి అన్వర్, కిరణ్ స్థానిక సిబ్బంది తదిత రులు పాల్గొన్నా రు.

# పంచరామ క్షేత్రానికి పోటెత్తిన మహిళా భక్తులు



**పెద్దాపురం (మనసులో మాట), నవంబరు 5:** పెద్దాపురం నియోజకవర్గం పరిధిలోని సామర్లకోట పంచరామ క్షేత్రంలో కార్తీక మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ ఈఓ బల్ల నీలకంఠం, చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో అర్చకులు రాంబాబు శర్మ, సత్యనారాయణమూర్తి, దత్తు శర్మ, వినయ్ శర్మ, వేద పండితులు సోమేశ్వర్ శర్మ, అళక్కి రాజగోపాల శర్మ.. బాలా త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామికి జలాభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకం, సహస్ర కుంకుమ పూజలు నిర్వహించారు. వందలాది మంది మహిళలు సౌభాగ్య వ్రత పూజలను ఆచరించారు. ఆలయ ప్రాంగణంలో మంగళ గౌరీ వ్రత పూజలు, దీప దానం పూజలు, భీమేశ్వర స్వామికి కంద పసుపు మొక్కలను సమర్పించారు. ధ్వజస్తంభం వద్ద, ఆలయ ప్రాంగణంలోనూ దీపోత్సవాలను నిర్వహించారు. కార్తీక పౌర్ణమిని దేవా దీపావళిగా వ్యవహరిస్తారని, వివాహ సంతాన ప్రాప్తిని కోరే యువతులు స్వామి అమ్మవార్లను పూజించి స్మరించుట ద్వారా కోర్కెలు నెరవేరుతాయని సోమేశ్వర శర్మ తెలిపారు. దేశ నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు బాలా త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామి దర్శనానికి తరలివచ్చారు. ఆలయం వద్ద భక్తులకు అన్న సమర్పణ నిర్వహించారు. ఉత్సవ ఈఓ సూర్యనారాయణ, సూపరింటె ండెంటు ఈశ్వరరావు, అన్నదాన సూపర్వైజర్ శ్రీనివాసరావు, జనసేన నేత సరోజ్ వాసు, గోలి సత్యనారాయణ, పడాల వీరబాబు తదితరులు స్వామి సేవలో పాల్గొన్నారు. సామర్లకోట సీఐ కృష్ణ భగవాన్, క్రైమ్ సీఐ అంకబాబు, పెద్దాపురం సీఐ విజయ శంకర్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు.



# ఈ నెల 14న గోదావరి హారతి

- గోష్పాద క్షేత్రంలో వైభవోపేతంగా నిర్వ హించేందుకు చర్యలు
- టీటీడీ, తిరుపతి దాస సాహిత్య ప్రాజెక్టు సౌజన్యంతో గోదావరి హారతి ఏర్పాట్లు - కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత

**కొవ్వూరు (మనసులో మాట), నవంబరు 5:** గోష్పాద క్షేత్రంలో ఈ నెల14 న గోదావరి హారతి వైభవోపేతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత తెలిపారు. బుధవారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో సమన్వయ శాఖల అధికారులతో గోదావరి హారతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ అక్టోబరు 27వ తేదీ కార్తీక సోమవారం గోదావరి హారతి చేపట్టవలసి ఉందని అయితే మొంథా తుపాను వల్ల వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ నెల 14వ తేదీ శుక్రవారం గోదావరి హారతి నిర్వహించుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గోదావరి హారతులలో నాగ హారతి, నక్షత్ర హారతి, కుంభ హారతులు ఉంటాయని తెలిపారు. గోదావరి హారతికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసే విధంగా అధికారులను ఆదేశించామని తెలిపారు. భక్తులకు త్రాగునీటి సదుపాయం, లైటింగ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరవు తున్నందున ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను కోరారు. ప్రసాదాలు వితరణ కేంద్రాల వద్ద తొక్కిసలాట జరుగకుండా కౌంటర్ల నిర్వహణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. స్నాన ఘట్టాలు, ఘాట్స్ వద్ద బారికేడ్స్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు పై డిప్యూటీ డీఎం హెచ్ఓకి సూచనలు చేశారు. పంట్లును ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులకి, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసి, 15 బోట్లు ఏర్పాటుచేసి, వారిని గుర్తించే క్రమంలో టీ షర్ట్ లు ధరింప చేయాలని మత్స్య శాఖ అధికారులకు సూచనలిచ్చారు. గోదావరి హారతి కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు గోదావరి హారతికి హాజరయ్యే క్రమంలో అధికారులందరూ సహకరించి విజయవంతం చేయాలని ఆర్డీఓ రాణి సుస్మిత కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జీ దేవకుమార్, మత్స్య శాఖ ఏడీ ఎస్కే దిల్షద్, తహసీల్దార్ ఎం దుర్గాప్రసాద్, ఇరిగేషన్ శాఖ ఏఈ మణికంఠ, దాస సాహిత్య ప్రాజెక్టు ప్రతినిధులు పంపన త్రిమూర్తులు, కలగర శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు



**గండేపల్లి (మనసులో మాట) నవంబర్ 5 :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఆధ్యాత్మిక ప్రాంగణంలో ఉదయం 6-00 గంటల నుండి విశేష పూజలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కార్తీక మాసం అందునా కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా సరస్వతి అమ్మవారికి విశేష అభిషేకం, రుద్రాభిషేకం, విశేష పూజలు, నీరాజనం మంత్రపుష్పం తదితర కార్యక్రమాల తో ఆదిత్య ప్రాంగణం వేద ఘోషతో మార్మోగినది ఈ కార్యక్రమంలో ఆదిత్య అధినేతలు నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్మీరాజ్యం దంపతలు, ఎన్. సతీష్ రెడ్డి, శృతి రెడ్డి దంపతులు ఆదిత్య కుటుంబ సభ్యులు బంధు మిత్రులు, ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.. సాయంత్రం 7:00 గంటల నుండి పుష్పార్చన, జ్యోతిర్లింగార్చన .నీరాజనం మంత్రపుష్పం ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు జరిగాయి. ఆలయ అర్చకులు శ్రీరామ్ శర్మ,ప్రసాద్ ఆచార్యులు పూజా విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, భక్తులు పాల్గొని అమ్మ దర్శనం చేసుకున్నారు.

## సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలపై కాంట్రాక్టు సంస్థ కు సిఐటియు ఆధ్వర్యంలో వినతి



**కాకినాడ(మనసులో మాట) నవంబర్ 5:** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ ఇంచార్జ్ శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ జిజిహెచ్ లో కాంట్రాక్ట్ ప్రారంభించిన అప్పటినుండి కార్మికుల సమస్యలు సంస్థ ప్రతినిధులకు తెలియజేయడం జరిగిందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, గత చాలా కాలంగా అమలవుతున్న క్యాజువల్ లీవులు అమలు చేయాలని కోరుతున్నామన్నారు. కార్మికుల డిమాండ్స్ పై సంస్థ ప్రతినిధులు కార్మికులతో చర్చించి ఒప్పందం చేసుకోవాలన్నారు. అదేవిధంగా యూనిఫారం కుట్టుకూలీ కూడా ఇప్పించాలని కోరుతున్నామన్నారు. దీనిపై శ్రీనివాస్ స్పందిస్తూ సంస్థ యాజమాన్యానికి తెలియచేస్తామని, త్వరలోనే కార్మికులతో చర్చించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ, సిఐటియు సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు లంకే ధర్మ, ఎస్.సోమరాజు, కె. భాగ్యలక్ష్మి, కె. భాస్కరరావు, చెక్కా ధర్మారావు, కె. దేవి, సిహెచ్. సత్యవేణి, పి. దేవి, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ప్రభుత్వ వసతి గృహానికి విద్యుత్ బల్బులు అందజేత

**రౌతులపూడి,(మనసులో మాట) నవంబర్ 5 :** మండలంలోని ఏ మల్లవరం గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల ప్రభుత్వ వసతి గృహానికి ఏం మల్లవరం గ్రామ సెక్రెటరీలు గ్రామ తెలుగుదేశం నాయకులు ఆధ్వర్యంలో విద్యుత్ ఎల్ఈడి బల్బులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వసతి గృహం ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లవరం తెలుగుదేశం పార్టీ నాయకులు లెక్కల రాము సచివాలయ మరియు గ్రామ సెక్రెటరీలు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఒత్తిడి తగ్గించుకోవాలి



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 4:** ఒత్తిడి అనేది జీవితంలో ఒక సాధారణ భాగమే అయినప్పటికీ, అది మన శారీరక, మానసిక ఆరోగ్యంపై ఎంత తీవ్రమైన ప్రభావం చూపుతుందో అందరూ తెలుసుకోవాలని, ఒత్తిడిని తగ్గించుకోని సులభమైన మార్గాలు ఎంచుకోవాలని ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల అన్నారు.నవంబర్ 5వ తేదీన జాతీయ ఒత్తిడిపై అవగాహన దినోత్సవం స్థానిక శ్రీ సత్య దంత వైద్యశాల లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన జాతీయ ఒత్తిడిపై అవగాహన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఒత్తిడి ని తగ్గించుకోవడం పైన అవగాహన కల్పించారు.
అవసరం అయిన వారికి బలానికి సంబంధించిన మందులు పంపిణీ చేశారు.కొద్ది నిమిషాలు కేటాయించి, మెల్లగా లోతుగా శ్వాస తీసుకుని, వదలడం వలన నాడీ వ్యవస్థను శాంతపరచడానికి సహాయపడుతుందని ,ఒక చిన్నపాటి నడక, మెల్లని సాగతీత వ్యాయామాలు లేదా భుజాలను తిప్పడం వంటివి కూడా ఒత్తిడి హార్మోన్లను తగ్గించడంలో సహాయపడతాయని, అనవసరమైన భారాన్ని తగ్గించుకోవడం,మీకు నమ్మకమైన స్నేహితులు లేదా కుటుంబ సభ్యులతో మీ భావాలను పంచుకోవడం వలన ఒత్తిడి తగ్గుతుందని, . అవసరమైతే, నిపుణుల సహాయం తీసుకోవడానికి వెనుకాడకండన్నారు.డా పద్మావతి మాట్లాడుతూ మీకు సంతోషాన్ని ఇచ్చే పనిని చేయడం (పాటలు వినడం, పుస్తకం చదవడం, ) లేదా రిలాక్సింగ్‌గా స్నానం చేయడం వంటివి మీ దినచర్యలో భాగం చేసుకోవాలని,ఈ దినోత్సవాని ఒక రోజుకే పరిమితం కాకుండా, ప్రతిరోజూ మీ మానసిక ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని గుర్తుచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీప, డాక్టర్ శ్రీ వల్లి, భవానీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహా భాగ్యం

**బి. డాక్టర్ జయరామ్**



**పిఠాపురం (మనసులో మాట) నవంబరు 5..** పిఠాపురం పట్టణంలోని స్థానిక ఇందిరా నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'ఒక ఆరోగ్య దినం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వైద్య అధికారి డాక్టర్ బత్తుల జయరాం, వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకి వైద్య సేవలు అందించారు. డాక్టర్ బత్తుల జయరాం మాట్లాడుతూ మానవులు,జంతువులు పర్యావరణం జీవన సమతుల్యత తో ఉన్నాయని ప్రకృతి, మానవుడి మధ్య బంధాన్ని వివరించారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలంతా ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలన్నారు. తమ ఆరోగ్యమే సమాజ ఆరోగ్యమని ప్రజలంతా భావించాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం డబ్బు కన్నా ఆరోగ్యం సంపాదించడం ప్రధానమని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యదర్శులు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

# నూతన వంగడాలపై రైతులు దృష్టి సారించాలి



**కాజులూరు (మనసులో మాట) నవంబర్ 5** రైతులు నూతన వంగడాలపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి వి .అశోక్ కోరారు. బుధవారం మండలంలోని ఆర్యవటం గ్రామంలో ఎనిమిది మంది రైతులతో ప్రయోగాత్మకంగా 1262 సన్న రకం వరి15 ఎకరాలలో సాగు చేసేలా మండల వ్యవసాయ అధికారి అశోక్ సూచనల మేరకు సాగు చేయడం జరిగింది. ఇటీవల వచ్చిన తుఫానుకు పరిసర ప్రాంత వరి చేలకు తీవ్ర నష్టం జరిగినప్పటికీ 1262 రకం మాత్రం తుఫాన్ కి తట్టుకుని నిలబడిందన్నారు. ప్రస్తుత పరిస్థితిని తెలుసుకునేందుకు స్థానిక రైతులతో వ్యవసాయ విస్తరణ అధికారులు , మండల వ్యవసాయ అధికారి అశోక్ స్వయంగా పరిశీలించి ఎటువంటి నష్టం జరగలేదని ధృవీకరించారు. ఈ రోజుల్లో వ్యవసాయం వాతావరణ మార్పులు, విత్తనాల లోపం, మార్కెట్లో ధరల హెచ్చుతగ్గులు వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటోందనీ రైతులు ఈ పరిస్థితుల్లో నిలదొక్కుకోవాలంటే సంప్రదాయ పద్ధతులతో పాటు నూతన వంగడాలు, ఆధునిక పద్ధతులను అవలంబించడం అత్యంత అవసరం అని తెలిపారు.నూతన వంగడాల ప్రాముఖ్యత గురించి తెలుపుతూ నూతన వంగడాలు అనేవి శాస్త్రీయ పద్ధతులతో అభివృద్ధి చేసిన విత్తన రకాలని ఇవి రోగ నిరోధకత, అధిక దిగుబడి, తక్కువ నీటి వినియోగం వంటి లక్షణాలతో ప్రత్యేకత కలిగి ఉంటాయని ఉదాహరణకు, వరి పంటకు ఆధునిక వంగడాలు రైతులకు మంచి లాభాలను అందిస్తున్నాయన్నారు . వ్యవసాయ శాఖ రూపొందించిన 1262 ప్రణాళికలో రైతులకు విత్తన ఎంపిక నుండి పంట కోత దాకా సాంకేతిక మార్గదర్శకాలు ఇవ్వబడతాయనీ ఈ ప్రణాళికలో ముఖ్యంగా పంట విభజన నేల ఆరోగ్య నిర్వహణ మరియు నీటి వినియోగ సామర్థ్యం పెంపు అంశాలు ప్రధానంగా ఉంటాయన్నారు. రైతులు పాత పద్ధతులకే పరిమితం కాకుండా, కొత్త వంగడాలు, కొత్త సాంకేతికతలు అంగీకరిస్తే నష్టాలను తగ్గించుకోవడం మాత్రమే కాకుండా లాభాలను కూడా రెట్టింపు చేసుకోవచ్చు" అన్నారు. సేంద్రియ ఎరువులు వాడడం ద్వారా నేల జీవక్రియ పెంచుకోవచ్చని తెలిపారు. వ్యవసాయం ఇప్పుడు కేవలం వృత్తి మాత్రమే కాదు శాస్త్రీయ దృక్పథంతో చేయాల్సిన రంగంగా మారిందనీ రైతులు నూతన వంగడాలు, ఆధునిక పద్ధతులు అనుసరించడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకుని, లాభాలను పెంచుకోవచ్చని సూచనల ప్రకారం "నూతన వంగడాలు – నూతన విజయం" అన్న నినాదంతో రైతులు ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస్ వర్మ ప్రశాంత్ నూతన వంగడాలను సేద్యం చేసిన రైతులు స్థానిక వ్యవసాయ శాఖ సహాయకులు రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం ఉద్యానవనాలు అభివృద్ధి



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 5:** ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగిస్తున్న ఉద్యానవనాలను వాకర్స్, సందర్శకులకు అనుగుణంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటానని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ హామీనిచ్చారు. స్థానిక గుడారిగుంటలో కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ కార్యాలయంలో బోట్ క్లబ్ వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో పార్కుల ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలంటూ ఎమ్మెల్యే నానాజీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ నగరంలో గల తొమ్మిది ఉద్యానవనాలలో వాకర్స సంఘాలు ఏర్పడి వాటి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. ఇప్పటికే ఆ తొమ్మిది పార్కులు అభివృద్ధి చెందాయన్నారు. ప్రభుత్వ యంత్రాంగం అభివృద్ధి చేయాలని భావిస్తే నూతన పార్కులను అభివృద్ధి చేయాలన్నారు. ఉద్యానవనాలను వ్యాపార అభివృద్ధికి కాకుండా ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే రీతిగా పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దాలన్నారు. ఉద్యానవనాలను కార్పొరేట్ సంస్థలకు వాణిజ్య అవసరాలకు ఇచ్చే అంశాన్ని జిల్లా కలెక్టర్, పురపాలక శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిలుపుదల చేయడానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. తొలితగా ఇటీవల రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన మొ0దా తుపానులో ముంపుకు గురయ్యే ప్రాంతాలలో పర్యటించి ప్రజలందరినీ పునరావాస కేంద్రాలకు తరలింపు చేయడంలో చేసిన కృషికి గాను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా సైక్లోన్ ఫైటర్ పురస్కారాన్ని అందుకున్నందుకు అభినందనలు తెలుపుతూ అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నానాజీని ఘనంగా సత్కరించారు. సంఘ ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, అడబాల.సత్యనారాయణ ,రాజా, పి. ధర్మచంద్ర రాజు, పిల్లా భీమశంకర్, ఆనాల సత్యనారాయణ, నున్న సత్యనారాయణ, సలాది గోవిందు, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతకు కార్తీక మాసంతో పరిపూర్ణత్వం



**పిఠాపురం (మనసులో మాట) నవంబరు 5..** ఆధ్యాత్మికతకు పరి పూర్ణత్వం కలిగించేదే కార్తీకమాసం అని విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి ఉమర్ అలీషా అన్నారు. కార్తీకదీపం చంద్రుడి యొక్క తేజస్సుగా మనలో జ్ఞాన దీపాన్ని వెలిగిస్తుందని కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం పిఠాపురం కాకినాడ ప్రధాన రహదారినందు గల పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఆలీషా భక్తులకు అనుగ్రహ భాషణ చేసారు. మానవుడు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవడంతో పాటుగా సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా పాలుపంచుకోవాలని సూచించారు. ఆధ్యాత్మిక చైతన్యమే సామాజిక చైతన్యానికి బీజం వేస్తుందని తెలిపారు. సామాజిక నేత్రం, ఆధ్యాత్మిక నేత్రాలను వృద్ధిచేసుకుంటే తాను కోరుకునే ముక్తికి మార్గం సుగమ మౌతుందని అన్నారు. మానవునిలో ఆధ్యాత్మిక విలువలు లోపించడం వల్లనే మానవత్వపు విలువలు రోజురోజుకూ నశించిపోతున్నాయన్నారు. ఆధ్యాత్మిక, తాత్త్విక జ్ఞానాన్ని తెలుసుకోక పోవడం వలన మానవుడు ద్వేషం, అసూయ, పగ, ప్రతీకారం, వంటి చెడు గుణాలకు లోను కాబడి ప్రపంచ వినాశా నానికి పూనుకుంటున్నాడని ఆవేదన వ్యక్తంచేసారు. ప్రస్తుత సమాజంలో ప్రతివ్యక్తీ ఆధ్యాత్మిక, తాత్త్విక జ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ధ్యాన, జ్ఞాన, మంత్ర సాధనలతో కూడిన త్రయీ సాధనను అవలంబించడం ద్వారా మానవుడు తనలోని అరిషడ్వర్గాల ప్రభావాన్ని స్థాయి చేసుకోగలుగుతాడని తెలిపారు. మనస్సును, శరీరాన్ని ఏకీకృతం చేసే శక్తిని ధ్యాన సాధన కల్పిస్తుందని అన్నారు. ఆత్మ పరమాత్మగా పరిణామం చెందే విధానాన్ని ఈ ధ్యానశక్తి చూపుతుందని తెలిపారు. మానవునిలో ఆధ్యాత్మిక జీవన తత్త్వము ఏర్పడాలంటే జ్ఞానాన్ని ప్రసాదించే సద్గురువుల విశిష్ఠత సమాజంలో విస్తరింపబడాలని అన్నారు. తదుపరి రెడ్ క్రాస్ మరియు ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా, రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షుడు వై.డి. రామారావు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు పీఠం సభ్యులు రక్తదానం చేసి మానవతను చాటుకున్నారు. అనంతరం గీతావధాని యర్రంశెట్టి ఉమామహేశ్వరావు, ఎన్ టి వి. ప్రసాద వర్మ లు మాట్లాడుతూ మానవుడు తన ప్రవర్తనను బాగుచేసుకుంటూ భక్తి, విశ్వాసం, లక్ష్యం, జ్ఞానం లను నాలుగు మూలస్థంభాలుగా చేసుకుని గురుముఖంగా ఆధ్యాత్మిక, తాత్విక జ్ఞానాన్ని పెంపొందించుకుంటే అతడిలో మానవత్వపు విలువలు విఖసిస్తాయని వెల్లడించారు. మానవుడు తనలోని ఆత్మను తెలుసు కోవడమే ఆధ్యాత్మికత అని అన్నారు. సద్గురువు ద్వారా నిశ్చి తత్త్వము ఏర్పడుతుందని తెలిపారు. అన్ని మతాలయొక్క కలయికే విశ్వ మతమని తెలుపుతూ వందలాది సంవత్సరాలుగా మతాలకు అతీతంగా పీఠాన్ని నిర్వహిస్తూ మతాతీత ఆధునిక మానవతా దేవాలయంగా శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠాన్ని ముందుకు నడిపిస్తున్న పీఠాధిపతి ఉమర్ ఆలీషా కృషిని కొనియాడారు. అనంతరం ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ ద్వారా మహిళా యువ వాలంటీర్లకు నూతన వస్త్రాలను అందించారు. పక్షులకు ఆహారంగా వరి కంకులతో కూడిన ధాన్యపు కుచ్చులను పలువురు సభ్యులకు పీఠాధిపతి చేతులమీదుగా పంపిణీ చేశారు.పీఠం నిర్వహిస్తున్న తాత్విక బాల వికాస్ నందు శిక్షణ పొందుతున్న విద్యార్థులు సభలో చేసిన ఆధ్యాత్మిక ప్రసంగాలు సభికులను ఆకట్టుకున్నాయి. పీఠం సభ్యురాలు ఉమా ముకుంద సంగీత పర్యవేక్షణలో సభ్యులు ఆలపించిన కీర్తనలు సభికులను రంజింప చేసాయి. ఈ సందర్భంగా 117 మంది నూతనంగా మంత్రోపదేశం పొందారు. ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, పీఠం మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ, పీఠం సెంట్రల్ కమిటీ సభ్యులు, ఎవివి సత్యనారాయణ, పింగళి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గరుడ వాహన సేవ



**పిఠాపురం (మనసులో మాట) నవంబరు 5:** పట్టంలోని శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాలు ఘనంగా జరుగుతు న్నాయి. కల్యాణ మహోత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం పూర్ణాహుతి, చక్రస్నానం ఆలయ అర్చకులు విజయ జనార్ధనాచార్యులు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను గరుడ వాహనంపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు.
**'రథోత్సవం'** మంగళవారం రాత్రి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. అర్చకులు విజయ జనార్ధనాచార్యులు స్వామి అమ్మవార్లకు విశేషంగా పుష్పాల అలంకరణ చేసి అనంతరం రథయాత్ర ప్రారంభించారు. మంగళవారం రాత్రి వేణు గోపాలస్వామి ఆలయం వద్ద నుండి ప్రారంభమై సినిమా సెంటర్, చిన్న బజారు మీదుగా ఆలయం వద్దకు రథయాత్ర చేరుకుంది.విద్యుత్ దీపాలంకర ణలు, బాణాసంచా వెలుగుల మధ్య ఘనంగా రథయాత్ర సాగింది. మహిళలు,భక్తులు, రథంపై గల స్వామి అమ్మవార్లకు హారతులు అందించారు. గురువారం శ్రీ పుష్పయాగ మహోత్సవంతో కల్యాణ వేడుకలు ముగుస్తున్నట్లు అర్చకులు తెలిపారు. ఆలయకార్యనిర్వహణాధికారి నున్నశ్రీరాములు, వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధి సేవాసమితి చెరుకుపల్లి శ్రీనివాస్, రామ్మోహన్, భాస్కరరావు అప్పలరాజు,స్థానిక విద్యా గణపతి నవరాత్రి బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శిధిలావస్థలో గ్రంథాలయం ..

### సొంత భవనం లేని ముమ్మిడివరం గ్రంధాలయం - భయాందోళనలో పాఠకులు



**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 5:** విజ్ఞానపు భాండాగారాలుగా గ్రంధాలయాలు ప్రసిద్ధి.. అంతేగాక వాటిని ఆధునిక దేవాలయాలుగా మిక్కిలి కొనియాడుతూ లైబ్రరీ పదం వింటేనే ప్రపంచంలోనే మేధావులైన ఐనస్టీన్, అంబేద్కర్, స్టీఫెన్ హాకింగ్ లాంటి వాళ్ళు గుర్తొస్తారు. సామాన్యులు పోటీ పరీక్షల అభ్యర్థులు ఉన్నత శిఖరాలు ఆధరోహించడంలో మానవ సమాజం లో సమూల మార్పులకు పూల బాటలు వేస్తాయి. అంతటి ప్రాముఖ్యత గల ప్రభుత్వ గ్రంధాలయాలు డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో ఎన్నో అద్దె భవనాల్లో ఉంటూ శిధిలావస్థకు చేరాయి. ఎండకు ఎండి, వానలో తడిచి కూలే స్థితి కి చేరుకుంటున్నాయి. విలువైన పుస్తకాలు తడిచి ముద్దవుతున్నాయి. కోట్లు హెచ్చించినా తిరిగిరాని జ్ఞాన సంపద పాడవుతోంది. ఇందుకు ప్రత్యేక నిదర్శనం గా ఏడు దశాబ్దాల చరిత్ర గల ముమ్మిడివరం గ్రంధాలయం దుస్థితి అద్దం పడుతోంది. పదిమందికి విజ్ఞానాన్ని అందించేందుకు గతంలో మండలానికో గ్రంథాలయాన్ని నిర్మించారు. తర్వాత వాటి బాగోగులు పట్టించుకోకపోవడంతో అవి నేడు ప్రాణాలు తీసేలా తయారయ్యాయి. మండల కేంద్రమైన ముమ్మిడివరం లో ఉన్న గ్రంథాలయం ఎప్పుడు కూలుతుందోనన్న స్థితిలో ఉంది. దీంతో నిత్యం గ్రంథాలయానికి వచ్చే పాఠకులు భయాందోళనకు గురవుతున్నారు. కొంతమంది రావడం మానేస్తున్నారు అధికారులు పలుమార్లు శిథిల భవనాన్ని చూసి వెళు తున్నారే తప్ప.. కనీసం భవనానికి మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయించడం లేదు. ఇక పాలకులైతే మనకెందుకులే అన్నట్లుగా ఉన్నారు. ముమ్మిడివరం లో గ్రంథాలయాన్ని 70 ఏళ్ళు క్రితం ఏర్పాటు చేసినట్టు సమాచారం.ప్రస్తుతం ఉన్న గ్రంథాలయ భవనం నాలుగు గదులతో ఉండే పెంకుటిల్లు. ఇందులో రెండు పెద్దవి, రెండు చిన్నవి గదులు ఉన్నాయి. పెంకులు పాడవడం తో బరకం కప్పి ఉంచారు.ఈ గ్రంథాలయం లో సుమారుగా 20 వేల పుస్తకాలు అందుబాటులో కలవు. పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు అన్ని ఉన్నాయి. గత 70 ఏళ్ళ నుంచి అద్దె భవనం లో కొనసాగుతోంది. ప్రస్తుతం ఉన్న భవనం శిధి లావస్థకు చేరి అరుదైనా గ్రంధాలకు రక్షణ లేకుండా పోతుందని పాఠకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక వర్షం వస్తే గదుల్లో ఉన్న పుస్తకాలు, పత్రికలు తడిచి ముద్దవుతాయి. ఇప్పటికైనా గ్రంధాలయ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే స్పందించి గ్రంధాలయం కి సొంత భవనం నిర్మాణం చెయ్యాలని పాఠకులు కోరుతున్నారు

# ఆలయాలకి కార్తీక శోభ

### ఉదయం నుండే ఆలయాలకి పోటేత్తిన భక్తులు



**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 5:** పరమ శివునికి ప్రీతికర మైన కార్తీక మాసంలో అత్యంత పవిత్రమైన కార్తీక పౌర్ణమిని పురస్క రించుకొని బుధవారం ముమ్మిడివరం నియోజక వర్గం లో పుణ్యక్షేత్రాలకు కార్తీక శోభ సంతరించు కుంది. ముమ్మిడివరం మండలం లోని ప్రముఖ క్షేత్రాలైన ముమ్మిడివరం లో ఉమా లింగేశ్వర స్వామి ఆలయం, విష్ణాలయం,అయ్యప్ప స్వామి ఆలయం, పళ్ళవారిపాలెం,పల్లిపాలెం లో వెంకటేశ్వర స్వామి ఆలయం లు తాణేలంక, కోమానాపల్లి, గేదెల్లంక, కొత్తలంక, అనాత వరం, అయినాపురం, క్రాప చింతలపూడి లోని శివాలయాలు ఆయా గ్రామాల్లోని వివిధ దేవాలయాలకు తెల్లవారుజాము నుండే భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయాలు కిటకిటలాడాయి. భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మహిళలు తులసి, ఉసిరి కోటల వద్ద దీపారాధన చేసి, లక్ష వత్తులను వెలిగించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**శివాలయం లో కార్తీక శోభ**

కార్తీక పౌర్ణమి అనేది హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మహిమాన్వితమైన మాసంగా పురాణాలు చెప్తున్నాయి. ఈ పవిత్రత, ఆచరణలు కార్తీక మాసం లో వచ్చే పౌర్ణమి రోజున శివుడిని, విష్ణువును ఆరాధించడాన్ని ఎంతో శ్రేష్టంగా పరిగణిస్తారు. ఈ రోజున నది స్నానం చేసి ఒక్క దీపం వెలిగిస్తే కోటి జన్మల పుణ్యఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం. అలాగే ఈ పౌర్ణమి రోజు శివాలయాల్లో రుద్రాభిషేకం, మహన్యాసక పూర్వక రుద్రాభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకాలను చేయించడం వల్ల ఆ పరమశివుడు ప్రసన్నుడై భక్తుల అభీష్టాలను తీరుస్తాడని గాడమైన విశ్వాసం.
కార్తీక పౌర్ణమి సందర్బంగా ముమ్మిడివరం నియోజకవర్గం లో మురముళ్ల లో వీరేశ్వర స్వామి, కుండలేశ్వరం లో కుండలేశ్వర స్వామివారి క్షేత్రం భక్తజన సంద్రోహంగా మారింది ప్రాతఃకాల సమయం నుండే భక్తులు గోదావరి నదికి పోటెత్తారు భక్తులతో గోదావరి నది జన సంద్రోహంగా మారింది. గోదావరి నదిలో భక్తులు పుణ్య స్నానం చేసి గోదావరి మాతకు చీరేసారే సమర్పించి అరటి డోప్పల్లో దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.
ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ ఆలయాలకు చేరుకొని స్వామివారికి పాలాభిషేకాలు రుద్రాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తుల రాకతో ఆలయ ప్రాంగణాలు అన్నీ పులకించిపోయాయి స్వామివారి నామ కీర్తనలతో ఆలయ ప్రాంగణమంతా మారుమోగింది. ఉసిరి చెట్టు కింద ఉసిరి దీపారాధన వంటి కార్యక్రమాలు ప్రత్యేకంగా నిర్వహించారు.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## జగన్మోహిని కేశవ స్వామి ఆలయాన్ని దర్శించిన మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్

**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 5:** జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ర్యాలి జగన్మోహిని కేశవ స్వామి ఆలయన్ని ఆంధ్రప్రదేశ్, మెప్మా మిషన్ డైరెక్టర్,మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్, ఎన్. తేజ్ భరత్ , బుధవారం ఆలయాన్ని దర్శించు కొన్నారు. ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి ప్రత్యేక దర్శనం చేయించి, పండిత ఆశీర్వచనం, శేషవస్త్రం, స్వామి,చిత్రపటం అందజేశారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో నెహ్రూ నగర్ పాఠశాల ప్రతిభ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 5:** మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీల్లో నెహ్రూ నగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాజమహేంద్రవరం అర్బన్ మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించారు. కే లీలా విశాలాక్షి, డీ శ్రావ్య, మోక్షజ్ఞ ల టీమ్ అర్బన్ మండల స్థాయి లో ప్రథమ స్థానాన్ని పొందారని ప్రధాన ఉపాధ్యాయిని జీ ఆశా కిరణ్ తెలిపారు. బుధవారం ఉదయం అసెంబ్లీ సమయంలో ఆ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు జీసీహెచ్ కిరణ్ కుమారి, కే రోజా రమణి తదితరులు పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షిణకు విచ్చేసిన భక్తులకు ప్రసాదం పంపిణీ



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 5 :** అన్నవరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి రోజున శ్రీ సత్యదేవ, రమాదేవిల గిరి ప్రదక్షిణ యాత్ర లక్షలాది మంది భక్తుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది.మార్గ మధ్యలో కాలినడకన లక్షలాదిగా వెళుతున్న భక్తులకు స్వామివారి పల్లకి స్వామివారి రథ యాత్రలో పాల్గొన్న భక్తులకు జగ్గంపేట గ్రామానికి చెందిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు పాలచర్ల నాగేంద్ర చౌదరి మజ్జిగ, పులిహోర, బిస్కెట్స్, రవ్వ కేసరి, కూల్ డ్రింక్స్, వాటర్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ పాల్గొనడం తో అయన చేతుల మీదుగా భక్తులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ సత్యదేవుడు కృపాకటాక్షాలతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని ప్రతి ఒక్కరికి ఏ రుగ్మతలు లేకుండా ఆ భగవంతుడు ఆశీస్సులు కరుణాకటాక్షాలు ప్రజలకు ఎల్లవేళలా లభించాలని మా నాయకుడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,మా యువనేత జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో ప్రతి సంవత్సరం గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు ప్రసాదాలు, మంచినీళ్లు, కూల్ డ్రింక్స్, మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని ఈ సందర్భంగా అయన తెలియజేశారు.

## ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా వైభోగుల కొండబాబు యాదవ్, తిరుమలరాజు మురళి రాజు




**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 5..** వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఆత్మ) కమిటీ డైరెక్టర్లుగా జగ్గంపేటకు చెందిన బీసీ యాదవ కులానికి చెందిన వైభోగుల కొండబాబు యాదవ్ ను,గొల్లలగుంట గ్రామానికి చెందిన క్షత్రియ కులానికి చెందిన తిరుమల రాజు మురళి రాజును ప్రభుత్వం నియమించింది.ఈ నెల 7వతేదీ జగ్గంపేట గోకవరం రోడ్డులోని కాపు కల్యాణ మండపంలో ప్రమాణ స్వీకారం ఉండనుంది.యువ నేతలకు ఆత్మ కమిటీలో చోటు లభించడంతో పలువురు వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

### జీజీహెచ్ లో దశల వారీగా

# సమస్యలు పరిష్కరిస్తున్నాం

- ఇప్పటికే రేడియాలజిస్ట్ పోస్టు భర్తీ చేశాం
- జీఎస్ఎల్ వైద్య కళాశాల పీజీ విద్యార్థులతో సేవలు
- ఎంఆర్ఐ స్కానింగ్ సమస్య పరిష్కరిస్తాం
- ప్రభుత్వ... సీఎస్ఆర్ నిధులతో సౌకర్యాలు కల్పిస్తున్నాం
- ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూనే ఉన్నాం
- త్వరలో క్రిటికల్ బ్లాక్ ప్రారంభిస్తాం
- మార్చురీ బ్లాక్ ఆధునీకరించి, డీఫ్రీజ్ ఏర్పాటుకు కృషి
- వైసీపీ వాళ్ళు ఆసుపత్రిని కూడా ఏటీఎంగా చూసేవారు
- కూటమి ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది
- పారదర్శకంగా... పద్ధతిగా పనిచేసి చూపిస్తున్నాం
- ప్రభుత్వ ఆసుపత్రి సందర్శనలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 5 :** రాజమహేంద్రవరం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జీజీహెచ్)లో సమస్యలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ దశల వారీగా వాటిని పరిష్కరిస్తున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఒకపక్క ప్రభుత్వ నిధులు, మరోపక్క సీఎస్ఆర్ నిధులను సమీకరించుకుంటూ అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలిపారు. రాజమండ్రి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే వాసు బుధవారం సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆసుపత్రి సందర్శనకు వచ్చినప్పుడల్లా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేస్తున్నామన్నారు. ఇప్పటికే రేడియాలజీ పోస్టు భర్తీ చేశామన్నారు. ఐఎంఏ సహకారం కూడా తీసుకోవాలని భావించి ఆ దిశగా కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ వివిధ విభాగాల పీజీ విద్యార్థులు ఇక్కడకు వచ్చి గైనిక్, జనరల్ సర్జరీ, పిడియాట్రిక్ తదితర సేవలు అందించడం వలన ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగ్గా వైద్యం అందించగలుగుతున్నామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఎంఆర్ఐ స్కానింగ్ సమస్య పరిష్కరించాల్సి ఉందన్నారు. న్యూరాలజి విభాగంలో సంబంధిత వైద్యురాలు రెండు నెలలుగా సెలవులో ఉండటం వలన కష్టపడి తెచ్చిన సీఎస్ఆర్ నిధులు రూ.70లక్షలతో పరికరాలు ఏర్పాటు చేసినప్పటికీ ఆపరేషన్ లో లేవని ఆయన తెలిపారు. అయితే వారం లోగా ఆమె కూడా విధుల్లో చేరతారని భావిస్తున్నామన్నారు. వైద్య విద్యకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చి అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. ఆసుపత్రి ఆవరణలోనే జీ ప్లస్ త్రీ క్రిటికల్ బ్లాక్ కూడా త్వరలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా ప్రారంభిస్తామని ఎమ్మెల్యే వాసు ప్రకటించారు. దీని వలన వత్తిడి తగ్గి, మరికొన్ని డిపార్ట్మెంట్స్ మీద దృష్టి పెట్టడానికి వీలవుతుందన్నారు. క్యాజువాలిటీ వార్డులో రాత్రి వేళల్లో అటెండర్లు సరైన రీతిలో స్పందించడం లేదని తెల్సి, సరిదిద్దుకోవాలని సూచించామని, అయినా మారకపోతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే వాసు సున్నితంగా హెచ్చరించారు. రాత్రి వేళల్లో నిర్లక్ష్యం ఉండకూడదని, 24 గంటలూ ఈ ఆసుపత్రిలో సేవలు అందాలని ఆయన అన్నారు. నైట్ షిఫ్ట్ లో ఉన్న వాళ్లు స్పందించకపోవడం క్షమించరాని నేరం అవుతుందన్నారు. ప్రజలకు మంచి వైద్యం, మంచి విద్య అందించడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగంగా గడిచిన 15 నెలలుగా ఆసుపత్రిని సందర్శించి, సౌకర్యాలను మెరుగుపర్చడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఏదో రెండు మూడు నెలలు వస్తారులే అనుకున్న వైసీపీ వాళ్లకు సరైన సమాధానంగా నిరంతరం ఇక్కడ పరిస్థితులను సమీక్షిస్తున్నామని ఆయన చెప్పారు. వైసీపీ వాళ్ళు ఈ ఆసుపత్రిని కూడా ఒక ఏటీఎంగా చూసేవారని ఎమ్మెల్యే వాసు వ్యాఖ్యానించారు. మేము పారదర్శకంగా, పద్ధతిగా పనిచేస్తున్నామని తెలిపారు.

ఇక మార్చురీ బ్లాక్ సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం చేయాల్సి ఉందని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఎందుకంటే ఇక్కడ గుర్తించని మృతదేహాలు రోజుల తరబడి ఉండటం వలన పక్కనే ఉన్న సుబ్రహ్మణ్య నగర్, భాస్కర్ నగర్ వాసులకు దుర్వాసన వస్తోందని అన్నారు. మార్చురీని ఆధునీకరించి, డీఫ్రీజ్ లాంటి అధునాతన సౌకర్యాలతో ఈ సమస్యను అధిగమించాల్సి ఉందన్నారు. దీనికి కోటిన్నర నుంచి రెండు కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేస్తున్నారని ఎమ్మెల్యే వాసు తెలిపారు. ఈ అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సీఎస్ఆర్ నిధులను రెండు కోట్లు సమీకరించి, క్రిటికల్ బ్లాక్ ప్రారంభం రోజునే మార్చురీ బ్లాక్ శంకుస్థాపన కూడా చేయించడానికి ప్రయత్నం చేస్తామని ఆయన సూచించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఎమ్మెల్యే వాసు వెంట ఉన్నారు.

# పేదవారికి భరోసా సీఎంఆర్ఎఫ్

**15 మంది లబ్ధిదారులకు రూ.11.89 లక్షల చెక్కులు పంపిణీ - ప్రతీ కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకం**

**2014-19లో రూ.12 కోట్ల సీఎం సహాయ నిధులు - రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 5:** రాజమహేంద్రవరం రూరల్ నియోజక వర్గం పరిధిలో సీఎం సహాయ నిధులు విడుదల చెయ్యడం ద్వారా 15 మంది లబ్ధిదారులకు రూ.11.89 లక్షల చెక్కులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం రూ.11.89 లక్షల విలువైన చెక్కులు 15 మంది లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ వైద్య ఖర్చులు భారమైన పేదవారికి కొండంత భరోసాగా, మానవతా దృక్పథంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారన్నారు. "ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ, విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారని అన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలో లేని అనేక రకాల చికిత్సలకు లక్షల రూపాయలు ఖర్చుచేసి ఇబ్బంది పడుతున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు సీఎం సహాయ నిధి భరోసాగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయల వైద్య ఖర్చులు నిమిత్తం సహాయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఉదారంగా అందిస్తున్నారన్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 14 నెలల కాలంలో 227 మంది లబ్ధిదారులకు రూ.2,58,77,183 విలువైన చెక్కులు సీఎం సహాయ నిధి ద్వారా అందించామని ఎమ్మెల్యే గోరంట్ల తెలిపారు. అలాగే, 2014-19 మధ్య కాలంలో సుమారు రూ.12 కోట్ల సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు ఇన్సూరెన్స్ పథకం ఈ ఏడాది నుంచి అమలులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. సీఎం సహాయ నిధులు మంజూరులో ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా, నేరుగా తన కార్యాలయం ద్వారా పారదర్శకంగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని గోరంట్ల వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన ఇస్సకోటి సత్య వినీత్‌కు రూ.80,000, తూతిక త్రిమూర్తులు లక్ష రూపాయలు ఎల్ వో సి లేఖ లు, గుమ్మడి జార్జికి రూ.50,000, దీప్తి మహాంతి యమినికి రూ.75,833, ఆచంట హరి బాబుకు రూ.1,01,923, బాలి మణికంఠకు రూ.1,66,808, పలివెల రామలక్ష్మికి రూ.49,492, మల్లంపల్లి పద్మావతికి రూ.25,000, కడవల దుర్గ ప్రకాష్ కుమారుకు రూ.38,180, పిట్ట కన్నారెడ్డికి రూ.36,759, ఎలుగంటి హర్షవర్ధన్ కు రూ.40 వేలు, చిరుకూరి సూర్య సాయికి రూ.50 వేలు, సీలం చిన్నికి రూ.35,392లు, దండముడి బ్రహ్మాజికి రూ.90 వేలు, తంగరాజు కుమారస్వామికి రూ.2.5 లక్షలు సహాయం మంజూరైందన్నారు. మొత్తం రూ.11,89,387 విలువైన 13 చెక్కులను, రెండు ఎల్ఓసీ పత్రాలను ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి లబ్ధిదారులకు, వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మూడు చక్రాల మోటారు వాహనములకు దరఖాస్తులు స్వీకరణ



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 5 :** ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి కాకినాడ జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులైన వారికి నియోజకవర్గానికి 10 చొప్పున మూడు చక్రాల మోటారు వాహనములను మంజూరుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభావంతుల మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ సహాయ సంచాలకులు/జిల్లా మేనేజర్ ఎ.వై.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మూడు చక్రాల మోటారు వాహనాల కొరకు అర్హులైన అభ్యర్థులు నేటి నుంచి ఆన్ లైన్ వెబ్ సైట్ www.apdascac.ap.gov.in ద్వారా నవంబర్ 25వ తేదీ లోపు దరఖాస్తులను చేసుకోవాలని ఆయన తెలిపారు.

**ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు**

అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాల పైబడి 45 సంవత్సరాల లోపల ఉండవలెను. సదరమ్ ధృవీకరణ పత్రం ప్రకారం కాళ్ళ లో(లోయర్ లింబ్స్)వైకల్యం 70శాతం అంతకంటే ఎక్కువ వైకల్యం ఉండి, కుటుంబ వార్షిక ఆదాయం గరిష్టంగా రూ.3లక్షలు కంటే ఎక్కువ ఉండకూడదని అయన తెలిపారు. మోటార్ వాహన చట్టం ప్రకారం చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, అభ్యర్థి గతంలో ప్రభుత్వం, ప్రభుత్వ ఏజెన్సీ/ప్రైవేట్ ఏజెన్సీ లేదా ఇతర ఏదైనా రూపము నుండి మోటారైజ్డ్ వాహనం పొంది ఉండకూడదని, అభ్యర్థి పేరు మీద రెండు/మూడు/నాలుగు చక్రాల మోటారైజ్డ్ సొంత వాహనం ఉండకూడదన్నారు. అలాగే సహాయ పరికరం లేకుండా నడవగల వ్యక్తులు అనర్హులని, వేతనం లేదా శాలరీ పొందుతూ వారు కనీసం ఒక సంవత్సరము అనుభవం కలిగి ఉన్నచో సంబంధిత ధృవీకరణ పత్రము జత పరచాలని ఆయన తెలిపారు.దళారులు నమ్మకుండా, మోసపోకుండా అత్యంత జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు. గతంలో చేసిన దరఖాస్తులు పరిగణంలోకి తీసుకోబడవు (చెల్లవు), ఇప్పుడు క్రొత్తగా దరఖాస్తు చేసుకోవాలని కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభావంతుల మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ సహాయ సంచాలకులు/జిల్లా మేనేజర్ ఎ.వై.శ్రీనివాసు తెలిపారు.




## పాఠశాలలలో మౌలిక సదుపాయాల పెంపునకు

# ప్రత్యేక దృష్టి

**- విద్యార్థుల్లో నేర్చుకునే సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సాహక చర్యలు తీసుకోవాలి - కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 5:** విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలు గుర్తించి పెంపొందించేలా ఉపాధ్యాయులు, అధికారులు కృషి చేయాలని, అదే విధంగా పెండింగ్ లో ఉన్న మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. బుధవారం బొమ్మూరు కలెక్టరేట్‌లో పాఠశాల విద్య, ఇంటర్, వొకేషనల్, ఎస్ఎస్ఏ విద్యా బోధన, మౌలిక సదుపాయాలు, పెండింగ్ పనులు, ఐసీడీఎస్ కి చెందిన అంగన్ వాడి కేంద్రాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల్లో సృజనాత్మక శక్తి పెంచేలా చదవడం, రాయడం సరిగా రాని విద్యార్థులకు 'విద్యా శక్తి' కార్యక్రమం కింద సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి బోధన చేయాలని, అందుకు అనుసరించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా చర్యలు తీసుకోవాలని, వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్స్ ద్వారా పాఠశాలకు రాని మైగ్రెంట్ పిల్లలను గుర్తించి సమీప పాఠశాలలో చేర్పించాలని ఆదేశించారు.

అలాగే 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న సుమారు 6 వేల మంది విద్యార్థులకు అపార్ ఐడీ తప్పని సరిగా ఉండాలని, ఇంకా చేయని నేపథ్యంలో వారందరికీ ఐడీలు తక్షణం సృష్టించాలని కలెక్టర్ ఆదేశించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ద్వారా విద్యార్థులు ప్రయోగాత్మకంగా నేర్చుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. తల్లికి వందనం పథకం కింద సాంకేతిక కారణాల వలన నిధులు జమ కాకపోయిన లబ్ధిదారుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాలతో సమన్వయం చేసి సిద్ధం చేయాలని ఆదేశించారు. వాటికి సంబంధించిన సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందించే భోజనం రుచిగా, శుచిగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులై ఇంకా ఇంటర్‌లో చేరని విద్యార్థుల గుర్తించి, అందుకు కారణాలను వివరంగా సేకరించి నివేదిక రూపంలో తెలియజేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి నుండి ఐటీ శిక్షణ అందించే అంశాన్ని పరిశీలించాలన్నారు. అవసరమైన పాఠశాల భవనాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, మౌలిక సదుపాయాలు, మరమ్మతులు, స్కూల్ గ్రాంట్స్ వినియోగం సక్రమంగా ఉండాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుకునే ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహకాలు అందించాలని కలెక్టర్ సూచించారు. నీట్, జేఈఈ మెయిన్స్ తదితర పరీక్షల కోసం సిద్ధం చెయ్యాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులలో మానసిక వత్తిడి, అనవసర ఆందోళన, తగ్గించేందుకు కౌన్సెలర్స్ (15 మంది)ని నియామకం చేయడం జరిగిందని అధికారులు తెలియజేశారు. వారితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటర్ లో మెరుగైన ఫలితాలు సాధించే క్రమంలో ఒకేషనల్ టీచర్స్ (69 మంది) నియామకాలు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. పీఎం షిమింగ్ రైజ్ ఆఫ్ ఇండియా పథకం కింద 26 పాఠశాలలకు అనుమతులు లభించాయని, మౌలిక వసతుల పనులు 90 శాతం పూర్తయ్యాయని, మిగతా పనులు కూడా త్వరగా ముగించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది మరో 6 పాఠశాలల కోసం రూ.3.45 కోట్ల గ్రాంట్ విడుదల చేసినట్లు అధికారులు తెలియజేశారు. అంగన్ వాడి కేంద్రాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న వాటిని సమీప ప్రభుత్వ పాఠశాలలతో విలీనం చేసే విధానంలో మార్గదర్శకాలు అనుసరించి ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని ఐసీడీఎస్ అధికారికి కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి కే వాసుదేవరావు, ఎస్ఎస్ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ సుభాషిణి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి టీ శ్రీదేవి, జిల్లా ఇంటర్మీడియట్, వొకేషనల్ అధికారి ఎన్ఎస్‌వీఎల్ నరసింహం, ఇతర విద్యా శాఖాధికారులు పాల్గొన్నారు.


## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 5:** కార్తీక పౌర్ణమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. వేకువజాము నుండి గోదావరి పుష్కర్ ఘాట్ లో అరటి తెప్పలపై దీపారాదన చేసి గోదావరిలో వదిలారు. అనంతరం శివాలయాలను దర్శించుకుని,భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ర్యాలీ ఉమా కమాండలేశ్వర స్వామి, వాడపల్లి అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి, వసంతవాడ పార్వతి పరమేశ్వరాలయం, ఆత్రేయపురం రాజరాజేశ్వరి ఆలయాలు భక్తులతో శివనామ స్వరం తో మారుమ్రోగాయి. ఆలయ అధికారులు నల్లం సూర్య చక్రధర్ రావు, భాగవతల వెంకటరమణమూర్తి, ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు. శివదీక్ష మాలదారులు అయ్యప్ప స్వామి దీక్షాదారులు అధిక సంఖ్యలో ఆలయాలను దర్శించుకున్నారు. అలయ ల్లో దీపారాధన చేసి, పూజలు వంటీ కార్యక్రమాలు భక్తులు నిర్వహించుకున్నారు. ఆలయ అర్చకులు పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**ఇంచార్జ్ కమిషనర్ కె టీ సుధాకర్**



**కాకినాడ(మనసులో మాట), నవంబరు 5** కాకినాడ నగరాన్ని క్లీన్ సిటిగా తీర్చిదిద్దే దిశగా ప్రతి పౌరుడు సహకరించాలని నగరపాలక సంస్థ ఇన్‌చార్జీ కమిషనర్ కె.టి. సుధాకర్ పిలుపునిచ్చారు.బుధవారం ఆయన పారిశుద్ధ్య సర్కిల్-1 పరిధిలోని కృష్ణనగర్, వైద్యనగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం మస్తార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టికను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాకినాడను పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దడంలో పౌరుల భాగస్వామ్యం అత్యంత కీలకం. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచి, చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికే అందించాలి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి అమ్మవారికి ఘనంగా

# పౌర్ణమి పూజలు

**తాళ్ళరేవు (మనసులో మాట), నవంబరు 5:** చినబొడ్డు వెంకటాయ పాలెం గ్రామ దేవత శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి బుధవారం కార్తీక పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పూజారి పినపోతు గంగరాజు, చెక్కా సత్యవతి నేతృత్వంలో విశేష పూజలు చేశారు. గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామం అంతా సుభిక్షంగా ఉండాలని, ప్రతీ ఒక్కరూ ఆనందంగా, సంతోషంగా ఉండాలని కోరుతూ గత 11 ఏళ్లుగా కార్తీక పౌర్ణమి, కృత్తిక నక్షత్రం నాడు ప్రతి ఏటా మహాలక్ష్మి అమ్మవారికి పాలాభిషేకం, బిల్వార్చన, కుంకుమార్చన, సాయంత్రం దీపాలంకరణ, పూజాగిరి తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించినట్లు గంగరాజు తెలిపారు. అశ్వమేధ యాగం ఎంత ఫలితం ఇస్తుందో, కార్తీక పౌర్ణమి నాడు అమ్మవారికి పాలాభిషేకం, కుంకుమార్చన చేస్తే అంత ఫలితం వస్తుందని తెలిపారు. తొలుత అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని స్వయంగా అమ్మవారికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఈ నెల 8న

# కంటి వైద్య శిబిరం

**రామచంద్రపురం(మనసులో మాట) నవంబరు 5:** పట్టణంలోని ముచ్చిమిల్లి రోడ్డులో గల ఎబిసి మోడరన్ స్కూల్ నందు ఈనెల 8న(శనివారం)మోడరన్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కిరణ్ కంటి ఆసుపత్రి నిర్వహణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయిన్ జి.వి.రావు బుధవారం స్థానిక విలేఖరులకు తెలిపారు పేర్కొన్నారు. 33 సంవత్సరాలుగా కంటి వైద్యంలో విశిష్టమైన సేవలు అందిస్తూ 3,50,000 మందికి పైగా శస్త్ర చికిత్సలు నిర్వహించి మెరుగైన కంటి చూపు అందించిన కిరణ్ కంటి ఆసుపత్రి అందిస్తున్న సేవలను రామచంద్రపురం పట్టణముతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా ఉపయోగించుకోవాలని కోరారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్, పాత రిపోర్టులు, ఫోన్ నెంబరు తీసుకొని రావాలని తెలిపారు. కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని జి.వి. రావు విజ్ఞప్తి చేశారు.

## మూడు చక్రాల వాహనాలకు దరఖాస్తు చేసుకోవాలి



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 5:** ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి మండలంలోని విభిన్న ప్రతిభావంతులైన అభ్యర్థులు మూడు చక్రాల వాహనాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో జి రాంబాబు తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాంబాబు ఒక ప్రకటనలో తెలుపుతూ మూడు చక్రాల మోటారు వాహనములను మంజూరుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఈ మూడు చక్రాల మోటారు వాహనాల కొరకు అర్హులైన అభ్యర్థులు నేటి నుంచి ఆన్ లైన్ వెబ్ సైట్ www.apdascac.ap.gov.in ద్వారా నవంబర్ 25వ తేదీ లోపు దరఖాస్తులను చేసుకోవాలని ఆయన తెలిపారు.మూడు చక్రాల మోటారు వాహనాల కొరకు ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాల పైబడి 45 సంవత్సరాల లోపు అభ్యర్థులు, సదరమ్ ధృవీకరణ పత్రం ప్రకారం కాళ్ళ లో(లోయర్ లింబ్స్)వైకల్యం 70% అంతకంటే ఎక్కువ వైకల్య శాతం. కుటుంబ వార్షిక ఆదాయం గరిష్టంగా రూ.3,00,000/- కంటే ఎక్కువ కాకూడదనీ. మోటార్ వాహన చట్టం ప్రకారం చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని అభ్యర్థి గతంలో ప్రభుత్వం, ప్రభుత్వ ఏజెన్సీ/ప్రైవేట్ ఏజెన్సీ లేదా ఇతర ఏదైనా రూపము నుండి మోటారైజ్డ్ వాహనం పొంది ఉండకూడదని అభ్యర్థి పేరు మీద రెండు/మూడు/నాలుగు చక్రాల మోటారైజ్డ్ సొంత వాహనం ఉండకూడదని సహాయ పరికరం లేకుండా నడవగల వ్యక్తులు అనర్హులన్నారు.వేతనం లేదా శాలరీ పొందుతూ వారు కనీసం ఒక సంవత్సరము అనుభవం కలిగి ఉన్నచో సంబంధిత ధృవీకరణ పత్రము జత పరచాలని ఆయన తెలిపారు.

దళారులు నమ్మకుండా, మోసపోకుండా అత్యంత జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు. గతంలో చేసిన దరఖాస్తులు పరిగణంలోకి తీసుకోబడవనీ ఇప్పుడు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు అధికారులు మిల్లర్లు

# సమన్వయంతో సజావుగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 5:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోధాన్యం కొనుగోళ్లు అధికారులు మిల్లర్ల సమన్వయంతో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచిం చారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం ఏడిద గ్రామపంచాయతీ రైతు సేవా కేంద్రం నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు జిల్లా సివిల్ సప్లై చైర్మన్ తోట సుధీర్తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దళారి వ్యవస్థలను అరికడుతూ రైతుకు న్యాయం చేకూర్చాలన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవే క్షిస్తామన్నారు రైతులు నచ్చిన మిల్లుకు ధాన్యం విక్రయించు కునే అవకాశముందన్నారు. ధాన్యం విక్రయించిన 24 నుండి 48 గంటలలోపే రైతు ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు.ఖరీఫ్ రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లు సిద్ధమైనజిల్లా యంత్రాంగం పలు జాగ్రత్తలు తీసుకుందన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో సమస్య లు ఉత్పన్నం కాకుండా అధికారుల్ని సమన్వయం చేస్తూ పలు అదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించాల ని సూచించారు. గత ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలు ఈ ఏడాది పునరావృతం కాకుండా మెలుకువలు పాటించాలని అధిఅరులకు కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా గన్ని బ్యాగులు, లేబర్, ట్రాన్స్పోర్ట్ వంటి నదుపా యాలను సిద్ధం చేసుకో వాలని ఆదేశిం చారు. గన్ని బ్యాగ్స్ సరఫరాలో దళారు లను అరికట్టడానికి చొరవ తీసుకోవాలని, ప్రతి అంశం డాష్ బోర్డులో అందుబాటులో ఉం టుందని పారద ర్శకంగా వ్యవహరించాలని అయన అధికారులు పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ప్రసంగిస్తూ రైతులు ధాన్యం విక్రయంలో ఫార్మర్ ఫ్రెండ్లీ విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను ప్రభు త్వం కల్పించిందన్నా రు. రైతులు సులభంగా వాట్సాప్ లో హాయ్ పంపడం ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో చేరే సౌకర్యాన్ని కల్పించారన్నారు. ధాన్యం సేకరణలో జిల్లాను నెంబర్ వన్ స్థానంలో నిలపాలని ఆయన ఆకాంక్షించారు. సివిల్ సప్లై చైర్మన్ తోట సుధీర్ ప్రసంగిస్తూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సకల ఏర్పాట్లు చేయడం జరి గిందన్నారు .రైతులు ఎవరు ధాన్యం కొనుగోలు విషయంలో ఆందోళన చెందవలసిన పని లేదని ఆయన స్పష్టం చేశారు . రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యా నికి గిట్టు బాటు ధరలు కల్పించాలన్నా రు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సహాయకుడు ఈ పంట,ఈ కే వైసీ నమోదు చేయాలన్నారు. పంట కోతల తేదీల ఆధారంగా రైతుకు కూపమ్లను సక్రమంగా జారి చేస్తూ విక్ర యించాల్సిన పరిమాణం రకాల వివరా లను నమోదు చేసి తేదీ , సమయాన్ని సూచించాలన్నారు . రైతు సేవా కేంద్ర%శీ% వద్ద రైతులకు చెల్లించే గన్నీలు, లేబర్ మరియు రవాణా ఛార్జీలను ప్రదర్శించాల న్నారు.ఈ కేవైసీ సంబంధిత చెల్లింపు వైఫల్యాలు ఏవైనా ఉంటే, రైతు వివరాలను అప్ డేట్ చేయడం ద్వారా వాటిని పరిష్కరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 2 వేల వాహనాలను ధాన్యం రవాణా కొరకు ఎంపిక చేసి 1300 వాహనాలకు జి పి ఎస్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం జరిగిందన్నారు.వి ఏ ఏ ఇచ్చిన షెడ్యూల్ తేదీ సమయంలో రైతుల సాగు క్షేత్రాలను సంద ర్శించి ధాన్యం నమూనాలను సేక రించాలన్నారు.రైతు సేవా కేంద్ర%శీ% వద్ద ఉన్న ఐదు రకాల నమూనా పరీక్షలు తేమ, వ్యర్థ పదార్థాలు, మట్టి రాళ్లు, తక్కువ శ్రేణి, ధాన్యపు గింజలు పరిప క్వం కానీ గింజలు, పరిశీలించి నిబంధనలకు నాణ్యత ప్రమా ణాలకు అనుగుణంగా తరు గులను విధించాలన్నారు. ఎఫ్ ఎ క్యూ ఫలితాలకు సంబం ధించి, ప్రభుత్వ ఉత్తర్వులు సూచనల ప్రకారం టెక్నికల్ అసిస్టెంట్ ద్వారా విశ్లేషించ బడిన ఫలితం అంతిమమై నదని, సంరక్షణ అధికారుల సమక్షంలో రైస్ మిల్లర్ ద్వా రా ఆమోదించబడుతుంద న్నారు ఎఫ్ ఎ క్యూ పరీక్ష ఫలితం విర్దేశించిన ప్రమాణాలకు లోబడి లేకపోతే నాణ్యత మెరుగు పర చమని రైతుకు సలహా ఇవ్వడం జరుగుతుందన్నారు. డేటా ఎంట్రీ ఆపరే టర్ పోర్టల్ మొబైల్ యాప్ నందు ధాన్య%శీ% రవాణా చేయు వాహనాల యొక్క వివరాలను సేకరణ ప్రక్రియ చేపట్టి నమోదు జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా రాకపోకలు నిర్వహిం చేలా చర్యలు గైకొనాలన్నారు. రైతుకు గోనె సంచులు, హమాలి రవాణా వాహనాల కేటాయింపు వివ రాలను మొబైల్ యాప్ నుండు నమోదు చేయాల న్నారు. పోర్టల్ మొబైల్ యాప్ లో ట్రక్ సీటు, ఎఫ్ టి ఓ జనరేట్ చేసి రైతుకు అందించాలన్నా రు.కస్టోడియన్ అధికారి ధాన్య%శీ% వాహనాన్ని సకాలంలో అన్లోడ్ చేయించాలన్నారు ధాన్యం ట్రక్కును అన్లోడ్ చేసే సమ యంలో ఏమైనా సమస్యలు తలెత్తితే సంబంధిత అధికారి సమస్యను పరిష్కరించాల న్నారు. రైస్ మిల్లర్ కస్టమ్ మిల్లింగ్ రైస్ మిల్ పాయింట్ వద్ద స్వీ కరించిన ధాన్య%శీ% ట్రక్కు లు,వాటి పరిమాణం మొద లైనవి రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. ఈ ప్రారం భోత్సవ కార్యక్ర మంలో ఆర్డిఓ అఖిల, జిల్లా పౌరసరఫ రాల అధికారి అడపా ఉద యభాస్కర్ పౌర సరఫరాల జిల్లా మేనేజర్ పి శ్రీనివాస్ తాహ సిల్దార్ తేజేశ్వ రరావు వివిధ శాఖలు అధికా రులు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పిల్లంకలో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు



**తాళ్లరేవు (మనసులో మాట), నవంబరు 5:** మండల పరిధిలోని పిల్లంక గ్రామంలో గురువారం రచ్చబండ, కోటి సంతకాల సేకరణ ఉద్యమం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆయా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమలాపురం పార్లమెంటరీ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, సీఈసీ సభ్యుడు పితాని బాలకృష్ణ, నియోజకవర్గ పరిశీలకుడు చెల్లుబోయిన శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు చింతలపాటి శ్రీనివాసరాజు, పెన్మెత్స చిట్టిరాజు, కాశి బాలమునికుమారి తదితరులు హాజరవుతారని, పార్టీ ప్రజా. ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కాదా గోవిందకుమార్ కోరారు.

## ఘనంగా జరిగిన అయ్యప్ప స్వామి వారి

# పంచామృత అభిషేకాలు అష్టోత్తర పూజలు

### అత్తిలి శివశర్మ చే గణపతి హెూమం - పురోహితులు రాందేవ్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజలు



**అనపర్తి (మనసులో మాట) నవంబరు 5 :** అనపర్తి అయ్యప్ప స్వామి గుడి ప్రాంగణంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా,తెల్లవారుజాము నుండి భక్తుల సందడి కోలహాలంగా సాగింది. తెల్లవారుజామున 4 గంటలకు ఆలయ పురోహితులు మరియు వేద పండితులు అత్తిలి శివ శర్మ గణపతి హెూమం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకాలు అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం పురోహితులు రాందేవ్ శర్మ ఆధ్వర్యంలో, అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్నటువంటి దుర్గమ్మ వారికి యువ వ్యాపారవేత్త తేతల నాగవెంట అనిల్ కుమార్ రెడ్డి మౌనిక దంపతులచే, గణపతి పూజ చేయించి అనంతరం దుర్గమ్మ కి సామూహిక లక్ష కుంకుమార్చన పూజలు జరిపించారు. ఈ పూజా కార్యక్రమంలో సుమారు 600 మంది ముత్తైదువలు పాల్గొని, పూజలో పాల్గొన్నటువంటి భక్తులకు పసుపు కుంకుమ అమ్మవారి ప్రతిమ మొదలగు పూజ సామాగ్రి అందించారు. కుంకుమ పూజ అనంతరం అఖండ నది ప్రవాహమైన, ఎర్రకాలువ వద్ద పార్థివ లింగాన్ని ప్రతిష్ట చేసి, పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలు అనంతరం దాతల సహకారాలతో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ ట్రస్టీ తేతలి త్రినాథ్ రెడ్డి, సూర్య శ్రీ రైస్ మిల్ అధినేత పోతంశెట్టి విశ్వనాథ రెడ్డి (ఈశ్వర్ రెడ్డి), పడాల వేణు, నల్లమిల్లి సూర్య భాస్కర్ రెడ్డి, తుమ్మ సత్తిబాబు, పడాల శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ధను, శ్రీ లక్ష్మీ దుర్గ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

# సోమవరంలో అయ్యప్ప స్వామి లక్ష బిల్వార్చన

### పూజకు హాజరైన తుమ్మలపల్లి రమేష్





**కిర్లంపూడి(మనసులోమాట) నవంబరు 5..** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం సోమవరం గ్రామంలో అయ్యప్ప స్వామి లక్ష బిల్వార్చన పడిపూజ మహెూత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అధిదిగా విచ్చేసారు. ఏ.శివ స్వామి,రామకృష్ణ స్వామి కన్నె స్వాములుగా మొదటిసారి శబరిమల యాత్రకు వెలుచున్న శుభ సందర్భంగా చంటిబాబు గురుస్వామి ఆధ్వర్యంలో మామిళ్ళపల్లి రామకృష్ణ శాస్త్రి, మామిళ్ళపల్లి అయ్యప్ప గురుస్వాములచే ఈకార్యక్రమాన్ని దిగ్విజయంగా జరిపించారు.ముందుగా అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు అనంతరం కమిటీ సభ్యులు తుమ్మలపల్లి రమేష్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం ఆయనకు వేద పండితులు ఆశీర్వచనం అందించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ సూతిశ్రీను, మత్సాతిరుపతి రాయుడు, ఏనుగుపల్లి శ్రీను, మాదారపు వీరబాబు, పాలెం బాబీ,వాసిరెడ్డి శ్రీను,ఈపి సతీష్, దోణే ఉదయ్ కిరణ్,సలాది బుజ్జియ,తదితరులు పాల్గొన్నారు



## చిరునవ్వులు పంచుతూ - దంత

# ఆరోగ్యాన్ని కాపాడుతూ..

**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 5..** పట్టణంలోని సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం లో ఉచిత దంత వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. రాజమహేంద్రవరం జిఎస్ఎల్ దంత వైద్యశాల,నియో సంస్థల ఆధ్వర్యంలో 20 మంది వైద్య బృందం ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియో సంస్థల డైరెక్టర్ డాక్టర్ బుర్ర దివ్యరాజు కార్యక్రమం యొక్క ఉద్దేశాలను తెలుపుతూ, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా సెప్టెంబర్ 2వ తేదీ నుండి దంత వైద్య సర్వే కార్యక్రమం నిర్వహించామన్నారు. సర్వేలోభాగంగా 70 రోజులపాటు నియోజకవర్గంలో 52 గ్రామాలు లో వృద్ధులకి 25 పాఠశాల లో విద్యార్థులకి దంత వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ప్రాథమిక పరీక్షల అనంతరం బుధవారం 20 మంది వైద్యం బృందం చే భారీ దంత వైద్య క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్యాంపులో 75 మంది వృద్ధులకు ఉచిత పళ్ళ సెట్ల కోసం ప్రాథమిక పరీక్షలు మరియు కొలతల ప్రక్రియ పూర్తి చేసినట్లు ఆమె తెలియజేశారు. త్వరలోనే వారందరికీ పళ్ళ సెట్లను పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో అందజేయనున్నట్లు తెలిపారు. చిరునవ్వులు పంచుతూ దంత ఆరోగ్యాన్ని కాపాడుతూ అనే నినాదంతో ఈ ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎస్ఎల్ దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గంటా సునీల్, క్యాంపు కోఆర్డినేటర్ డాక్టర్ హరికృష్ణం రాజు, తదితరులు పాల్గొన్నారు. కాగా ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గోదావరి విభాగ కుటుంబ ప్రబోధన్ ప్రతినిధి రామచంద్రరావు ఇంటింటా ఆర్ఎస్ఎస్ సందేశ కరపత్రాలను వైద్యులకు అందజేశారు.

## రంజిత అనుమానాస్పద మృతి పై

# సమగ్ర దర్యాప్తు చేయాలి

### పీ.డీ.ఎస్.యూ, ఏ.ఐ.కె.ఎమ్.ఎస్, ఐ.ఎఫ్.టీ.యూ ప్రజా సంఘాలు డిమాండ్



**రామచంద్రపురం (మనసులో మాట) నవంబరు 5..** అనుమానాస్పదంగా మృతి చెందిన చిత్ర రంజిత ఘటనపై సమగ్ర విచారణ చేయాలని పీ.డీ.ఎస్.యూ, ఏ.ఐ.కె.ఎం.ఎస్, ఐ.ఎఫ్.టీ.యూ ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. రంజిత మృతి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాయి. ఈ ఘటనపై ప్రభుత్వం అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేయాలని వారు డిమాండ్ చేశారు. పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ, ఏ.ఐ.కె.ఎం.ఎస్ నాయకులు వెంటపల్లి భీమశంకరం తదితరులు ఆసుపత్రిలో మృతదేహాన్ని సందర్శించి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ తల్లిదండ్రులు ఈ మృతిపై అనుమానాలు వ్యక్తం చేయడంతో, వారు ఉంటున్న అద్దె ఇంటి ఓనర్ కుమారుడిపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, ఆయనపై మాకు అనుమానం ఉందని తల్లిదండ్రులు అంటున్నారన్నారు. ఆయన పై కూడా దర్యాప్తు జరపాలని ప్రజా సంఘాలు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంజిత మృతి పై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు జరపాలని, ఉన్నతాధికారుల కమిటీతో విచారణ జరిపి, అద్దె ఇంటి వద్ద, భాష్యం స్కూల్లో కూడా అంతర్గత దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్పోరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు ఆత్మహత్యలు పెరిగాయని, విద్యార్థులు ఆత్మ హత్యలు అరికట్టాన్నారు. ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టీ . యూ నాయకులు చింతా రాజారెడ్డి, పీ.డీ.ఎస్.యూ నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్లో రాష్ట్రస్థాయికి మెయిన్ ప్లేయర్స్ గా

# ఎంపికయిన జి.బి.ఆర్. విద్యార్థులు



**అనపర్తి (మనసులో మాట), నవంబరు 5 :** ఇటీవల అంబాజీపేట జెడ్.పి హైస్కూల్లో జరిగిన 69 వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ నిర్వహించిన స్కూల్స్ క్రికెట్ గేమ్స్ లో అనపర్తి జి.బి. ఆర్. హై స్కూల్లో 6వ తరగతి చదువుతున్న కొవ్వూరి నాగ సాత్విక్ రెడ్డి, మరియు ద్వారంపూడి వెంకట సహర్ష భీమా రెడ్డి ఉత్తమ ప్రతిభ కనబరచి, అండర్ 14 విభాగంలో స్టేట్ మీట్ కు మెయిన్ ప్లేయర్స్ గా సెలెక్ట్ అయ్యాడు. అనపర్తి జి.బి.ఆర్. క్రికెట్ అకాడమీ ఈ విద్యార్థులకు ఉత్తమ తర్ఫీదునిచ్చి ప్రారంభమైన మొదటి సంవత్సరంలోనే, ఇద్దరు విద్యార్థులను స్టేట్ మీట్ కు పంపిన ఘనతను దక్కించుకుంది. ఈ సందర్భంగా జి.బి.ఆర్. విద్యా సంస్థల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు), జి.బి.ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీన్ జి. హరి ప్రసాద్, హై స్కూల్ హెచ్.ఎం. రామారావు , ప్రైమరీ హెచ్.ఎం. భువనేశ్వరి, ప్రీ ప్రైమరీ హెచ్.ఎం. కామాక్షి, ఇంచార్జులు వెంకటరెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రశాంతి రెడ్డి, గేమ్స్ డైరెక్టర్ మహేంద్ర రెడ్డి, ఏవో ఆచారి విద్యార్థులను, వారి వారి కోచ్ లు సిహెచ్ శ్రీనివాసరావు(ఆర్ వీ), సతీష్, మూర్తి లను అభినందించారు.

# రైతులకు పశువులు దాణా అందజేత

**తాళ్ళరేవు (మనసులో మాట), నవంబరు 5:** మొంథా తుఫాన్ నేపథ్యంలో రైతులకు పశువులు మేతను బుధవారం పంపిణీ చేశారు. మండలంలోని తాళ్ళరేవు పటవల, కోరంగి, పి. మల్లవరం పంచాయతీల్లోని రైతులకు కూటమి నాయకులచే 50 కిలోల బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి బ్రహ్మ వేద మాట్లాడుతూ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు కృషితో మండలానికి రూ 2.75 లక్షల విలువైన 25 టన్నులు పిల్లెట్ మేతను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కోర్పరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ (బాబి), ఉంగరాల వెంకటేశ్వరరావు, వేగేశ్న భాస్కర రాజు, నడింపల్లి వినోద్, ఎంజీ సూర్యనారాయణ వెటర్నరీ డాక్టర్ సుధ దవులూరి, రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# ఘనంగా చండీహోమం

**ఐ.పోలవరం మండలం, ( మనసులో మాట) నవంబర్ 5..** కార్తీక మాసం పౌర్ణమి బుధవారం మహపర్వదినం పురస్కరించుకుని మురమళ్ళ శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయం లో చండీహోమం ఘనంగా నిర్వహించారు. అర్చకులు బ్రహ్మశ్రీ పేటేటి శ్యామల కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తొలుత గణపతి పూజ,మండపారాదన అనంతరం చండిహోమం, పూర్ణాహుతి కార్యక్రమం జరిపారు. ప్రతి నెలా పౌర్ణమి తిధికి భక్తుల గోత్రనామాలతో దేవస్థానం తరపున చండి హోమం నిర్వహిస్తారు. 181 మంది భక్తులు చండి హోమంలో పాల్గొన్నారు. ఏర్పాట్లు చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, ఆలయ సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి వి. సత్యనారాయణ పర్యవేక్షించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయ అన్న దాన ట్రస్ట్ కి భక్తులు విరాళాలు అందించారు.అయ్యగారి రామమూర్తి దంపతులు, రు 10116, యం మణి కుమార్ రు 10 వేలు శ్రీ వీరేశ్వర అన్నదన ట్రస్ట్ కి విరాళం అందించారు. వీరికి ఆలయ అర్చకులు ప్రత్యేక దర్శనం అనంతరం ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదం, చిత్ర పటం అందించి సత్కరించారు.

# దుర్గాడ లో కార్తీక పౌర్ణమి వేడుకలు

### జటాజూట అలంకారంలో స్వామివారి దివ్య దర్శనం



**గొల్లప్రోలు (మనసులో మాట) నవంబరు 5:** గొల్లప్రోలు మండల పరిధి దుర్గాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా విశేషంగా ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు అధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ లలితా మాతకు ఏకాదశ ద్రవ్యాలతో అభిషేకాలు, స్వామివారికి జటాజూట ధారిగా ప్రత్యేక పుష్పాలంకరణ సేవలు, విశేష హారతులు సమర్పించారు. గత రెండు రోజుల నుంచి 27వ సప్తాహ భజన కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణం భక్తజనాలతో కిటకిటలాడింది. భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి స్వామి, అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు .ఆలయ ప్రాంగణమంతా పూలతో, దీపాలతో వెలిగిపోయింది. సాయంత్రం వేళ భక్తులు దీపారాధనలో పాల్గొని భక్తి స్ఫూర్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ సేవా కమిటీ సభ్యులు భక్తులకు తాగునీరు, ప్రసాదం, భక్తుల రాకపోకలకు అనుకూలమైన ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో భజనమండళ్లు గానం చేసిన భక్తిగీతాలు ఆ ప్రాంతమంతా మారుమ్రోగించాయి. కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారి దివ్య దర్శనం పొందడం చాలా ఆనందంగా ఉందని భక్తుల పేర్కొన్నారు.అంతేకాకుండా సాయంత్రం నుంచి కూడా దీపోత్సవం, హారతులు, భజనలు కొనసాగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వద్దు



**తణుకు (మనసులో మాట) నవంబర్5..** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వద్దు అని కోటి సంతకాల సేకరణలో భాగముగా, మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆదేశాల మేరకు తణుకు పట్టణంలోని 11వ.వార్డులో సంతకాల సేకరణలో పాల్గొన్న వార్డు నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది పొట్ల సురేష్ సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాకా రంగమ్మ రాయి మేరీ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ నాగేశ్వర గౌతమేశ్వర స్వామి వారి దేవస్థానంలో

# పూజలు నిర్వహించిన భక్తులు



**పల్నాడు, నవంబర్ 5,(మనసులో మాట):** కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమిని కార్తీక పౌర్ణమి అంటారు. ఈ కార్తీక పౌర్ణమి హరిహరులకు అత్యంత ప్రీతికరమైన రోజు అన్ని మాసాలలో కెల్లా ఈ కార్తీకమాసానికి విశిష్టత ఉందని పురాణాలు చెబుతున్నాయి. పవిత్ర కార్తీక మాసం కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళలు భక్తులు స్నానమాచరించి తెల్లవారుజాము నుండే ఉపవాసం ఉండి స్వామివార్లకు మొక్కులు తీర్చుకొని సాయంత్రం చంద్రుడికి నైవేద్యం పెట్టి ఉపవాసాన్ని విరమిస్తారు. బెల్లంకొండ మండల కేంద్రంలోని శ్రీ నాగేశ్వర గౌతమేశ్వర స్వామి వారి ఆలయంలో పెద్ద ఎత్తున మహిళలు భక్తులు పాల్గొని స్వామి వారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఉసిరి చెట్టు కింద కూర్చొని పసుపు ముద్దతో గౌరీదేవిని చేసి పూలు పండ్లు సమర్పించి ప్రమిదల్లో ఒత్తులు వెలిగించి టెంకాయలు కొట్టి భక్తి శ్రద్ధలతో పూజిచారు. గౌతమహాముని కొన్ని శతాబ్దముల క్రింద తపస్సు చేసుకొనునప్పుడు, ఆయనకి ఒక రోజున స్వప్నములో శివుడు ప్రత్యక్షమై నేను ఒకచోట వెలుస్తున్నానని. చెప్పినాడు ఆవిషయమును గ్రామంలోని ఒక వైశ్యునికి గౌతమ మహాముని జరిగిన విషయం తెలియజేయగా ఆవైశ్యుడు తరువాత గ్రామస్తులతో విషయము తెలియపరచగా అందరు ఆప్రదేశము కొరకు గౌలించగా స్వయంభు లింగాకారము బయటపడినది. వెంటనే గ్రామస్తులు కలి సి దేవాలయము నిర్మించి స్వయంభు లింగాకారమును, దానియందు మరియొక లింగాకారమును ప్రతిష్ఠింపచేసి ద్వజస్థంభంను కూడ ప్రతిష్ఠచేసారు. ఈలింగారమును శ్రీనాగేశ్వర,గౌతమేశ్వర స్వామి వారగా పిలువబడుచున్నారని ఆలయ ప్రధాన అర్చకులు. కనగాల రామారావు శర్మ తెలిపారు. అదేవిధంగా ఈ పవిత్ర మాసంలో ఇంతటి విశిష్టత కలిగిన స్వామివారిని దర్శించుకుంటే కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం అని ఆయన అన్నారు.సాయంత్రం 8 గంటలకు జ్వాలా తోరణం నిర్వహించారు. భక్తులు ఆ మహత్కార్యాన్ని చూసి భక్తి పార్వశ్యంతో పులకరించి శివనామస్మరణ చేశారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసి, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసినట్లు బెల్లంకొండ గ్రూపు దేవస్థానాల కార్య నిర్వహణ ఇంఛార్జి అధికారి సనిమెళ్ళ కోటిరెడ్డి తెలిపారు.

# సీపీఐ నూతన కార్యదర్శి వర్గం ఎన్నిక



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 5:** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన కార్యదర్శి వర్గాన్ని బుధవారం నిర్వహించిన రాష్ట్ర సమితి ఏకగ్రీవంగా ఎన్నుకుంది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జీ ఈశ్వరయ్యతో పాటు కార్యదర్శి వర్గ సభ్యులుగా జేవీ సత్యనారాయణమూర్తి, పీ హరినాథ్ రెడ్డి, కేవీపీ ప్రసాద్, డీ జగదీష్, జంగాల అజయ్ కుమార్, దేగ ప్రభాకర్, తాటిపాక మధు, పీ దుర్గా భవాని, కే రామాంజనేయులు తో పాటు జాతీయ కార్యవర్గం నుండి పర్మినెంట్ ఆహ్వానితులుగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు, అక్కినేని వనజ లు ఉన్నారు.

# అర్హులందరికీ పక్కా ఇళ్లు

- పీఎంఏవై-జీ కింద మంజూరుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- సొంత స్థలం ఉంటే సచివాలయాల్లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం
- గ్రామాల్లో యూనిటీకు రూ.1.50 లక్షలు,పట్టణాల్లో రూ.2.8 లక్షలు
- ఈ నెల 30 వరకూ దరఖాస్తు చేయనుకునేందుకు పొడిగించిన గడువు
- గ్రామాల్లో కూడా యూనిట్ ధరరూ.2.8 లక్షలకు పెంచాలని పలువురి వినతి



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 5:** పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సొంత ఇల్లు లేని పేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ (పీఎంఏవై-జీ) కింద పర్యా ఇళ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరిస్తున్నవి. ఇంతవరకు సుమారు 12 వేల దరఖాస్తులు అందాయి. బుధవారంతో గడువు ముగియనున్నదని తెలపగ, మళ్ళీ ప్రజల అభ్యర్థన దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం గడువును ఈ నెల 30వ తేదీ వరకూ పెంచింది. ఇళ్లు లేని పేదలను ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సర్వే ద్వారా గుర్తించిది. జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారులు

సొంత ఇల్లు లేని వారి వివరాలను ప్రభుత్వానికి సమర్పించారు. ఈ జాబితాను రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి అందజేయగా పీఎంఏవై 2.0 కింద నిర్మాణాలు చేపట్టేందుకు కేంద్రం ఆమోదం తెంపడంతో రాష్ట్ర ప్రభుత్వం సొంత స్థలం ఉన్న పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది. గ్రామ వార్డు సరనాలయాల్లో దరఖాస్తు తీసుకోవాలని ప్రభుత్వం గత నెలలో ప్రకటించింది. దరఖాస్తుదారలు

సొంత స్థలం ఉండాలి. దీనికి సంబందించి అభ్యర్థి స్థలం డాక్యుమెంట్/ డి పట్టా/పొజిషన్ సర్టిఫికెట్ లలో ఏదో ఒకటి తప్పసరిగా వుండాలి. దీంతోపాటుగా బియ్యం కార్డు, ధ్రువీకరణపత్రం భార్యాభర్తలు ఆధార్ జిరాక్స్ కాపీలతో సలివాలయానికి వెళ్లి ఆన్లైన్లో దరఖాస్తు చేయాలి.

**30వరకూ పెంచిన గడువు**

సొంత ఇంటి మంజూరుకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 5వ తేదీ వరకేని ముందు ప్రకటించిన, ఈ నెల 30వ తేదీ వరకూ అర్హులైన వారికి దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. పట్టణాల్లో యూనిట్ ధర (ఒక ఇఖ్య) రూ 2.8 లక్షలు, గ్రామీణ. ప్రాంతంలో రూ.1.30 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కళానుగుణం గా ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే సొమ్ముల్లో ప్రభుత్వం పెంచే అవకాశం కూడ ఉందని అధికారులు చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇంతవరకు( హెచ్ ఏం డి ఏ) ద్వారా గతం లో 12 వేలకు పైగా దరఖాస్తులు అందగా, గ్రామీణ ప్రాంతాల నుంచి 2 వేలకు పైగా వచ్చాయని, పట్టణ ప్రాంతాల నుంచి 10వేలకు పైగా దరఖాస్తు లు వచ్చాయని కాకినాడ జిల్లా హౌసింగ్ పి డి సత్యనారాయణ తెలిపారు. కాగా భవన నిర్మాణ సామాగ్రి కూలి రేట్లు పెరిగినందున గ్రామాల్లో కూడా ఒక్కో ఇంటికి రూ. 2.8 లక్షల చొప్పున మంజూరు చేయాలని గ్రామీణ అబ్దిదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదే విషయమై జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు గృహ నిర్మాణ సంస్థఅధికారి తెలిపారు.

# హాకీ శత జయంతి ఉత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ




**కాకినాడ (మనసులో మాట ), నవంబరు 5 :** హాకీ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రూపొందించిన గోడ పత్రికను బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జిల్లా క్రీడా అభివృద్ధి అధికారిగా వి.సతీశ్, హత్య ఆంధ్ర ప్రదేశ్ కాకినాడ జిల్లా జాయింట్ సెక్రెటరీ వి.రవిరాజ్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ ఉత్సవాలు సందర్భంగా దేశం నలుమూలల ప్రతి జిల్లాలో నవంబర్ 7వ తేదీన ఒక మెన్ హాకీ మ్యాచ్, ఒక ఉమెన్ ఒకే మ్యాచ్ జరిగే విధంగా హాకీ ఇండియా అన్ని రాష్ట్రాల హాకీ సంఘాలకు నిర్దేశించిందని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారిగా వి. సతీష్, హాకీ ఆంధ్ర ప్రదేశ్ జాయింట్ సెక్రెటరీ రవిరాజు తెలిపారు. దానిలో భాగంగా హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో హాకీ మ్యాచులు జరుగుతాయన్నారు. దానిలో భాగంగా కాకినాడ జిల్లాలో జిల్లా క్రీడా మండల మైదానం, కాకినాడ లో ఉన్న ఆస్ట్రో టర్ఫ్ హాకీ ఫీల్డ్ లో ఈ నెల 7న ఉదయం ఏడు గంట లకు సీనియర్ మహిళ లు పురుషుల హాకీ పోటీలు ప్రారంభమవుతాయని, ఏడో తేదీ సాయంత్రం ఐదు గంటలకు ఫ్లడ్ లైట్స్ లో సీనియర్ హాకీ క్రీడాకారులు మరియు సూపర్ సీనియర్ హాకీ క్రీడాకారులుతో కలిపి ఒక మ్యాచ్ జరుగుతుందన్నారు. కావున సీనియర్ హాకీ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, హాకీ కుటుంబ సభ్యులు అందరూ ఉదయం సాయంత్రం కూడా హాకీ 100 సంవత్సరాల ఉత్సవాల్లో పాల్గొన వలసిందిగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.



# ప్రజలకి ఏ కష్టం వచ్చినా వైసీపీ ఆదుకుంటుంది

**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 5:** ప్రజలకు ఏ కష్టం వొచ్చినా ఆదుకోవడానికి వైసీపీ ఉందని వైసీపీ సీ ఈ సీ సభ్యుడు పితాని బాలకృష్ణ పేర్కొన్నారు. ముమ్మిడివరం నియోజవర్గం కాట్రేనికోన మండలం లో చెయ్యరు పెనుమల్ల బంటుమిల్లి లక్ష్మీవాడ ఉప్పూడి, నడవపల్లి, కుండలేశ్వరం గ్రామాలలో వైసీపీ అధినేత జగన్ మోహనరెడ్డి ఆదేశాలు మేరకు రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పితాని బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముమ్మిడివరం నియోజవర్గం వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్, చెల్లుబోయిన శ్రీనివాసరావు కాట్రేనికోన మండల అధ్యక్షుడు నల్లా నరసింహమూర్తి, సూరిబాబు రాజు, ఎంపీపీ పాలెపు ధర్మారావు కాట్రేనికోన సర్పంచ్ గంటి సుధాకర్ జడ్పిటిసి నేల కిషోర్ ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్స్,మాజీ సర్పంచులు మండల వివిధ కమిటీల నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు వైసీపీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మాజీ మంత్రి గొల్లపల్లికి గుండెపోటు

### అమలాపురం కిమ్స్ ఆస్పత్రిలో వైద్యం అందించిన డాక్టర్లు



అమలాపురం (మనసులో మాట) నవంబరు 5 : రాజోలు అసెంబ్లీ వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు బుధవారం అకస్మాత్తుగా అస్వస్థకు గురయ్యారు .దీంతో సూర్యారావు కుటుంబ సభ్యులు అమలాపురం కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. డాక్టర్ అభిషేక్ వర్మ ఆధ్వర్యంలో వైద్య నిపుణులు బృందం గొల్లపల్లి సూర్యారావుకు వైద్య పరీక్షలు నిర్వహించగా హార్ట్ లోని క్లాట్స్ తొలగించి రెండు స్టంట్ లు వేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం మెరుగ్గా ఉందని భయపడవలసిన పనిలేదని డాక్టర్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పినిపే శ్రీకాంత్ కిమ్స్ ఆస్పత్రికి చేరుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సూర్యారావును కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావులు పరామర్శించారు.

# బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలన



**నిడదవోలు (మనసులో మాట) నవంబర్5..** నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు పట్టణంలో జరుగుతున్న ఆర్వోబీ బ్రిడ్జ్ నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ & మాజీ శాసనసభ్యులు మరియు నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో నిడదవోలు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరావు ,నిడదవోలు పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రటరీ తిరుపతి సత్యనారాయణ మరియు నిడదవోలు రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెలగన సూర్యారావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సిబిఐ విచారణకు సిద్ధం

### పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి



**యానాం (మనసులో మాట), నవంబరు 5:** పుదుచ్చేరి కాంగ్రెస్ పార్టీ తనపై మోపిన అభియోగాల నేపద్యంలో విశ్వసనీయత, స్వచ్ఛత నిరూపించుకోవడం కోసం అన్ని అభియోగాలపై ప్రాథమిక విచారణ, సీబీఐ విచారణకు సిద్ధంగా ఉన్నట్లు పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఢిల్లీ పర్యటనలో ఉన్న మల్లాడి ఢిల్లీ నుంచి పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కైలాష్ నాధన్ కు లేఖ పంపారు. పుదుచ్చేరి లోనీ కొన్ని నియోజకవర్గాలలో తన పట్ల ప్రజలకు ఉన్న అపార అభిమానం, ఆరాధన చూసి భయపడుతున్న కొందరు రాజకీయ నాయకులు ఇటీవల కాలంలో తనపై సోషల్ మీడియా, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో పదే పదే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. పిర్యాదులకే పరిమితమైన కొన్ని నామమాత్రపు పార్టీలు తనపై కొన్ని ఆరోపణలు, ఫిర్యాదులు చేస్తున్నట్లు అర్థం అవుతోందన్నారు. నా ప్రతిష్ట దిగజార్చాలన్న ఏకైక నిశ్చయంతో పుదుచ్చేరి మాజీ ఎమ్మెల్యే బాలన్ ద్వారా యానాం కాంగ్రెస్ పార్టీ పుదుచ్చేరి ఆరోగ్యశాఖలో గుర్తించిన కొన్ని అంశాలు గురించి సీబీఐ విచారణ కోరుతున్నట్లు తెలిసిందన్నారు. ప్రజల్ని తప్పు దారి పట్టించడం కోసం రాబోయే ఎన్నికల్లో నా వ్యక్తిగత, రాజకీయ ప్రతిష్ట దెబ్బతీసి లబ్ది, సానుభూతి పొందాలనే తప్పుడు రాజకీయ ఉద్దేశ్యంతో ఇలాంటి నిరాధారమైన నిందలు తనపై మోపుతున్నారని మల్లాడి పేర్కొన్నారు. ప్రజా జీవితంలో ఎమ్మెల్యే గా, కార్పొరేషన్ చైర్మెన్ గా, క్యాబినెట్ మంత్రిగా తాను అనేక రకాల బాధ్యతల్ని పూర్తి నిబద్ధత, పారదర్సకత, అంకితభావంతో నిర్వహించానని తెలిపారు. ఏ పదవీ బాధ్యత నిర్వహించినా దానికి ఎలాంటి మచ్చ తెచ్చే ఏ పనీ తాను చెయ్యలేదని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు నెరవేర్చడంలో విలువలతో కూడిన పనితీరే స్పష్టమైన రుజువన్నారు. కిరణ్ బేడీ సమయంలోనూ తన పై ఇదే విధమైన తప్పుడు అభియోగాలు రావడంతో ఆమె సీబీఐ విచారణకు పంపారు. నాకు మన వ్యవస్థ పట్ల, ప్రభుత్వ అంకితభావం, సత్యశీలత, పారదర్శకతలపై సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. తన నిజాయితీని నిరూపించుకోవడం కోసం ప్రత్యేక ప్రతినిధి హొదా నుంచి దయచేసి తొలగించాలని కోరారు. యానాం నుంచి వచ్చిన అభియోగాలపైన, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిర్యాదు ప్రకారం తాను నిర్వహించిన అన్ని పదవులు పైన, లేదా ఏ ఇతర అంశం పైనైనా, యానాంకి సంబంధించినదైనా, ఇతర ఏ ప్రాంతానికి చెందినదైన సీబీఐ విచారణ కోసం తాను సిద్ధంగా ఉన్నట్లు మల్లాడి పేర్కొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**పిఠాపురం,(మనసులో మాట) నవంబరు 5..** పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలం రమణక్కపేట గ్రామం లో విద్యుత్ షాక్ తో ఒక వ్యక్తి మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన మెరుగు నూకరాజు అనే వ్యక్తి గ్రామ శివారులో గల రొయ్యల చెరువు నందు పనిచేస్తుంటాడు. బుధవారం మధ్యాహ్నం కరెంటు పోవడంతో నూకరాజు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పైకి ఎక్కి మరమ్మత్తులు చేపట్టేందుకు ప్రయత్నించాడు. ఈ తరుణంలో అతను ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగలడంతో తీవ్రమైన షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కొత్తపల్లి ఎస్ ఐ వెంకటేశు వెల్లడించిన వివరాల మేరకు.. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పోస్టుమార్టం నిమిత్తం పిఠాపురం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్లు తెలిపారు.

### మహిళలకు ఉచిత బస్సు

# మరి విద్యార్థుల ఇబ్బందులకు పరిష్కారం చూపండి

### జై భీంభీమ్ పార్టీ డిమాండ్



**ప్రత్తిపాడు (మనసులోమాట) నవంబర్ 5..** రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రవేశపెట్టిన పభుత్వం అదేసమయంలో విద్యాలయాలకు వెళ్లే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో తీవ్ర రద్దీ నెలకొనడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని జై భీమ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడిశెట్టివీరబాబు అన్నారు ఈమేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు మహిళల ఉచిత ప్రయాణ బస్సులురద్దీ కారణంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. బస్సుల్లో సీట్లు దొరకక, ఫుట్‌బోర్డులపై ప్రమాదకరంగా ప్రయాణం చేయడం విద్యార్థులకు ప్రాణసంకటంగావుందనీ రద్దీ కారణంగా చాలామంది విద్యార్థులు తరగతులకు సకాలంలోహాజరు కాలేక, విద్యకు దూరమవుతు నారని పరీక్షల సమయంలో కూడా సమయానికి కళాశాలకు చేరుకోలేక, అనేకమంది విద్యార్థులు పరీక్షలకు చేరుకోవడం కష్టంగావుంది. ఆర్టీసీ బస్టాండ్ లో గంటల తరబడి బస్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులు ఇప్పుడు బస్సుల్లో ప్రయాణం చేయడం కోసం నిజంగా ఒక యుద్ధం చేస్తున్నట్టుగా మారింది. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు మానసిక ఒత్తిడికి, శారీరక అలసటకు గురవుతున్నారు. చదువుల మీద దృష్టి కేంద్రీకరించాల్సిన విద్యార్థులు, ప్రమాదకర పరిస్థితుల్లో ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణం చేస్తున్నారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, రాబోయే పరీక్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని జై భీమ్ రావ్ భరత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడిశెట్టి వీరబాబు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఈ సమస్యపై వెంటనే స్పందించకపోతే, విద్యార్థుల తరఫున ప్రతిపక్ష పార్టీలతో కలిసి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. విద్యార్థుల ప్రాణాలు, భవిష్యత్తును కాపాడేందుకు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి వస్తే వెనుకాడమని స్పష్టం చేశారు.

### పిఠాపురం పాదగయ క్షేత్రంలో

# కార్తీక పౌర్ణమి వేడుకలు..





**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు. 5..** కార్తీక మాసంలో అత్యంత పవిత్రమైన పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని పిఠాపురం పాదగయ క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. వేకువజామునే వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు, త్రిగయా క్షేత్రాలలో ముఖ్యమైన పాదగయ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. స్నానాల అనంతరం, భక్తులు శ్రీ రాజరాజేశ్వరీ సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ పవిత్ర కార్తీక దీపాలను వెలిగించి, స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. సాయంత్రం నిర్వహించిన జ్వాలాతోరణం కార్యక్రమంలో పాల్గొనేందుకు కూడా భక్తులు భారీగా తరలివచ్చారు.

# ఒకరి ఆరోగ్యం అందరి ఆరోగ్యానికి పునాది

### -"ప్రకృతి రక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు- ప్రతి పౌరుడి బాధ్యత"
### -డీఎంహెచ్ఓ వెంకటేశ్వర రావు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 5:** "వరల్డ్ వన్ హెల్త్ డే" పురస్కరించుకుని నవంబరు 3 నుంచి 9 వరకు "వన్ హెల్త్" వారోత్సవ కార్యక్రమాలు జిల్లాలో నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక డీఎంహెచ్ఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కే వెంకటేశ్వర రావు మాట్లాడుతూ "ఆరోగ్యం మహాభాగ్యం. ఒకరి ఆరోగ్యాన్ని కాపాడితే, సమాజంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని కాపాడినట్టే అవుతుందని" తెలిపారు. ప్రకృతిని సంరక్షించడం ద్వారా మానవ జీవితం సురక్షితమవుతుందని, చెట్లు నాటడం జీవరక్షణకు దారి తీస్తుందని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం ప్రకృతిని కాపాడినప్పుడే సాధ్యమవుతుందన్నారు. వ్యాయామం, యోగా మన ఆరోగ్యానికి మూలాధారమని ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు తన వంతు పాత్ర పోషించాలన్నారు. "వన్ వరల్డ్ హెల్త్ డే" సందర్భంగా ప్రజల్లో సామాజిక ఆరోగ్య అవగాహన పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ షమ్మీకుమార్, డాక్టర్ శ్రీవల్లి, సూపరింటెండెంట్ స్టాలిన్, సీసీ రాజు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 30 లక్షలతో నిర్మించబోయే పాఠశాల భవనానికి

# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 5 :** తాను 2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా బెల్లం పూడి గ్రామానికి వెళ్ళినప్పుడు అక్కడ పాఠశాల పరిస్థితి చూసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక్కడ నూతన పాఠశాల భవనాన్ని నిర్మిస్తానని ఇచ్చిన హామీ మేరకు పి గన్నవరం నియోజవర్గం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ బెల్లం పూడిలో సిఎస్ఆర్సి నిధులు 30 లక్షలు నిర్మించబోయే పాఠశాల భవనానికి భూమి పూజ చేశారు. బుధవారం గ్రామానికి చేరుకుని గ్రామ ప్రజలతో మాట్లాడుతూ నూతన పాఠశాల నిర్మాణం కోసం 30 లక్షలు సరిపడకపోతే తన సింత డబ్బులు మరో 10 లక్షలు ఖర్చుపెట్టి పాఠశాల భవనాన్ని పూర్తి చేస్తానని ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు హామీని ఇచ్చారు. చదువుపట్ల పిల్లలు శ్రద్ధచూపి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు .భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చదువుకి ప్రాధాన్యత ఇచ్చినందునే ఆయన ప్రపంచ మేధావిగా అందరు కొనియాడుతున్నారని, ప్రతి విద్యార్థి అంబేద్కర్ను స్ఫూర్తిగా తీసుకుని చదువు పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ఇప్పటివరకు నియోజవర్గంలో మొదట విడతలో 90శాతం రోడ్ల నిర్మాణం పూర్తి చేసామని రెండో విడతలో నియోజకవర్గంలో డ్రైనేజీ కల్వర్టులు పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల కోసం ఎలాగైతే కష్టపడి పనిచేస్తున్నారో నేను ఆయన అడుగుజాడల్లో నియోజవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# రాష్ట్ర స్థాయి సైన్స్ డ్రామా పోటీలకు రాజంపాలెం విద్యార్థులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 5:** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరులో ఈ నెల 7న జరుగనున్న రాష్ట్ర సైన్స్ డ్రామా పోటీల్లో పాల్గొనేందుకు దేవరపల్లి మండలం రాజంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. స్థానిక ప్రభుత్వ ట్రైనింగ్ కళాశాలలో బుధవారం సాయంత్రం జరిగిన సైన్స్ పోటీల్లో వీరు ప్రథమ స్థానాన్ని సాధించారని జిల్లా సైన్స్ అధికారి జీవీఎన్ఎస్ నెహ్రూ తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ది బెనిఫిట్ ఆఫ్ మాన్ కైండ్.. అనే మెయిన్ థీమ్ లో హై జీన్ ఫర్ ఆల్ అనే అంశంపై వీరు వేసిన డ్రామా చక్కని సందేశంతో కూడి అందరినీ అలరించిందన్నారు. డైట్ కళాశాల సైన్స్ సీనియర్ లెక్చరర్ జిలాని భాషా న్యాయ నిర్ణేతగా వ్యవహరించినట్లు నెహ్రూ తెలిపారు. విజేతలను జిల్లా విద్యాశాఖాధికారి కంది వాసుదేవరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

### జీజీహెచ్ సూపరింటెండెంటును మర్యాదపూర్వకంగా కలిసిన

# ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 5:** రాజమండ్రి జీజీహెచ్ సూపరింటెండెంటుగా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పీవీవీ సత్యనారాయణను తూర్పు గోదావరి జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాల అధ్యక్షుడు కోరుకొండ చిరంజీవి ఆధ్వర్యంలో నాయకుడు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆయన చాంబర్లో కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పీవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఎందరో పేదలకు వైద్య సేవలు అందిస్తున్న రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో ఆనందకరమని సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఆసుపత్రికి వచ్చే ప్రతి పేషంటుకి ఉత్తమమైన సేవలు అందించి రాష్ట్ర ప్రభుత్వానికి, వైద్య శాఖకు మంచి పేరు తేవడంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. సిబ్బంది సేవలను పేషెంట్లకు త్వరితగతిన అందేటట్లు చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాల జిల్లా అధ్యక్షుడు కోరుకొండ చిరంజీవి, నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, దారా ఏసురత్నం, ఎం సత్యనారాయణ, కాశీ నవీన్ కుమార్, జంగం సుబ్బారావు, ఉసురుమర్తి రామారావు, కళాఖర్, మానుకొండ డేవిడ్, లంకపల్లి డేవిడ్, అజ్జరపు గిరి బాబు, బడుగు రాజు, కౌలూరి వెంకట్రావు, వీ వెంకటేశ్వరరావు, అర్థాల కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరి రాజ్యలక్ష్మి 175 వ జయంతి

### - వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో..
### - డాక్టర్ (మేజర్) చల్లా సత్యవాణి సహస్ర చంద్ర దర్శనోత్సవం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 5..** వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వీటీ డిగ్రీ కళాశాల ఆనందా గార్డెన్స్ లో కందుకూరి రాజ్యలక్ష్మి 175వ జయంతోత్సవం, డాక్టర్ (మేజర్) చల్లా సత్యవాణి సహస్ర చంద్ర దర్శనోత్సవం క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాజమహేంద్రి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ టీకే విశ్వేశ్వరరెడ్డి, డైరెక్టర్ టీ ఉమామహేశ్వరి, విశ్రాంత అసిస్టెంట్ ప్రొఫెసర్ కాసా జయప్రద, సామాజిక కార్యకర్త, దాత తాడేపల్లి భానుమతిలను క్లబ్ కార్యదర్శి గుబ్బల గంగా భవాని వేదిక మీదకు ఆహ్వానించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ కందుకూరి రాజ్యలక్ష్మి సామాజిక సేవ, భర్త కందుకూరి వీరేశలింగం పంతులుకు అందించిన తోడ్పాటు, స్త్రీల జీవితాలు మెరుగుపరచడానికి ఆమె చేసిన కృషిని అందరికీ వివరించి పుష్పాలతో నివాళు లర్పించారు. అనంతరం డాక్టర్ (మేజర్) చల్లా సత్యవాణి సేవా తత్పరతను, దేవాలయాల చరిత్ర వెలుగులోకి తేవడంలో ఆమె పరిశోధన, గ్రంథ రచనలు చేయడంలో ఆమె కృషిని కొనియాడి సహస్ర చంద్ర దర్శనోత్సవం శుభాకాంక్షలు తెలియచేశారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా 80 మంది వృద్ధులకు ఒక్కొక్కరికి రూ.500ల చొప్పున పించన్లు, ఉదయం అల్పాహారం, దుప్పట్లు, అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోశాధికారి ఉప్పులూరి కాశీ విశ్వనాథం, సూరపురెడ్డి తాతారావు, గీసాల బాబ్జి, అనసూరి శ్రీనివాస్, రామబ్రహ్మం, రొక్కం అప్పారావు, మావూరు రామకృష్ణ, లంకే శ్రీదేవి, మొగల్తూరు దుర్గ, విశ్రాంత అధ్యాపకులు డీ లలితాదేవి, టీవీ లత, వసుంధర, మేడపాటి సాయిరెడ్డి పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం అంతా సంస్థ వ్యవస్థాపకులు పామర్తి గోపాలరావు అధ్యక్షతన జరిగింది.

### విద్యార్థుల చేత మొక్కలు నాటించిన

# అటవీ శాఖ అధికారులు



**ఎటపాక( మనసులో మాట) నవంబరు 5 :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలోని నందిగామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా విద్యార్థుల చేత అటవీశాఖ అధికారి డిఆర్ఓ శంకర్ రెడ్డి మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని అలాగే పర్యావరణాన్ని కాపాడాలని మొక్కలు పెంచడం వలన కాలుష్యాన్ని నివారించవచ్చునని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ బి ఓ లు రవి, సుబ్బయ్య అలాగే అటవీశాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# పాల వ్యాపారిపై డిటీవో కుమారుడు దాడి

- ▸▸ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవ్వడంతో చర్చనీయాంశంగా మారిన వైనం
- ▸▸ బహిరంగంగా కాలర్ పట్టుకుని దాడి చేస్తున్న ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్
- ▸▸ తన కార్ ని ద్విచక్రవాహనం తాకిందన్న నెపంతో దాడికి దిగిన వైనం







**కాకినాడ (మనసులో మాట), నవంబరు 5:** నేరం చేసిన వ్యక్తిని కొట్టే అధికారం పోలీసులకే లేదు.. అలాంటిది ఒక సామాన్యుడిని నడిరోడ్డుపై కాలర్ పట్టుకుని ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్ కొడుతున్న సంఘటన కాకినాడ జిల్లా లో చర్చనీయాంశంగా మారింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ మెయిన్ రోడ్ సూపర్ బజార్ ఎదురుగా కాకినాడ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ కుమారుడు శ్రీధర్ సాయిరామ్ కారు ఆపి దిగుతుండగా , కారు డోర్ తగిలి అటుగా వెళు_న్న ఓ పాల వ్యాపారైన ద్విచక్రవాహనం కింద పడిపోయిందని దింతో పాలు అమ్ముకునే యువకుడి కింద పడి తన వాహనం పై ఉన్న 50 లీటర్లకు పైగా పాలు నెలపాలయ్యాయని స్థానికులు తెలిపారు. అయితే దీనిపై ఆ పాల వ్యాపారి ప్రశ్నించగా కమిషనర్ కుమారుడు కిందకు దిగి వ్యాపారిపై ఆగ్రహం వ్యక్తం చేసి వెనక్కు తోసారని స్థానికులు తెలిపారు. అంతటితో ఆగకుండా నోటి దురుసుతో పాల వ్యాపారిని ఇష్టమొచ్చినట్లు తిట్టాడని, అతనితోపాటుగా ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ కూడా పాల వ్యాపారి కాలర్ పట్టుకుని కొట్టినట్లు అక్కడ చుసిన స్థానికులు తెలుపుతున్నారు. పాలు అమ్మే యువకుడిపై విచక్షణారహితంగా ఇరువురు దాడి చేయడంతో యువకుడికి గాయాలయాయని స్థానికులు తెలిపారు. అయితే అక్కడ పాల వ్యాపారి ఒకడే అవడంతో వ్యాపారికి సపోర్ట్ గా స్థానికుల రక్షణ కల్పించిన ఇరువురు దాడి చేయగా పాల వ్యాపారికి దెబ్బలు తగిలునట్లు సమాచారం. దీనిపై సంబంధిత త్రీ టౌన్ సర్కిల్ పోలీస్ అధికారులను వివరణ కోరగా, ఈ సంఘటన పై ఎటువంటి ఫిర్యాదు అందలేదని, అందుకే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే సామాజిక మాధ్యమాల్లో అధికారి కుమారుడు అలాగే ట్రాన్స్పోర్టర్ కానిస్టేబుల్ ప్రవర్తించిన తీరు తలదించుకునేలా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా దురదృష్టకరమని. అధికారం ఉంటే ఎ అధికారం ఉంటే ఇలా ప్రవర్తించకూడదని, చట్టాన్ని ఎవరు చేతిలోకి తీసుకున్న వారి శిక్ష హరివలేనని పలువురు సామాజిక మాధ్యమాల ద్వారా తమ అభిప్రాయాలను తెలియజేస్తున్నారు.



## రూ. లక్ష 50 వేలు విలువైన ఆర్వో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ బహూకరణ

**ఆత్రేయపురం (మనసులో మాట )నవంబర్ 5..** జిల్లా లో ప్రసిద్ధిగాంచిన ర్యాలి జగన్మోహిని కేశవ స్వామి, వేణుగోపాల స్వామి ఆలయానికి బెంగుళూరు కు చెందిన, వినపాముల రమేష్ కుమార్, గాయత్రి దంపతులు రూ లక్షా యాభైవేల విలువ జేసే ఆర్వో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను బహూకరించారు. గంటకు 500 లీటర్లు శుద్ధ జలాన్ని అందిస్తుందని ఆలయ ఇఓ భాగవతుల వెంకటరమణమూర్తి తెలిపారు. దాతలకు ప్రత్యేక దర్శనం చేయించి పండిత ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం అందజేశారు.

## పన్ను చెల్లించని ఖాళీ స్థలాలు జప్తు

### కార్పొరేషన్ అధికారులు బోర్డులు ఏర్పాటు



**కాకినాడ(మనసులో మాట), నవంబరు 5:** కాకినాడ నగరంలో అనేక ఖాళీ స్థలాల యజమానులు పన్నులు చెల్లించకపోవడంతో నగరపాలక సంస్థ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. పన్నులు చెల్లించని స్థలాలను ప్రభుత్వం 22(ఎ) జాబితాలో చేర్చి స్వాధీనం చేసుకునే ప్రక్రియను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ శణ్మోహన్ సగిలి ఆదేశాల మేరకు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారులు ఖాళీ స్థలాలలో పన్ను చెల్లించకపోవుట వలన "ఈ ఖాళీ స్థలం జప్తు చేస్తున్నట్లు" బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటి వరకు నగరంలోని దాదాపు 30 ఖాళీ స్థలాలలో జప్తు బోర్డులను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ నెల 25వ తేదీలోపు ఖాళీ స్థలాల యజమానులు తమ పన్నులు చెల్లించాలని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ సూచించారు. లేని పక్షంలో, ఆ తేదీ తర్వాత పన్నులు చెల్లించని స్థలాలను ప్రభుత్వం 22(ఎ) జాబితాలో చేర్చి స్వాధీనం చేసుకునే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## వాడపల్లిలో జ్వాలా తోరణ మహోత్సవం



**ఆత్రేయపురం (మనసులో మాట )నవంబర్ 5..** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి జ్వాలాతోరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలితుగా స్వామి అమ్మవార్లను పల్లకి లో మంగళ వాయిద్యాలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అర్చకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జగ్గంపేటలో పొలం పిలుస్తోంది

**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 5..** జగ్గంపేటలో పొలంపిలుస్తోంది కార్యక్రమం జగ్గంపేట మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంటలన్ని కోతలకు వచ్చాయని, రైతులందరూ సక్రమంగా కోతల కార్యక్రమం నిర్వహించి, తద్వారా వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం ఇచ్చిన గిట్టుబాటు ధరలకు రైతు సేవ కేంద్రాలు ద్వారా విక్రయించుకోవచ్చని, తద్వారా ధాన్యానికి మంచి ధర పొందవచ్చు అని, అలాగే దాలవాకు కావలిసిన విత్తనాలు వాటి ఆవశ్యకత గురుంచి వివరించి వాటిని రైతు సేవాకేంద్రాలు ద్వారా పొందవచ్చు అని ఈ సందర్భంగా అయన తెలియజేసారు.

### మంత్రి నారా లోకేష్ దృష్టికి

## విలీన మండలాల సమస్యలు

### అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్



**ఎటపాక(మనసులో మాట), నవంబర్ 5:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ,మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి పోలవరం విలీన మండలాలైన కూనవరం, వి ఆర్ పురం చింతూరు,ఏటపాక మండలాల్లో ఉన్న పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ లో వస్తున్న సమస్యల ను మంత్రి కి వివరించారు. అలాగే ఇంకా కొన్ని మండలాల్లో జరగవలసిన భూసేకరణ గురించి వాటి పరిహారం అదేవిధంగా ప్రతి సంవత్సరం వచ్చే శబరి గోదావరి నదుల వరదల వలన ఇబ్బందుల పడుతున్న గ్రామాల గురించీ ఆ గ్రామాలలో ఉన్న సమస్యలు గురించి వివరించి ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలని లోకేష్ ని కోరారు. అదేవిధంగా కూనవరం మండలంలో మొదటి కాంటూరు 41.15 పరిధిలోకి రాని గ్రామాలు పోచవరం, కాచవరం పంచాయతీలు వీటిని 2006 లో రెవెన్యూ శాఖ వారు మెరూన్ గ్రామాలుగా ప్రకటించిన ఆ పంచాయతీలకు కాంటూరు లెక్కలు ప్రకారం కాకుండ సబ్ మెర్జ్ గ్రామాలుగా గుర్తించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ వర్తించేలా చేయాలనీ అలాగే వెంకటాయపాలెం,కరకగూడెం చుచిరేవులగూడెం దూగుట్ట గొమ్ముగూడెం, శబరి నది ప్రవాహం ఉన్న ప్రాంతం లో ఉన్న అభిచర్ల, రేగులపాడు మరికొన్ని గ్రామాలులో శబరి నది వరద వలన తరచూ వచ్చే సమస్యలు అలాగే ఏటపాక మండలంలో మొదటి 41.15 కాంటూరు పరిధిలోకి ఒక్క గ్రామం కూడా రాకపోవటం చాలా బాధాకరం అని నందిగామ, మురుమూరు,గన్నవరం, నెల్లిపాక, చోడవరం ఇలా మరికొన్ని గ్రామాలను ప్రయారిటీ గ్రామాలుగా చేర్చి ఆ గ్రామాలలో భూసేకరణ చేసి పరిహారం మరియు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇచ్చి అక్కడి ప్రజల సమస్యలను తీర్చాలని అందుకు తగినట్టుగా ఈ నాలుగు మండలాల్లో మరొక్క సారి క్షేత్రస్థాయిలో లైడార్ సర్వే చేసి గోదావరి శబరి నదుల వరదలకు ముంపుకు గురి అయ్యే గ్రామాల వాస్తవ లెక్కలు తీసి పోలవరం విలీన మండలాల ప్రజలను ఆదుకోవాలని నారా లోకేష్ కి తెలియపరచగా దీనికి మంత్రి నారా లోకేష్ స్పందించి పోలవరం విలీన మండలాల్లో పోలవరం ప్యాకేజ్ సమస్యలను మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

### న్యూజిలాండ్ పర్యటనలో

## తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ

### ఈనెల 8, 9 తేదీల్లో ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొనున్న ఎమ్మెల్యే



**తణుకు( మనసులో మాట) నవంబర్ 5..** తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ న్యూజిలాండ్ పర్యటనలో ఉన్నారు. బుధవారం ఉదయం ఆయన న్యూజిలాండ్ ఎయిర్పోర్టుకు చేరుకోగా, ప్రవాస ఆంధ్రులు ఘనంగా స్వాగతం పలికారు. మద్దుకూరి దిలీప్, గోరంటాల అశోక్, నిమ్మగడ్డ జితేంద్ర, గారపాటి మమత తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన తణుకు నియోజకవర్గంలో, రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను వారికి వివరించారు. న్యూజిలాండ్ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ ఈ నెల 8, 9 తేదీల్లో జరిగే ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈనెల 8న మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ (మాట)ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. ఈ నెల 9న తెలుగుదేశం పార్టీ న్యూజిలాండ్ విభాగం ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ పాల్గొని మాట్లాడుతారు.

## శైవక్షేత్రాల్లో జ్వాలాతోరణం, కార్తీక పౌర్ణమి వేడుకలు



**కాజులూరు (మనసులో మాట), నవంబరు 5:** మండల పరిధిలోని ప్రముఖ శైవ క్షేత్రలైన కోలంక పెనుమళ్ళ కాజులూరు ఉప్పుమిల్లి ఛాయా సోమేశ్వర స్వామి, శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత భవాని శంకర స్వామి వారి ఆలయాలలో జ్వాలాతోరణం కార్తీక పౌర్ణమి వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పవిత్ర కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా గ్రామస్తులు, కొప్పిశెట్టి వెంకటరమణ అనంతలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు చంద్రశేఖర్ శర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అలాగే స్వామివారికి పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హర హర మహాదేవ శంభో శంకర ఓం నమశ్శివాయ అంటూ భక్తులు భక్తిశ్రద్ధలతో ఈ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖండ దీపాలను వెలిగించారు. మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా ఆలయంలో దీపాలంకరణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అనంతరం స్వామివారిని పల్లకిలో తీసుకువచ్చి జ్వాలాతోరణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణలు భక్తుల నమశ్శివాయ స్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. దీంతో కోలంక పెనుమళ్ళ కాజులూరు ఉప్పుమిల్లి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరిసింది.

## ప్రశంసలు అందుకున్న కత్తిపోటు వేషం

### శ్రీ గౌరీ శంకరుల వార్షిక మహోత్సవంలో ప్రదర్శన



**ప్రత్తిపాడు (మనసులోమాట) నవంబర్ 5..**శ్రీ గౌరీ శంకరుల వార్షికోత్సవ మహోత్సవాలలో భాగంగా ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరం గ్రామంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన కత్తిపోటు ప్రదర్శన స్థానికుల ప్రశంసలు అందుకుంది నవరసాలలో బీభత్స, భయానక ,రౌద్రం రూపాలను ఈ ప్రదర్శనలో కళాకారులు ప్రదర్శించారు. గ్రామానికి చెందిన ఔత్సాహిక కళాకారులైన రాజు వేషధారులు కసిరెడ్డి బుజ్జి, కొలిబోయిన బాబ్జి,కత్తిపోటు వేషధారులు గా చెన్నాడ రాము,మేడిబోయిన సూరిబాబు అనంత సేనంగా బచ్చుల సూరిబాబు ప్రదర్శించారు. ఈ ప్రదర్శన వెనుక కథనాన్ని పరికిస్తే... పరమశివుని పై అలక వహించిన పార్వతి దేవి కైలాసం వీడి వెళ్ళిపోతుంది. ఆమెను వెతికే క్రమంలో విచిత్ర వేషధారణతో 30 రోజుల పాటు గ్రామాలలో పరమశివుడు తిరుగుతుంటాడు. రోజుకో వేషధారణ ధరించి పార్వతి కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో చివరగా బీభత్సమైన కత్తిపోటు వేషంలో సంచరిస్తుంటాడు. ఈ సంఘటన చూసి భయపడిన పార్వతి శివుని వద్దకు చేరుతుంది. పార్వతిని తోడ్కొని శివుడు కైలాసానికి కేగడంతో ఈ ప్రదర్శనలకు ముగింపు పడుతుంది. నెలరోజులపాటు ధర్మవరం గ్రామంలోని వీధి వీధిన .. కూడలి ప్రదేశాలలో వివిధ అంశాలను ప్రదర్శన రూపంలో ప్రదర్శించారు. చివరి రోజైన బుధవారం కత్తిపోటు వేషంతో ప్రదర్శనలకు ముగింపు పలికారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

### భక్తి శ్రద్ధలతో

## జ్వాలాతోరణం



**ముమ్మిడివరం (మనసులో మాట )నవంబర్ 5 :** ముమ్మిడివరం శ్రీ ఉమా సూర్యశ్వర స్వామి ఆలయం వద్ద జ్వాలా తోరణాన్ని బుధవారం రాత్రి అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఉంచి జ్వాలాతోరణం కింద ముమ్మారు ప్రదక్షిణలు చేశారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప



## ఎం ఎల్ ఎస్ పాయింట్,
# ఎఫ్ బి షాపులను తనిఖీ చేసిన ఆర్డిఓ మహేష్.



ధర్మవరం నవంబర్ 5 (మనసులో మాట) పట్టణములోని ఎం ఎల్ ఎస్ పాయింటును పట్టణంలోని ఎఫ్.పి షాపులను ఆకస్మికంగా ఆర్డిఓ మహేష్ తనిఖీ చేశారు.తనికెలో భాగంగా ఆర్డిఓ తో పాతహసీల్దార్ సురేష్ బాబు, సి.ఎస్.డి.టి., గ్రామ రెవెన్యూ అధికారులు తో కలిసి ప్రజా పంపిణీ వ్య వస్థ సమర్థవంతమైన అమలును నిర్ధారించుటకు తనిఖీ చేశారు. తనిఖీలు భాగంగా ఆర్డి స్టాక్ రిజి స్టర్లు, పంపిణీ రికార్డులు, తూకం యంత్రాలు, అత్య వసర సరుకుల నాణ్యతను సమీక్షించారు. అదేవిధంగా లబ్ధిదారుల ఆధార్ ధృవీకరణ రికార్డులు ,సంతక అంగీకార పత్రాలు కూడా పరిశీలించి, పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను నిర్ధారిం చారు.ఆర్డిఓ డీలర్లు నిర్ణయించిన సమ యాలలో దుకాణాలు నిర్వహించాలని, ఖచ్చితమైన రికార్డులు నిర్వహించాలని, స్టాక్, ధర వివరాలను బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించాం అదనంగా, సేవల నాణ్యతను మెరుగుపరచడం, అక్రమాలు నివారించడం, లబ్ధిదారులకు సమయానుసారంగా సరుకులు అందేలా చూడడం గురించి తగిన సూచనలు అందజేశారఈ తనిఖీల ముఖ్య ఉద్దేశ్యం బాధ్యతా పద్ధతిని బలోపేతం చేయడం, అలాగే అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన సరుకులు న్యాయంగా, పారదర్శకంగా, సమయానికి చేరేటట్లు చేయడం అని తెలిపారు.

# సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక.



పలమనేరు నవంబర్ 6( మనసులో మాట) : 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ)ఆధ్వర్యంలో నవంబర్ 2వ తేదీన ముగిసిన అంతర్ జిల్లాల క్రీడా వాలీబాల్ క్రీడా పోటీలలో చిత్తూరు జిల్లా తరపున సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ముగ్గురు (అబ్దుర్ రెహమాన్, హితేష్, మొహమ్మద్ సైఫ్) ప్రాతినిధ్యం వహించారు. అందులో నుంచిసాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న అబ్దుర్ రహమాన్ ఖాన్ అను విద్యార్థి నవంబర్ 2తేదీన పలమనేరులో ముగిసిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా( ఎస్ జి ఎఫ్ ఐ ) జరిగిన అంతర్ జిల్లాల అండర్-19 విభాగంలో వాలీబాల్ పోటీలలో చిత్తూరు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించాడు. ఈ పోటీలలో అతను చూపిన ప్రతిభ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకి ఎంపికైరాబో యే 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, మధ్యప్రదేశ్ లో నవంబర్ 12-17 మధ్య జరగబోయే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకి ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఇదే విద్యార్థి గత సంవత్సరం అంటే అతను మొదటి సంవత్సరం చదువుతున్నప్పుడు 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జరిగిన వాలీబాల్ పోటీలలో కూడా అండర్ 17 గ్రూప్ నందు జాతీయస్థాయిలో పోటీలలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని, అతనికి సంపూర్ణ సహకారం అందిస్తున్న అతని తండ్రి మంచి క్రీడాకారుడు అయిన దావూద్ ఖాన్ని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో కళాశాల డైరెక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ.... మా కళాశాల తరపున మంచి క్రమశిక్షణ విద్యతోపాటు క్రీడలకు కూడా ముఖ్య ప్రాధాన్యత ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఎం.వి.ఆర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక బోధన..ప్రత్యక్ష వీక్షణ



కడప : తరగతి గదిలో 30 మంది విద్యార్థులు కూర్చుని ఉండగా ఓ ఉపాధ్యాయుడు బోధన చేస్తే నిర్దేశిత పాఠ్యాంశాన్ని ఆయన బోధించి వెళ్లిపోతారు. విద్యార్థులందరూ వారి అభ్యసన సామర్థ్యంతో వింటారు. అయితే ఒక్కో విద్యార్థికి వారి స్థాయి మేరకు ప్రతి ఒక్కరికీ బోధన చేయాల్సి వస్తే.. అది సాధ్యమయ్యే పనేనా అనిపిస్తోంది కదూ.. ప్రభుత్వం సాంకేతికతను ఉపయోగించి పాఠశాలల్లో ఇలాంటి వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకుంటోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పీఏఎల్ (పర్సనలైజ్ అడాప్టింగ్ లర్నింగ్) ల్యాబ్‌ల ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంచేలా కార్యాచరణ అమలు చేస్తోంది జిల్లా వ్యాప్తంగా మైదుకూరు, ఖాజీపేట, బి.మఠం, ముద్దనూరు, చాపాడు, చింతకొమ్మదిన్నె, పోరుమామిళ్ల, చక్రాయపేట, రాజుపాళెం, గోపవరం, కొండాపురం, తొండూరు, వేంపల్లె, వేముల మండలాల పాఠశాలల్లో మొత్తంగా 14 పాఠశాలల్లో వాటి ఏర్పాటుకి సన్నాహాలు చేస్తోంది. జిల్లాలో 45 పాఠశాలల్లో పీఎంశ్రీ పథకం అమలవుతుండగా వాటిల్లో 14 పాఠశాలల్లో పాల్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. త్వరలో వీటిని ప్రారంభించేలా కసరత్తు జరుగుతోంది. పాల్ ల్యాబ్‌ల ఏర్పాటులో భాగంగా ఒక్కో పాఠశాలకు 30 ట్యాబ్‌లు అందించనున్నారు. గణితం, ఇంగ్లిష్, తెలుగు సబ్జెక్టులకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ పూర్తి సమాచారాన్ని అందులో నిక్షిప్తం చేసి ఉంటుంది. ఆరో తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు వీటిని అందుబాటులోకి తేనున్నారు. ట్యాబ్‌లలో ఉంచిన సమాచారం మేరకు ఒక్కో విద్యార్థి అందులో ప్రశ్నలకు సమాధానాలను ఇస్తున్న క్రమంలో వారి సామర్థ్యాలు, స్థాయిని పరిగణనలోకి తీసుకుని ట్యాబ్‌లో నుంచీ విద్యార్థులకు బోధన జరగనుంది.బడులకు చేరిన ట్యాబ్‌లఒక్కో తరగతికి ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన 30 ట్యాబ్‌లతో వివిధ స్థాయిలలో బోధన జరగనుంది. ఆయా సబ్జెక్టులలో సులువుగా విద్యార్థులు పాఠ్యాంశాలను నేర్చుకునేలా సాఫ్ట్‌వేర్‌ను ఉంచుతారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న 14 పాఠశాలల్లోకి 420 ట్యాబ్‌లు అవసరం కాగా ఇప్పటి వరకు 360 ట్యాబ్‌లు జిల్లాకు చేరాయి. మిగతా ట్యాబ్‌లు, వాటికి అమర్చేందుకు అనుబంధ పరికరాలతో సంబంధిత సిబ్బంది ఆయా పాఠశాలల్లో వాటిని అమర్చనున్నారు.

# గత ప్రభుత్వంలో ఇష్టారీతిన ఇళ్ల స్థలాల కేటాయింపు



కొండాపురం, నవంబర్ 05, ( మనసులో మాట ): గండికోట జలాశయం పరిధిలో ముంపునకు గురైన కొండాపురం మండలంలోని తాళ్లప్రొద్దుటూరు గ్రామానికి ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన పునరావాస కాలనీని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మంగళవారం పరిశీలించారు. తాళ్లప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్ వద్ద నిర్వాసితులతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాల కేటాయింపు ఇష్టారీతిన సాగిందని పలువురు నిర్వాసితులు ఆరోపించారు. అనంతరం గండికోట ప్రాజెక్టును కలెక్టర్ పరిశీలించి ప్రస్తుతం నీటి నిల్వ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కృష్ణా జలాలు వచ్చే సొరంగాన్ని, పరిసరాలను పరిశీలించారు. గండికోట ప్రాజెక్టు వెనుక జలాలు, ముంపు గ్రామాలు, ఆర్‌అండ్‌ఆర్ పెండింగ్ గ్రామాలు, పునరావాస కాలనీలోని మౌలిక వసతులు తదితర అంశాలపై ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, తెదేపా నియోజకవర్గ బాధ్యుడు భూపేష్‌రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు. ముంపు గ్రామాలుగా ప్రకటించాలని వినతి...: ముద్దనూరు మండలం శెట్టివారిపల్లె, కోడిగాండ్ల గ్రామాల్లో కలెక్టర్ శ్రీధర్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఆర్డీవో సాయిశ్రీ, తెదేపా నియోజకవర్గ బాధ్యుడు భూపేష్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. శెట్టివారిపల్లె, కోడిగాండ్లపల్లె గ్రామాలను గండికోట ముంపు ప్రాంతాలుగా ప్రకటించాలని అక్కడి వాసులు కోరారు. వెనుక జలాలు చుట్టుముట్టడంతో విష జ్వరాలు ప్రబలుతున్నాయని, తమ గ్రామాన్నీ ముంపుగా ప్రకటించాలని విన్నవించారు.

# ప్రమాదాలకు 'గేట్లు' ఎత్తేశారు



రాయచోటి, నవంబర్ 05, ( మనసులో మాట ): ఇటీవల కురిసిన వర్షాలకు జిల్లాలో జలాశయాలు నిండుకుండలను తలపిస్తున్నాయి. ఇప్పటికే వెలిగల్లు, బాహుదా, పింఛ ప్రాజెక్టుల నుంచి గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసేందుకు అధికారులు అవస్థలు పడుతున్నారు. బాహుదా నది గేటు మొరాయించడంతో అక్కడి ప్రాజెక్టులకు ఎక్కడ ఇబ్బంది వస్తుందోనని ఆయకట్టుదారులు ఆందోళన చెందారు. ప్రాజెక్టు గేట్ల నిర్వహణ అస్తవ్యస్తంగా మారుతోంది. గేట్ల నిర్వహణకు సరిపడా సిబ్బంది లేరు. కేవలం జేఈ స్థాయి అధికారులే అన్ని పనులు చూసుకోవాల్సి వస్తోంది. ప్రతి ప్రాజెక్టు నిర్వహణకు 10-15 మంది లస్కర్లు, ఫిట్టర్లు, నైట్ వాచ్‌మెన్‌లు ఉండాలి. గతంలో పని చేసిన వారు ఉద్యోగ విరమణ చేసిన తర్వాత వారి స్థానాల్లో ఎవరినీ నియమించలేదు. దీంతో గేట్ల నిర్వహణ అధికారులకు భారంగా మారిందిఏడిపింఛను తగునాఈ చిత్రంలో కన్పిస్తున్నది సుండుపల్లి మండలంలోని పింఛ నదిపై నిర్మించిన జలాశయం గేట్లు. ఈ ప్రాజెక్టు 0.327 టీఎంసీల సామర్థ్యంతో 1956-60 మధ్య రూ.60 లక్షలతో నిర్మించారు. కట్టపై మూడు వరద గేట్లుండగా, రెండు పూడి గేట్లు ఏర్పాటు చేశారు. 2009లో వరద నీటి ఉద్ధృతికి ఒక గేటు దిమ్మె కొట్టుకుపోయింది. 2021లో వచ్చిన భారీ వరదలకు మట్టికట్ట కొట్టుకుపోయింది. తర్వాత మరమ్మతు చేసినప్పటికీ గేట్ల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ఆరేళ్ల కింద రబ్బర్ సీళ్లు మార్చారు.

## ఉల్లాస్ - అక్షర ఆంధ్ర కార్యక్రమంలో
# వాలంటీర్ టీచర్స్ కు ఒకరోజు శిక్షణా కార్యక్రమం..

### ఎంపీడీవో సాయి మనోహర్.



ధర్మవరం నవంబర్ (మనసులో మాట) పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమములో భాగంగా వాలంటీర్ టీచర్లకు ఒకరోజు శిక్షణా తరగతులను నిర్వహిం చడం జరిగిందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలి పారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్య క్రమంలో వయోజన విద్య పర్యవేక్షకులు వెంకట రమణ అక్షర కేంద్రాల నిర్వహణ, వయోజనులకు బోధించే విధానం గురించి వాలంటీర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా.ఇంచార్జ్ ఎంపీడీవో అబ్దుల్ నబీ మాట్లాడుతూ ఉపాధిహామీ సిబ్బందితో పాటు వాలంటీర్ లు తమ పరిధిలోని అభ్యాసకులకు 2026 సం: మార్చి నాటికి ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత గురించి బోధించి సంపూర్ణ అక్షరాస్యత సాధనకు కృషిచేయాలని తెలిపారు. తదుపరి ఏపీవో సుధాకర్ మాట్లాడుతూ ఉపాధిహామీ సిబ్బంది వాలంటీర్ ల సహకారంతో ధర్మవరం మండలంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలిపారు. అనంతరం అక్షర ఆంధ్ర వాచకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య పర్యవేక్షకులు వెంకటరమణ, ఏ పీ ఓ సుధాకర్,టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్, అక్షర ఆంధ్ర వాలంటీర్ లు పాల్గొన్నారు.

# పలమనేరు బాలాజీకి 2025ఈస్తటిక్స్ సాహిత్య పురస్కారం

### పెద్ద పంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజీకి ఈస్తటిక్స్



పలమనేరునవంబర్ 05, ( మనసులో మాట ): :సాహిత్య రంగంలో ప్రతిష్టాత్మకమైన ఈస్తటిక్స్ జాతీయ సాహిత్య పురస్కారాన్ని స్థానిక కవి రచయిత పెద్దపంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజీ కవితా సంపుటి లోపలేదో కదులుతున్నట్టు కి ప్రకటించార40 వేల రూపాయల నగదుసహాఈస్తటిక్స్ జాతీయ సాహిత్య పురస్కారాన్ని నవంబర్ 9వ తేదీ ఆదివారం ఖమ్మంలో జరిగే సాహిత్య కార్యక్రమంలో పలమనేరు బాలాజీ అందుకుంటారు. జాతీయస్థాయిలో 90 కవితా సంపుటాలు పోటీకి రాగా పరిశీలన అనంతరం 40 వేల రూపాయల ప్రధాన అవార్డు ను పలమనేరు బాలాజీకి ప్రకటిస్తున్నట్లు నిర్వాహకులు రవి మారుత్ (ఖమ్మం) తెలియజేశారని రచయిత తెలిపార కవి కథకుడు నవలాకారుడు విమర్శకుడిగా మూడున్నర దశాబ్దాలకు పైగా తెలుగు సాహిత్య రంగంలో కృషి చేస్తున్న పలమనేరు బాలాజి తన రచనలకు గాను ఇప్పటికీ రెండుసార్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుచే రాష్ట్ర తెలుగు భాషా పురస్కారాన్నిపొందారు. కందుకూరి వీరేశలింగం పంతులు పురస్కారంస్మైల్ పురస్కారంనూతలపాటి గంగాధరం పురస్కారంతెలుగు విశ్వవిద్యాలయ పురస్కారంమాడభూషి రంగాచార్య స్మారక కథా పురస్కారంగీతాంజలి స్మారక పురస్కారంకెనడా తెలుగు తల్లి పురస్కారంసడ్లపల్లి కథా పురస్కారాన్ని ఇప్పటివరకు అందుకున్నారు. ఆంగ్లం సహా అన్ని భారతీయ భాషల్లోకి వీరి కవిత్వం అనువాదం అయింది.కథలు కన్నడంలోకి కవిత్వం ఆంగ్లంలోకి కన్నడంలోకి అనువదించబడి ప్రచురించబడ్డాయి.పలమనేరు బాలాజీకి అవార్డు రావడం పట్ల పలు సాహిత్య సంస్థలు,రచయితల సంఘాలు శుభాకాంక్షలు తెలియజేశారు

# యువతి ఆత్మహత్య.. యువకుడు గల్లంతు..



తెనాలి నవంబర్ 05, ( మనసులో మాట ): మండలంలోని కొలకలూరులో విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన యువతి ఆత్మహత్య చేసుకోగా, యువకుడు కాల్వలో గల్లంతయ్యాడు. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన షేక్ మస్రూన్ (20) బుధవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈమె బాపట్లలో ఇంజినీరింగ్ చదువుతున్నట్లుగా కుటుంబీకులు చెబుతు న్నారు. యువతి ఆత్మ హత్య విషయం తెలిసిన అదే ప్రాంతానికి చెందిన యువకుడు కాజా గ్రామంలోని కొమ్మమూరు కాల్వలో దూకి గల్లంతయ్యాడు. కాజా కూడా బాపట్లలో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. యువతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. యువతీ యువకుల మధ్య ప్రేమ విషయమై ఏర్పడిన స్పర్థలే ఘటనకు కారణమని సమచారం. ఇటీవల ఇంస్టాగ్రామ్‌లో ఇద్దరి ఫొటోలు చూసిన యువతి కుటుంబీకులు మందలించినట్లు సమాచారం. అయితే ఈ రెండూ వేర్వేరు ఘటనలుగా స్థానికులు చెబుతున్నారు.

# 'శ్రవణం'లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం: తితిదే ఈవో



తిరుపతి నవంబర్ 05, ( మనసులో మాట ): 'శ్రవణం'లో విద్యను అభ్యసిస్తున్న వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు ప్రత్యేక ఆధునిక పద్ధతుల ద్వారా వారిలో ఉన్న లోపాన్ని మర్చిపోయే విధంగా శిక్షణ ఇవ్వాలని తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్ సిబ్బందికి సూచించారు. బుధవారం తితిదే పాలకమండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డితో కలిసి దేవస్థానం ఆధ్వర్యంలో స్థానిక పాత ప్రసూతి ఆసుపత్రి ఆవరణలో నడుస్తున్న శ్రీవేంకటేశ్వర 'శ్రవణం' ప్రాజెక్టు కేంద్రాన్ని ఈవో సందర్శించాడు. వినికిడి లోపం ఉన్న పిల్లలకు ఆధునిక పద్ధతుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ముందుగా పిల్లల తల్లులతో ఈవో మాట్లాడారు. సమయానికి పాలు, బిస్కెట్లు, టిఫిన్, అన్నం అందుతుందా లేదా అనేది ఆరా తీశారు. శిక్షణ ఎలా ఉంది, శిక్షణలో పురోగతి ఉందా.. శిక్షణపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారా, సౌకర్యాలు ఎలా ఉన్నాయని చిన్నారుల తల్లులను అడిగి తెలుసుకున్నారు. గంగాధర నెల్లూరు, పుంగనూరు, గుంటూరు, విశాఖ, అనంతపురం, చిత్తూరు తదితర ప్రాంతాల పిల్లల తల్లులతో ఈవో మాట్లాడారు. తరగతి గదుల్లో ఆధునిక వసతులు ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఈవో ఆదేశించారు.

# నెయ్యి దీపం.. కల్తీ పాపం.. శ్రీకాళహస్తిలో యథేచ్ఛగా విక్రయాలు

శ్రీకాళహస్తి, నవంబర్ 05, ( మనసులో మాట ): శ్రీకాళహస్తీశ్వరాలయ పరిధిలోని పురాణ ప్రాశస్త్యంగల ఉపాలయాలు మసిబారుతున్నాయి. కార్తిక మాసమే కాకుండా ఇతర రోజుల్లో భక్తులు పెద్దఎత్తున దీపాలు వెలిగిస్తున్నారు. అయితే పలు కారణాలతో ఆలయ పరిసరాలు, గోడలు మసిబారుతున్నాయి. భిక్షాల గాలిగోపురం, రంగుల గోపురం, శివయ్య గోపురం సమీపంలో దుకాణదారులు కార్తిక మాసం సందర్భంగా తక్కువ పెట్టుబడితో సిద్ధమయ్యే దీపాలు ఎంచక్కా అమ్మేస్తున్నారు. అందులోనూ 21 వత్తుల నుంచి లక్ష వత్తుల వరకు సిద్ధం చేసి రూ.100-500 వరకు విక్రయిస్తూ మోసగిస్తున్నారు. కల్తీ విషయం తెలియక భక్తులు అధిక ధరలకు కొనేసి వెలిగిస్తున్నారుకళ్లుగప్పి ప్రవేశందీపాలు మహద్వారం నుంచి ప్రధాన ఆలయంలోకి అనుమతించడం లేదు. అయినా కొందరు చాకచక్యంగా తీసుకెళ్లి వెలిగించేస్తున్నారు. అయితే మహాప్రాకారంలోని ఆలయాల్లో కాశీ విశ్వనాథస్వామి, వీరభద్ర, రుణవిమోచన గణపతి, రంగుల గోపురాన్ని ఆనుకుని ఉన్న పురాతన మండపంలోనూ ఇబ్బడిముబ్బడిగా దీపాలు వెలిగిస్తున్నారు. ఇవన్నీ పురాణ ప్రాశస్త్యంగల ఆలయాలు. దీపాల పొగ ఆలయాలంతా చుట్టేయడంతో దర్శనార్థం వచ్చే భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. కార్తిక మాసం సందర్భంగా ముక్కంటి ఆలయం తరఫున కార్తిక దీపాలు వెలిగించుకునేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టినా పురాతన ఆలయాల్లో దీపాలు పెట్టడం ద్వారా ఆలయాల రూపురేఖలు మారుతున్నాయి. ఈ పరిస్థితులు నియంత్రించే దిశగా

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

రామ్ కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షా శిబిరం



(పరవాడ నవంబర్ 05, మనసులో మాట)

రామ్ కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ మరియు విశాఖ ఐ హాస్పిటల్ సహకారంతో, రెండు రోజుల పాటు (04.11.2025 నుండి 05.11.2025) ట్రక్కు డ్రైవర్ల కోసం ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించబడింది. ఈ రెండు రోజుల కార్యక్రమంలో మొత్తం 101 మంది ట్రక్కు డ్రైవర్ల కు కంటి పరీక్షలు నిర్వహించారువారిలో 23 మందికి కళ్ళద్దాలు అవసరమవగా, 8 మందిని మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు, ఈ కార్యక్రమంలో డా. సుమతి మరియు డా. రాము (ఆప్తమాలజిస్టులు) విశాఖ ఐ హాస్పిటల్ డాక్టర్స్ పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించారు,కంటి వైద్య శిబిరం ద్వారా ట్రక్కు డ్రైవర్లలో కంటి ఆరోగ్యం, రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో రామ్ కీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డా. కె. శ్రీకాంత్ డ్రైవర్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రైవర్స్ లో ఉన్న దృష్టిలోపం యాక్సిడెంట్లకు కారణమవుతాయని దీనిని నివారించాలనే ఉద్దేశంతో రామ్ కీ ఫౌండేషన్ ప్రత్యేకంగా




హెవీ వెహికల్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, రామ్ కీ ఫౌండేషన్ నిర్వహించిన ఈ కంటి పరీక్షల క్యాంపును సద్వినియోగపరుచుకొని దృష్టిలోపాన్ని సరిదిద్దుకోవాలని, కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయడమే కాకుండా అవసరమైన వారికి ఉచిత కళ్లద్దాలు అందజేస్తూ ఉచితంగా ఆపరేషన్ కూడా చేయుటకు నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఐ హాస్పిటల్ ప్రోగ్రాం మేనేజర్ సాయి కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగుల సేవలు ప్రశంసనీయం

**జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

అనకాపల్లి, నవంబర్ 5(మనసు లో మాట): మొంథా తుఫాన్ సమయంలో జిల్లాలో చేపట్టిన రక్షణ, పునరావాస చర్యలను సమర్థంగా నిర్వహించిన ఉద్యోగులను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ప్రశంసించారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ మొంథా తుఫాను ప్రభావం వల్ల ఏర్పడిన పరిస్థితుల్లో రెవెన్యూ శాఖ ఉద్యోగులు, అధికారులు అత్యంత కృషి చేశారని అభినందించారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల రక్షణే ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యం అని కలెక్టర్ తెలిపారు. ముమ్మందు కూడా తుఫాన్ వంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ముందస్తుగా సన్నద్ధతతో వ్యవహరించి, ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా తుఫాన్ రక్షణ చర్యల్లో విశేషంగా కృషి చేసిన ఉద్యోగులను కలెక్టర్ విజయ కృష్ణన్ సత్కరించారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగులు జిల్లా కలెక్టర్



విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి లను సత్కరించారు. రక్షణ చర్యల్లో కలెక్టర్ స్వయంగా ముందుండి మార్గనిర్దేశం చేయడం వల్లే సమర్థవంత మైన సమన్వయం సాధ్యమైందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి సుబ్బలక్ష్మి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల పనిచేసేవారికేఎక్కడ ఉన్న గుర్తింపు.

**పదవీ విరమణ ఉపాధ్యాయుడు ఎం.ఎస్ ప్రసాద్ .....**

ముంచింగి పుట్టు నవంబర్ 5, (మనసులో మాట)

అంకితభావంతో పనిచేసే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని అల్లూరి జిల్లా సర్వశిక్షాభియాన్ ఉద్యోగుల విభాగం సంయుక్త కార్యాచరణ సమితి అధ్యక్షుడు మండి అనిల్ కుమార్ అభిప్రాయ పడ్డారు.మంగళవారం రాత్రి ముంచింగి పుట్టు మండల పరిధిలో గల బాబుశాల పంచాయతీ మొండి గుమ్మ ఏం పి పి ఎస్ పాఠశాల(98డి ఎస్సీ) ఎంటిఎస్ ఉపాధ్యాయుడు ఎం.ఎస్ ప్రసాద్ పదవి విరమణ చేసిన సందర్భంగా సహచర ఉపాధ్యాయుల బృందందుస్సలువలుకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అనీల్ మాట్లాడుతూ ప్రసాద్ మాస్టర్ సేవలను కొనియాడారు.రెండున్నరేళ్లుగా వృత్తి పరంగా ఎటువంటి చెడ్డ పేరు లేకుండా విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసరని ఆయన



అన్నారు.ప్రభుత్వ ఉద్యోగి ప్రతి ఒక్కరు పదవి విరమణ చేయడం సహజంగా వస్తుందన్నారు. పదవి విరమణ చేసి తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపని ఆయన కోరారు. సహచర ఉపాధ్యాయ బృందం అనంతరం దుశ్శాలువతో కప్పి సత్కరించారు.వీడ్కోల సభకు పివి రమణ మాష్టారు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా అనిల్–ఈశ్వరమ్మ దంపతులు శాలువకప్పి చిరు కానుకను బహుకరించారు.అనంతరం ఎంటిఎస్ ఉపాధ్యాయుల బృందం తరుపున పూలమాలలు వేసి శాలువతో ఘనంగా వీడ్కోలు పలికారు.మరో ఉపాధ్యాయిని గ్లోరీ జ్ఞాపికను అందజేసారు.బి.వి రమణారావు,దొగ్గ ఈశ్వరరావు, కొల్లి అబద్ధం, శ్యాం,వరహానరసింహం, చంద్రశేఖర్ రెడ్డి,గెడ్డయ్య ఉపాధ్యాయులు హాజరయ్యారు.మాటామంతిగా ఒకరినొకరు తమ తనుభవాలను పంచుకుంటూ మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.శేష జీవితం ప్రశాంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలోఏం టీఎస్ ఉపాధ్యాయులు వి రమణ ఎస్ కనకరాజు సామ్సన్ రమ్య బి వి రామారావు తదితరులు పాల్గొన్నారు

# పేకాట రాయుళ్లు అరెస్ట్



ఎలమంచిలి నవంబర్ 5 మనసులో మాట

ఎలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పులపర్తి గ్రామ పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం తెలిసి రైడ్ చేయగా 8 మంది పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి 5,380 రూపాయలు నగదు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీరిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎలమంచిలి రూరల్ ఎస్సై అన్నారు.

## తొలిసారిగా హేమగిరి సత్యనారాయణ స్వామి గిరి ప్రదక్షణ...

అనకాపల్లి రూరల్ నవంబర్ 5 మనసులో మాట మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో సుమారు 200 ఏళ్లు చరిత్ర గాంచిన శ్రీ రమా సమేత శ్రీ శ్రీ శ్రీ సత్యనారాయణ స్వామి కొండ చుట్టూ ఐదు కిలోమీటర్లు గిరి ప్రదర్శన జరిగింది.శారద నగర్ మెయిన్ రోడ్ లో ఆలయం ప్రధాన ద్వారం దగ్గర నుండి గిరి ప్రదర్శన కోసం ఏర్పాటుచేసిన సత్యనారాయణ స్వామి వారి ఉత్సవమూర్తుల రథం ఆలయ చైర్మన్ అప్పికొండ గణేష్ ఈవో సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రారంభమైనదిఈ సందర్భంగా చైర్మన్ గణేష్, ధర్మకర్త పప్పల ఛాయాలత రామకృష్ణ , జనసేన నాయకులు జ్యోతుల గణేష్ తదితరులు మాట్లాడుతూఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఎంపీ సీఎం రమేష్, మాజీ ఎమ్మెల్యే పీల గోవింద సత్యనారాయణ, జనసేన అనకాపల్లి ఇంచార్జ్ రాంకీ సూచనలతో కూటమి నాయకుల సహాయ సహకారాలతో తొలిసారిగా స్వామి వారి గిరి ప్రదక్షణ ఏర్పాటు చేశామన్నారు. అయితే ఐదు కిలోమీటర్ల మేర సాగు ఈ గిరి ప్రదక్షణ ఇంత మంది భక్తుల సహాయ సహకారాలతో సాగుతుందని ఊహించలేదన్నారు.ఆ స్వామి కరుణాకటాక్షాల వలన సుమారు సాయంత్రానికి 5,000 మందికి పైగా ఈ గిరి ప్రదక్షణలో పాల్గొనే అవకాశం



ఉందన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు మొట్టమొదటిసారిగా అనకాపల్లిలో గిరి ప్రదక్షణ జరుగుతున్నందుకు మహిళా భక్తులు సంతోష్ వ్యక్తం చేశారు మోకాళ్ళపై కొండ ఎక్కుతూ ఒక మహిళా భక్తురాలు, గాజువాక నుండి వచ్చిన మరో మహిళ స్వామివారిని వేడుకోవడం వలన తనకు కవలలు జన్మించారని సంతోషం వ్యక్తపరిచారుఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పొలమరశెట్టి నూకరాజు, కుక్కల సత్యవతి, ముత్యాల అప్పారావు, కాదులూరి నాగు, వేప రాంబాబు, కప్పిరి స్వాతి తాతారావు, పంచదారల లలిత సంజీవి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఎన్డీఏ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సదస్సు



నర్సీపట్నం ,నవంబర్ 5 (మనసులో మాట)

ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, పరిశ్రమల ప్రైవేటీకరణ, తాత్కాలిక ఉద్యోగుల చట్టాల ఎగనామంపై ఏఐటియుసి రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నామని అనకాపల్లి జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు తెలిపారు. ఈ మేరకు నర్సీపట్నంలోని మార్కెట్ యార్డ్లో బుధవారం ముఠా కార్మికులతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించి ప్రచారం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ వేడుకల్లో సందర్భంగా సీపీఐ ఉత్తరాంధ్ర జిల్లాల ఆధ్వర్యంలో సంయుక్తంగా సదస్సును విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో ఈ నెల 15వ తేదీన 10 గంటలకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పగలే మహిళలకు రక్షణ లేని తరుణంలో రాత్రి వేళల్లో కూడా మహిళలను పనిలో పెట్టుకునే విధంగా చట్టాలు మార్పు తేవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. చిన్న పిల్లలను కూడా పనిలో పెట్టుకునే విధంగా చట్టాల్లో కొన్ని అంశాలు చేర్చడం ఆందోళనకరంగా ఉందన్నారు. 13 గంటల పాటు పనిచేసే విధంగా కార్మికుల ఆయుష్షుపై దెబ్బకొట్టే విధంగా చట్టాలు మార్పు తేవడం విచారకరమన్నారు. ఈ నేపథ్యంలో కార్మికుల హక్కులు కారరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సదస్సు నిర్వహించ తలపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు, సిపిఐ నాయకులు పోలిరెడ్డి తాతబ్బాయి, చౌదరి, ముఠా కార్మిక సంఘం నాయకులు అప్పలనాయుడు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి హనిచేసే వయ్యారి భామ మొక్కలను తొలగించండి

## పర్యావరణ పరిరక్షణ సంస్థ కన్వీనర్ డాక్టర్ ఎస్. నూకరాజు

అనకాపల్లి, నవంబర్ 5 (మనసులో మాట):

ఆరోగ్యానికి హనీ కల్గించే వయ్యారి భామ మొక్కలను తొలగించాలని భారత్ వికాస్ పరిషత్, పర్యావరణ పరిరక్షణ సంస్థ కన్వీనర్ డాక్టర్ శరగడం నూకరాజు అన్నారు. అనకాపల్లి రైతుభారతి ప్రాంగణంలో బుధవారం జిల్లా వయోవృద్ధుల సంఘం సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా డాక్టర్ నూకరాజు మాట్లాడుతూ అతి ప్రమాద కారమైన వయ్యారి భామ మొక్కలను గురించి అవగాహన కల్పించారు.

ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల ప్రతిచోట ఈమొక్కలు విపరీతంగా పెరిగి పోయి, ప్రజల వ్యాధి నిరోధక శక్తిని తగ్గించి, అనేక మంది శ్వాస కోస వ్యాధులకు గురవుతున్నారని డాక్టర్ నూకరాజు తెలియజేశారు. వయోవృద్ధుల సంక్షేమ సంఘ అధ్యక్షులు కాండ్రేగుల అప్పారావు (కెప్టెన్) అధ్యక్షతన జరిగిన ఈ సమవేశం లో ఆడారి అప్పారావు, ఎమ్.ఎన్.ఎస్. అప్పారావు, శ్రీరామ మూర్తి, జోగినాయుడు, దుర్గా ప్రసాద్, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.




# మునగపాక సీతారామ ఆలయానికి 10,000 విరాళం



మునగపాక, నవంబర్ 5, మనసులో మాట:మండలంలో గల మునగపాక సీతారాముల

**విరాళం అందజేస్తున్న దాతలు**

ఆలయానికి పెంటకోట మహాలక్ష్మి నాయుడు, మహాలక్ష్మి కుమారులు అయినటువంటి. పెంటకోట దేవకీ నాయుడు,పెంటకోట సత్యనారాయణసంతబయల సీతా శ్రీరాములు వారికి శ్రీరాముడికి జంజం చేయించుటకు పదివేల రూపాయలు విరాళం ఇచ్చారు వారికి వారి కుటుంబ సభ్యులకి ఆ శ్రీరామచంద్రుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని. మా కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని మూల సంగంఅధ్యక్షులు శరగడం జగన్ తెలిపారు

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



నర్సీపట్నం నవంబర్ 5 (మనసులో మాట )సిటీ క్లబ్ వద్ద, జిల్లా అంద త్వ నివారణ సంస్థ అనకాపల్లి వారి సౌజన్య తో, నర్సీపట్నం సిటీ క్లబ్ ఆధ్యర్యంలో ఉచిత కంటి వైద్యశిభిరం కార్యక్రమం చెయ్యడం జరిగింది, ఈ శిబిరం లో 152 మంది కంటి రోగులను పరీక్షలు చేయగా 42 మందికి కంటి ఆపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారుమరియు కంటి నరాలు చికిత్స కోసం 2, కంటి పై పొర చికిత్స కోసం 3,కంటి నీటి కాసుల చికిత్స కోసం 1,కంటి రెప్పల చికిత్స కోసం 1,మరియు చిన్నపిల్లల కంటి చికిత్స కోసం 1, వీరిని ప్రత్యేకంగా మా వద్ద ఉన్న స్పెషలిస్టులు (ప్రముఖ డాక్టర్లు) చే ఆసుపత్రిలో చికిత్స చేయుటకు ఈ శిబిరం నుండి మా వద్దకు రెఫర్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సిటీ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీ పల్లా దొరబాబు గారు, క్లబ్ సభ్యులు ,శంకర్ ఫౌండేషన్ డాక్టర్ దుర్గా భవాని గారు , శంకర్ ఫౌండేషన్ క్యాంపు మేనేజర్ ఎం అరుణ్ కుమార్, నర్సిగ్ స్టాఫ్ దీపిక మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దేదీప్యమైనకాంతులతో అత్యద్భుతంగా వెలిగిన కార్తీకజ్యోతి

పాయకరావుపేట నవంబర్ 5 మనసులో మాట.అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పెద్దిరాజుపాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ కాశీఅన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి శివాలయం ఆలయం కుడి వెనక భాగంలో ఉన్న హృదయ గిరి ( సూది కొండ ఊ పైన కాంగ్రెస్ పార్టీ స్టేట్ జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో వెలిగించిన కార్తీకజ్యోతి దేదీప్యమైన కాంతులతో అత్యద్భుతంగా వెలిగింది. ఈ కార్యక్రమానికి భాగస్వాములైన బాబా మహదేవ్ సురేష్ రాజు, సిద్దాబత్తుల సత్యనారాయణ, అడపా భాస్కర్, శివ అయ్యప్ప స్వాములు, కొర్ని నానియాదవ్ గ్రామ పెద్దలు సహకారంతో ఈకార్యక్రమం విజయవంతంగా జరిగినట్లు పెద్దిరాజుపాలెం గ్రామ ఆలయ కమిటీ ఈసందర్భంగా తెలియచేసారు.



## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైన నర్సీపట్నం విద్యార్థులు

నర్సీపట్నం, నవంబర్ 5, (మనసులో మాట) ఈనెల 7, 8, 9 తేదీల్లో కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు నర్సీపట్నం నుండి ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. నర్సీపట్నం బాలుర ఏపీ ఆర్ స్కూల్ నుండి రొంగలి వినయ్, ఆంబోతు లోకేష్, మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ నుండి ఏ చైతన్య, జి అర్జున, రిషి జూనియర్ కాలేజ్ నుండి సిహెచ్ ఆశిష్ రాజ్ లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరందరూ కర్నూలులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో అనకాపల్లి జిల్లా జట్టు తరఫున పాల్గొంటున్నారు. ఈనెల 2 న అనకాపల్లి జిల్లాలోని తుమ్మపాల క్రీడా మండలి మైదానంలో ఈ ఎంపికలు నిర్వహించారు. కాగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఐదుగురు క్రీడాకారులను పలువురు అభినందించారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
గురువారం 6 నవంబర్ 2025


# గజాలా హష్మి హైదరాబాద్ వాసి




**హైదరాబాద్,నవంబర్ 5 (మనసులో మాట):**

వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా డెమోక్రాట్ గజాలా హష్మీ విజయం సాధించారు. అమెరికా రాష్ట్రాల్లో ఈ పదవికి ఎన్నికైన తొలి ముస్లిం మహిళగా ఆమె సరికొత్త రికార్డు సృష్టించారు. హైదరాబాద్‌కు చెందిన గజాలా నాలుగేళ్ల ప్రాయంలో తన తల్లి, సోదరుడితో కలిసి అమెరికాలోని జార్జియాకు వెళ్లారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో పీహెచ్‌డీ పూర్తి చేసిన ఆమె తండ్రి ప్రసిద్ధ విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. చదువుల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తూ అనేక స్కాలర్‌షిప్పులు, ప్రోత్సాహకాలు అందుకున్న గజాలా.. జార్జియా సదరన్ విశ్వవిద్యాలయంలో బీఏ ఆనర్స్ చదివారు. అట్లాంటాలోని ఎమరి వర్సిటీ నుంచి సాహిత్యంలో పీహెచ్‌డీ చేశారు. అజహర్‌తో వివాహం అనంతరం గజాలా 1991లో రిచ్‌మండ్ ప్రాంతానికి మారారు. 30 ఏళ్ల పాటు ఆమె అక్కడే రేనాల్డ్స్ కమ్యూనిటీ కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. 2019లో ఆమె తొలిసారిగా అమెరికా ఎన్నికల్లో గెలుపొందారు. 2024లో ఆమె సెనేట్ విద్య, వైద్య కమిటీ ఛైర్‌పర్సన్‌గా డెమోక్రటిక్ పార్టీ తరపున ఎన్నికయ్యారు.

# బీజేపీలో త్వరలో బీఆర్ఎస్ విలీనం

**ఈ రెండు పార్టీలు ఒక్కటే అని రుజువైంది**

- గత పార్లమెంట్ ఎన్నికల్లో వీరి బంధం బయటపడింది
- మైనార్టీలకు కాంగ్రెస్ అండగా ఉంటుంది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,నవంబర్ 5 (మనసులో మాట):**

బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి మాజీ సీఎం కేసీఆర్ తాకట్టు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు ఎనిమిది చోట్ల డిపాజిట్ కూడా రాకపోవడానికి కుమ్మక్కు రాజకీయాలే కారణమని విమర్శించారు. బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఎంతోదూరం లేదన్నారు. ఈ మేరకు ఈ రెండు పార్టీలు ఒక్కటే అంటూ బీఆర్ఎస్ బీజేపీ లపై రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధామంత్రి నరేంద్రమోదీకి మద్దతు ఇస్తున్న కేసీఆర్ తెలంగాణకి అత్యంత ప్రమాదకరమని ఆక్షేపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కారు గుర్తుకు ఓటేస్తే కమలం గుర్తుకు వేసినట్లేనని ఆరోపించారు. జూబ్సీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం కలిశారు. ఈ క్రమంలో సీఎంతో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. అలాగే, తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలపై సానుకూలంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. వారి సమస్యలని వెంటనే పరిష్కరిస్తానని మాటిచ్చారు. భారత్ జోడో పాదయాత్ర ద్వారా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశంలోని మైనార్టీలకు ఒక భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేసీఆర్ ఒక వైపు ఉన్నారని.. రాహుల్ గాంధీ, తాను మరోవైపు నిలబడ్డామని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కేంద్రప్రభుత్వం ఎందుకు స్పందించలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ ఇప్పటి వరకు ఎందుకు అనుమతి ఇవ్వలేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రాజకీయ ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ కేసుల విషయంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులను ఎందుకు విచారణకు పిలవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అయ్యే పరిస్థితి ఉందని ఆరోపించారు. గతంలో కవితనే ఈ విషయాన్ని స్పష్టం చేసిందని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసేందుకు జూబ్లీహిల్స్‌ను ప్రయోగశాలగా చూస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ మంత్రివర్గంలో ఒక్క దళితుడే మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. తమ మంత్రివర్గంలో నలుగురు దళితులకు అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌కి అవకాశం ఇచ్చామని అన్నారు. అత్యంత నిరుపేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందించాలన్నదే తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీలని ఈడీ ఆఫీసుకు పిలిచి విచారణ చేశారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో జరిగిన భేటీకి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు లక్ష్మీకాంతరావు, శ్రీ గణెలిష్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, ఏఐసీసీ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు అనిల్ థామస్, తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే అభివృద్ధిపై చర్చిద్దాం

- ఎవరి హయాంలో ఏం చేశామో వివరిద్దాం
- సీఎం రేవంత్ రెడ్డి కేటీఆర్ సవాల్



**హైదరాబాద్,నవంబర్ 5 (మనసులో మాట):**

హైదరాబాద్ అభివృద్ధి పై తనతో చర్చకు రావాలని సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ సవాల్ విసిరారు. హైదరాబాద్ అభివృద్ధి ఎవరి హయాంలో ఏం జరిగిందో వివరిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ, సచివాలయం, గాంధీ భవన్ ఎక్కడైనా సరే.. రేవంత్‌తో చర్చకు రెడీ అని ఛాలెంజ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరాశ, నిస్పృహతో ఉన్నారని విమర్శించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి ఖాయమని రేవంత్‌కు అర్థమైందని సెటైర్లు గుప్పించారు. అందుకే తనపై రేవంత్‌రెడ్డి వ్యక్తిగత దూషణలకు దిగారని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తప్పదని భావించి.. రేవంత్‌రెడ్డి తనపై విమర్శలు చేస్తున్నారని ÷ర్ అయ్యారు. ఆయన కంటే గట్టిగా తాను మాట్లాడగలనని... రేవంత్‌రెడ్డికి సమాధానం చెప్పే సత్తా తనకు ఉందని స్పష్టం చేశారు. కానీ తమ అధినేత కేసీఆర్ సూచనల తోనే రేవంత్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు తాను దిగటం లేదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు చెప్పాలని కేసీఆర్ తనకు చెప్పారని పేర్కొన్నారు. తనను వ్యక్తిగతంగా విమర్శించిన.. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి రేవంత్‌రెడ్డిని తాను గౌరవిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్, జూబ్లీహిల్స్ అభివృద్ధిపై రేవంత్‌రెడ్డి చర్చకు రావాలని సవాల్ విసిరారు. హోంశాఖను పర్యవేక్షిస్తున్న రేవంత్‌రెడ్డి హయాంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఫైర్ అయ్యారు. హైదరాబాద్‌లో గన్, డ్రగ్ కల్చర్ పెరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్.. చెత్త సిటీ, క్రైం సిటీగా మారిందని విమర్శించారు. అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లు కేసీఆర్ హయాంలోనే నిర్మించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని ఫ్లై ఓవర్లు కట్టారో చెప్పాలని సవాల్ విసిరారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వంద లింకు రోడ్లు నిర్మించామని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రోడ్లపై ఉన్న ఒక గుంత కూడా ఎందుకు పూడ్చలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం అంటే కటింగ్ మాస్టర్ మాదిరిగా రేవంత్ వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ సిటీలో మళ్లీ తాగునీటి కష్టాలు తెచ్చింది కాంగ్రెస్ సర్కార్‌నేనని విమర్శించారు. చెత్త సమస్య పరిష్కారానికి స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమానికి తాము శ్రీకారం చుట్టామని నొక్కిచెప్పారు. మెట్రో నిర్మించిన ఎల్‌అండ్ టీని సీఎం రేవంత్‌రెడ్డి బెదిరించారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఫ్లైల ఓవర్లు, అండర్‌పాసులు నిర్మించామన్నారు. రేవంత్ ప్రభుత్వం కనీసం రోడ్లపై పడిన గుంతలనైనా పూడ్చిందా? అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేదెవరో ప్రజలందరికీ తెలుసునని, కాంగ్రెస్ హయాంలో మంచినీటి కష్టాలు మొదలయ్యాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా మార్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌ను మురికికూపంగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో పవర్ హాలీడేలు విధించేవారని, కేసీఆర్ పాలనలో24గంటలు నాణ్యమైన కరెంట్ అందించామన్నారు. కేసీఆర్ హయాంలో విద్యుత్ వెలుగులు నిండాయని, గ్రీన్ సిటీ ఆఫ్ ది వరల్డ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దామన్నారు. 16వేల నర్సరీలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేశామన్నారు. హెచ్‌సీయూలో జీవవైవిధ్యాన్ని నాశనం చేసిన ఘనత రేవంత్‌రెడ్డిదని అన్నారు. రేవంత్ బెదిరింపులకు ఎన్నో పరిశ్రమలు తరలిపోతున్నాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వాన్నంగా మారాయని విమర్శించారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి ఇక్కడ డ్రగ్స్ దందాను పట్టుకున్నారని, రూ.12వేల డ్రగ్స్ దొరికితే పట్టింపులేదా?.. తెలంగాణ ముఖ్యమంత్రి, పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి రిపోర్ట్‌ను ఇంటింటికీ పంపిస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.5,328 కోట్లు ఖర్చు చేశామని.. మెట్రోపై రూ.1,722 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. స్‌ఆర్‌డీపీ కింద రూ.333కోట్లతో షేక్‌పేట ఫ్లై ఓవర్‌ను నిర్మించామని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేశామన్నారు. ఎర్రగడ్డలో రూ.900 కోట్లతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించామన్నారు. వెయ్యి పడకలతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించింది వాస్తవం కాదా? అంటూ ప్రశ్నించారు. జీహెచ్ఎంసీ పరిధిలో లక్ష డబుల్ బెడ్‌రూంలు కట్టామని, రెహ్మత్‌నగర్‌లో కట్టిన 3600 డబుల్ బెడ్‌రూంలను పంపిణీ చేశామన్నారు. ప్రైవేట్ వాళ్లు కడితే ఒక్కో డబుల్ బెడ్‌రూంకు రూ.కోటి ఛార్జ్ చేసేవారన్నారు. ఆసరా పెన్షన్, కల్యాణలక్ష్మి కింద దాదాపు రూ.600 కోట్లు అందించామన్నారు. 106 మందికి దళితబంధు అందించామన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.87కోట్లు ఖర్చు చేశామని, రూ.17కోట్లతో ఫంక్షన్ హాలు నిర్మించినట్లు తెలిపారు. రూ.455 కోట్లతో పది సబ్‌స్టేషన్లను కట్టామని, జూబ్లీహిల్స్‌లో విద్యుత్ నిర్వహణ కోసం రూ.505కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఇంటింటికీ తాగునీరు ఇచ్చేందుకు రూ.30కోట్లు ఖర్చు చేశామన్న కేటీఆర్.. రూ.180కోట్లు మంచినీటి కోసం ఖర్చు చేసినట్లు చెప్పుకొచ్చారు. పార్కుల నిర్వహణకు రూ.20కోట్లు, డీఆర్ఎఫ్ పెట్టి ప్రజలకు సహాయక చర్యలు అందించామన్నారు. బీఆర్ఎస్ పాలనలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 34 అవార్డులు వచ్చాయని.. రేవంత్ పాలనలో ఎన్ని వచ్చాయని ప్రశ్నించారు. ప్రజలే న్యాయనిర్ణేతలని.. జూబ్లీహిల్స్‌లో సరైన జవాబిస్తారన్నారు.

## బీజేపీ ఎంపీ నగేశ్
# ఇంటి ముట్టడి

- పత్తికొనుగోళ్లలో సీసీఐ నిబంధనలకు నిరసనగా ముట్టడించిన బీఆర్ఎస్



**ఆదిలాబాద్, నవంబర్ 5 (మనసులో మాట):**

పత్తి కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ వైఖరిని నిరసిస్తూ బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన బీజేపీ ఎంపీ నగేష్ ఇంటి ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతలకు దారితీసింది. మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎంపీ నగేశ్ ఇంటి ముందు బైఠాయించారు. పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అక్కడి నుంచి తొలగించే ప్రయత్నం చేయడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఆందోళనకు దిగిన మాజీ మంత్రి తోపాటు బీఆర్ఎస్ నాయకులు పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ.. సీసీఐ తేమ పేరిట పత్తి కొనుగోళ్లను నిరాకరిస్తూ రైతులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. తేమతో సంబంధం లేకుండా సీసీఐ పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్షాలకు కారణంగా రైతులు పత్తి పంటను నష్టపోగా సీసీఐ పరిమితులు విధించడం సరికాదని అన్నారు. ఎకరాకు 7 క్వింటాళ్ల కాకుండా 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న పత్తికి సుంకం తగ్గించి కేంద్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని తీవ్రంగా ఖండించారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్
# సంచలన నిర్ణయం

- ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ స్కూల్ పిల్లలకు అండ
- టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించాలని నిర్ణయం
- ఆయా జిల్లా కలెక్టర్లకు లేఖ ద్వారా వెల్లడి



**కరీంనగర్, నవంబర్ 5 (మనసులో మాట):**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ కేంద్రమంత్రి బండి సంజయ్ శుభవార్త అందించారు. ఈ ఏడాది టెన్త్ ఎగ్జామ్ ఫీజును పూర్తిగా చెల్లించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముందుకొచ్చారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు కేంద్ర మంత్రి లేఖ రాశారు. అధికార వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 12,292 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి చదువుకుంటున్నారు. వీరిలో కరీంనగర్ జిల్లాలో 4,847, సిరిసిల్ల జిల్లాలో 4059, సిద్దిపేట జిల్లాలో 1118, జగిత్యాల జిల్లాలో 1135, హన్మకొండ జిల్లాలో 1133 మంది విద్యార్థులున్నారు. వీరందరికీ పరీక్ష ఫీజు చెల్లించాలంటే రూ.15 లక్షలకుపైగా ఖర్చవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా దారిద్య్ర రేఖకు దిగువన ఉన్నవారే. వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి బతికేటోళ్లు. పిల్లలకు పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించుకున్నారు. ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారు. వాస్తవానికి బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులతోపాటు సరస్వతి శిశు మందిరాల్లో చదువుకునే విద్యార్థులుసహా దాదాపు 20 వేల మందికి 'మోడీ గిఫ్ట్' పేరుతో బ్రాండెడ్ సైకిళ్లను పంపిణీ చేశారు. అతి త్వరలోనే సర్కారీ స్కూళ్లలో 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేస్తామని ప్రకటించారు. అట్లాగే వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే 'మోడీ కిట్స్' పేరుతో విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, జామెట్రీ బాక్స్, పెన్ను, పెన్సిళ్లు, స్టీల్ వాటర్ బాటిల్ ను పంపిణీ చేయబోతున్నారు.

## భూపాలపల్లి జిల్లాలో
# భారీ సుడిగాలులు

**గాలుల బీభత్సానికి నేలకొరిగిన పంటలు**



**జయశంకర్ భూపాలపల్లి,నవంబర్5(మనసులో మాట):**

జిల్లాలో భారీ సుడిగాలులు బీభత్సం సృష్టించాయి. పలిమెల మండలంలోని లెంకలగడ్డలో గోదావరి పరివాహక అటవీ ప్రాంతంలో సుడిగాలుల ఏర్పడడంతో భారీగా చెట్లు ,మిర్చి, పత్తి పంటలు నెలకొరిగాయి. గత సంవత్సరం సెప్టెంబర్ నుండి ఇప్పటి వరకు మూడు సార్లు ప్రకృతి విలయతాండవం చేయడం సంచలనంగా మారింది. అయితే గత సంవత్సరం సెప్టెంబర్, డిసెంబర్ నెలల్లో ములుగు జిల్లా మేడారం అటవీ ప్రాంతంలో బీభత్సం చోటు చేసుకోగా తాజాగా లెంకలగడ్డ అటవీ ప్రాంతంలో ప్రళయం సంభవించడం గమనార్హం. మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల మధ్య ఏర్పడిన వాటర్ స్పౌట్ ఉత్తర దిశ నుండి దక్షిణం వైపు ప్రయాణం చేసింది.దాదాపు 60 మీటర్ల వెడల్పుతో 3 కిలో మీటర్ల పొడవున సుడిగాలులు బీభత్సం సృష్టించాయి. అయితే లెంకలగడ్డ అటవీ ప్రాంతంలో వచ్చిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల కొంతమంది రైతులు ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు. వ్యవసాయ అవసరాల కోసం మోటార్లను తరలిస్తున్న ఎద్దుల బండి కూడా సుడిగాలుల ఉధృతికి కొట్టుకపోయింది. దీంతో ఎడ్ల బండిలో తీసుకెల్తున్న వ్యవసాయ పనిముట్లన్ని తునాతునకలు అయ్యాయి.. వ్యవసాయ పనుల్లో నిమగ్నం అయిన కొంతమంది రైతులు వాటర్ స్పౌట్ కారణంగా పలుమార్లు గాల్లోకి లేవగా గురత్వాకర్షణ శక్తి వల్ల తిరిగి నేలపై పడిపోయారు. ఇక్కడే ఉన్నట్టయితే ప్రాణాలు పోయేలా ఉందని గమనించిన రైతులు రాత్రి వరకూ ఇండ్లకు చేరుకుని భిక్కుభిక్కుమంటూ కాలం వెల్లదీశారు. లెంకలగడ్డ అటవీ ప్రాంతంలో సంభవించిన వాటర్ స్పౌట్ ప్రభావంతో సుమారు 200 చిన్న,పెద్ద చెట్లు నేలకొరిగాయని తెలిపారు. లెంకలగడ్డ అటవీ ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న వ్యవసాయ భూముల్లోని 10 ఎకరాల్లో మిర్చి, పత్తి పంటలు కూడా నాశనం అయ్యాయి. తాము నష్టపోయామని , ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు

## ఇంటింటి ప్రచారంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 5 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఏం చేస్తుందో చెప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ఏం చెప్పారో..ఏం జరిగిందో ప్రజలకు తెలిసిపోయిందని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్‌గూడ డివిజన్ వెంకటగిరిలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమకు, భారత రాష్ట్ర సమితికి మధ్య ఎలాంటి అవగాహనా ఒప్పందం జరగలేదని తేల్చిచెప్పారు. కేసీఆర్ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పనిచేశారని.. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి మధ్యనే అవగాహన కుదిరిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంతో పాటు జూబ్లీహిల్స్‌లోనూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు.

# టీపీసీసీ ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా కాచే శశిభూషణ్

**మంథని, నవంబర్ 5 (మనసులో మాట):**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎలక్షన్ కోఆర్డినేషన్ సభ్యుడిగా మంథని పట్టణానికి చెందిన శశి భూషణ్ కాచేను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీని అఖిల భారత కాంగ్రెస్ కమిటి తెలంగాణ ఇన్చార్జి జనరల్ సెక్రెటరీ కమారి మీనాక్షి నటరాజ్ అనుమతితో 13 సభ్యులతో పిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ నియామకపు ఉత్తర్వు జారీ చేసారు. ఈ కమిటీలో మరోసారి కాచేశశిభూషణ్ కు చోటు దక్కింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి ఈ కమిటీలు నా పేరు సిఫార్సు చేసిన ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, ఛైర్మన్ పి. రాజేష్ కుమార్, నియమించిన పిసిసి అధ్యక్షులు బి.మహేశ్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు. కాచే శశిభూషణ్ నియామకం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు

## మండిపడ్డ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్

**హైదరాబాద్,నవంబర్ 5 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా తనపై బీఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు చేస్తోందని కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు తనపై తప్పుడు నిందలు వేస్తూ, అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ప్రజలు దొంగ సర్వేలను నమ్మరని పేర్కొన్నారు. ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉన్నానని, గతంలో ఓటమి చెందినా ప్రజలతో మమేకం అయ్యానని నవీన్ యాదవ్ మాట్లాడారు. తాను చదువుకున్న వ్యక్తినని, ప్రజల కోసం నిజాయితీగా పని చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. గతంలో తమ గల్లీకి ఎమ్మెల్యే కూడా రాలేదని, ఇప్పుడు సీఎం వస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తనను కుడి భుజంగా భావించడం తమ అదృష్టమని ఆయన పేర్కొన్నారు. తన తండ్రి గతంలో కేసీఆర్‌కు సహాయం చేశారన్న నవీన్ యాదవ్, కేసీఆర్ తమ ఇంటికి వచ్చి సహాయం అడిగారని, శత్రువు ఇంటికి వచ్చినా సహాయం చేస్తామని నవీన్ యాదవ్ అన్నారు. 2018లో తనకు అవకాశం ఇవ్వకుండా బీఆర్ఎస్ అడ్డుకుందని ఆయన విమర్శించారు. తనపై వస్తున్న విమర్శలను పట్టించుకోనని, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఆధారంగా ఓట్లు అడగాలని ఆయన సూచించారు.

# విద్యార్థుల కుటుంబాన్ని ఆదుకుంటాం

## పరిహారం చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే

**వికారాబాద్, నవంబర్ 5 (మనసులో మాట):**

బస్సు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు. త్వరలోనే బాధితులతో సిఎం రేవంత్‌ను కలిసి చర్చిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.7 లక్షల చొప్పున మొత్తం రూ. 42 లక్షలు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ వారి గ్రామాలకు వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. చేవెళ్ల మండలం మీర్జాపూర్ వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే చెక్కులను అందించారు. యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన కురుగుంట లక్ష్మి, బందెప్ప దంపతులు, లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన విద్యార్థిని అఖిలారెడ్డి, పేర్ కంపల్లి గ్రామానికి చెందిన సాయి ప్రియ, నందిని, తనూష ప్రమాదంలో మరణించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హాజీపూర్ గ్రామానికి చెందిన కురుగుంట బందప్ప, లక్ష్మి దంపతులు అక్కడికక్కడే మరణించారు. వాళ్ల పిల్లలు శివలీల, భవానీ అనాథలు కావడంతో వారికి తన సొంత డబ్బులతో ఇల్లు కట్టిస్తానని, వారి పూర్తి బాధ్యతను ప్రభుత్వమే చూసుకుంటుందన్నారు. త్వరలోనే వారిని సీఎం రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్తానని చెప్పారు. లక్ష్మీనారాయణపూర్, పేరుకంపల్లిలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ఆర్థిక సహాయం చేయడంతో పాటు, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత ఉన్నారు.

# వేలాది పేద ప్రజలకు ఇళ్లపట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

## సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి

**పటాన్ చెరు, నవంబర్ 5 (మనసులో మాట):**

వేలాదిమంది పేద ప్రజలకు జిల్లా పట్టాలు పంచిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని సంగారెడ్డి జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం అన్నానగర్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, డా. పులి అనిల్‌కుమార్ లతో కలసి ప్రచారాన్ని సంగారెడ్డి జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కోల్కూరి నర్సింహారెడ్డి నడిపించారు. ఈ సందర్భంగా కోల్కూరి నర్సింహారెడ్డి మాట్లాడుతూ, "వేలాది మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది" అని అన్నారు. బూత్ నంబర్లు 350, 348ల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించామని తెలిపారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతో నియోజకవర్గం అభివృద్ధి కొత్త దశలోకి అడుగుపెడుతుందని నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విక్రమ్ గౌడ్, భూషణ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం నవీన్‌కే ఓటు వేయాలి

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు

**జూబ్లీహిల్స్, నవంబర్ 5 (మనసులో మాట):**



జూబ్లీహిల్స్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం యూసుఫ్‌గూడ ఎల్.ఎన్.నగర్‌లో దళిత నాయకులతో కలిసి మంత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, తమది దొరల సర్కారు కాదని, ప్రజల సంక్షేమానికి అంకితమైన ప్రజా ప్రభుత్వం అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రతి వర్గం, ప్రతి కుటుంబం అభివృద్ధి ఫలాలను పొందుతోందని తెలిపారు. గతంలో మూడుసార్లు బీజేపీని, రెండుసార్లు బీఆర్ఎస్‌ను గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలు, ఒక్కసారి ఆలోచించాలన్నారు. పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, మున్సిపల్ శాఖామంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ముఖ్యంగా మురికివాడల (స్లమ్) ప్రాంతాల పరిస్థితి ఎంత దారుణంగా మారిందో ప్రజలే సాక్ష్యం అన్నారు. ఇప్పుడా పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే ఏమి చేస్తుందని మీరే ప్రశ్నించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండూ కలిసి కాంగ్రెస్‌ను అడ్డుకోవడానికి కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించిన మంత్రి, ఈ ఎన్నికలలో ఓటు అడిగే నైతిక హక్కు వారికి లేదన్నారు. ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

### అభివృద్ధికి కేరాఫ్ జూబ్లీహిల్స్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జూబ్లీహిల్స్ లో ఇప్పటివరకు దాదాపు రూ.400 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి వివరించారు. పేదల స్వప్నం అయిన 'ఇందిరమ్మ ఇల్లు' పథకాన్ని వేగవంతం చేశామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ నియోజకవర్గానికి అధికంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించారని గుర్తుచేశారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించే దిశగా చర్యలు జరుగుతున్నాయని హామీ ఇచ్చారు. మహిళల స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి, వారికి ఆర్థిక స్వావలంబనను కల్పిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అనుభవించిన అవినీతి, అహంకారం ఇక మళ్లీ తిరిగి రావని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం, నిబద్ధత, అభివృద్ధి అనే మూడు స్తంభాలపై నిలుస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. "జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలే న్యాయనిర్ణేతలు. అభివృద్ధికి ఓటేయండి – విధ్వంసానికి కాదు. నవీన్ యాదవ్ విజయం అంటే ప్రజల గెలుపు" అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉద్ఘాటించారు.

# నవీన్ యాదవ్ గెలుపు నల్లేరుపై నడకే

- ఎమ్మెల్యే కవ్వంపల్లి ధీమా



**జూబ్లీహిల్స్, నవంబర్ 5 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన తిమ్మాపూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు నల్లేరుపై నడకేనని పేర్కొన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారని విమర్శించారు. దోచుకో,దాచుకో చందంగా పాలన సాగించి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. పదేళ్లలో పొందని సంక్షేమ ఫలాలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పొందుతున్నారని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. ముఖ్యంగా ముస్లింలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ముస్లింలకు సంబంధించిన పాఠశాలను అనేకం మూత వేసిందని, ప్రవేశాల్లోనూ కోత విధించిందన్నారు. ముస్లింలకు రిజర్వేషన్ల పేరట వారిని నయవంచనకు గురిచేసిందన్నారు. ఎన్నికల సమయంలో ముస్లింలపై ప్రేమ ఒలకబోసిన అప్పటి బీఆర్ఎస్ పాలకులు ఒక్క ముస్లింని కూడా రాజ్యసభకు ఎందుకు పంపించలేదని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ సాగించే ప్రచారాలను నమ్మి మరోసారి మోసపోవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 11న జరిగే ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎల్ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు సిరిగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, గోగూరి నర్సింహా రెడ్డి, కొత్త తిరుపతి రెడ్డి, బుధారపు శ్రీనివాస్, సిరిగినేని కొండాల్ రావు, గంకిడి లక్ష్మారెడ్డి, బి.కొండయ్య గౌడ్, చింతల లక్ష్మా రెడ్డి, పోలు రాము, పోతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు ప్రాధాన్యం

- అజారుద్దీన్‌కు మంత్రి పదవి దక్కడమే ఇందుకు నిదర్శనం
- డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్

**కరీంనగర్, నవంబర్ 5 (మనసులో మాట):**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ అన్నారపు. నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్‌ను బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఆయన స్వగృహంలో సిరాజ్ హుస్సేన్ కలిశారు. అజారుద్దీన్‌కు ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిరాజ్ హుస్సేన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మైనార్టీల పక్షపాతిగా వ్యవహరిస్తోందనడానికి నిదర్శనమే ప్రముఖ మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి లభించడమని ఆయన స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్‌లో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి, హైదరాబాద్ వాసిగా తెలంగాణ రాష్ట్రానికి ఎంతో పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన ఘనత అజారుద్దీన్‌కు దక్కుతుందని సిరాజ్ హుస్సేన్ పేర్కొన్నారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా అజారుద్దీన్ నియమితులు కావడంతో మైనార్టీలకు ఇంకా మరింత అండా దండా లభించినట్లయిందన్నారు. మైనార్టీలు అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి పథంలో పయనిస్తారని, ఆ విధంగా మంత్రి అజారుద్దీన్ ఈ మైనార్టీ శాఖను దేశంలోనే మంచి శాఖగా నిలబెడతారని తనకు గట్టి నమ్మకం ఉందని సిరాజ్ హుస్సేన్ ధీమా వ్యక్తం చేశారు. అజారుద్దీన్ ఒక మంచి ప్రణాళికతో మైనార్టీ శాఖను ముందుకు తీసుకెళ్తారని, మంచి పేరు ప్రఖ్యాతులు సాధిస్తారని సిరాజ్ హుస్సేన్ పేర్కొన్నారు.

### బీఆర్ఎస్ ఆరోపణలపై మండిపాటు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను సిరాజ్ హుస్సేన్ తీవ్రంగా ఖండించారు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోతున్నామనే భయంతోనే బీఆర్ఎస్ నేతలు అవాకులు చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. నీచమైన ఆరోపణలు చేయడంలో బీఆర్ఎస్ నేతలు ముందుంటారని, జూబ్లీహిల్స్‌లో ఓడిపోతామనే ఫ్రస్ట్రేషన్‌లో ఏం మాట్లాడుతున్నారో వారికి అర్థం కావడం లేదన్నారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌కు ఆదరణ కరువైందని, ఓటర్లు కూడా వారి అభ్యర్థికి దూరంగా ఉంటున్నారని, ప్రజల నుంచి స్పందన కరువైందని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు అజారుద్దీన్‌పై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించిన సిరాజ్ హుస్సేన్, ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని వారికి సూచించారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ బెదిరింపులు

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**హైదరాబాద్,నవంబర్ 5 (మనసులో మాట):**




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి బెదిరింపులకు పాల్పడుతున్నాడని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి మద్దతుతోనే ఆయన బెదిరింపులకు దిగుతున్నారని మండిపడ్డారు. ఈ బెదిరింపులు దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో శాంతి భద్రతలు క్షీణించాయని విమర్శించారు. పట్టపగలే హత్యలు, దోపిడీలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌లో చిన్న అవాంఛనీయ ఘటన జరగలేదని తెలిపారు. హైదరాబాద్‌లో బతుకుతున్న ప్రతి ఒక్కరూ హైదరాబాదీయులే అని.. వాళ్ల కాలికి ముళ్లు గుచ్చుకుంటే.. నా పంటితో తీస్తానని కేసీఆర్ సీఎం హోదాలో అన్నారని గుర్తుచేశారు. శాంతి భద్రతలు కఠినంగా అమలుచేశారని తెలిపారు. దీనివల్ల హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఐటీ రంగం విస్తరించిందని అన్నారు. కేసీఆర్ పాలనలో పారిశ్రామికరంగం, రియల్ ఎస్టేట్ రంగం పెరిగిందని తెలిపారు. కేసీఆర్ పాలనలో పెట్టుబడులకు తెలంగాణ గేట్‌వే ఆఫ్ ఇండియాగా ఉంటే.. కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ గన్ కల్చర్‌కు అడ్డగా మారిందని బాల్క సుమన్ విమర్శించారు. జూబ్లీహిల్స్ అనేది సంగమం లాంటి నియోజకవర్గమని బాల్క సుమన్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రవర్తన ఎలా ఉందో ఆలోచించుకోవాలని సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. హైదరాబాద్ ప్రగతి తెలంగాణ పురోగతికి దోహదపడిందని అన్నారు. హైదరరాబాద్ లో ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేసినందుకు .. 2018లో అత్యధిక సీట్లు వచ్చాయని తెలిపారు. రెండు సందర్భా ల్లో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మేయర్, డిప్యూటీ మేయర్ బీఆర్ఎస్ కైవసం చేసుకుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో తిరోగమన దిశగా కొనసాగుతోందని బాల్క సుమన్ విమర్శించారు. వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని అన్నారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతుంటే మంత్రి, ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో తిరగడం లేదని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు అన్నారని.. ఒక్క గ్యారంటీ కూడా అమలుకు నోచుకోలేదని తెలిపారు. రైతు డిక్లరేషన్ అన్నారని.. రైతులకు ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. నిరుద్యోగులపై లాఠీచార్జ్ చేశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. మంత్రివర్గం మొత్తం జూబ్లీహిల్స్‌లో దిగారని.. జూబ్లీహిల్స్‌ను రణరంగంగా మార్చేశారని అన్నారు. ఆడబిడ్డ కన్నీళ్లపై డ్రామా అని మంత్రులు మాట్లాడుతున్నారని.. గోపీనాథ్ కూతుళ్ల ప్రచారం చేస్తే వాళ్లపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.

# ఆర్‌యూబీ, ఆర్‌ఓబీ పనులు వేగవంతం చేయండి

- జిల్లా కలెక్టర్ రాజార్షి షా



**ఆదిలాబాద్, నవంబర్ 5 (మనసులోమాట):**

ఆదిలాబాద్ పట్టణంలో కొనసాగుతున్న రైల్వే అండర్ బ్రిడ్జి, ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు పాయల శంకర్‌తో కలిసి రైల్వే, రహదారులు, భవనాలు, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలోని రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఆర్ యూబీ, ఆర్‌ఓబీ ప్రాజెక్టులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో సుమారు రూ.94 కోట్ల వ్యయంతో ఈ రెండు ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. భూసేకరణ, సాంకేతిక అనుమతులు తుది దశలో ఉన్నాయని వెల్లడించారు. డిసెంబర్‌లో పనులు ప్రారంభించి 2026 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, రైల్వే అధికారులు మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖలతో సమన్వయం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. శాసనసభ్యులు పాయల శంకర్ మాట్లాడుతూ, సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రైల్వే బ్రిడ్జి నిర్మాణాలు ఇప్పుడు సాకారమవుతున్నాయని తెలిపారు. మొత్తం రూ.94 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు పూర్తికానుందని పేర్కొన్నారు. డిసెంబర్‌లో పనులు ప్రారంభమవుతాయని, అవసరమైన భూసేకరణకు కూడా కేంద్రం నుంచే నిధులు అందనున్నాయని వివరించారు. రైతులు, విద్యార్థులు, రోగులు, సాధారణ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయని తెలిపారు. ప్రాజెక్టు పూర్తయితే పట్టణం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలో మొదటిసారిగా పూర్తిగా కేంద్ర బడ్జెట్‌తో ఈ తరహా ప్రాజెక్టు నిర్మించబడటం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రైల్వే సీనియర్ ఇంజనీర్ సాంబశివరావు, ఆర్ అండ్ బి అధికారులు నర్సయ్య, రాజేశ్వర్, వెంకట వేణు, ప్రవీణ్ కుమార్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలందించాలి



**ఆదిలాబాద్, నవంబర్ 5 (మనసులో మాట):**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులు ఆదేశించారు. ఈ మేరకు ఆయన బుధవారం క్యాంపు కార్యాలయంలో ఆరోగ్య శాఖ, వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణాలతో పాటు గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉట్నూర్, బోథ్, బేల, గాదిగూడ వంటి దూర ప్రాంతాల మహిళలు, ముఖ్యంగా గర్భిణీలు మెరుగైన వైద్యసేవల కోసం రిమ్స్ ఆసుపత్రికి తరలించే సౌకర్యం కల్పించాలని సూచించారు. జిల్లాలో ఐరన్ లోప అనీమియాతో బాధపడుతున్న మహిళలకు ప్రత్యేక వైద్యపరీక్షలు, చికిత్సలు అందించాలని సూచిస్తూ, ఈ కార్యక్రమంపై ఆశా, ఏఎన్‌ఎమ్, అంగన్‌వాడీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో నమోదైన నవజాత శిశు మరణాలపై సమగ్ర విశ్లేషణ జరపాలని ఆయన సూచించారు. తల్లుల పోషకాహారం లోపం, గర్భధారణ సమయంలో అవసరమైన వైద్యపరీక్షలు చేయించుకోకపోవడం, ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు సమయానికి చికిత్స అందకపోవడం వంటి కారణాల వల్ల తక్కువ బరువుతో పుట్టిన శిశువుల సంఖ్య పెరుగుతోందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించిన కలెక్టర్, ప్రతి పీహెచ్‌సీ, సబ్‌సెంటర్ స్థాయిలో తల్లుల ఆరోగ్య స్థితి, హీమోగ్లోబిన్ స్థాయిలు, ఆహారపు అలవాట్లు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ వాడకం, పోషకాహార పంపిణీ వంటి అంశాలను సమీక్షించి హై రిస్క్ కేసుల జాబితా సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి గర్భిణీ తల్లిని గుర్తించి, సమయానికి వైద్యపరీక్షలు చేయించుకోవడం, సరైన పోషకాహారం అందించడం వంటి విషయాల్లో సిబ్బంది చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. రాథోడ్ నరేందర్, రిమ్స్ డైరెక్టర్ డా. జైసింగ్ రాథోడ్, వైద్యులు అనంత్ రావు, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు

- మంథని ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న



**మంథని, నవంబర్ 5 (మనసులో మాట):**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లను చేపడతామని మంథని ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న అన్నారు. బుధవారం మంథని ఏఎంసీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఎక్లాస్‌పూర్ సెంటర్‌ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ, రైతుల ఇబ్బందులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోనే వ్యవసాయ మార్కెట్ యార్డును నిర్మించిందని, దీనిని ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రారంభోత్సవానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు ఏఎంసీ, ఎక్లాస్‌పూర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించుకోవడం జరిగిందని వివరించారు.

**ప్రతి ధాన్యంగింజనూ కొనుగోలు చేస్తాం**

వర్షాలకు ధాన్యం తడిసినప్పటికీ రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని కొత్త శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. హమాలి సమస్య అయినా, ఇతర సమస్య అయినా ఏ సమస్య వచ్చినా సింగిల్ విండో, ఏఎంసీ పాలకవర్గం, సంఘ సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తామని అన్నారు. ధాన్యం విక్రయించిన వెంటనే రైతులకు చెల్లింపులు జరుపుతామని తెలిపారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా శ్రీధర్ బాబు మేనిఫెస్టోలో పెట్టిన విధంగానే కాంగ్రెస్ అధికారంలోకి రావడం తోనే సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లింపు జరిగిందని గుర్తు చేశారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ పొందాలని కోరారు. రైతులు సుభిక్షంగా ఉండాలని తపన పడే నాయకుడు తమ శ్రీధర్ బాబు అని కొనియాడారు. కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, పలువురు డైరెక్టర్లు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు ముస్కుల ప్రశాంత్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు, టీజీఈఆర్‌సీ సలహాదారు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎలక్షన్ కోఆర్డినేషన్ సభ్యుడు శశిభూషణ్ కాచే, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాచలం 5 గ్రామాలను తెలంగాణలో కలపాలి

- కేంద్ర హోంమంత్రి, ఇరు రాష్ట్రాల సీఎంలకు మంత్రి తుమ్మల లేఖ
- ఏపీలో జిల్లాల పునర్విభజన నేపథ్యంలో కీలకాంశం ప్రస్తావన
- పరిపాలనా సమస్యలు, రామయ్య భూముల చిక్కులు వివరణ



**హైదరాబాద్, నవంబర్ 5 (మనసులో మాట):**

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన జరుగుతున్న నేపథ్యంలో, భద్రాచలం పట్టణాన్ని ఆనుకుని ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణ రాష్ట్రంలో కలపాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం నాడు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి లకు కీలక లేఖ రాశారు. పునర్విభజన చట్టంలోని ఉభయ రాష్ట్రాల చర్చల సందర్భంగా ఈ అంశాన్ని సానుకూలంగా చర్చించి, తెలుగు ప్రజల ముఖ్యంగా భద్రాద్రి, ఈ ఐదు గ్రామాల ప్రజల తీరని వేదనలు తీర్చేలా ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

**ఐదు గ్రామాల సమస్య**

మంత్రి తుమ్మల లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం.. 2014 రాష్ట్ర విభజన సమయంలో భద్రాచలం పట్టణం తెలంగాణలోకి వచ్చినప్పటికీ, దాని చుట్టుపక్కల ఉన్న యాటపాక, కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం, గుండాల పంచాయతీలను మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. దీని ఫలితంగా భద్రాద్రి రాముడు తెలంగాణలో, శ్రీరాముడి భూములు ఆంధ్రాలో ఉండే విచిత్ర పరిస్థితి ఏర్పడింది.

**గిరిజనుల కష్టాలు, పరిపాలనా సమస్యలు**

ఈ గ్రామాల ప్రజలు, ముఖ్యంగా ఆదివాసీ కుటుంబాలు, ఆరోగ్యం, విద్య, రవాణా వంటి ప్రాథమిక అవసరాల కోసం సహజంగానే భద్రాచలం పట్టణంపై ఆధారపడుతున్నారు. అయితే రాష్ట్ర సరిహద్దు మార్పుతో ప్రతి చిన్న పనికీ అంతర్రాష్ట్ర తనిఖీలు, వైద్య అత్యవసరాల్లో ఆలస్యం, పాఠశాలలు, హాస్టళ్లకు చేరడంలో ఇబ్బందులు, అభివృద్ధి పనుల్లో అధికార పరిధి గందరగోళం వంటివి ప్రజలను తీవ్రంగా వేధిస్తున్నాయని మంత్రి తుమ్మల వెల్లడించారు. భద్రాచలం పట్టణంలో డంపింగ్ యార్డ్‌కు సైతం స్థలం లేని దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**దేవస్థానం, శాంతిభద్రతల చిక్కులు**

ప్రసిద్ధ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం తెలంగాణలో ఉండగా, దానికి అనుబంధ ఆలయ ఆస్తులు, భూములు ముఖ్యంగా పురుషోత్తపట్నంలో ఆంధ్రప్రదేశ్ లో ఉండటం వల్ల రికార్డులు, పరిపాలన, అభివృద్ధి ప్రణాళికల్లో తీవ్ర చిక్కులు ఎదు–రవుతున్నాయని తుమ్మల పేర్కొన్నారు. అంతేకాక, ఈ మండలాలు ఎల్‌డబ్ల్యూఈ సున్నిత ప్రాంతాలు కావడంతో శాంతిభద్రతల సమన్వయంలో రెండు రాష్ట్రాలకు సవాళ్లు పెరిగాయని, పరిపాలనా సులభతరం కోసం ఈ ప్రాంతం ఒకే రాష్ట్రానికి చెందడం ఉత్తమమని అభిప్రాయపడ్డారు.

**ప్రజల దశాబ్దాల ఆకాంక్ష**

ఈ గ్రామాలను తెలంగాణలో కలపాలని గత పదేళ్లుగా గిరిజన సమాజం, ప్రజా సంఘాలు, స్థానిక గ్రామ సభల నుంచి తరచూ అభ్యర్థనలు వస్తూనే ఉన్నాయని, ఇది రాజకీయ కోణం కాదని, పూర్తిగా ప్రజల మనోభావాలు, పరిపాలనా ప్రయోజనాలపై ఆధారపడిన డిమాండ్ అని మంత్రి తుమ్మల లేఖలో స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న జిల్లా సరిహద్దుల పునర్విభజన ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని, ఈ ఐదు గ్రామాలనుొెలంగాణకు పునరుద్ధరించే అంశాన్ని పరిశీలించాలని మంత్రి తుమ్మల కోరారు. "ప్రజల దశాబ్దాల ఆకాంక్షకు న్యాయం చేయాలి" అని విశ్వాసం వ్యక్తం చేస్తూ, కలిసి పని చేసే భావంతో ఈ అంశం పరిష్కార దిశగా అడుగులు పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు అల్ఫోర్స్ ఇ-స్కూల్ విద్యార్థి



**కరీంనగర్, నవంబర్ 5 (మనసులో మాట):**

కరీంనగర్‌లోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థి కూన మాణికేశ్వర్ ప్రతిష్టాత్మక ఎస్.జీ.ఎఫ్ జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికై పాఠశాల కీర్తిని ఇనుమడింపజేశాడు. ఇటీవల మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికోడూరులో జరిగిన అండర్–17 బాలుర ఆర్చరీ పోటీలలో మాణికేశ్వర్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ఈ అరుదైన అవకాశం దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా, స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో ప్రత్యేక అభినందన సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్చరీ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రత్యేక గుర్తింపును వివరించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు కేవలం విద్యలోనే కాకుండా, క్రీడలతో సహా అన్ని రంగాలలోనూ అన్ని రకాలుగా చేయూత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వారిని విజేతలుగా తీర్చిదిద్దేందుకు కావలసిన వనరులను సమకూర్చడంలో అల్ఫోర్స్ అగ్రగామిగా ఉందన్నారు. పాఠశాల స్థాయిలో పోటీలు నిర్వహించి, వాటి ద్వారా విద్యార్థులను వివిధ స్థాయిలలోని పోటీలకు ఎంపిక చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మాణికేశ్వర్ జాతీయ స్థాయికి ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ, జాతీయ స్థాయి–ంలోనూ విజయ ఢంకా మ్రోగించి, కరీంనగర్ జిల్లా క్రీడా రంగానికి ఖ్యాతి తేవాలని ఆకాంక్షిస్తూ పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 8న కళాశాలల అధ్యాపకులతో సభ

## ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య వెల్లడి

**హైదరాబాద్, నవంబర్ 5 (మనసులో మాట):**

ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించే వరకు తమ ఆందోళన క ఒనసాగుతుందని ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య వెల్లడించింది. బకాయిలు చెల్లించకుండా బెదరింపులకు దిగడం సరికాదని, తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేవరకు బంద్ కొనసాగిస్తామని సమాఖ్య అధ్యక్షుడు రమేశ్‌బాబు అన్నారు. గత నాలుగు రోజులుగా బంద్ చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజు బకాయిల్లో 50 శాతం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. మా డిమాండ్‌లను పరిష్కరించే వరకు బంద్ కొనసాగిస్తాం. ఎల్బీ స్టేడియంలో ఈనెల 8న కళాశాలల అధ్యాపకుల సభ నిర్వహిస్తాం. సుమారు 70వేల మంది దీనికి హాజరవుతారు. ప్రభుత్వం చర్చలకు పిలిచిందని చెప్పారు. జేఎన్‌టీయూ, ఉస్మానియా పరిధిలో నిర్వహిస్తున్న పరీక్షలను కళాశాలలు బహిష్కరించాయి. కళాశాల విద్య కమిషనర్ దేవసేన ఎంతగానో వేధిస్తున్నా భరిస్తూ వచ్చాం. ఆమెను ఆ విభాగం నుంచి బదిలీ చేయాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యల పరిష్కారానికి కమిటీ వేయడాన్ని స్వాగతిస్తున్నాం. మూడు నెలలకు బదులు ఒక నెలలోనే కమిటీ రిపోర్టు అడగాలి. మార్చి నాటికి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి. కాలేజీలపై విజిలెన్స్ దాడుల్లో నియంతృత్వ ధోరణి కనిపిస్తోందన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే 10లక్షల మంది విద్యార్థులతో భారీ సభ నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులతోనే తమ సమస్యలను చర్చిస్తామని అన్నారు.

# కోస్గిలో హ్యాండ్ బాల్ సెలక్షన్ ట్రాయల్స్

## క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ చెర్మెన్ వార్ల విజయకుమార్



**కోస్గి, నవంబర్ 5 (మనసులో మాట):**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా హ్యాండ్ బాల్ సెలక్షన్ ట్రయల్స్ నారాయణపేట జిల్లా కోస్గి ప్రభుత్వ కళాశాల మైదానంలో నిర్వహించినట్లు ఫిజికల్ డైరెక్టర్ నర్సింహ తెలిపారు.బుధవారం నిర్వహించిన సెలక్షన్ రాయల్స్ కు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 180 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్ క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలను శారీరక వికాసానికి దోహదం చేస్తాయని, వ్యక్తిగత పరిచయాలు ఏర్పడతాయని అన్నారు.ట్రాయల్స్ లో పాల్గొనే క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శనతో జిల్లా జట్టులోకి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెజ్జ రాములు,మండల విద్యాధికారి శంకర్ నాయక్,ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్ సాయినాథ్, రామకృష్ణారెడ్డి, ఊసురవి, హ్యాండ్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ జియావుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఊట్ల అయ్యప్ప ఆలయంలో కార్తీక శోభ

**పటాన్ చెరు, నవంబర్ 5 (మనసులో మాట):**

జిన్నారం మున్సిపల్ పరిధిలోని ఊట్ల అయ్యప్ప ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఉదయం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సమీప గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి దర్శనం చేసుకొని, సుమారు 50 మంది అయ్యప్ప భక్తులు మాలధారణ చేసి దీక్ష స్వీకరించారు. అలాగే ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఊట్ల, దాదిగూడెం, రామ్‌నగర్ కాలనీలకు చెందిన సుమారు 20 జంటలు సామూహిక సత్యనారాయణ వ్రతాలలో పాల్గొని, భక్తి భావంతో పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాలలో గ్రామ మాజీ సర్పంచ్‌లు శివరాజ్, ఆంజనేయులు, వెంకట్రామ్‌రెడ్డి, గోవిందరాజు, ఆధ్యాత్మికవేత్త జహంగీర్‌రెడ్డి, వీరయ్య గురుస్వామి, జింకల శ్రీనివాస్, యాదగిరి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఊట్ల అయ్యప్ప స్వాములతో పాటు జిన్నారం, సోలక్‌పల్లి, మంగంపేట ప్రాంతాల భక్తులు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలతో ఆలయం పరిసరాలు, ఊట్ల గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

# శ్రీమహాశక్తి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

కన్నుల పండుగగా సాగిన శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం



**కరీంనగర్, నవంబర్ 5 (మనసులో మాట):**

కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. సత్యనారాయణ స్వామి వ్రతాలకు నేడు శ్రీమహాశక్తి దేవాలయం ఒక తెలంగాణ అన్నవరంగా మారింది. దేవాలయంలో ప్రత్యేకంగా పూలతో అలంకరించిన మండపం వేయగా, అందులో సామూహికంగా శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతం కన్నుల పండుగగా జరిగింది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో ఆలయ వేద పండితులు ఇట్టి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం శివ కేశవుల ఆరాధనకు ముఖ్యమైనది. ఈ మాసంలో ప్రతి ఒక్కరూ చేసే పవిత్రమైన పూజ సత్యనారాయణ స్వామి వ్రతం. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల, సత్యనారాయణ స్వామిని పూజించడంవల్ల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, కష్టాలనుండి విముక్తి లభిస్తుందని, విశేషంగా కుటుంబ శ్రేయస్సు కలుగుతుందని, ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా భార్యాభర్తలు ఆనందంగా ఉండేందుకు ఈ సత్యనారాయణ స్వామి వారు కాపాడుతారని హిందువుల విశ్వాసం. ప్రజల యొక్క పాపాలను, బాధలను, కష్టాలను తీర్చే వ్రతం ఈ సత్యదేవుని వ్రతమని సాక్షాత్తు విష్ణుమూర్తి నారదునికి చెప్పినట్లు పురాణాలు మనకు చెబుతున్నాయి. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో బుధవారం రోజున చేపట్టిన శ్రీరమా సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవంలోచి అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజ అనంతరం ఆలయ అర్చకులు వ్రతంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి ప్రసాదంతో పాటు ఆశీర్వదించారు. కార్తీకమాసం సందర్భంగా భక్తులు తులసి చెట్టు వద్ద వివిధ దేవతా వృక్షాల వద్ద కార్తీకదీపం వెలిగించి మొక్కలు చెల్లించారు. కార్తీక పౌర్ణమి రోజున దీపారాధన ప్రధాన అంశం. ఎవరైతే ఆలయాల్లో లేదా పవిత్ర స్థలాల్లో దీపాలను దానం చేస్తారో వారికి కోటి జన్మల పుణ్యం లభిస్తుందిని, ఈ దీపం మనలోని అంధకారాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని తద్వారా మోక్ష ప్రాప్తికి దారి చూపుతుందని హిందువుల విశ్వాసం. ఈ సందర్భంగా అనేకమంది భక్తులు దేవాలయంలో దీప దానాలను అందించారు.

# వేయిస్తంభాల గుడిలో కార్తీక పౌర్ణమి వేడుకలు

వేలాదిగా తరలివచ్చిన భక్తులు



**హనుమకొండ, నవంబర్ 5 (మనసులో మాట):**

చారిత్రక వేయిస్తంభాల దేవాలయంలో కార్తిక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవరం లక్ష వత్తులతో లక్ష దీపోత్సవం నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి రుద్రేశ్వరస్వామికి మంగళవాయిద్యసేవ, ఉత్తిష్టగణపతికి హరిద్రాకుంకుమా విలేపన అభిషేకం, రుద్రేవ్వరస్వామికి అఘోరపశు పత ఏకాదశ రుద్రాభిషేకం, 108 లీటర్ల పుట్టతేనేతో మధుక్షీరాభిషేకం, వేయ్యిమంది భక్తులకు, నమక, చమకాదులతో, రుద్ర అధ్యయములతో సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు. సుమారు 30వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. నాగపుట్టల వద్ద ఉసిరిక, తులసీ, మారేడు, వృక్షాల కింద మహిళలు ముగ్గులు వేసి తమ కోరికలు నెరవేర్చాలని దీపాలు వెలిగించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అందించిన ఉచిత మట్టి ప్రమిదలు, వత్తులు, నువ్వుల నూనెతో లక్ష దీపోత్సవాన్ని నిర్వహించారు. నగరపాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి, ఆర్యవైశ్య మహాసభ నాయకులు గట్టు మహేష్‌బాబు, కొమ్మ పూజ నిర్వహించి లక్ష దీపోత్సవాన్ని ప్రారంభించారు. 'స్వామివారిని దర్శించుకున్నవారిలో హనుమకొండ ఏసీపీ నర్సింహారావు, మాజీ జడ్పీ ఛైర్మన్ సాంబారి సమ్మారావు, హనుమకొండ, వరంగల్ ప్రధాన కోర్టు జడ్జీలు, సీఎంఆర్ జనరల్ మేనేజర్ కృష్ణమూర్తి, ప్రముఖ ఇంజినీర్ రమేశ్, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీనివాస్ గుప్తా, హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ స్వామివారిని దర్శించుకని అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి అనిల్‌కుమార్ వేడుకలను పర్యవేక్షించారు.

# ఆకాశంలో అద్భుతం

సూపర్ మూన్ ఆవిష్కృతం



**హైదరాబాద్, నవంబర్5 (మనసులో మాట):**

కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆకాశంలో అద్భుతం ఆవిష్కృతమైంది. నవంబర్ 5వ తేదీ ఆకాశంలో చంద్రుడు సాధారణంగా కంటే పెద్దగా.. మరింత ప్రకాశవంతంగా కనిపించాడు. బుధవారం సాయంత్రం సరిగ్గా 6.49 గంటలకు చందమామ ఈ కనువిందు చేశాడు. దీనినే బీవర్ సూపర్ మూన్ అని పిలుస్తారు. పౌర్ణమి సమయంలో చంద్రుడు తన కక్ష్యలో తిరుగుతూ భూమికి అత్యంత సమీపంలోకి చేరడంతో ఈ అద్భుతం జరిగింది. ఈ సూపర్ మూన్ వేళ.. చంద్రుడు మాములు కంటే 13 శాతం పెద్దగా.. 30 శాతం ప్రకాశవంతంగా కనిపించాడు. ఈ సారి భూమికి చంద్రుడు మరింత దగ్గరగా వచ్చాడు. ఈ సూపర్ మూన్ ఈ ఏడాదిలో ఏర్పడిన రెండోది. చంద్రుడు.. భూమి చుట్టూ తిరిగే కక్ష్య పూర్తిగా వృత్తాకారంలో ఉండదు. కానీ కక్ష్యలో తిరిగే సమయంలో భూమికి చంద్రుడు దగ్గరగా.. దూరంగా వెళు తుంటాడు. ఈ పౌర్ణమి వేళ.. చంద్రుడు తన కక్ష్యలో భూమికి సమీపానికి వచ్చినప్పుడు సూపర్ మూన్ అని పిలుస్తారు. ఈ సమయంలో భూమికి చంద్రుడు దాదాపు 3,57,000 కిలోమీటర్ల దూరంలో ఉంటారు. ఈ నేపథ్యంలో సాధారణ పౌర్ణమి కంటే చంద్రుడు పెద్దగా కనిపించాడు. చంద్రుడు చేరుకునే సమయంలో భూమి చుట్టూ దీర్ఘవృత్తాకార కక్ష్యకు సమీపంలో ఉన్న పెరజీ వద్ద సూపర్ మూన్ సంభవిస్తోంది.

# రాష్ట్రవ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందడి

- నదీతీరాల్లో పుణ్యస్నానాలు
- ఆలయాల్లో శైవరాధన.. కార్తీక దీపాల వెలిగింపు



**హైదరాబాద్, నవంబర్ 5 (మనసులో మాట):**

రాష్ట్రంలో కార్తీకపౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునే సముద్ర, నదీస్నానాలు ఆచరించారు. దగ్గరలోని ఆలయాలకు వెళ్లి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదావరి, కృష్ణానదుల్లో స్నానం చేయడంతో పాటు, తీరప్రాంతాల్లో ఆలయాల్లో సందడి నెలకొంది. ఇకపోతే శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు జరిగాయి. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపారాధన చేసి, అరటి డొప్పలలో దీపాలు వెలిగించి నదిలో వదిలారు. భక్తులు దానధర్మాలు, నదీ స్నానాలు చేసారు. శ్రీశైలంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా మల్లన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండే పాతాళగంగలో పుణ్య స్థానాలు ఆచరించి స్వామిఅమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. స్వామిఅమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం, ప్రత్యేక దర్శాన్నికి 2 గంటల సమయం పట్టింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. ఆలయాల్లో దీపాలు వెలిగించి, పూజలు, అభిషేకాలు చేసారు. వరంగల్ వేయిస్తంబాల దేవాలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, రామప్ప దేవాలయం, కురవి వీరభద్రస్వామి, పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ కొనసాగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు జరిగాయి. యాదాద్రి లక్ష్మీనరసింహుడి క్షేత్రంలో భక్తుల రద్దీ కనిపించింది. స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తులతో శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. శివనామస్మరణంతో శివాలయాలు మారుమోగాయి. తెల్లవారుజాము నుండే అలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించి, భక్తులు ప్రత్యేక అభిషేకాలు చేసారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారి దర్శనానికి బారులు తీరారు. బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, ఝూరాసంగం కేతకి సంగమేశ్వర, సంగారెడ్డి సోమేశ్వర ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా భద్రాచలం వద్ద గోదావరి నదిలో భక్తుల పుణ్య స్నానాలు ఆచరించారు. కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేసారు. మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో శివాలయాలు కిటకిట లాడాయి. తెల్లవారుజాము నుంచి భక్తులు కార్తీక దీపాలు వెలిగించి, పూజలు చేస్తున్నారు. ధర్మపురి,బాసర, కాళేశ్వరంల వద్ద గోదావరి స్నానాలకు భక్తుల రద్దీ పెరిగింది. అనంతరం ఆలాయాల్లో దీపారాధాన చేపట్టారు.

# కాంగ్రెస్ అంటేనే కరెంట్

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- రూ.788 కోట్ల నిధులతో విద్యుత్ సబ్ స్టేషన్లకు శ్రీకారం



**పరిగి, నవంబర్ 5 (మనసులో మాట):**

వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీ పరిధిలోని నజీరాబాద్ తండా వద్ద సుమారు రూ.788 కోట్ల వ్యయంతో నిర్మించనున్న విద్యుత్ సబ్ స్టేషన్లకు ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే, రూ.24 కోట్ల వ్యయంతో నిర్మించిన 220/132 కేవీ సబ్‌స్టేషన్‌ను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఎమ్మెల్యే టి.ఆర్.ఆర్. ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పట్నం మహేందర్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఏబీఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సభలో పాల్గొన్న నాయకులు, చేవెళ్ల మండలం మిర్జాగూడ ప్రమాద మృతులకు సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, పరిగి ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేసే నాయకుడని, ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ప్రజాహిత నేత అని కొనియాడారు. ఈరోజు పరిగి నియోజకవర్గంలో సుమారు వెయ్యి కోట్ల రూపాయలతో విద్యుత్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా పరిగిలో 9 – 33/11 కేవీ సబ్‌స్టేషన్లు, 220 కేవీ %ు% 400 కేవీ సబ్‌స్టేషన్లు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. "కాంగ్రెస్ అంటేనే కరెంటు... కరెంటు అంటేనే కాంగ్రెస్" అని ఆయన ఉద్ఘాటించారు. రాష్ట్రంలోని 53 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా 2,830 కోట్లు విద్యుత్ శాఖకు చెల్లిస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా వికారాబాద్ జిల్లాలో 1.43 లక్షల నిరుపేద కుటుంబాలకు, పరిగిలో 44,500 కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని వివరించారు.

## సంక్షేమంపై దృష్టి:

పేద ప్రజల సంక్షేమం కోసం తమ ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రూ.1.6 లక్షల కోట్లు ఖర్చు చేసిందని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఒక్కొక్కటి రూ.5 లక్షల మంజూరుతో నిర్మాణంలో ఉన్నాయని, 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేయడంతో పాటు, ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వైద్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే, 60 వేల ఉద్యోగాలు కల్పించామని, 100 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఒక్కొక్కటి రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. మన్నెగూడ%–%బీజాపూర్ రహదారి పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన ఉద్యానవన పంటల రక్షణ

తక్షణ సస్య రక్షణ పద్ధతులు వివరించిన జిల్లా అధికారి



మల్హార్ రావు, నవంబర్ 5 (మనసులో మాట): భారీ వర్షాల కారణంగా నీట మునిగిన ఉద్యానవన పంటలను రక్షించడానికి రైతులు చేపట్టాల్సిన తక్షణ చర్యలు, సస్య రక్షణ పద్ధతులను జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీ ఏ. సునీల్ కుమార్ వివరించారు. బుధవారం ఆయన మల్హార్ రావు మండలంలోని ఎర్రగుంట మరియు తాడిచర్ల శివారులలోని అధిక వర్షాల వల్ల నీట మునిగిన మిరప తోటలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్శన సందర్భంగా ఆయన రైతులతో చర్చించి, పంటను రక్షించడానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

## తక్షణ చర్యలు

తోటల్లో నిల్వ ఉన్న నీటిని వెంటనే బయటకు వెళ్లేలా గుంటలు, కాలువలు త్రవ్వి డ్రైనేజీ సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అలాగే, తోట చుట్టూ నీటి ప్రవాహం సులభంగా ఉండేలా కాల్వలు, నాళాలు శుభ్రం చేయాలని కోరారు.అధిక తేమ కారణంగా మిరప తోటల్లో వేరు కుళ్ళు వ్యాధి వచ్చే అవకాశముందని జిల్లా అధికారి తెలిపారు. దీని నివారణ కొరకు నీరు తగ్గిన వెంటనే జీవ నాశనకారిని వాడాలని సూచించారు. ట్రైకోడెర్మా విరైడే లేదా ఫ్యూడోమోనాస్ ఫ్లోరసెన్స్ కలిగిన జైవ నాశనకారిని వేర్ల చుట్టూ పిచికారీ చేయాలి. 1 కిలో ట్రైకోడెర్మాను 100 కిలోల పూడి ఆవు పేడ లేదా ఎరువులో కలిపి తోటలో చల్లడం ద్వారా వేరుల వ్యాధులను సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు. జీవ సంబంధిత పద్ధతులతో పాటు, అవసరమైతే రసాయనిక ఫంగిసైడ్‌లను కూడా వాడవచ్చని సూచించారు. వేరు కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి లేదా మెటాలాక్సిల్ ం మాంకోజెబ్ 2.5 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి స్ప్రే చేయాలి. తోటల్లో నిల్వ నీరు పూర్తిగా తగ్గిన తర్వాత, మొక్కలు తిరిగి పుంజుకునేందుకు పోషకాలను అందించాలి. హ్యూమిక్ యాసిడ్ లేదా అమినో యాసిడ్ 3 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. అలాగే, మైక్రోన్యూట్రియెంట్స్ కలిపి పిచికారీ చేయడం ద్వారా మొక్కలు పునరుద్ధరించుకుని ఆకులు తిరిగి పచ్చగా మారుతాయని అధికారి రైతులకు వివరించారు.

# 'గోదావరి' ఉత్సవసమితి మహాహారతి

**మంథని, నవంబర్ 5 (మనసులో మాట):**

గోదావరి హారతి ఉత్సవసమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో మంథనిలో మహాహారతి కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గ్రామవికాస్ విభాగ్ సంయోజక్ జంగపెల్లి రాజేష్ మాట్లాడుతూ పదనాలుగు వేల కిలోమీటర్లు ప్రవహిస్తున్న నది తీరము పుణ్యక్షేత్రాల నిలయం బాసర నుండి మొదలుకొని తెలంగాణాలో భద్రాచలం వరకు హిందూ సంస్కృతి ఇట్టి దేవాలయాల కేంద్రాలుగా వేలాది సంత్సరాలుగా కొనసాగుతూ వస్తుంది. గౌతమ మహర్షి తపస్సు వలన గోదావరినది ఉద్బావించిదని వేదాల్లో వ్రాయబడిందని సకల చరాచరా జీవరాసికి జీవనదారమైన జలసంపదను పూజనీయంగా గౌరవించడం అనాదిగా వస్తున్న ఆచారం అన్నారు. రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ గోదావరి హారతి 2012వ సంవత్సరాలనుండి తెలంగాణాలోని గోదావరి తీరప్రాంతలైన ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. హెడ్గేవార్ జన్మస్థలం అయినా కందకుర్తి నుండి భద్రాచలం వరకు కార్తీక మాసంలో నది హారతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం గోదావరి మాతకు కుంభహారతి నక్షహారతి కర్పూర హారతి దూపహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్ గుప్తా, గర్రెపెల్లి వెంకన్న, మేడగొని రాజమౌళి గౌడ్, బత్తుల సత్యనారాయణ, నాంపల్లి రమేష్, బోయిని నారాయణ, నరమళ్ళ కృష్ణ, రావుల సతీష్, కొమురవెల్లి హరీష్ గుప్తా, మాదాడి నరేందర్ రెడ్డి, ఇజంపల్లి వెంకన్న, సామల అశోక్, బొల్లంపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





# మౌనంగా ఉండొద్దు.. ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు

- సీపీ అంబర్ కిషోర్ ఝా

**గోదావరిఖని, నవంబర్ 5 (మనసులో మాట):**

మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాయని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ స్పష్టం చేశారు. మహిళలు, యువతులు తమకు ఎలాంటి సమస్యలు ఎదురైనా ఏమాత్రం నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చునని, మహిళల రక్షణ కోసమే ఈ బృందాలు పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో రెండు షీ టీమ్ బృందాలు క్రియాశీలకంగా పనిచేస్తున్నాయని సీపీ పేర్కొన్నారు. ఈ టీమ్‌ల ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో, పాఠశాలలు, కళాశాలల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, ఆత్మహత్యలు, డ్రగ్స్, బాల్య వివాహాలు, వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై, డయల్ 100, టీ-సేఫ్ యాప్, మహిళ భద్రత, రక్షణ చర్యలు వంటి అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షీ టీమ్ సభ్యులు ఫిర్యాదులను ప్రత్యక్షంగా స్వీకరించడంతో పాటు, ఆన్‌లైన్, క్యూఆర్ కోడ్, వాట్సాప్ ద్వారా కూడా స్వీకరిస్తారని వివరించారు. ముఖ్యంగా మహిళలు, బాలికలపై ఆన్‌లైన్‌లో అసభ్యకర పోస్టులు పెట్టే వారిపైనా, సైబర్ నేరగాళ్లపైనా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. విద్యార్థులు, మహిళలు ఎల్లవేళలా అందుబాటులో ఉండే షీ టీమ్ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఎవరైనా వేధించినా, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా, అసభ్యకరంగా ప్రవర్తించినా, మాట్లాడినా విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీమ్ నంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ షీ టీమ్ నంబర్ 8712659386, మంచిర్యాల జోన్ షీ టీమ్ నంబర్ 8712659386 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సీపీ సూచించారు.

**షీ టీమ్స్ కార్యకలాపాల వివరాలు**

రామగుండం కమిషనరేట్ షీ టీమ్స్ అక్టోబర్ నెలలో మొత్తం 69 ఫిర్యాదులు అందుకుంది. వీటిలో 12 ఫిర్యాదులు నేరుగా షీ టీమ్స్ కార్యాలయాలకు (పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా) అందగా, ఈ 12 కేసులలో 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం జరిగింది. 3 చిన్న కేసులు (పెట్టీ కేసులు) నమోదు కాగా, 1 కేసులో కౌన్సిలింగ్ ఇచ్చారు. 2 కేసులలో కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించి విడిచిపెట్టగా, 1 కేసు సంబంధిత పోలీస్ స్టేషన్‌కి పంపబడింది, మరో 1 కేసు విచారణలో ఉంది. అదేవిధంగా, పబ్లిక్ ప్రదేశాలు, పార్కులు, షాపింగ్ మాల్స్ వంటి ప్రాంతాలలో షీ టీమ్స్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో నిర్వహించిన డెకాయ్ ఆపరేషన్లలో మొత్తం 57 మంది నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారిపై పెట్టీ కేసులు నమోదు చేసి, కౌన్సిలింగ్ ఇచ్చి, తల్లిదండ్రుల సమక్షంలో హెచ్చరించడం జరిగింది. ఈ 57 కేసుల్లో 6 పెట్టీ కేసులు, 8 కౌన్సిలింగ్‌లు, 43 హెచ్చరించి పంపించిన కేసులు ఉన్నాయి. అక్టోబర్ నెలలో పెద్దపల్లి జోన్‌లో 28, మంచిర్యాల జోన్‌లో 25 చొప్పున మొత్తం 53 అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే, పెద్దపల్లి జోన్‌లో 117, మంచిర్యాల జోన్‌లో 126 హాట్ స్పాట్ ప్రాంతాలను సందర్శించి మొత్తం 243 ప్రదేశాలలో నిఘా పెట్టి, సేవలందించారు.

# హైడ్రా పనులకు నీరా'జనం'



- దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతున్న కాలనీవాసులు
- భారీ ర్యాలీలు.. ప్లకార్డులతో ప్రదర్శనలు

**హైదరాబాద్, నవంబర్ 5 (మనసులో మాట):**

హైడ్రాపై కొంతమంది కావాలని చేస్తున్న దుష్ప్రచారాన్ని కాలనీ, బస్తీవాసులు తిప్పి కొడుతున్నారు. పేద, మధ్యతరగతి, సామాన్య ప్రజానీకం గొంతుగా మారిన హైడ్రాకు నగర ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. హైడ్రా వల్ల జరిగిన మేలును వివరిస్తూ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ప్లకార్డులు చేతపట్టుకుని హైడ్రా జిందాబాద్ అంటూ నినదిస్తున్నారు. మంగళవారం అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట చెంత వాకింగ్ చేసిన వారు హైడ్రా పనులను కీర్తిస్తే.. బుధవారం మణికొండ మర్రి చెట్టువద్ద దాదాపు 15 కాలనీల వారు ర్యాలీ నిర్వహించారు. మణికొండ మున్సిపాలిటీలో రూ. వెయ్యి కోట్లకు పైగా విలువైన పార్కులను కాపాడి నగర ప్రజలకు ప్రాణవాయువును అందించారంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. నెక్నాంపూర్ విలేజ్, తిరుమల హిల్స్ నుంచి చిన్నా పెద్ద వచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ఖాజాగూడ ప్రశాంతి హిల్స్ లో హైడ్రా కాపాడిన పార్కుల్లో మొక్కలు నాటారు. కొండాపూర్‌లోని రాఘవేంద్ర కాలనీలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్స్ కాలనీలో 4300 గజాల ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడారంటూ ర్యాలీ నిర్వహించారు. అలాగే రాఘవేంద్ర కాలనీలో 2000 గజాల పార్కును కాపాడినందుకు అభినందన సభ ఏర్పాటు చేశారు.

**నినాదాలతో నిలదీత..**

ఒకరిద్దరి స్వార్థ ప్రయోజనాల కోసం వందలమంది నష్టపోవాల...? హైడ్రాతో లక్షలాది మందికి న్యాయం జరిగిందంటూ అభినందించారు. కొంతమంది ధనదాహంతో కబ్జాలు చేసి రూ. కోట్లు గడించాలని చూసేవారి ఆటలు ఇక చెల్లవు అని హైడ్రా నిరూపించింది. హైడ్రా లేకుంటే ఈ పార్కులు కాపాడగలిగేవాళఅలమా, చెరువులు కబ్జాలు కాకుండా చూడగలమా అంటూ నినదించారు. ఈ ఏడాది ఎడతెరిపి లేకుండా వర్షాలు పడితే.. వరద కష్టాలు లేకుండా చేసింది హైడ్రా అంటూ కీర్తించారు. దశాబ్దకాలంగా పేరుకుపోయిన పూడికను తొలగించడంతో నగరంలోని నాలాల ద్వారా వరద నీరు సాఫీగా సాగిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. వర్షం వస్తే వరుణిడితో సమానంగా పోటీపడి రహదారులపై కాపుకాసి వరదకష్టాలు తీర్చిన హైడ్రా ఉండాల్సిందే అంటూ నినదించారు. ప్రాణవాయువును అందించే పార్కులను కాపాడి నగర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిన హైడ్రా అంటూ ప్ల కార్డులు ప్రదర్శించారు. వరదలు లేని నగరం హైడ్రాతోనే సాధ్యం అంటూ నినదించారు. కబ్జాదారుల విధ్వంసం ఆగాలంటే హైడ్రా ఉండాల్సిందే.. ఆపద ఏదైన హైడ్రా ఆపన్న హస్తం అంటూ చిన్నా పెద్దా కొనియాడారు.

**దుష్ప్రచారం తగదు..**

హైడ్రాపై దుష్ప్రచారం తగదని పలువురు ఈ సందర్భంగా హితవు పలికారు. కొంతమంది స్వార్థానికి అందరూ బలి కావొద్దని అన్నారు. ఇటీవల పాతబస్తీ చాంద్రాయణగుట్టలోని హఫీజ్ బాబా నగర్లో హైడ్రా ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. రహదారి విస్తరణలో భాగంగా ఇప్పటికే ఆ మార్గంలో ఉన్న భవనాలకు నష్టపరిహారం కూడా చెల్లించడమైంది. రహదారి విస్తరణతో పాటు నాలా పనుల వల్ల అర్నా గ్రామర్ స్కూల్ బిల్డింగ్ ను జీహెచ్ఎంసీ తొలగించింది. దీనిని కూడా హైడ్రాకు ఆపాదించి సామాజిక మాధ్యమాల్లో ప్రసారం చేయడాన్ని కూడా పలువురు ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా హైడ్రా పని చేస్తున్న విషయం పలు సందర్భాల్లో నిరూపితమైందని పేర్కొన్నారు. దశాబ్దాల సమస్యలను గంటల్లో రోజుల్లో పరిష్కరించే సత్తా ఉన్న హైడ్రాకు మేమంతా అండగా ఉన్నామని.. నగర ప్రజలు ఇప్పటికే హైడ్రాతో కలిసి పని చేస్తున్నారని పలువురు తెలిపారు.

## చట్నీ మీద పడిందని కోపం

### వ్యక్తిని కిరాతకంగా హత్య చేసిన నలుగురు

**హైదరాబాద్,నవంబర్5(మనసులో మాట):**

బట్టలపై చట్నీ పడిందనే చిన్న కారణంతో ఒక వ్యక్తిని నలుగురు యువకులు అతి కిరాతకంగా హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ ఉప్పల్ కల్యాణపురి నివాసి మురళీ కృష్ణ(45) సోమవారం నాడు పని మీద ఎల్బీనగర్ వెళ్లాడు. అనంతరం రాత్రి ఇంటికి వెళ్లేందుకు కారులో వెళ్లున్న వారిని లిఫ్ట్ అడిగాడు. ఆ కారులో నలుగురు యువకులు ఉన్నారు. అయితే, మార్గం మధ్యలో వారికి ఆకలి వేయడంతో ఉప్పల్‌లోని ఓ టిఫిన్ సెంటర్ దగ్గర వారంతా టిఫిన్ చేయడానికి ఆగారు. అయితే, అక్కడ అనుకోకుండా మురళీ కృష్ణ ప్లేట్‌లోని చట్నీ ఒక యువకుడిపై పడింది. దీంతో ఆ యువకులు మురళీ కృష్ణతో గొడవకు దిగారు. బలవంతంగా అతడిని కారులోకి ఎక్కించుకుని సుమారు రెండు గంటలపాటు కారులోనే తిప్పుతూ చిత్ర హింసలకు గురి చేశారు. అంతేకాకుండా, నాచారం సమీపంలోని ఒక నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో అతడిని విచక్షణారహితంగా పొడిచారు. నిందితుల నుంచి తప్పించుకునేందుకు మురళీ కృష్ణ ప్రయత్నించి చివరికి తన ప్రాణాలు కోల్పోయాడు.

## కూతురు కులాంతర వివాహం

### కిడ్నాప్ చేయబోయిన తల్లిదండ్రులు

**జగిత్యాల, నవంబర్ 5 (మనసులో మాట):**

వాళ్లిద్దరు మనస్ఫూర్తిగా ఒకరినొకరు ఇష్టపడ్డారు. ఆరేళ్ల ప్రేమలో ఉన్న వారు కులాంతర వివాహం చేసుకొని పెళ్లిబంధంతో ఒక్కటయ్యారు. అయితే ఇది నచ్చని వధువు తల్లిదండ్రులు కూతురిని నమ్మించి కిడ్నాప్‌కు ప్రయత్నించారు. వివరాల్లోకి వెళ్తే..జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లికి చెందిన మర్రి రాకేష్‌తో పెద్దపెల్లి జిల్లా పాలకుర్తికి చెందిన ప్రియాంక ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కాగా, కులాంతర వివాహానికి ప్రియాంక తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో వారు ఓ గుడిలో పెళ్లి చేసుకున్నారు. అయితే కొన్ని నెలల తర్వాత ప్రియాంకకు ఆమె తల్లి ఫోన్ చేసి మాట్లాడి కలిసిపోయినట్లు నటించారు. జరిగింది ఏదో జరిగిపోయిందని సొంతి ఊరికి రమ్మని నమ్మబలికారు. వారి మాటలు నమ్మి వెళ్లగా మార్గమధ్యంలో ప్రియాంకను ఆమె తల్లిదండ్రులు, బావ కిడ్నాప్ చేయడానికి యత్నించారు. ఎలాగోలా స్థానికుల సహాయంతో తప్పించుకున్న ప్రియాకం తల్లిదండ్రులపై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## చెట్టుకు ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**కొడంగల్, నవంబర్ 5 (మనసులో మాట):**

చెట్టుకు ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది. కొడంగల్ ఎస్సై-2 సత్యనారాయణ రాజు తెలిపిన వివరాల మేరకు నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం రెనివట్ల గ్రామానికి చెందిన గొల్ల మల్లప్ప(45) హైదరాబాద్ లో కూలీ పని చేసుకుంటూ భార్యతో కలిసి ఉంటున్నాడు. బుధవారం ఉదయం హైదరాబాద్ నుంచి వచ్చిన మల్లప్ప కొడంగల్ పట్టణంలోని వర్షకాలనీలో చెట్టుకు ఉరేసుకుని చనిపోయాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ సంఘటన పై మృతుడి భార్య గోవిందమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై-2 సత్యనారాయణరాజు తెలిపారు.

# జూబ్లీహిల్స్ ప్రజల చూపు బీఆర్ఎస్ వైపే

### రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్

**పటాన్ చెరు, సెప్టెంబర్ 5 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ప్రజల చూపు బిఆర్ఎస్ వైపే ఉందని ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి ఘన విజయం సాధించడం తధ్యమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి గారితో కలిసి బుధవారం ప్రచారంలో పాల్గొన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం, గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధి, సంక్షేమ పథకాల కొనసాగింపుకై కారు గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో




బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, కాజిపల్లి మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ భార్గవ్, జిన్నారం మండల అధ్యక్షుడు నాయి కోటి రాజేష్, యువజన విభాగం అధ్యక్షుడు ఆది రామకృష్ణ, నాయకులు బండి శ్రీకాంత్ గౌడ్, గద్దె గణేష్, నిఖిల్ గౌడ్, దేవేందర్, బాలేష్, శ్రీనివాస్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు. ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో బిడ్డతో సహా తల్లి ఆత్మహత్య

### హుస్సేన్ సాగర్‌లో లభించిన శవాలను గుర్తించిన పోలీసులు

**హైదరాబాద్, నవంబర్ 5 (మనసులో మాట):**

కుటుంబ కలహాలతో వివాహిత తన కుమార్తెతో కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అయితే గుర్తు తెలియని శవంగా పోలీసులు భద్రపరిచారు. చివరకు దర్యాప్తులో ఆమెను కీర్తిక అగర్వాల్‌గా గుర్తించారు. లేక్ పోలీసుల వివరాల ప్రకారం..పాతబస్తీలో నివాసముంటూ వ్యాపారం చేస్తున్న పృథ్వీలాల్, చార్టెడ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న కీర్తిక అగర్వాల్(28) దంపతులు. వీరికి రెండేళ్ల కుమార్తె బియ్యారా ఉంది. దంపతుల మధ్య గొడవలతో ఆమె ఏడాదిన్నర కిందటే బహదూర్‌పురలో నివాసముంటున్న తల్లిదండ్రుల వద్ద కుమార్తెతో కలిసి ఉంటోంది. ఈనెల 2న హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. సోమవారం నెక్లెస్ రోడ్డులోని నీరా కేఫ్ సమీపంలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వివరాలు లభ్యం కాకపోవడంతో మార్చురీకి తరలించి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తమ కుమార్తె, మనుమరాలు కనిపించడం లేదని ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఆత్మహత్యకు పాల్పడిన మహిళ కీర్తిక అగర్వాల్‌గా గుర్తించిన ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఆమె తన కుమార్తెతో కలిసి ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని భావించి పరిశీలించగా మంగళవారం పాప మృతదేహాన్ని గుర్తించారు.

## కర్ణాటక రోడ్డు ప్రమాదంలో నలుగురు సంగారెడ్డి వాసులు మృతి



**సంగారెడ్డి, నవంబర్ 5 (మనసులో మాట):**

కర్ణాటకలోని హల్లిఖేడ్‌లో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వ్యాను, కారు ఢీకొన్న ఈ ఘటనలో నలుగురు తెలంగాణవాసులు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన నవీన్ (40), రాచప్ప (45), కాశీనాథ్ (60), నాగరాజు (40)గా గుర్తించారు. వీరంతా గానుగాపూర్ దత్తాత్రేయ ఆలయానికి వెళ్లి కారులో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది.

## సంగారెడ్డి జిల్లా వద్ద అదుపుతప్పిన బస్సు

- బ్రేకులు ఫెయిల్ అయి విద్యుత్ స్తంభానికి ఢీ
- ప్రమాదం నుంచి బయటపడ్డ ప్రయాణికులు



**సంగారెడ్డి, నవంబర్ 5 (మనసులో మాట):**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల బస్సు ప్రమాదం ఘటన ఎంతటి విషాదాన్ని నింపిందో అందరికీ తెలిసిందే. బస్సును టిప్పర్ లారీ ఢీకొట్టడంతో అందులోని కంకర బస్సులో పడి దాదాపు 19 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన మరువక ముందే మరో ప్రమాదం చోటు చేసుకుంది. సంగారెడ్డి జిల్లాలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. అయితే ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బస్సులోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. జాతీయ రహదారి 65 సమీపంలో పటాన్‌చెరు మండలం ముత్తంగి వద్ద ఆర్టీసీ బస్సుకు ప్రమాదం జరిగింది. ముందు ఉన్న కారును తప్పించబోయి బ్రేక్ ఫెయిల్ కావడంతో బస్సు డివైడర్‌పైకి దూసుకెళ్లి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే ప్రయాణికులు ఎవరూ కూడా గాయపడకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గురైన బస్సు మేడ్చల్ డిపోకు చెందింది. మేడ్చల్ నుంచి ఇస్నాపూర్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే పటాన్‌చెరు పోలీసులు సంఘటనా స్థలికి చేరుకున్నారు. బస్సులో సాంకేతిక లోపం కారణంగా ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు. అయితే ఆర్టీసీ బస్సులకు వరుసగా జరుగుతున్న ప్రమాదాలతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్న పరిస్థితి.

## 7న ఖమ్మంలో జాబ్ మేళా

### జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ ప్రకటన

**ఖమ్మం, నవంబర్ 5 (మనసులో మాట):**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 7వ తేదీ శుక్రవారం నాడు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాను ఉదయం 10:00 గంటల నుండి మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటీఐ, టేకులపల్లి - ఖమ్మం) లో నిర్వహిస్తారు. భారత్ హ్యుండాయ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఖమ్మం) సంస్థలో ఖాళీగా ఉన్న మొత్తం 24 ఉద్యోగాలను ఈ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు. సేల్స్ కన్సల్టెంట్స్ (పురుషులు) విభాగంలో 22 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖమ్మం, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం ప్రాంతాల్లో పనిచేయడానికి ఆసక్తి ఉన్నవారు అర్హులు. అర్హతగా ఏదైనా డిగ్రీతో పాటు, టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. వయస్సు 22 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎంపికైన వారికి నెలకు ₹18,000 వేతనం లభిస్తుంది. సర్వీస్ అడ్వయిజర్ విభాగంలో 2 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. డీజిల్ మెకానిక్/బీటెక్ మెకానిక్ అర్హత గల 22 నుండి 30 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ, యువకులు అర్హులు. ఎంపికైన వారికి నెలకు ₹12,000 వేతనం ఉంటుంది. అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో పాటు జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో కోరారు. ఇతర వివరాల కోసం 7036902902 నంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# ఏఐ స్టార్టప్ పెర్‌ప్లెక్సిటీకి అమెజాన్ లీగల్ నోటీసు

## షాపింగ్ ఏజెంట్ 'కామెట్'పై తీవ్ర వివాదం!






**బిజినెస్ బ్యూరో, నవంబర్ 5 (మనసులో మాట):**

ప్రపంచంలోనే అతిపెద్ద ఇ-కామర్స్ సంస్థ అయిన అమెజాన్, తన ప్లాట్‌ఫామ్‌పై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కార్యకలాపాలను నిర్వహిస్తున్న ప్రముఖ ఏఐ స్టార్టప్ పెర్‌ప్లెక్సిటీకు తాజాగా లీగల్ నోటీసులు పంపింది. పెర్‌ప్లెక్సిటీకి చెందిన ఏఐ వెబ్‌బ్రౌజర్ 'కామెట్' ద్వారా అమెజాన్‌లో జరిగే షాపింగ్ కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని అమెజాన్ ఈ నోటీసుల ద్వారా స్పష్టంగా డిమాండ్ చేసింది. పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినా పెర్‌ప్లెక్సిటీ స్పందించకపోవడంతో, చివరకు ఈ లీగల్ చర్యకు దిగింది. దీనిని అమెజాన్ ఏఐ సంస్థపై సంధించిన మొదటి న్యాయపరమైన దాడి గా పెర్‌ప్లెక్సిటీ అభివర్ణించింది.

### ఏమిటీ వివాదం?

పెర్‌ప్లెక్సిటీ అభివృద్ధి చేసిన 'కామెట్' బ్రౌజర్‌లో ఒక శక్తివంతమైన ఏఐ ఏజెంట్ ఉంటుంది. యూజర్లు తమకు నచ్చిన వస్తువును కొనుగోలు చేయమని అడిగితే, ఈ ఏఐ ఏజెంట్ యూజర్ తరపున వివిధ వెబ్‌సైట్లలో సెర్చ్ చేసి, కొనుగోళ్లు పూర్తి చేస్తుంది. అంటే, ఇది ఒక వ్యక్తి తరపున పూర్తి లావాదేవీని ఆటోమేటెడ్‌గా పూర్తి చేస్తుంది. అయితే, అమెజాన్ అభ్యంతరాలు ఈ ఏఐ ఏజెంట్ వ్యవహార శైలిపైనే ఉన్నాయి. తన లీగల్ నోటీసుల్లో అమెజాన్ ప్రధానంగా ఈ కింది అంశాలను పేర్కొంది కామెట్ ఏఐ ఏజెంట్ యూజర్ తరఫున షాపింగ్ చేస్తున్నప్పుడు, తాను ఒక ఆటోమేటెడ్ ఏజెంట్‌ను అని ప్లాట్‌ఫామ్‌కు తెలియజేయడం లేదు. ఇది తమ నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా, కంప్యూటర్ ఫ్రాడ్‌కు పాల్పడినట్లు అవుతుందని అమెజాన్ ఆరోపించింది. ఈ ఏఐ ఏజెంట్ కారణంగా అమెజాన్ అందించే వ్యక్తిగతీకరించిన సిఫార్సులు సరిగా అందడం లేదని, దీనివల్ల కస్టమర్ల షాపింగ్ అనుభవం దెబ్బతింటోందని సంస్థ పేర్కొంది. అమెజాన్ రిటైల్ సైట్ నిబంధనల ప్రకారం, డేటా మైనింగ్, రోబోట్స్ లేదా ఇలాంటి డేటా సేకరణ సాధనాలను నిషేధిస్తుంది. కామెట్ ఈ నిబంధనలను ఉల్లంఘిస్తోందని అమెజాన్ తన పిటిషన్‌లో తెలిపింది.

### పెర్‌ప్లెక్సిటీ సీఈఓ అరవింద్ శ్రీనివాస్ స్పందన

అమెజాన్ చర్యపై పెర్‌ప్లెక్సిటీ సీఈఓ, భారత సంతతికి చెందిన అరవింద్ శ్రీనివాస్ గట్టిగా స్పందించారు. ఈ చర్యను ఆయన తీవ్రంగా ఖండిస్తూ, దీన్ని 'బుల్లీయింగ్' చర్యగా అభివర్ణించారు. "బుల్లీయింగ్ అంటే ఆవిష్కరణ కాదు" అనే శీర్షికతో కంపెనీ ఒక బ్లాగ్ పోస్ట్‌ను కూడా విడుదల చేసింది. శ్రీనివాస్ తన ప్రతిస్పందనలో, "అమెజాన్‌తో కలిసి పనిచేయడానికి, ఇద్దరికీ ప్రయోజనం చేకూర్చే విధంగా ఒక పరిష్కారాన్ని కనుగొనడానికి మేము సిద్ధంగా ఉన్నాము. అయితే, మా 'కామెట్ అసిస్టెంట్'ను అమెజాన్‌లో బ్లాక్ చేయాలని ప్రయత్నించడం, తద్వారా మా యూజర్ల ప్రయోజనాలను దెబ్బతీయడం జరిగితే, మేము వారి తరపున నిలబడక తప్పదు. అమెజాన్ బెదిరింపులకు మేము లొంగిపోము" అని స్పష్టం చేశారు. పెర్‌ప్లెక్సిటీ తన వైఖరిని సమర్థిస్తూ, ఒక ఏఐ ఏజెంట్ కేవలం మానవ యూజర్ యొక్క పొడిగింపు మాత్రమే అని వాదించింది. ఒక యూజర్ ఏ విధమైన హక్కులను కలిగి ఉంటాడో, యూజర్ తరపున పనిచేసే ఏఐ ఏజెంట్‌కు కూడా అవే హక్కులు ఉంటాయని, కాబట్టి ప్రత్యేకంగా తనను తాను ఏఐ ఏజెంట్‌గా ప్రకటించుకోవాల్సిన అవసరం లేదని సంస్థ పేర్కొంది. అంతేకాకుండా, కామెట్ ద్వారా షాపింగ్ చేయడం వల్ల యూజర్ల డేటాకు ఎలాంటి ముప్పు ఉండదని, యూజర్ల డిజిటల్ స్వేచ్ఛ మరియు హక్కుల కోసం పెర్‌ప్లెక్సిటీ పో రాడుతుందని స్పష్టం చేసింది.మొత్తంగా, ఈ వివాదం ఏఐ ఏజెంట్ల భవిష్యత్తుపై మరియు ఆటోమేటెడ్ ఏజెంట్లు ఏ విధంగా వ్యవహరించాలనే దానిపై కొత్త చర్చకు తెర తీసింది.




# మరికొంత తగ్గిన బంగారం, వెండి

**హైదరాబాద్, నవంబర్ 5 (మనసులో మాట):**

డాలర్ బలపడుతున్న నేపథ్యంలో బంగారం ధరలు దిగొస్తున్నాయి. ఫెడ్ రేట్‌లో కోతపై కూడా ఆశలు సన్నగిల్లుతుండటంతో బంగారం రేటు నానాటికీ పడిపోతోంది. అంతర్జాతీయ ట్రెండ్స్‌ను ప్రతిఫలిస్తూ భారత్‌లో కూడా పసిడి ధరలు దిద్దుబాటుకు లోనవుతున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం బుధవారం ఉదయం 6.30 గంటల సమయంలో దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ. 1,22,540గా ఉంది. నిన్నటితో పోలిస్తే సుమారు రూ.800 మేర ధరలో కోత పడింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,12,450 వద్ద కొనసాగుతోంది. వెండి ధరల్లో కూడా భారీగా కోత పడింది. కిలో వెండి ధర రూ.3200 మేర తగ్గి రూ.1,50,900కు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఔన్స్ 24 క్యారెట్ బంగారం ధర 3,969 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక డాలర్ సూచీ 0.12 శాతం మేర పెరిగి 99.99కు చేరుకుంది. గత మూడు నెలల్లో ఇదే గరిష్ఠం. దీంతో, పసిడి, వెండి ధరలు దిగొస్తున్నాయి. ఈ వారమంతా బంగారం ధరల్లో దిద్దుబాట్లు తప్పవనేది మార్కెట్ వర్గాల అంచనా.

# హైటెక్స్‌లో పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్

- నవంబర్ 25 నుంచి 28 వరకు..
- దక్షిణాసియాలో అతిపెద్ద పౌల్ట్రీ ఈవెంట్‌కు వేదిక కానున్న హైదరాబాద్

**హైదరాబాద్, నవంబర్ 5 (మనసులో మాట):**

దక్షిణాసియాలోనే అతిపెద్ద పౌల్ట్రీ ఈవెంట్‌గా పేరొందిన పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ 2025 ను నవంబర్ 25 నుంచి 28 వరకు మూడు రోజులపాటు హైటెక్స్ లో నిర్వహించనున్నట్టు ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ప్రకటించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ, ఈ 17వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్ పోను "వన్ నేషన్ వన్ ఎక్స్‌పో" అనే దూరదృష్టి ఉన్న థీమ్ కింద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇది 'వికసిత్ భారత్' దిశగా, స్థిరమైన పౌల్ట్రీ భవిష్యత్తుకు దారితీస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఈవెంట్ నవంబర్ 25న నోవోటెల్‌లో నాలెడ్జ్ డేతో ప్రారంభమవుతుందని, ఇందులో 1,500కి పైగా ప్రతినిధులు, 7కు పైగా అంతర్జాతీయ నిపుణులు పాల్గొంటారని ఉదయ్ సింగ్ బయాస్ వివరించారు. ఈ నాలెడ్జ్ డేలో సస్టైనబుల్ ఫీడ్ సొల్యూషన్స్, ఆటోమేషన్, పౌల్ట్రీ వ్యాధులు, ఎరువుల నిర్వహణ, భవిష్యత్ ఉద్యోగావకాశాలు వంటి ముఖ్యమైన అంశాలపై విస్తృత చర్చలు జరుగుతాయని తెలిపారు.




### భారతదేశ పౌల్ట్రీ రంగం గొప్పదనం

ప్రస్తుతం భారతదేశం గుడ్ల ఉత్పత్తిలో రెండవ స్థానంలో, బ్రాయిలర్ మాంస ఉత్పత్తిలో నాలుగో స్థానంలో ఉందని ఉదయ్ సింగ్ బయాస్ పేర్కొన్నారు. మాంసం ఉత్పత్తిలో ప్రతి సంవత్సరం 8 నుంచి 10 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు రూ. 1.35 లక్షల కోట్లకు పైగా తోడ్పడుతున్న ఈ పౌల్ట్రీ రంగం, పోషకాహారం, గ్రామీణాభివృద్ధి, ఉద్యోగావకాశాల పెరుగుదలకు కీలకంగా ఉందని అన్నారు. 'వికసిత్ భారత్' దిశగా, భారత పౌల్ట్రీ రంగం గొప్పతనాన్ని ప్రపంచానికి ప్రదర్శించాలనే సంకల్పంతోనే ఐపీఈఎంఏ ముందుకు సాగుతుందని తెలిపారు.

### ఎగ్జిబిషన్ ముఖ్యాంశాలు

ఈ ఎగ్జిబిషన్‌కు ప్రపంచవ్యాప్తంగా 50 దేశాల నుంచి 500కిపైగా ఎగ్జిబిటర్లు మరియు 40,000కుపైగా సందర్శకులు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. 35,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే ఈ ఆధునిక ఎగ్జిబిషన్ స్పేస్‌లో బ్రీడింగ్, హాచరీ ఆటోమేషన్, ఫీడ్ మిల్లింగ్, వెటర్నరీ ప్రొడక్ట్స్, హౌసింగ్, సస్టైనబుల్ ప్రాక్టీసెస్ వంటి పౌల్ట్రీ రంగంలోని తాజా ఆవిష్కరణలు ప్రదర్శించబడతాయని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో వెంకటేశ్వర హ్యాచరీస్ జీఎం కె. జి. ఆనంద్, శ్రీనివాస ఫార్మా ఎండీ చిట్టూరి సురేష్ రాయుడు, నేషనల్ ఎగ్ అండ్ చికెన్ ప్రమోషన్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ కె. బాలస్వామి, తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు కె. మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వి. నరసింహారెడ్డి, ఇండియన్ పౌల్ట్రీ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.కె. వ్యాస్, కర్ణాటక పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ బ్రీడర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నవీన్ పసుపర్తి, తమిళనాడు పౌల్ట్రీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సింగరాజ్, ఆలిండియా పౌల్ట్రీ ప్రొడక్ట్స్ ఎక్స్ పోర్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి వలసన్ పి., తెలంగాణ పౌల్ట్రీ బ్రీడర్స్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ రవీందర్ రెడ్డి, నెక్ హైదరాబాద్ జోన్ ఛైర్మన్ గుర్రం చంద్రశేఖరరెడ్డి, టీపీఎఫ్ ప్రధాన కార్యదర్శి వి. భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ ధ్యేయం

- కొత్తపల్లిలో రేషన్ బ్యాగుల పంపిణీ
- ఆత్మ కమిటీ ఛైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి

**పటాన్ చేరు, నవంబర్ 5 (మనసులో మాట):**

ప్రజల ఆరోగ్యం, పర్యావరణ రక్షణ, మరియు శుభ్రమైన గ్రామ నిర్మాణం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పటాన్ చెరు డివిజన్ ఆత్మ కమిటీ ఛైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం కింద రేషన్ బియ్యం సరుకుల పంపిణీ కోసం ప్రత్యేక బ్యాగులను బుధవారం పంపిణీ చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నిర్ణయం గ్రామస్థులలో ఆనందం నింపింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సన్నా రకం బియ్యం అందించడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ, నాణ్యమైన బియ్యం అందించడం ద్వారా ప్రభుత్వం పేదల పట్ల చూపుతున్న శ్రద్ధను అభినందించారు. ఇక ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ కవర్ల స్థానంలో ఈ నూతన బ్యాగులను వినియోగించాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ రక్షణ, మరియు శుభ్రమైన గ్రామ నిర్మాణం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం ప్రశంసనీయమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డివిజన్ ఆత్మ కమిటీ ఛైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సేవలను సమయానుకూలంగా అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. తాజా మాజీ ఉప సర్పంచ్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చాక చంద్రయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆగం రాజు, నీరుడి నర్సింలు,కుమ్మరి శివ, తోలు ఎల్లయ్య, లక్ష్మాపురం బిక్షపతి, కొక్కొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠ భరితంగా ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ పోటీలు




**హైదరాబాద్, నవంబర్ 5 (మనసులో మాట):**

గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న "తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్%-%2025" బ్యాడ్మింటన్ పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. వివిధ దేశాల నుండి అగ్రశ్రేణి షట్లర్లు పాల్గొంటున్న ఈ టోర్నీలో మెయిన్ డ్రా మ్యాచ్‌లు బుధవారం క్రీడాభిమానులను ఆకట్టుకుంటున్నాయి. రాజకీయ నేతలు, క్రీడా ప్రముఖులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆటగాళ్లను ఉత్సాహపరుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ క్రీడా ప్రోత్సాహక విధానాల ఫలితంగా హైదరాబాద్ అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా అవతరిస్తోందని బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రముఖులు పేర్కొన్నారు. పురుషుల, మహిళల సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో భారత్ తో పాటు ఇతర దేశాల క్రీడాకారుల మధ్య పోటీలు హెూరాహెూరీగా కొనసాగుతున్నాయి.

# ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు లక్ష్యం

## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**రాజాపూర్, నవంబర్ 5 (మనసులో మాట):**

ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అనే కలను సాకారం చేయడం ప్రభుత్వం యొక్క లక్ష్యం అని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. రాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడ గ్రామంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను బుధవారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గారి తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు గౌరవప్రదమైన నివాసం లభిస్తోందనీ తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రతి అర్హత గల కుటుంబం కు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం జరిగేలా కృషి చేస్తాం" అన్నారు. తరువాత ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయి లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ పేదల సొంతింటి కల నిజం చేయాలనే లక్ష్యం తో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. లబ్ధిదారులు మంజూరు చేసిన ఇండ్లను నిర్మాణం చేసుకోవాలని,ప్రభుత్వం సూచించిన డిజైన్ ప్రకారం నిర్మాణం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల,గ్రామ అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



# వరంగల్ మార్కెట్‌లో తడిచిన పత్తి సంచులు

## మంత్రి తుమ్మల ఆదేశాలతో విచారణ



**హైదరాబాద్, నవంబర్ 5 (మనసులో మాట):**

వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో భారీ వర్షం కారణంగా పత్తి సంచులు తడిచిన ఘటనపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు తక్షణమే విచారణకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీమతి లక్ష్మీ భాయి గారి సూచనలతో రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ విచారణ నిర్వహించారు. విచారణలో మొత్తం 7,329 బస్తాల పత్తిలో కేవలం 59 బస్తాలు మాత్రమే తడిసినట్లు తేలింది. తడిసిన ఈ పత్తిని మార్కెట్ సిబ్బంది సహాయంతో వెంటనే ఆరబెట్టి, అదే రోజున కొనుగోలు చేయడం జరిగింది. విచారణ నివేదిక ప్రకారం, ఈ ఘటన వల్ల రైతులకు ఎటువంటి ఆర్థిక నష్టం జరగలేదు అని స్పష్టమైంది. రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ తమ నివేదికను మార్కెటింగ్ డైరెక్టర్ ద్వారా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి సమర్పించారు.

# తిరిగి టీంలోకి రిషబ్ పంత్

## దక్షిణాఫ్రికాతో టెస్ట్ జట్టు ప్రకటన




దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ సిరీస్ కోసం టీమ్ ఇండియాను ప్రకటించింది. రిషబ్ పంత్ తిరిగి జట్టుకు వైస్ కెప్టెన్‌గా వచ్చాడు. 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భారత్ ఆడుతున్న మూడో టెస్ట్ సిరీస్ ఇది. బుధవారం నాడు ప్రెస్ రిలీజ్ విడుదల చేస్తూ బీసీసీఐ జట్టును ప్రకటించింది. నేషనల్ టీమ్‌తో పాటు, బోర్డు దక్షిణాఫ్రికా 'ఎ'తో 3 వన్డే మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇండియా 'ఎ' జట్టును కూడా ప్రకటించింది. దీనికి తిలక్ వర్మ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇంగ్లాండ్ పర్యటనలో నాల్గో టెస్ట్‌లో పంత్‌కు గాయమైంది, ఇందులో అతని కాలి వేలికి ఫ్రాక్చర్ అయింది. ఆ తర్వాత అతను ఆసియా కప్, వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ ఆస్ట్రేలియా పర్యటనలకు దూరమయ్యాడు. 100 రోజులకు పైగా తర్వాత అతను తిరిగి వచ్చాడు.ఆకాష్ దీప్ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. పంత్ రాకతో ఎన్ జగదీశన్ జట్టు నుంచి బయటకు వెళ్లవలసి వచ్చింది. ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో ఆకాష్ దీప్ వచ్చాడు.

**దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ కోసం భారత్ జట్టు**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్, వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, ఆకాష్ దీప్.

# అభిషేక్, గిల్‌పై యువరాజ్‌సింగ్ ఫైర్




అభిషేక్ శర్మ, శుభ్‌మాన్ గిల్ భారత క్రికెట్ భవిష్యత్తుగా మారిపోయారు. ఈ ఇద్దరు ఆటగాళ్లకు చాలా సారూప్యతలు ఉన్నాయి. ఒకటి వీరిద్దరు చిన్ననాటి స్నేహితులు కాగా, దాదాపు 13-14 సంవత్సరాల వయస్సు నుంచే కలిసి క్రికెట్ ఆడుతున్నారు. స్నేహితులుగా ఉండటమే కాదు, ఇద్దరు ఒకే గురువు దగ్గర చిట్కాలు నేర్చుకున్నారు. వీరి గురువు యువరాజ్ సింగ్. అయితే, తాజాగా వీరికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. ఆస్ట్రేలియా నుంచి వచ్చిన తన ఇద్దరు శిష్యుల ఫొటోలను చూసిన యువరాజ్ సింగ్ కోపంగా ఉన్నాడు.భారత జట్టు ప్రస్తుతం టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రస్తుతం 1-1తో సమంగా ఉంది. నాల్గవ టీ20 నవంబర్ 6న గోల్డ్ కోస్ట్‌లో జరగనుంది. కానీ దానికి ముందు, అభిషేక్, శుభ్‌మాన్ సముద్రాన్ని ఆస్వాదించడానికి గోల్డ్ కోస్ట్‌కు వెళ్లారు. వారు బీచ్‌లో సరదాగా గడపడమే కాకుండా సముద్రంలోకి చొక్కా లేకుండా కూడా వెళ్లారు.అభిషేక్ శర్మ శుభ్‌మాన్ గిల్‌తో బీచ్‌లో సరదాగా గడిపిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినప్పుడు, యువరాజ్ సింగ్ కోపంగా ఉన్నాడు. అభిషేక్ పోస్ట్‌పై వ్యాఖ్యానిస్తూ, అతను పంజాబీలో "జుటి లావన్ దోనా దే" అని రాసుకొచ్చాడు. అంటే, "నేను మీ ఇద్దరినీ నా బూట్లతో కొడతాను" అంటూ ఫైర్ అయ్యాడు.యువరాజ్ సింగ్ తన శిష్యులను సరదాగా షూలతో కొడతానంటూ కామెంట్ చేశాడు. అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఇద్దరూ జట్టులో స్టార్ బ్యాటర్స్. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్‌లో ఇన్నింగ్స్‌ను ప్రారంభించే బాధ్యత వారిపై ఉంది. సిరీస్‌లోని మొదటి మూడు టీ20లలో, అభిషేక్ శర్మ ఒక మ్యాచ్‌లో అర్ధ సెంచరీ సాధించాడు. మరోవైపు శుభ్‌మన్ గిల్ అంతగా రాణించలేదు. టీ20 సిరీస్ గెలవాలంటే భారత్ చివరి రెండు మ్యాచ్‌ల్లోనూ గెలవాలి. ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టుకు కూడా ఇదే లక్ష్యం అవుతుంది. ఒక గురువుగా, యువరాజ్ సింగ్ కూడా తన శిష్యుడు సరదాగా గడపాలని కోరుకుంటాడు. కానీ అతను గతంలో ఒంటిచేత్తో మ్యాచ్‌లను గెలిచినట్లుగానే, భారత జట్టు తరపున సిరీస్ విజయంతో తిరిగి రావాలని కోరుకుంటున్నాడు.

# హారిస్ రౌఫ్ మూల్యాన్ని చెల్లించుకున్నాడు

సెప్టెంబర్ లో జరిగిన ఆసియా కప్ సమయంలో క్రికెట్ ప్రతిష్టకు భంగం కలిగించినందుకు ఐసీసీ చర్యలు చేపట్టింది. భారత టి20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రౌఫ్ లపై ఐసీసీ చర్యలు తీసుకుంది. ఆసియా కప్ టోర్నమెంట్ సమయంలో 4 డీమెరిట్ పాయింట్లు రావడంతో హారిస్ రౌఫ్‌ను 2 వన్డే మ్యాచ్‌ల నుండి సస్పెండ్ చేసినట్లు ప్రకటించింది. పాక్ పేసర్ రౌఫ్ కు భారత్ తో జరిగిన 2 వేర్వేరు ఘటనలకుగాను 30-30 శాతం జరిమానా విధించారు. దీనితో పాటు దక్షిణాఫ్రికాతో మంగళవారం ప్రారంభమైన వన్డే సిరీస్ లో 2 మ్యాచ్ ల నుండి హారిస్ రౌఫ్‌ను నిషేధించారు. నవంబర్ 6న జరిగే రెండో మ్యాచ్ లో కూడా అతను ఆడేందుకు అవకాశం లేదు. హారిస్ రౌఫ్ కు ఈ 2 ఘటనలకు గాను నాలుగు డీమెరిట్ పాయింట్లు వచ్చాయి. వీటిని ఐసీసీ నిబంధనల ప్రకారం 2 సస్పెన్షన్ పాయింట్లుగా మార్చింది. భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ పై మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించింది ఐసీసీ. సూర్య సైతం క్రీడల ప్రతిష్టకు భంగం కలిగించినట్లు భావించింది. భారత కెప్టెన్ పహల్గామ్ ఉగ్రదాడి బాధితులకు సంఘీభావం తెలుపుతూ భారత సాయుధ దళాలకు మద్దతు ఇచ్చాడు. జస్ప్రీత్ బుమ్రాపై కూడా ఒక డీమెరిట్ పాయింట్ విధించారు. ఎందుకంటే పాక్‌తో జరిగిన ఫైనల్లో రౌఫ్ ను ఔట్ చేసిన తర్వాత అతను 'విమానం కూలిపోయింది' అని సైగ చేశాడు. సూర్యకుమార్ చేసిన వ్యాఖ్యలపై 30 శాతం జరిమానా విధించింది. ఈ వార్తను మొదట సెప్టెంబర్ 26న పిటిఐ రిపోర్ట్ చేసింది. సెప్టెంబర్ 14న జరిగిన మ్యాచ్ లో విమానం కూలిపోవడాన్ని సూచించే అభ్యంతరకరమైన సంజ్ఞలు చేసినందుకు హారిస్ రౌఫ్ తప్పు చేసినట్లు ఐసీసీ తేల్చింది. రౌఫ్ ఆపరేషన్ సింధూర్ లో భారత సైనిక చర్యను ఎగతాళి చేశాడు. ఈ ఘర్షణలో 6 భారత యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు పాకిస్తాన్ చేసిన వాదనకు మద్దతు తెలిపాడు.



సెప్టెంబర్ 28న బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు భారత అభిమానులను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తూ, రౌఫ్ అదే సంజ్ఞను మరోసారి చేశాడు. పాకిస్తాన్ బ్యాటర్ సాహిబ్జాదా ఫర్హాన్ కు కూడా ఒక డీమెరిట్ పాయింట్ ఇచ్చారు. భారత ఫాస్ట్ బౌలర్ అర్షదీప్ సింగ్ ను ఎలాంటి జరిమానా లేదా డీమెరిట్ పాయింట్ విధించలేదు. ఫర్హాన్ భారత్ పై హాఫ్ సెంచరీ చేసిన తర్వాత బ్యాట్ తో తుపాకీని కాల్చినట్లు సంజ్ఞ చేస్తూ సంబరాలు చేసుకున్నాడు. సెప్టెంబర్ 14, 2025న 'సూర్యకుమార్ యాదవ్ (భారత్) ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని నిబంధన 2.21 ను ఉల్లంఘించాడు. ఇది క్రీడల ప్రతిష్టకు భంగం కలిగించే ప్రవర్తనకు సంబంధించినది. సూర్య మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధిస్తున్నాం. 2 డీమెరిట్ పాయింట్లు ఇస్తున్నామని' ఐసీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. దీని ప్రకారం 'సాహిబ్జాదా ఫర్హాన్ (పాకిస్తాన్) కూడా ఇదే తప్పిదానికి పాల్పడినట్లు తేలింది. అతనికి ఒక డీమెరిట్ పాయింట్ విధించాం' అని పేర్కొంది. 'హారిస్ రౌఫ్ (పాకిస్తాన్) కూడా ఇదే తప్పిదానికి పాల్పడినట్లు తేలింది. రౌఫ్ మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించాం. ఫలితంగా అతనికి 2 డీమెరిట్ పాయింట్లు వచ్చాయని' ఐసీసీ పేర్కొంది. అర్షదీప్ విషయం సోషల్ మీడియా క్లిప్ నకు సంబంధించినది. అతను పాకిస్తాన్ అభిమానులను ఎగతాళి చేస్తూ కనిపించాడు. అయితే ఐసీసీ మ్యాచ్ రిఫరీకి ఇది అభ్యంతరకరంగా అనిపించలేదు. సెప్టెంబర్ 21న భారత్, పాకిస్తాన్ సూపర్ 4 మ్యాచ్ కు సంబంధించినది. సెప్టెంబర్ 28న జరిగిన ఫైనల్ లో చేసిన చర్యలకు విధించిన ఆంక్షలపై ఐసీసీ ఇలా స్పందించింది. 'జస్ప్రీత్ బుమ్రా (భారత్) క్రీడల ప్రతిష్టకు భంగం కలిగించే ప్రవర్తనకు సంబంధించిన నిబంధన 2.21 కింద మోపబడిన ఆరోపణను, ప్రతిపాదిత అధికారిక హెచ్చరికను అంగీకరించాడు. ఫలితంగా అతనికి ఒక డీమెరిట్ పాయింట్ విధించాం' అని తెలిపింది. మునుపటి విచారణ సమయంలో తనను తాను నిర్దోషిగా చెప్పుకున్న రౌఫ్, భారత ప్రేక్షకులకు మళ్లీ అభ్యంతరకరమైన సంజ్ఞలు చేస్తూ కనిపించాడు. 'ఐసీసీ మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్సన్ నిర్వహించిన విచారణ తర్వాత హారిస్ రౌఫ్ (పాకిస్తాన్) మళ్లీ నిబంధన 2.21 ను ఉల్లంఘించాడని తేలింది. అతనికి మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించగంతో పాటు 2 అదనపు డీమెరిట్ పాయింట్లు వచ్చాయని' తెలిపింది.



## ట్రోఫీని టాటూ వేయించుకున్న హర్మన్

ఇండియా ఉమెన్స్ టీమ్ మొదటిసారి వన్డే ప్రపంచకప్‌ను ముద్దాడింది. నవంబర్ 2న నవీ ముంబై వేదికగా జరిగిన మహిళల వన్డే ప్రపంచకప్ 2025 ఫైనల్ మ్యాచ్‌లో.. దక్షిణాఫ్రికాను ఓడించి హర్మన్ ప్రీత్ కౌర్ నాయకత్వంలోని టీమిండియా విశ్వ విజేతగా నిలిచింది. దీంతో సర్వత్రా భారత్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది.అయితే ఈ గెలుపును ఎప్పటికి గుర్తుంచుకునేలా.. టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ ఓ నిర్ణయం తీసుకుంది. ప్రపంచకప్ ట్రోఫీని టాటూగా తన చేయిపై వేయించుకున్నవిషయాన్ని.. సోషల్ మీడియా వేదికగా తన ఫ్యాన్స్‌తో పంచుకుంది. వరల్డ్ కప్ ట్రోఫీతో పాటు గెలిచిన సంవత్సరం (2025), ఎన్ని పరుగుల తేడాతో (52 పరుగుల) గెలిచిందనే విషయాలు తెలియజేసేలా నెంబర్స్ టాటూలో ఉన్నాయి. నా చర్మంలో, నా మనసులో ఎప్పటికీ చెక్కు చెదరదు. ఫస్ట్ డే నుంచి నీ కోసం వేచి చూస్తున్నాను. ఇక ఇప్పుడు ప్రతి రోజు లేవగానే మార్నింగ్ నిన్ను చూస్తూ ఉంటానంటూ.. టాటూను పంచుకుంటూ హర్మన్ క్యాప్షన్ పెట్టింది. ప్రస్తుతం ఈ కెప్టెన్ షేర్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మెగాటోర్నీలో హర్మన్ అటు బ్యాటర్‌గా, ఇటు కెప్టెన్‌గా అద్భుతంగా రాణించింది. ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్‌లో కీలకమైన సమయంలో ప్రత్యర్థి జట్టును ఆశ్చర్యానికి గురిచేస్తూ.. ఓపెనర్ షెఫాలీ వర్మకు బంతిని ఇచ్చింది. హర్మన్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్‌కు బాగా కలిసి వచ్చింది. ఇక కెప్టెన్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. షెఫాలీ వర్మ కూడా వరుస ఓవర్లలో రెండు వికెట్లు తీసి మ్యాచ్‌లో భారత్ పుంజుకునేలా చేసింది. హర్మన్ ఈ టోర్నీలో 8 ఇన్నింగ్స్‌ల్లో 32.50 సగటు 89.4 స్ట్రైక్‌రేట్‌తో 260 పరుగులు చేసింది.

## సమష్టి ప్రదర్శనతోనే చిరస్మరణీయ విజయం

### మహిళల విజయంపై ఐసీసీ ఛైర్మన్ జై షా




మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచింది. అద్వితీయమైన ప్రదర్శనతో అర్ధశతాబ్దపు కలను సాకారం చేసుకుంది. 2005, 2017 ఫైనల్లో తృటిలో టైటిల్ చేజారగా.. ఈసారి మాత్రం భారత మహిళల జట్టు ఏ తప్పు చేయలేదు. ఒత్తిడిని చిరునవ్వుతో ఛేదిస్తూ తొలిసారి ఫైనల్ చేరిన సౌతాఫ్రికాను మట్టికరిపించింది. 1983 ప్రపంచకప్‌లో కపిల్ సేన సాధించిన విజయం భారత క్రికెట్ గతిని మార్చినట్టే.. హర్మన్ సేన సాధించిన తాజా విజయం మహిళల క్రికెట్‌ను మరో మెట్టెక్కించనుంది.ఫైనల్లో షెఫాలీ వర్మ, దీప్తి శర్మ ఆల్‌రౌండ్ షోతో పాటు అమన్‌జోత్ కౌర్ మ్యాచ్ విన్నింగ్ క్యాచ్ టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్నందించాయి. తెలుగు తేజం శ్రీచరణి టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబర్చగా.. ఓపెనర్లు స్మృతి మంధాన, ప్రతీకా రావల్‌తో బ్యాట్‌తో సత్తా చాటారు.ఈ విజయం నేపథ్యంలో భారత మహిళా క్రికెటర్లపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. తాజాగా భారత మహిళల విజయంపై స్పందించిన ఐసీసీ ఛైర్మన్ జై షా.. సమష్టి ప్రదర్శనతోనే ఈ చిరస్మరణీయ విజయం దక్కిందని చెప్పాడు. 'నాకు మహిళల క్రికెట్ అంటే చాలా ఇష్టం. భారత మహిళల జట్టు ఐసీసీ ట్రోఫీని నెగ్గడం సంతోషంగా ఉంది. ఇలాంటి విజయం, మహిళల క్రికెట్ అభివృద్ధి కావడం వంటి పరిణామాలన్నీ మన కళ్ల ముందే కార్యరూపం దాల్చాయి. అందుకోసం ప్రత్యక్షంగా, తెర వెనుక పనిచేస్తోన్న కష్టానికి ఇదే నిదర్శనం.'అని జైషా పేర్కొన్నాడు.

## ఉత్కంఠ భరితంగా తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ పోటీలు



హైదరాబాద్, క్రీడా ప్రతినిధి, నవంబర్ 5: గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న "తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్-2025" బ్యాడ్మింటన్ పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. వివిధ దేశాల నుండి అగ్రశ్రేణి షట్లర్లు పాల్గొంటున్న ఈ టోర్నీలో మెయిన్ డ్రా మ్యాచ్‌లు బుధవారం క్రీడాభిమానులను ఆకట్టుకుంటున్నాయి. రాజకీయ నేతలు, క్రీడా ప్రముఖులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆటగాళ్లను ఉత్సాహపరుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ క్రీడా ప్రోత్సాహక విధానాల ఫలితంగా హైదరాబాద్ అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా అవతరిస్తోందని బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రముఖులు పేర్కొన్నారు. పురుషుల, మహిళల సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో భారత్ తో పాటు ఇతర దేశాల క్రీడాకారుల మధ్య పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి.

# పెద్దిలో చికిరి చికిరి స్టెప్పులు



రామ్ చరణ్  బుచ్చిబాబు సానా కాంబోలో వస్తున్న పెద్ది సినిమాపై ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. జాన్వీ కథానాయిక కాగా ఆస్కార్ విన్నర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. అయితే.. ఈ సినిమా నుంచి అప్డేట్ ఎప్పుడు వస్తుందా అని మెగా అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ షాట్ వీడియో ప్రపంచ వ్యాప్తంగా తెగ వైరల్ అయింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శర వేగంగా జరుగుతుండగా ఇటీవలే శ్రీలంకలో ఓ పాట సైతం చిత్రీకరణ పూర్తి చేసుకుని టీం తిరిగి వచ్చింది. వచ్చే మార్చిలో ఈ మూవీ ప్రేక్షకులకు ఎదుటకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ చిత్రం నుంచి ఓక్కొక్కటిగా అప్డేట్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఈ సినిమా నుంచి పాట రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించిన డైరెక్టర్ బుచ్చి బాబు సానా పాటకు సంబంధించి బుధవారం చిన్న గ్లిమ్స్ రిలీజ్ చేసి నవంబర్ 7, శుక్రవారం రోజున పూర్తి పాటను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం బుచ్చిబాబు ఏకంగా ఈ సినిమా సంగీత దర్శకుడు రెహమాన్ నే రంగంలోకి దింపాడు. ఆయనతో తన ఫస్ట్ ఇంటరాక్షన్ గురించి వివరించి చివరకు ఈ సినిమా సాంగ్ సిట్యూవేషన్ చెప్పి ఓ ట్యూన్ అడగడం అయన వెంటనే చికిరి చికిరి అంటూ ఓ ట్యూన్ ఇవ్వడం అంతా చకచకా జరిగిపోయినట్లు చూపించారు. చివర్లో పాట ట్యూన్‌కు తగ్గట్టు రామ్‌చరణ్ వేసిన స్టెప్స్ ను సైతం చూపించి ఒక్క సారిగా పాటపై హైప్ పెంచేశారు. ఈ వీడియో బయటకు వచ్చిన క్షణాల్లోనే రామ్ చరణ్ హుక్ స్టెప్ సోషల్ మీడియాను కమ్మేసింది. రామ్ చరణ్ , మెగా అభిమానులే కాక చాలామంది నెటిజన్లు సైతం ఈ వీడియోకు, ఆ స్టెప్పులకు ఫిదా అవుతున్నారు. రానున్న నెలరోజులు ఈ పాట ఇంటర్నెట్‌ను షేక్ చేస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎక్కడ చూసినా రామ్ చరణ్ స్టెప్పులే దర్శణమివడం గ్యారంటీ.

## రాహుల్ తాళి వ్యాఖ్యలపై దుమారం





అందాల రాక్షసి'తో హీరోగా, చి ల సౌ సినిమాతో దర్శకుడిగా మంచి పేరు సంపాదించుకున్న రాహుల్ రవీంద్రన్ ఇటీవల మంగళ సూత్రం విషయంలో చేసిన కామెంట్లు పెద్ద రచ్చ చేస్తున్నాయి. చూస్తూ ఉంటే సమస్య అంతకంతకు పెరిగేలానే ఉంది. ఇప్పటికే ఆయన భార్య, గాయని చిన్మయి తరుచూ పలు కామెంట్లతో నిత్యం వార్తల్లో నిలుస్తూ ఉన్న సంగతి తెలిసిందే. ఆ ఇష్యూలు అలా ఉండగానే ఇప్పుడు రాహుల్ మాట్లాడిన మాటలు పెద్ద దుమారమే రేపుతున్నాయి. గీతా ఆర్ట్స్ సమర్పణలో రష్మిక మందన్నా కథానాయికగా రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' మరో రెండు రోజుల్లో  7న) విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న రాహుల్, ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పెళ్లి తర్వాత మహిళలు తప్పనిసరిగా మంగళసూత్రం ధరించాలనే ఆచారాన్ని నేను సమర్థించను. అది పూర్తిగా నా భార్య చిన్మయి ఇష్టం. నేను ఎప్పుడూ ఆమెపై బలవంతం చేయలేదు. ఒక మహిళ మెడలో తాళి ఉంటేనే ఆమె పెళ్లయిందని ఎందుకు గుర్తించాలి? మగవాడికి అలాంటి గుర్తు ఉండదు కదా? ఇది లింగ వివక్షలోకి వస్తుంది. సమాన హక్కులు రావాలంటే ఇలాంటి పాత ఆచారాలను ప్రశ్నించాలని చెప్పారు. ఈ వ్యాఖ్యలు వైరల్ అవ్వడంతో సోషల్ మీడియాలో విపరీతమైన స్పందన వస్తోంది. కొంతమంది నెటిజన్లు రాహుల్-చిన్మయి దంపతులను తీవ్రంగా విమర్శిస్తున్నారు. నీ భార్య తాళి వేసుకోదు.. నువ్వు జంధ్యం వేసుకున్నావా?, హిందూ సంప్రదాయాలను ఎందుకు అవమానిస్తున్నావు? అంటూ కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు మాత్రం రాహుల్ అభిప్రాయాన్ని సమర్థిస్తూ.. ప్రతి ఒక్కరికీ తమ ఆలోచన స్వేచ్ఛ ఉంది. సమాజం మారాలంటే ఇలాంటి అభిప్రాయాలు రావాలి అని చెబుతున్నారు. ఇక చిన్మయి కూడా తన భర్తకు మద్దతుగా స్పందించింది. ఒక నెటిజన్ మంగళసూత్రం స్త్రీకి భద్రత ఇస్తుందని రాయగా, చిన్మయి సమాధానంగా.. మంగళసూత్రం లైంగిక దాడులు లేదా వేధింపులను ఆపలేదు. పుట్టిన పిల్లలపైనా దారుణాలు జరుగుతున్నాయి కదా అప్పుడు తాళి ఎలా రక్షిస్తుంది?అని కౌంటర్ ఇచ్చింది. ఈ వ్యాఖ్యలతో రాహుల్,చిన్మయి దంపతులపై సోషల్ మీడియాలో చర్చ కొనసాగుతోంది.



## బోర్డర్-2 నుంచి వరుణ్ ధావన్ లుక్ విడుదల

వరుస సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్న బాలీవుడ్ నటుడు సన్నీడియోల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం బోర్డర్ 2. ఈ సినిమాకు సినిమాకు అనురాగ్‌సింగ్ దర్శకత్వం వహించనుండగా.. భూషణ్‌కుమార్, కృష్ణన్ కుమార్, జేపీదత్తా, నిధిదత్తా కలిసి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో వరుణ్ ధావన్, దిలిజిత్ దోసాంజే, అహాన్ శెట్టి, సోనమ్ బజ్వా తదితరులు కీలక పాత్రల్లో నటించబోతున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ నుంచి చిత్రబృందం తాజాగా వరుణ్ ధావన్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. వరుణ్ ధావన్ ఇందులో హోషియర్ సింగ్ దాహియా  అనే పాత్రలో కనిపించబోతుండగా ఈ ఫస్ట్ లుక్‌లో వరుణ్ ధావన్ గన్ పట్టుకుని శత్రువులను కాల్చుతున్నట్లు కనిపిస్తుంది.



## మగాళ్లకు కూడా పీరియడ్స్ వస్తే బాధ తెలుస్తుంది

### టీవీ షోలో రష్మిక మందన్న సంచలన కామెంట్స్

ఈ ఏడాది ఇండియన్ సినీ పరిశ్రమలో రష్మిక మందన్నా సందడి ఎక్కువగా కనిపిస్తోంది. నెల, రెండు నెలల గ్యాప్‌లో ఓ సినిమా విడుదల చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇప్పటివరకు ఆమె నటించిన నాలుగు సినిమాలు థియేటర్లలో విడుదలై మంచి విజయాన్ని సాధించాయి. గత ఏడాది డిసెంబర్‌లో విడుదలైన 'పుష్ప 2' తో రష్మిక తన సత్తా చాటుకోగా, ఈ ఏడాది 'ఛావా', 'సికందర్', 'కుబేర', 'థామా' చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు రష్మిక నటించిన తాజా చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో రష్మిక పలు ప్రమోషనల్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది. షోలు, ఇంటర్వ్యూలలో పాల్గొంటూ అభిమానులను అలరిస్తోంది. తాజాగా ఆమె జగపతిబాబు హోస్ట్‌గా రన్ అవుతున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్ షోలో పాల్గొని సందడి చేసింది. ఈ సందర్భంగా రష్మిక తన చిన్ననాటి అనుభవాలను పంచుకుంటూ, స్కూల్ రోజుల్లో జరిగిన ఒక సంఘటనను గుర్తుచేసింది. జగపతిబాబు అడిగిన ప్రశ్నలకు రష్మిక ఇచ్చిన సరదా సమాధానాలు ప్రేక్షకులను అలరించాయి. అంతేకాకుండా, షోలో రష్మిక మహిళలకు సంబంధించిన సమస్యలపై మాట్లాడింది. 'మగాళ్లకు కూడా పీరియడ్స్ వస్తే బాగుండని అనిపించింది. ఆ సమయంలో మహిళలు ఎదుర్కొనే నొప్పి, బాధ ఎలా ఉంటుందో అబ్బాయిలు కూడా అనుభవిస్తే వారికి అర్థం అవుతుందని చెప్పి అందర్నీ ఆకట్టుకుంది. ఆమె మాటలకు జగపతిబాబు, ఆడియెన్స్ ఇద్దరూ చప్పట్లు కొట్టారు. ఇక రష్మిక నటించిన 'ది గర్ల్ ఫ్రెండ్' ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీగా తెరకెక్కింది. దీక్షిత్ శెట్టి హీరోగా నటించిన ఈ చిత్రానికి రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా, ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహరించారు. గీతా ఆర్ట్స్ సమర్పణలో రూపొందిన ఈ చిత్రంలో ప్రేమకథలోని కొత్త కోణాన్ని చూపించబోతున్నట్లు దర్శకుడు తెలిపారు. ఈ సినిమా చూసిన తర్వాత అమ్మాయిలు తమ లవర్స్ గురించి ఆలోచించేలా ఉంటుందని ఆయన చెప్పడం విశేషం. ప్రస్తుతం రష్మిక మందన్నా 'మైసా' అనే లేడీ ఓరియెంటెడ్ మూవీలో నటిస్తోంది. అదనంగా బాలీవుడ్‌లో ఒక కొత్త ప్రాజెక్ట్‌లోనూ భాగమవుతోంది. అంతేకాకుండా విజయ్ దేవరకొండతో కలిసి రాహుల్ సాంక్రిత్యాన్ దర్శకత్వంలో ఒక పీరియాడిక్ యాక్షన్ ఎంటర్టంలనర్‌లో నటిస్తోంది. పలు క్రేజీ ప్రాజెక్టులపై చర్చలు కొనసాగుతున్నాయని సినీ వర్గాల సమాచారం.

## మోహన్ లాల్ తనయుడు ప్రణవ్ లాల్ మూవీ డిఎస్ ఈరే

మలయాళ స్టార్ నటుడు మోహన్‌లాల్ కొడుకు ప్రణవ్ లాల్ చాలా రోజుల తర్వాత నటిస్తున్న తాజా చిత్రం 'డీయస్ ఈరే'. ఈ సినిమాకు బ్రహ్మయుగం దర్శకుడు రాహుల్ సదశివన్ దర్శకత్వం వహించగా మలయాళంలో ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఇదే చిత్రం తెలుగులో నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. మిస్టరీ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రాబోతుంది.



## అనగనగా ఒక రాజులో పాట పాడిన నవీన్

మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత జాతి రత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి నటిస్తోన్న చిత్రం అనగనగా ఒక రాజు. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ప్రీ వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాను జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నారు. మ్యాడ్ ఫేం కళ్యాణ్ శంకర్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయాల్సి ఉండగా.. మారి చేతుల్లోకి వెళ్లింది. ఈ సినిమా కోసం నవీన్ పొలిశెట్టి సింగర్‌గా మారిపోయాడన్న వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. తాజా సమాచారం ప్రకారం నవీన్ పొలిశెట్టి పాడిన ఈ పాట నవంబర్ మూడో వారంలో లాంచ్ కానుంది. ఇప్పటిదాకా విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ కామిక్ టచ్‌తో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్‌లో నవీన్ పొలిశెట్టి లుంగీ, బనియన్ వేసుకుని, మెడలో రుమాలు వేసుకొని రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకుపై వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో ఈ చిత్రంలో మీనాక్షిచౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది.

